16-11Pg1exHMNWJQE:Layout 1 11/16/22 12:36 AM Page 1

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

16-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 286, పేజీలు : 10+6 వెల : 6.50

విశాఖపట్నం

: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

ఘట్టమనేని కృష్ణ.. తెలుగు సినీ జగత్తులో ఐదు దశాబ్దాలు పైగా ఒక సంచలనానికి మారు పేరు. 'టాలీవుడ్ జేమ్స్‌బాండ్'గా తెచ్చుకున్న పేరుతో 'పద్మభూషణు'డుగా ఎదిగిన తీరు.. సినీ రంగంలో కొత్తతరహా ప్రయోగాలతో ఎన్నో 'ఫస్ట్'లను సొంతం చేసుకొన్న కథానాయకుడు.. నటుడుగా, దర్శకుడుగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా బహుముఖ ప్రజ్ఞాశాలి. చిత్రసీమలో అందరి మెప్పు పొందిన వక్తిత్వం, రాజకీయ రంగంలోనూ రాణించిన విభిన్నత్వం.. తెలుగువారి హృదయాలలో అల్లూరి సీతారామరాజుగా కలకాలం నిలిచిపోయిన కృష్ణ కన్నుమూత సినీరంగానికి తీరనిలోటు.

# 'సూపర్‌స్టార్' కృష్ణ ఇకలేరు



## 'టాలీవుడ్ జేమ్స్‌బాండ్'గా తెలుగు చిత్రసీమలో 5 దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం

## 'సాహసమేనా ఊపిరి' అంటూ 350 పైగా చిత్రాలతో అలరించిన 'పద్మభూషణు'డు

## అస్వస్థతతో చికిత్స పొందుతూ కన్నుమూత

## నేడు హైదరాబాద్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 15 ప్రభాతవార్త:** తెలుగు సినీమా జెమ్స్‌బాండ్, సాహసాల నటుడు సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ(80) ఇకలేరు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన సూపర్‌స్టార్ కృష్ణ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఆదివారం అర్థరాత్రి దాటిన గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన కృష్ణ మృత్యువుతో పోరాడి మంగళవారం ఉదయం 4.09 నిమిషాలకు తుది శ్వాస విడిచారు. గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన కృష్ణను కాపాడేందుకు డాక్టర్లు విఫలయత్నం ≫2



మంగళవారం హైదరాబాద్‌లో కృష్ణ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## నివాళులర్పించిన పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు

కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## ఒరిగిన నటశిఖరం

### మార్గదర్శి సహా చిట్‌ఫండ్ కంపెనీల్లో

# రాష్ట్ర వ్యాప్తంగా సోదాలు

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాష్ట్రరిజిస్ట్రేషన్ స్టాంపులశాఖ మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీతో సహా పలు సంస్థల కార్యాలయాల్లో విస్తృతంగా మంగళవారంఉదయం నుంచే సోదాలు నిర్వహిస్తున్నారు. బాగా పొద్దుపోయిన ఈసోదాలు జరుగుతున్నాయి. మార్గదర్శి,కపిల్‌చిట్ ఫండ్, శ్రీరామ్‌చిట్‌ఫండ్ సంస్థలకు చెందిన కార్యాలయాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఈనాడు రామోజీ రావు అధినేత బంధువుల కుటుంసభ్యుల ఆధ్వర్యంలో నడుస్తున్న మార్గదర్శి చిట్ ఫండ్స్ కంపెనీల్లోను సోదాలు జరుగుతున్నాయి. చిట్‌ఫండ్ ద్వారా సేకరిస్తున్న నిధులను చిట్‌ఫండ్‌కు కాకుండా ఇతర కార్యక్రమాలకు వినియోగిస్తున్న ఆరోపణలు రావడంతో ఈ సోదాలు జరుగుతున్నట్లు సమాచార రావడంతో వాణిజ్యపన్నులశాఖ ఈ తనిఖీలు చేపట్టింది. చిట్‌పండ్ డబ్బును చిట్‌సభ్యులకు ఇవ్వకుండా ఎక్కువ ఆశలు చూపించి తమ వద్దే ఫిక్స్‌డ్ డిపాజిట్‌లన వడ్డీలాభం వస్తోందని నమ్మిస్తున్నారు. అలా చిట్టసంస్థలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించుకున్నట్లు అభియోగాలున్నాయి. చిట్‌ఫండ్ నిర్వాహకులు చిట్టు కట్టిన వారి డబ్బు అధికవడ్డీలకు ఇస్తూ దారుణంగా దోచుకుంటున్నట్లు అభియోగాలున్నాయి.

# ఫోన్ ట్యాపింగ్‌పై సర్కార్‌కు లోక్‌సభ నోటీసులు జారీ

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి నరసాపురం ఎంపీ కలిదిండి రఘురామకృష్ణంరాజు చేసిన ఫిర్యాదుపై లోక్‌సభ స్పందించింది. ఈ ఫిర్యాదు స్పందించిన లోక్‌సభ ఈనెల 15రోజుల్లో నివేదిక సమర్పించాలని ఏపీ ప్రభుత్వానికి నోటీసులు పంపించింది. లోక్‌సభ స్పీకర్ అనుమతి మేరకు ఈ నోటీసులు పంపుతున్నట్లు లోక్‌సభ కార్యాలయం పేర్కొంది. ఎంపీ ఫిర్యాదుపై వివరాలను అందించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఏపీ డీజీపీకి నోటీసులు పంపిన లోక్‌సభ అధికారులు ప్రభుత్వం ఇచ్చే వివరణను ఫిర్యాదుదారుకు ఇచ్చేందుకు అంగీకరిస్తారో లేదో కూడా సమాధానం ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారంటూ ఈ నెల 8న లోక్‌సభ స్పీకర్‌కు ఏపీ ఎంపి రఘురామ ఫిర్యాదు చేసారు.

# అత్యున్నత ప్రమాణాలతో విద్యాసౌకర్యాలు

## విద్య పూర్తయిన వెంటనే ఉద్యోగాలు

### ఉపాధి కల్పించే దిశలో నైపుణ్యాభివృద్ధి కోర్సులు: సీఎం జగన్



**విజయవాడ.నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యార్థులు చదువులు పూర్తయిన వెంటనే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో ప్రభుత్వ కార్యచరణ ఉంటుందనిఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోను, జాతీయంగాను, అంతర్జాతీయం అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వం విద్యార్థులకు అందించే దిశలో కార్యచరణ రూపకల్పనకు ఆయన అధికారులకు కీలకాదేశాలు అందజేసారు. అంతే కాకుండా ఆయా నైపుణ్యత రంగాల్లో ప్రావీణ్యత సాధించిన యువకులు రుణ సదుపాయం కల్పించి సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుకు సహకారం అందిస్తోంది. పారిశ్రామిక రంగంలో స్థానికంగా ఉన్న యువతకు 75శాతం అవకాశం కల్పించనున్నది వివిధరంగాల్లో మానవ వనరులను వినియోగించుకునే దిశలో నిర్మాణతకంగా కార్యచరణ చేపట్టామన్నారు. ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే దిశలో మన యువతను తీర్చిదిద్దాలని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను, పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. సిల్క్ డెవలప్‌మెంట్ కళాశాలల కోసం ఇప్పటి వరకు 20స్థలాలను గుర్తించినట్లు సీఎం జగన్మో హనరెడ్డికి అధికారులు వివరించారు. వివిధ రకాల కోర్సులకు సం బంధించిన పాఠ్యప్రణాళికను సిద్దం చేసినట్లు చెప్పారు. ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నాయ ఉపాధి కోరు ్సలు ఉన్నాయని అధి కారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలి పారు. ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యా మ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి. కళాశాల ఉండే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి. అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు. ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు. కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో,ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు. ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. భవనాల నిర్మాణం అత్యంత నాణ్యంగా ఉండాలన్నారు. ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఉండే విధంగా రాష్ట్రంలో 25 కళా శాలల నిర్మాణం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కళాశాలకు తోడుగా మరో అయిదింటిని కలిపి మొత్తం 30 ≫2



# డిఇడి కాలేజీల గుర్తింపు రద్దు

## జీవోను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** డీఈడీ కాలేజీల గుర్తింపు రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవోను ఏపీ హైకోర్టు కొట్టివేసింది మొత్తం 318 డీఈడీ కాలేజీలగుర్తింపును రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. కాలేజీల గుర్తింపు రద్దు ఆయా కాలేజీ యాజమాన్యాలు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఎన్‌సీటీఈ భవిష్యత్తులో తాజా నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించి కాలేజీ యాజమాన్యాలు సకాలంలో జవాబుదారి తనాన్ని పాటించాలని హైకోర్టు సూచించింది. న్యాయసా ్థనం ప్రభుత్వం గుర్తింపు ఉత్తర్వులను కొట్టివేసినందున డీఈడీ కాలేజీలన్నింటికి గుర్తింపు లభించినట్లు తెలిపింది. ప్రభుత్వం డీఈడీ కాలేజీలను రద్దు చేయడంతో సెకండరీ గ్రేడ్ టీచింగ్‌లో అభ్యసన పొందాలనుకున్న పలువురు ఇబ్బందులు పాలయ్యే పరిస్థితి వచ్చింది. ఈ క్రమంలో డీఈడీ కాలేజీల యాజమాన్యాలను ఏపీ హైకోర్టులో ఫిర్యాదు చేసాయి. ఫిర్యాదుదారుల తరుపు న్యాయవాదుల,ప్రభుత్వ తరపు న్యాయవాదుల వాదనలను విన్న తరువాత డీఈడీ కాలేజీల గుర్తింపు రద్దు సరికాదని ఏపీ హైకోర్టు అభిప్రాయ పడింది.

# కొత్త ప్రపంచాన్ని సృష్టించుకుందాం

## జి-20 సదస్సులో ప్రధాని మోడీ పిలుపు

### ఇంధన సరఫరాపై ఆంక్షలను ప్రోత్సహించరాదన్న ప్రధాని



**బాలి, నవంబరు 15:** రష్యా దండయాత్రతో అతలాకుతలమైన ఉక్రెయిన్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొల్పేందుకు యావత్ ప్రపంచం సమష్టిగా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జి-20 వేదికగా పిలుపునిచ్చారు. కొవిడ్ మహమ్మారి తర్వాత కొత్త ప్రపంచాన్ని సృష్టించే బాధ్యత మనందరిపైనా ఉందని ప్రపంచ దేశాధినేతలకు చాటిచెప్పారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జి-20 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధాని మోడీ మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, కొవిడ్ మహమ్మారి, ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులతో పాటు పలు అంశాల గురించి వెల్లడించారు. ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ, దౌత్య మార్గాన్ని తిరిగి తీసుకురావడానికి మనంతా పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందని, గత శతాబ్దంలో రెండో ప్రపంచ యుద్ధం, ప్రపంచంలో పెను విధ్వంసం సృష్టించిందన్నారు. ఆ తర్వాత శాంతిని నెలకొల్పేందుకు అప్పటి ప్రపంచ నేతలు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు మనవంతు వచ్చింది. వాతావరణ మార్పులు, కరోనా మహమ్మారి, ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులు ఇప్పుడు ప్రపంచంలో విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఈ పరిణామాలవల్ల ప్రపంచ సరఫరా శిధిలావస్థకు చేరుకున్నాయి. అందుకే మనమంతా కలిసి కట్టుగా ఉండాలి. ప్రపంచంలో శాంతి, సామరస్యం, భద్రతను పటిష్టం చేసేందుకు సమష్టి సంకల్పంతో ముందుకెళ్లడం చాలా ముఖ్యం. బుద్ధుడు, గాంధీ మహాత్ముడు నడిచిన నేలపై 2023లో జి-20 సదస్సు జరగనుంది. ఆ వేదికగా ప్రపంచ శాంతికి బలమైన సందేశం ఇస్తామని భారత్ నమ్మకంగాఉందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. ఈ సందర్భంగా రష్యా చమురు, గ్యాస్ కొనుగోళ్లపై పశ్చిమదేశాల ఆంక్షల గురించి కూడా మోడీ ప్రస్తావించారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అందువల్ల ప్రపంచ వృద్ధికి భారత ఇంధన భద్రత కూడా అత్యంత ముఖ్యమైనది. ఈ నేపథ్యంలో ≫2



మంగళవారం మీడితో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్ తదితరులు

# పేదలకు గృహ నిర్మాణం లక్ష కోట్ల మహాయజ్ఞం

## మొదటి అడుగు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిదే

### రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్

**అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్తబ్యూరో:** రాష్ట్రంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల కార్యక్రమం ఆషామాషీ వ్యవహారం కాదని, లక్ష కోట్ల ప్రభు త్వం చేస్తోన్న మహా యజ్ఞమని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న 21లక్షల ఇళ్ల కోసం నిర్మాణ వ్యవసాయం రూ.40,000 కోట్లు, భూసేకరణ వ్యయం రూ.25,000 కోట్లు, జగనన్న కాలనీలలో మౌలిక వసతుల కల్పన వ్యయం 34,000 కోట్లు, వెరసి దాదాపు లక్ష కోట్ల వ్యయంతో నిర్విరామంగా మహా యజ్ఞం జరుగుతోందన్నారు. రాప్తాడు మండలంలోని ఆలమూరు లే అవుట్‌ను సందర్శించిన అనంతరం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, గృహ నిర్మాణ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర, స్త్రీ శివు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీచరణ్, రాష్ట్ర హౌసింగ్ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.... ఈ మహా యజ్ఞాన్ని విజయవంతంగా పూర్తి చేయాలంటే అధికారుల సహకారం అవసరమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ఎన్నికలూ లేని సమయంలో ప్రభుత్వం గడపగడపకు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించే కార్యక్రమం చేపట్టిందని, అధికారులు సైతం ప్రభుత్వ అడుగుజాడల్లో నడిచి ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. జిల్లా కలెక్టర్ నుంచి గ్రామ-వార్డు స్థాయిలో వాలంటీరు వరకు ప్రతి ఒక్కరూ వాళ్ల స్థాయిలో క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దేశ వ్యాప్తంగా కోటి 30 లక్షల ఇళ్లు మంజూరైతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి కారణంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే 21 లక్షల ఇళ్లు మంజూరయ్యారు. అదే కృషి , అదే నిబద్ధత అధికారులు సైతం చూపించాలన్నారు.

**మొదటి అడుగు తోపుదుర్తిదే..** ఇళ్లు కట్టుకోలేని పేదల కోసం ప్రభుత్వమే ఇళ్ళ కట్టించాలని నిర్ణయం తీసుకుని కాంట్రాక్టర్ల వద్దకు వెళితే గిట్టుబాటు కాదని ఒక్కరు కూడా ముందుకు రాని పరిస్థితి ఉండిందని మంత్రి తెలిపారు. అలాంటి సమయంలో రూ.2,15,000ల ఖర్చుతో ఇళ్ల నిర్మాణాలు చేపడుతామని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నిర్వహిస్తున్న సంస్థ ముందుకు రావడంతో మరో 350సంస్థలు ఈ మహాయజ్ఞంలో భాగస్వామ్యం ≫2

# వివేకా హత్యకేసు బదలీపై 21న సుప్రీం తీర్పు



**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకా నందరెడ్డి హత్యకేసును ఏపీ నుంచి వేరే రాష్ట్రానికి బదలాయించాలన్న పిటి షన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల21 తీర్పు వెలువరించనున్నది. ఈ కేసులో తమకు న్యాయం జరుగదని,సాక్షులపై తీవ్ర వత్తిడి తీసుకుని వస్తున్నా రని,ఇతర రాష్ట్రానికి బదిలీ చేయాలని హతుని కుమార్తె సునీత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే ఈ ఫిర్యాదుపై విచారించిన సుప్రీంకోర్టు తీర్పును ఈ నెల14న వెలువరించాల్సివుంది. అయితే ఈ వ్యవహారంపై తీర్పును ఈ నెల 21న ప్రకటిస్తామని జస్టిస్ ఎంఆర్‌షా నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. బెంచ్‌లోని మరో న్యాయమూర్తి అందుబాటులో లేనందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు జస్టిస్ ఎంఆర్‌షా తెలిపారు. మరో వైపు ఈ కేసులో కీలక నిందితుడు ఎర్ర గంగిరెడ్డికి ఇప్పటికే దిగువ కోర్టులో బెయిల్ మంజూరైంది. ఈ బెయిలను ఏపీ హైకోర్టు సమర్ధించింది. గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయా ≫2

16-11Pg2exHNWMJQE:Layout 1 11/16/22 12:21 AM Page 1





మంగళవారం హైదరాబాద్‌లో కృష్ణ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న పవన్ కల్యాణ్



మంగళవారం హైదరాబాద్‌లో కృష్ణ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న చంద్రబాబు



మంగళవారం హైదరాబాద్‌లో కృష్ణ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న చిరంజీవి

# 'సూపర్‌స్టార్' కృష్ణ ఇక లేరు

>> చేసినా ఫలితం లేకపోయింది. ఆదివారం అర్థరాత్రి 1.30 గంటలకు అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చేరిన ఆయనకు సిపిఆర్ నిర్వహించి కార్డియాక్ అరెస్టు నుంచి బయటకు తీసుకువచ్చినా, మల్టిఫుల్ ఆర్గాన్ ఫెయిల్యూర్‌తో ఒక రోజంతా వెంటిలేటర్ మీద ఐసియులో మృత్యువుతో పోరాడారు. సూపర్‌స్టార్‌ను తిరిగి ఆరోగ్యంగా బయటకు తీసుకువచ్చేందుకు డాక్టర్లు ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో మంగళవారం తెల్లవారుజామున 4.09 నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగా శరీరంలోని పలు అవయవాలు దెబ్బతిని, మల్టిఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా ఆయన మృతిచెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. 1942 మే 31న గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో జన్మించిన సూపర్‌స్టార్ కృష్ణ అసలు పేరు ఘట్టమనేని శివరామకృష్ణ. 1964లో విడుదలైన తేనెమనుషులుతో తన సినీ జీవితాన్ని ప్రారంభించిన కృష్ణ తెలుగు సినీమాచరిత్రలో నటశేఖరుడిగా, సూపర్‌స్టార్‌గా వెలుగొంది 340పైచిలుకు చిత్రాల్లో నటించారు. తెలుగు సినీమా అగ్ర కథానాయకుల్లో ఒకరైన కృష్ణ మరణంతో చిత్రపరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది. తెలుగు చలనచిత్ర రంగంలో సాహసాలకు పెట్టింది పేరు సూపర్‌స్టార్. తెలుగు చిత్రపరిశ్రమకు తొలి జేమ్స్ బాండ్‌సినీమా, తొలి కౌబాయ్ సినీమా, తొలి టెలిస్కోపిక్ సినీమా, తొలి 70ఎంఎం సినీమాను సూపర్‌స్టార్ కృష్ణ అందించారు. దీంతో చిత్రపరిశ్రమలో కృష్ణకు ప్రయోగాల హీరోగా, సాహసాల నటుడిగా పేరుంది. మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ ప్రోద్బలంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన కాంగ్రెస్‌పార్టీ నుంచి ఎంపిగా ఎన్నికయ్యారు. 2009లో పద్మభూషణ్ పురస్కారం అందుకున్న కృష్ణను ఆంధ్రవిద్యాలయం డాక్టరేట్, ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, ఫిలింఫేర్ జీవితసాఫల్య పురస్కారాలు వరించాయి. సూపర్‌స్టార్ మరణవార్త తెలిసిన వెంటనే ఆయన కుటుంబసభ్యులు కుమారుడు మహేష్‌బాబు, కోడలు నమ్రత, కుమార్తెలు, సోదరుడు ఆదిశేషగిరి రావు తదితరులు మంగళవారం ఉదయమే ఆసుపత్రికి చేరుకున్నారు. డాక్టర్లతో చర్చించిన అనంతరం మధ్యాహ్నం 12.05నిమిషాలకు ఆసుపత్రి నుంచి నానక్‌రాంగూడలోని కృష్ణ నివాసం విజయకృష్ణ గార్డెన్స్‌కు పార్థీవదేహాన్ని తరలించారు. కృష్ణ మరణవార్త తెలుసుకున్న అభిమానులు భారీ ఎత్తున కాంటినెంటల్ ఆసుపత్రి వద్దకు చేరుకొని కడసారి చూసేందుకు ప్రయత్నించారు.

**ప్రముఖుల అశ్రునివాళి...**

సూపర్‌స్టార్ పార్థీవదేహానికి పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు నివాళులు అర్పించారు. నానక్‌రాంగూడలోని కృష్ణ నివాసానికి చేరుకున్న ప్రముఖులు సూపర్‌స్టార్ భౌతికకాయానికి నివాళులర్పించడంతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులు క్రిష్ణ పార్థీవదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు తెలంగాణ మంత్రులు కెటీఆర్, హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాసయాదవ్, పార్లమెంటు సభ్యులు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు ఆరెకపూడి గాంధీ, మాగంటి గోపినాథ్, మెగాస్టార్ చిరంజీవి, వెంకటేష్, పవన్‌కళ్యాణ్, మోహన్‌బాబు, ప్రబాస్, జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్ తేజ్, అల్లు అర్జున్, రాజేంద్రప్రసాద్, నాగబాబు, దగ్గుబాటి రాణా, నాగచైతన్య, అక్కినేని అఖిల్, విజయ్ దేవరకొండ, రాఘవేంద్రరావు, సురేష్‌బాబు, దిల్‌రాజు, త్రివిక్రమ్, అడవి శేషు, తమిళ నటుడు శరత్‌కుమార్, కాసాని జ్ఞానేశ్వర్, కె.ఎ.పాల్, క్రిష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, విజయేంద్రప్రసాద్, ఆర్.నారాయణమూర్తి, గద్దర్, పలువురుసినీ, రాజకీయనాయకులు నివాళులర్పించారు.

**మంచి మిత్రుడిని కోల్పోయా: ముఖ్యమంత్రి కెసిఆర్**

సూపర్‌స్టార్ క్రిష్ణ పార్థీవదేహానికి నివాళులర్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మహేశ్‌బాబును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ క్రిష్ణ మృతితో వ్యక్తిగతంగా ఓ మంచి మిత్రుడిని కోల్పోయానని అన్నారు. గతంలో ఎన్నోసార్లు క్రిష్ణ ఇంటికి వచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ముక్కుసూటిగా మాట్లాడే మనిషి అని, విలక్షణ నటుడిగా గుర్తింపు పొందాడన్నారు. క్రిష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని ఎన్నోసార్లు చూశా నన్నారు. క్రిష్ణ కుమారుడు మహేష్‌బాబుతో పాటు ఆయన కుటుం బ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

**నేను చూసిన మొదటి సినీమా క్రిష్ణ నటించిన తేనే మనుషులు: చంద్రబాబు నాయుడు**

సూపర్‌స్టార్ క్రిష్ణ తెలుగు సినీ పరిశ్రమకు లెజెండ్ అని, తాను చూసిన మొదటి సినీమా క్రిష్ణ నటించిన తేనే మనుషులు అని ఆంధ్రప్రదేశ్‌మాజీముఖ్యమంత్రి, టిడిపిఅధినేతచంద్రబాబు నాయుడు అన్నారు. నానక్‌రాంగూడలోని క్రిష్ణ నివాసం వద్ద సూపర్‌స్టార్ భౌతికకాయానికి నివాళులర్పించిన చంద్రబాబునాయుడు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త ఒరవడితో సినీమాలు తీయాలంటే క్రిష్ణ ముందుండే వారని, తెలుగు సినీమా డేరింగ్ హీరోగా క్రిష్ణ పేరు తెచ్చుకున్నారన్నారు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో తిరుపతికి వచ్చిన కృష్ణను చూసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

**నేడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు...**

సూపర్‌స్టార్ కృష్ణఅంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉత్తర్వులు జారీచేశారు. జుబ్లీహిల్స్ మహాప్రస్థానంలో సూపర్‌స్టార్ అంత్యక్రియలను నిర్వహించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపడుతుంది. బుధవారం మధ్యాహ్నం అనంతరం క్రిష్ణ అంతిమ యాత్రప్రారంభం అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. జుబ్లీహిల్స్ మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర కొనసాగించి, సాంప్రదాయ పద్దతిలో, ప్రభుత్వ లాంఛనాలతో మహా ప్రస్థానంలో సూపర్‌స్టార్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# హీరో కృష్ణ మృతిపట్ల సిఎం జగన్ సంతాపం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** నటజీవితంలోనే కాకుండా నిజజీవితంలోను డేరింగ్,డాషింగ్ హీరోగా నిలిచిన కథానాయకుడు కృష్ణ అని ఏపీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ట్విటరు వేదికగాను,సీఎంవో నుంచి విడుదల చేసిన ప్రకటనల్లోను కృష్ణ మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయన మరణ వార్త ఆశనిపాతంలాంటిదన్నారు. కృష్ణగారు తెలుగువారి సూపర్‌స్టార్ అన్నారు.ఆయనే అల్లూరి, ఆయనే జేమ్స్‌బాండ్ అన్నారు. నిజ జీవితంలో కూడా మనసున్న మనిషిగా, సినీరంగంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న ఆయన మరణం తెలుగు సినీరంగానికి, తెలుగువారికి తీరని లోటన్నారు.మహేష్‌బాబుకు. కృష్ణగారి కుటుంబ సభ్యులందరికి ఈ కష్టసమయంలో దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు.

ఘట్టమనేని కుటుంబంతో వైఎస్ కుటుంబానికి ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైందని ఆయన గుర్తు చేసుకున్నారు. పార్లమెంటు సభ్యునిగాను ఆయన మంచి సేవలందించారన్నారు.

# డిసెంబర్‌లో పాదయాత్రకు కాంగ్రెస్ సిద్ధం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలో బిజెపి అసమర్ధ విధానాలు,సీఎం జగన్ చేతగానిపాలనకు వ్యతిరేకంగా రాష్ట్రంలో డిసెంబర్‌నుంచి పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు పీసీసీ అధ్యక్షుడు శాకే శైలజానాథ్ తెలిపారు.ముందుగా నిర్ణయించిన రూట్ మ్యాప్‌ను అనుసరించి ఏపీలో రాహుల్ పాదయాత్రను కొన్నిజిల్లాలకు పరిమితం చేసామన్నారు.అయినప్పటికి అనుహ్యంగా జనం తరలివచ్చారన్నారు.అధికారంచేపట్టిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని,విభజన హామీలు నేరవేస్తామని రాహుల్ హామీ ఇచ్చారన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడిందన్నారు. పార్టీ వచ్చే ఎన్నికల్లో నిర్ణయాత్మకశక్తిగా మారుతుందన్నారు.సీఎంజగన్ ప్రధాని మోడీ చేతిలో బొమ్మలా వ్యవహరి స్తున్నారన్నారు. ప్రజలుమళ్లీకాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారన్నారు.పార్టీలోకి పాతతరం నేతలు ఆహ్వానిస్తున్నామన్నారు.రాహుల్‌చరిష్మాను గమనించి యువతపార్టీకి స్వచ్ఛందంగా మద్దతును ఇస్తున్నారన్నారు.

## వివేకా హత్యకేసు బదలీపై 21న సుప్రీం తీర్పు

>> లంటూ సీబీఐ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.ఈ కేసు విచారణను ఈ నెల21కి జస్టిస్ ఎంఆర్‌షా వాయిదా వేసారు.

# కెమికల్ లీక్‌తో అగ్నిప్రమాదం, ముగ్గురు దుర్మరణం

**కుటుంబాలను ఆదుకుంటాం: మంత్రి తానేటి వనిత**

**తూర్పుగోదావరి జిల్లా, నవంబర్ 15, ప్రభాతవార్త బ్యూరో:** దేవరపల్లి కొండగూడెం విజన్‌డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కెమికల్ లీకవ్వడంతో అగ్నిప్రమాదం సంభవించింది. ఫ్యాక్టరీలో బ్లాస్ట్ కావడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ అగ్ని ప్రమాదంలో దుంగ మహిదర్, ఎంగాల రత్నబాబు, సత్యనారాయణ అనే ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. పంచనామా నిమిత్తం మృతదేహాలను కొవ్వూరు ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెల్సుకున్న రాష్ట్ర విపత్తుశాఖ మంత్రి, హోమ్‌శాఖ మంత్రి తానేటి వనిత ప్రభుత్వాసుపత్రికి తరలి వెళ్లారు. తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్త పరిచారు. అగ్నిప్రమాదం జరిగినట్లుగా అధికారులు మంత్రికి వివరించారు. నష్టపోయిన కుటుంబాలను ఆమె పరామర్శించారు. అగ్నిప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మృతిచెందిన వారి కుటుంబంలో ఒకరికి ఒక ఉద్యోగం, నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు.







# తెలంగాణలో కొత్తగా 25 కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్15:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 25 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,914పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.

## వారం - వర్జ్యం

16-11-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,

కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ

అష్టమి తె.03-49; ఆశ్లేష సా.04-10

వర్జ్యం తె.05-16 ల

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:15/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 825924
2nd Prize Rs.7000/- 68222
3rd Prize Rs.3500/-
01265 16703 39654 48479 53080
72945 77914 78161 78382 99406
4th Prize Rs.200/-
0030 0355 3124 3156 3489 5387 5869
8855 9240 9708
5th Prize Rs.100/-
0130 0853 2909 4557 6291 6357 7354
7433 8342 8355
6th Prize Rs.50/-
0077 1807 3657 5511 6752 7921 8923
0391 1824 3971 5549 6879 8007 8940
0445 2133 4138 5550 6946 8074 8960
0484 2149 4257 5712 6998 8077 9056
0542 2269 4456 5871 7083 8078 9339
0543 2431 4646 5916 7095 8229 9628
0649 2788 4656 6082 7132 8339 9641
0844 2814 4691 6274 7157 8352 9717
1037 3060 4993 6368 7240 8399 9756
1133 3278 5195 6384 7259 8441 9862
1175 3293 5254 6462 7279 8545
1490 3309 5278 6523 7318 8568
1531 3352 5370 6544 7366 8752
1689 3497 5454 6639 7813 8773
1737 3629 5478 6696 7897 8863

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 326597
2nd Prize Rs.7000/- 40175
3rd Prize Rs.3500/-
23522 28190 44493 47065 50639
56389 58300 75100 85196 96465
4th Prize Rs.200/-
1053 1543 1831 1927 2301 4839 5111
7212 9620 9796
5th Prize Rs.100/-
0115 2655 2898 4530 4656 6523 7795
9068 9375 9541
6th Prize Rs.50/-
0010 1396 2717 4115 5885 7089 8486
0049 1695 2817 4245 6015 7233 8611
0071 1764 2824 4295 6028 7243 8709
0188 1781 3014 4320 6078 7331 9042
0363 1790 3182 4325 6346 7336 9115
0397 2036 3185 4583 6393 7374 9391
0419 2068 3363 4607 6496 7523 9455
0517 2133 3393 5112 6522 7666 9518
0673 2252 3419 5240 6674 7817 9767
0686 2257 3494 5389 6723 7839 9812
0892 2322 3603 5459 6798 7894
0985 2333 3771 5494 6932 8015
0995 2395 3899 5750 6974 8028
1134 2537 3960 5855 7011 8123
1380 2593 4024 5861 7014 8378

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:15/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 673759
2nd Prize Rs.7000/- 06638
3rd Prize Rs.3500/-
14472 15410 20962 27304 60125
60974 67072 79267 83966 92133
4th Prize Rs.200/-
0202 1638 2371 2442 3605 3788 6802
7532 9465 9772
5th Prize Rs.100/-
0065 0262 2573 2958 3105 5796 6612
7399 7471 7716
6th Prize Rs.50/-
0093 1548 2980 4031 6378 8420 9474
0110 1585 3167 4171 6526 8424 9501
0137 1610 3226 4605 6540 8426 9598
0366 1634 3292 4655 6549 8536 9657
0381 1792 3451 4666 6792 8568 9690
0446 1797 3459 5079 7247 8624 9731
0466 1932 3509 5168 7322 8816 9740
0577 1976 3660 5234 7341 8858 9933
0709 1987 3682 5495 7427 9024 9945
0885 2127 3803 5997 7584 9073 9970
0900 2137 3817 6093 7661 9109
1018 2468 3826 6221 7709 9161
1320 2523 3896 6291 7788 9349
1496 2608 3897 6311 8072 9410
1526 2741 4025 6319 8200 9417

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 942783
2nd Prize Rs.7000/- 25631
3rd Prize Rs.3500/-
02609 03179 24699 33036 36136
38059 46979 65296 90516 98182
4th Prize Rs.200/-
0785 1484 2684 5466 6318 6611 7037
7729 8202 8231
5th Prize Rs.100/-
0394 0531 1599 1687 1716 3295 4633
5740 5912 6447
6th Prize Rs.50/-
0108 1289 2831 4714 5781 7402 9249
0131 1399 2835 4759 5945 7665 9425
0135 1411 2842 4783 5961 7762 9491
0197 1497 2879 4855 6016 7784 9537
0391 1527 3048 4901 6480 7811 9569
0419 1568 3125 5134 7041 7836 9641
0481 1678 3163 5157 7129 7990 9666
0638 1679 3222 5283 7144 8019 9786
0697 1909 3352 5289 7231 8057 9907
0783 1987 3353 5333 7268 8196 9984
0841 1993 3515 5353 7270 8420
0977 2269 3793 5383 7341 8566
0998 2396 3938 5448 7350 8574
1187 2533 3977 5524 7384 8581
1286 2764 4248 5553 7393 8592

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:15/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 414935
2nd Prize Rs.7000/- 10554
3rd Prize Rs.3500/-
22522 23699 27714 28661 29243
36472 84795 91306 91757 94427
4th Prize Rs.200/-
0403 0476 2191 2195 2413 5158 5756
5944 6355 9638
5th Prize Rs.100/-
0654 0659 2386 3101 4775 5451 5518
6548 8492 9754
6th Prize Rs.50/-
0045 1462 2744 4120 5280 7230 8807
0161 1540 2807 4392 5491 7235 8902
0256 1597 2992 4432 5515 7260 8996
0450 1646 3056 4440 5667 7345 9004
0502 1737 3090 4573 5919 7410 9087
0505 1897 3129 4593 5973 7465 9213
0689 1934 3291 4653 6078 7493 9479
0827 2047 3395 4865 6214 7737 9517
0866 2332 3469 4895 6344 7800 9671
1004 2487 3520 4901 6650 8181 9819
1126 2490 3647 4940 6748 8533
1172 2535 3738 4945 6829 8556
1277 2582 3774 5089 6922 8587
1330 2625 3778 5092 7044 8605
1380 2692 4030 5216 7213 8625

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 328746
2nd Prize Rs.7000/- 22746
3rd Prize Rs.3500/-
11565 14991 21889 25871 26580
59039 77074 79232 83558 89497
4th Prize Rs.200/-
0286 2732 4042 4961 4995 5717 7162
7676 9262 9630
5th Prize Rs.100/-
1154 1827 2945 3006 3137 3306 4132
5222 5798 7865
6th Prize Rs.50/-
0002 1590 2710 4364 5648 7334 8864
0004 1637 2713 4427 5737 7594 8868
0132 1682 3384 4504 5835 7774 8890
0503 1810 3459 4576 5978 7811 8981
0602 1825 3554 4587 6175 7883 9271
0722 1954 3583 4844 6269 7920 9386
0751 2030 3646 4863 6398 7945 9444
0936 2108 3744 5003 6493 7966 9725
1199 2111 3928 5012 6556 8068 9845
1228 2187 3965 5050 6562 8102 9905
1303 2286 4163 5061 6642 8311
1352 2297 4178 5073 6726 8338
1408 2346 4191 5299 6836 8449
1515 2410 4195 5352 7005 8495
1521 2441 4337 5559 7196 8829

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:15/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 335163
2nd Prize Rs.7000/- 83822
3rd Prize Rs.3500/-
12256 18883 24124 27711 34539
35493 50251 68555 73150 79060
4th Prize Rs.200/-
0746 4783 5002 6086 6092 7047 8233
8482 9732 9744
5th Prize Rs.100/-
2350 3268 3616 5287 5443 5761 6562
7788 8963 9617
6th Prize Rs.50/-
0065 1129 2406 3922 5198 7791 8646
0173 1264 2437 4103 5448 7888 8992
0197 1289 2511 4156 5481 7894 9002
0305 1413 2528 4203 5560 7916 9391
0339 1543 2587 4222 5674 8021 9463
0449 1551 2714 4394 5863 8046 9502
0592 1566 2938 4492 5875 8055 9555
0606 1601 3018 4499 6331 8105 9558
0627 1971 3029 4528 6416 8145 9595
0689 2020 3058 4598 6513 8280 9736
0750 2042 3161 4786 7305 8298
0760 2075 3419 5045 7331 8455
1003 2225 3580 5068 7594 8481
1011 2354 3725 5099 7668 8543
1061 2401 3743 5144 7716 8546

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 561412
2nd Prize Rs.7000/- 11278
3rd Prize Rs.3500/-
11400 17375 24519 27621 35475
43274 57787 63479 65612 84362
4th Prize Rs.200/-
1331 1846 3425 3660 5277 5416 5503
7477 8430 8945
5th Prize Rs.100/-
0101 0901 1414 2127 3232 4009 4932
4985 7798 9616
6th Prize Rs.50/-
0038 2082 3325 5307 6332 7521 9187
0126 2116 3379 5453 6365 7548 9204
0373 2158 3440 5468 6392 7646 9375
0462 2294 3495 5593 6448 7651 9479
0482 2341 3524 5613 6568 8014 9526
0649 2404 3618 5673 6717 8043 9535
0746 2421 3777 5707 6827 8184 9623
1144 2461 3786 5794 7004 8204 9863
1356 2610 4241 5876 7006 8357 9895
1669 3013 4273 5927 7122 8385 9957
1834 3048 4368 5979 7261 8957
1844 3151 4468 6201 7348 9008
1862 3160 4928 6225 7460 9051
2006 3201 5170 6279 7473 9055
2058 3310 5212 6310 7509 9173

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:15/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 622918
2nd Prize Rs.7000/- 42829
3rd Prize Rs.3500/-
25760 33353 36597 37550 43391
45465 46004 48367 72823 81792
4th Prize Rs.200/-
2243 3817 3843 5069 5357 5635 7612
8153 9713 9787
5th Prize Rs.100/-
0368 0886 1042 1576 2219 2539 3745
4694 5609 9957
6th Prize Rs.50/-
0127 1556 3226 4343 6097 7141 8542
0167 1624 3352 4347 6129 7217 8590
0271 1691 3394 4617 6231 7304 8682
0343 1955 3518 4652 6387 7342 9181
0352 2160 3608 4825 6446 7403 9355
0501 2161 3627 4959 6574 7414 9523
0727 2250 3635 5138 6659 7518 9699
1124 2332 3715 5190 6781 7679 9750
1188 2540 3863 5285 6817 7738 9812
1231 2726 3871 5287 6838 8005 9910
1266 2824 3986 5445 6877 8048
1379 2860 4061 5543 7058 8249
1402 2916 4079 5550 7088 8351
1494 3162 4295 5778 7131 8392
1495 3184 4298 5977 7136 8539

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 234815
2nd Prize Rs.7000/- 73690
3rd Prize Rs.3500/-
19536 22890 26609 36752 44442
46837 70491 76284 84724 97338
4th Prize Rs.200/-
0638 1032 2468 2551 2911 5008 5873
6920 7191 7263
5th Prize Rs.100/-
1634 2618 2634 4947 5830 6933 7559
7724 8774 9003
6th Prize Rs.50/-
0060 1462 3081 4346 5782 7907 9151
0152 1470 3146 4378 5810 8019 9215
0255 1662 3161 4403 5818 8022 9243
0396 1747 3290 4462 5897 8142 9445
0746 1791 3382 4543 6148 8147 9455
0766 1801 3424 4622 6154 8207 9797
0803 2145 3491 4702 6163 8358 9804
0896 2223 3515 4737 6507 8436 9810
0954 2299 3565 4833 6532 8572 9848
1053 2310 3590 4912 6591 8610 9895
1084 2383 3907 5002 6823 8686
1104 2607 3996 5167 6926 8838
1220 2879 4142 5337 7005 8841
1295 2921 4146 5727 7647 8853
1342 2976 4300 5734 7658 9077

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:15/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 795599
2nd Prize Rs.7000/- 16812
3rd Prize Rs.3500/-
16355 27408 38739 49533 51297
62140 62961 73859 84501 95246
4th Prize Rs.200/-
2260 4602 4770 4925 5026 5335 5508
6706 8883 9501
5th Prize Rs.100/-
0129 1437 2597 4300 5430 6430 6642
8492 8593 9368
6th Prize Rs.50/-
0077 1333 2646 3675 6192 7807 9158
0102 1349 2742 4005 6267 7818 9166
0109 1551 2801 4377 6280 7847 9226
0115 1663 2925 4538 6294 8104 9253
0151 1899 2952 4553 6298 8170 9311
0312 1980 3007 4667 6458 8424 9373
0357 1996 3090 4978 6494 8523 9398
0490 2006 3234 5040 6546 8534 9545
0573 2186 3390 5043 6660 8590 9569
0989 2315 3420 5351 6908 8605 9705
1096 2360 3449 5581 6925 8700
1145 2552 3479 5781 7197 8975
1151 2578 3565 5970 7243 8978
1307 2583 3596 5982 7246 9003
1327 2632 3668 6063 7452 9102

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 948272
2nd Prize Rs.7000/- 15283
3rd Prize Rs.3500/-
15561 26473 37228 48383 48891
59465 61526 72529 83804 94506
4th Prize Rs.200/-
0940 2280 2681 2995 4397 5600 6395
7250 7578 8210
5th Prize Rs.100/-
0005 0156 5330 5536 6831 8534 8954
9088 9114 9813
6th Prize Rs.50/-
0091 1730 2929 4425 5877 7302 9516
0129 1789 3032 4581 6036 7458 9646
0220 1881 3266 4733 6068 7734 9688
0236 1912 3409 4889 6100 7955 9826
0358 1992 3417 4923 6251 8060 9828
0443 2157 3532 4999 6279 8225 9883
0496 2177 3676 5147 6320 8356 9887
0511 2183 3813 5217 6381 8512 9891
0582 2232 3906 5407 6500 8694 9903
0780 2263 4094 5413 6513 8721 9938
0893 2408 4095 5453 6628 9062
1044 2510 4265 5599 6703 9078
1371 2701 4288 5648 6704 9080
1402 2859 4344 5779 6757 9125
1680 2879 4360 5849 7254 9172

# లక్ష కోట్ల మహాయజ్ఞం

>> కోసం ముందుకొచ్చాయన్నారు.

**శాఖల మధ్య సమన్వయం అవసరం : హౌసింగ్ స్పెషల్ సీఎస్ అజాయ్ జైన్:** 2023 డిసెంబర్ నాటికి మంజూరైన 21 లక్షల ఇళ్లను జగనన్న కాలనీలలో పూర్తి స్థాయి మౌలిక వసతులతో పూర్తి చేసేందుకు హౌసింగ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్‌శాఖ,ప్రజావైద్యం, పంచాయితీ రాజ్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలి. గ్రామ/వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న కొందరు ఇంజినీర్లు ఇళ్ల నిర్మాణాల అంశంతమ పరిధిలోనిదికాదన్నట్టు వ్యవహరిస్తున్నారు.అలాంటి వారిపైచర్యలు తీసుకుంటాం.

**గుంతకల్లులో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సమస్యలు పరిష్కరించండి : ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి**

గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారి ఇళ్ల స్థానాల్లో తిరిగి ఇతరులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇళ్లు కోల్పోయిన వారికి గతంలో లబ్దిదారులుగా ఉన్నట్టు ఆన్‌లైన్ రికార్డులు చెబుతున్నాయి. దాంతో ఇల్లు కోల్పోయిన వారికి ఇళ్ల పట్టా ఇవలేని పరిస్థితివచ్చింది. అలాంటి కుటుంబాలు 4వేల వరకు ఉన్నాయి. వారికి న్యాయం చేయండి. కామారపల్లిలో ఇచ్చిన పట్టాల్లో భౌగోళిక కారణాల వల్ల ఇళ్లు నిర్మించుకోలేని పరిస్థితి ఉంది. కొడిమి, ఉప్పర పల్లి గ్రామాల్లో కోర్టు కేసుల వల్ల ఇళ్ల నిర్మాణాలు జరగడం లేదు. ఇటువంటి చోట ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో పట్టాలు ఇచ్చే అవకాశం పరిశీలించాలి. మొదటి ఫేజ్‌లో ఓటిఎస్ కట్టనివారు ఇప్పుడు కడతామని ముందుకు వస్తున్నారు. వారి కోసం టతిరిగి ఓటిఎస్ సెకంట్ ఫేజ్ నిర్వహించాలి. **డంప్ యార్డులు ప్రతి మండలంలో ఉండాలి : ఎమ్మెల్సీ శివరామిరెడ్డి:** లే అవుట్‌లలో నిర్మాణ వ్యయం ఖర్చు తగ్గించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ఇసుక డిపోలు కాలనీలకు దగ్గరగా ఉండే లా చూడాలి. ఈ కార్యక్రమంలో ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, వై.వెంకట్రామిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఃత, ఆహుడా చైర్ పర్సన్ మహాలక్ష్మి శ్రీవాస్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహితీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసౌకర్యాలు

>> కళాశాలల ఏర్పాటు,వాటిని నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణ తదితరంశాల ప్రగతిపై ముఖ్యమంత్రి జగన్ సంబంధింత అధికార యంత్రాంగం నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉదో ్యగాలకు స్దానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశాల్లో చట్టం తీసుకుని వచ్చామన్నారు. సృజనాత్మకరంగంలో రాష్ట్రీయ, జాతీయ.అంతర్జాతీయ రంగాల్లో రాణించడానికి అవకాశం పెరుగుతుందన్నారు.సింగపూర్ పాలిటెక్నిక్, జీఐజెడ్,వాన్ హాల్ లారెన్‌స్టైన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్దల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్దలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ, టీసీఎస్,ఐబీఎం,బియోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు.ఆర్ధికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్దం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు.హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కుడా ఏసీలు,ప్లంబింగ్,భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు.తద్వారా భారీగా ఉద్యోగవకాశాలు వస్తున్నాయన్నారు.ఆ ప్రక్రియను కొనసాగిస్తునే యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామనా న్నరు. పారిశ్రామికాభివృద్ధి దృక ్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

# కొత్త ప్రపంచాన్ని సృష్టించుకుందాం

>> ఇంధన సరఫరాపై ఎలాంటి ఆంక్షలు, పరిమితులను మనం ప్రోత్స హించకూడదని, ఎనర్జీ మార్కెట్లో స్థిరత్వాన్ని తీసుకురావాలని కూడా ఆయన అన్నారు. ఇక పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ ఇంధనానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. 2030 నాటికి మా విద్యుత్తులో సగం పునరు త్పాదక వనరుల నుంచి ఉత్పత్తి అవుతుంది. పునరుత్పాదక వనరుల ఇంధన ఉత్పత్తి కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్థిరమైన సాంకేతికతను అందించడం, ఆర్థికంగా అండగా ఉండడం ముఖ్యం అని మోడీ వెల్లడించారు. అయితే ప్రపంచంలో నేడు చాలా చోట్ల ఆహార, ఆర్థిక సంక్షోభాలు ఏర్పడ్డాయని, దీని వల్ల ఎంతో మంది క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారని కూడా ఆయన అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించడంలో ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు కూడా విఫలమవుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అలాంటి వారికి అండగా నిలబడేందుకు ఈ జి-20 వేదికగా కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరాన్ని మోడీ చెప్పారు.

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలు. చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణ సూచన. శుభ కార్యాలకు హాజరవుతారు.

**సింహం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వివాదాలు సమసిపోతాయి.

**కన్య:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాలకు హాజరవుతారు. వృధా కాలక్షేపం మంచిది కాదు.

**వృశ్చికం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. కుటుంబ ఖర్చులు అధికం.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** చర్చలు ఫలిస్తాయి. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**కుంభం:** పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**మీనం:** స్త్రీలకు స్థిరాస్తి కలిసొస్తుంది. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.08కోట్లు

మరణాలు-66.16 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 474

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 25

మృతులు -0

# అలిపిరి వద్ద నిశిత తనిఖీలు!

## ఎలాంటి నిషేధిత వస్తువులు, అన్యమత స్టిక్కర్లున్నా అనుమతి 'నో'



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవై కుంఠమ్ ఏడుకొండలకు ప్రధాన ప్రవేశద్వారం తిరుపతి అలిపిరి ప్రాంతంలో ఉన్న సప్తగిరి తనిఖీ కేంద్రంలో ఇకపై ప్రతి వాహనాన్ని,ప్రతి బ్యాగ్‌ను భద్రత సిబ్బంది నిశిత తనిఖీలు చేసిన తరువాత కొండకు అనుమతించేలా మరింత కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే అలిపిరి తనిఖీ కేంద్రంలో ప్రతి వాహనం, భక్తుడిని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత తిరుమలకు అనుమతిస్తున్నా అడపాదడపా అవాంఛనీయసంఘటనలు, కొన్ని నిషేధిత వస్తువులు, అన్యమతస్టిక్కర్లతో ఉన్న వాహనాలు కొండపైకి చేరుకుంటున్నాయి. దీనివెనుక భద్రత సిబ్బంది పనితీరు వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇదే నేపథ్యంలో సోమవారం ఉదయం అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం దాటుకుని తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఓ కారు తిరుమలకు రావడం, ఆ వాహనం ముందు అద్దంపైభాగంలో అన్యమత దేవుని పేరుతో స్టిక్కర్ ఉండటం సంచలనం కలిగించింది. నిత్యం యాత్రికుల రద్దీతో ఉండే పాంచజన్యం ప్రాంతంలో స్థానికులు గమనించి నిఘాభద్రత సిబ్బందికి సమాచారం అందించడంతో ఆ వాహనానికి ఉన్న స్టిక్కర్‌ను తొలగించడంతో వివాదం సద్దుమణిగింది. ఇలా తరచూ నెలలో ఒకటిరెండు సార్లు అన్యమత స్టిక్కర్లు, ప్రతిమలున్న వాహనాలు తిరుమలకు చేరుకొంటుండటంపై తనిఖీ డొల్లతనం వ్యక్తమవుతోంది. అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాల తనిఖీ, కొద్దిపాటి వైఫల్యాల చక్కదిద్దడానికి సివిఎస్‌ఓ నరసింహకిశోర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇకపై అలిపిరి వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీ చేసిన తరువాత కొండపైకి అనుమతించాలని భద్రత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దీంతో తప్పనిసరిగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి ఆ వాహనంలో ఎటువంటి ఇబ్బంది లేదని తెలిసిన తరువాత టోల్‌గేట్ దాటుకుని ముందుకు కదలనుంది.

**కిలోమీటర్లు బారులుతీరినప్పుడే ఇబ్బంది!:** సాధారణంగా తిరుమలకు రోజువారీగా 80వేల మంది వరకు యాత్రికులు వస్తే వారిలో 40శాతం మంది వారివారి సొంతవాహనాల్లో, అద్దె వాహనాల్లో కొండపైకి వస్తున్నట్లు అంచనా. ఈ లెక్కన ప్రతిరోజూ తిరుమలకు నాలుగుచక్రాలవాహనాలు మూడువేలవరకు వస్తున్నట్లు చెబుతున్నారు. ఈ వాహనాలను తెల్లవారుజామున 3.30గంటల నుంచి అర్థరాత్రి 12గంటల వరకు తనిఖీ చేస్తుంటారు. వారాంతంలో, ఏదేని పర్వదినాల్లో భక్తుల రద్దీ మరింతపెరిగితే వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. అలిపిరి తనిఖీ కేంద్రంలో కిలోమీటర్లు మేర వాహనాలు బారులుతీరి నిలబడతాయి. రద్దీ ఎక్కువైనపుడు వాహనాల తనిఖీ, యాత్రికుల లగేజీల తనిఖీలు కొంత క్లిష్టమే. ఇదేగాక ఆర్టీసి బస్సులు కూడా ఈ తనిఖీలకు మినహాయింపు లేదు. వాహనాల సంఖ్య పెరిగితే తనిఖీ చేయడం భద్రత సిబ్బందికి తలకుమించిన భారమే. దీంతో అరకొర వాహనాలను నామమాత్రంగా తనిఖీ చేసి పంపేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. అయితే ఇకపై వాహనాలతనిఖీ కాస్త ఆలస్యమైనా నిశితంగా తనిఖీ చేసిన తరూవాత కొండెక్కించాలని టిటిడి ఉన్నతాధికారుల ఆదేశాలు.

## రెవెన్యూ స్పోర్ట్సు పేరుతో లక్షలాది రూపాయల కుంభకోణం

**విజయవాడ, నవంబరు 15, ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా గుంటూరులో నిర్వహించిన రెవిన్యూ స్పోర్ట్సులో విఆర్‌ఎ నుండి డిప్యూటీ కలెక్టర్ల వరకు పాల్గొంటున్నారని తప్పుదోవలో ప్రభుత్వం నుండి 30 లక్షలు, ఎంతోమంది ఇండస్ట్రీ వ్యాపారులు, రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు మరియు రాష్ట్రంలోని పలు తహాశీల్దారులు ఇతర డిపార్ట్‌మెంట్‌ల నుండి ఎపిఆర్‌ఎస్‌ఎ, ఎపిజెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు లక్షల రూపాయలు వసూలు చేసి అటు ప్రభుత్వాన్ని, ఇటు ఉద్యోగుల్ని మోసం చేశారని, ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ ఏసిబి సిఐడి అధికారులతో ఈ అవినీతిని విచారణ జరిపించాలని రెవిన్యూ జెఎసి చైర్మన్ వాస దివాకర్, ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు, ఏపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షులు ఎం పెద్దన్న డిమాండ్ చేశారు. రెవిన్యూ ఉద్యోగులు తీవ్ర పని వత్తిడితో ఇబ్బందులకు గురవుతుంటే డిఎ బకాయి, సరెండర్ లీవ్ అమౌంట్, దాచుకున్న డబ్బులు గురించి ప్రస్తావించకుండా, తీసేసిన మాజీల్ని కొంతమందిని తనతో తిప్పుకుంటూ సంఘ అధ్యక్షులని చెప్పుకుంటున్నారన్నారు. గతంలో కూడా విజయవాడలో రెవెన్యూ భవనం కడతానని రెవెన్యూ ఉద్యోగుల నుండి లక్షలాది రూపాయలు కాజేశారని, స్పోర్ట్సు పేరుతో 13న జరిగే సర్వే ఎగ్జామ్స్ వాయిదా వేయమనడం అసమంజ సమని, అదే రోజున మా మాట మన్నించి ఉమ్మడి కడప అనంత పురం కర్నూలు జిల్లా నుంచి 725మంది ఎగ్జామ్స్ అటెండయ్యారని, ఏ ఒక్కరూ స్పోర్ట్సులో పాల్గొనలేదని, రెవిన్యూ ఉద్యోగ సంఘ నాయకుడిగా చెలామణి అవుతూ కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరుతున్నామన్నారు.

# ఆలమూరు లేఔట్‌కు వచ్చి చూడండి!

### పవన్ కల్యాణ్ ఎక్కడ పోటీ చేసినా చిత్తుగా ఓడిపోతారు
### బాబు, లోకేష్‌లు కూడా ఓటమే: మంత్రి జోగి రమేష్

**అనంతపురం, నవంబరు 15 ప్రభాతవార్త బ్యూరో:** జగనన్న లే ఔట్లలో ఇళ్ల నిర్మాణాలు జరగలేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ ఒకసారి అనంతపురం రూరల్ మండలంలో ఆలమూరు జగనన్న లేఔట్‌కు వచ్చి చూడాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మండి పడ్డారు. మంగళవారం ఎమ్మెల్యేలు తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ప్రభుత్వ వైద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ అజయ్ జైన్, కలెక్టర్ నాగలక్ష్మి, వైకాపా నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి తదితరులతో కలిసి మంగళవారం ఆలమూరు జగనన్న లేఔట్‌ను పరిశీలించారు. ముందుగా లబ్దిదారులతో మాట్లాడారు. ఇల్లునిర్మించుకుంటున్న లబ్దిదారులతో సంతోషం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లకు అవసరమైన సిమెంట్‌పెళ్లలు తయారీకి ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీని మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సంస్థపై ఎల్లో మీడియా తప్పుడు కథనాలు రాసిందన్నారు. ఎక్కడైనా ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు నిరూపిస్తారా? ఆ సత్తా మీకుందా? అని మంత్రి ప్రశ్నించారు. ఛాలెంజ్ చేస్తున్నామన్నారు. పేమెంట్లు లబ్దిదారుల అకౌంట్లలో జమ అవుతాయన్నారు. అది కూడా తెలుసుకోలేని పనికి మాలిన మీరు ఏదో జరిగిపోతోందంటూ మొదటిపేజీ వార్తలు రాయిస్తూ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రకు తెర తీశారన్నారు. ప్రజలు మిమ్మల్ని క్షమించరన్నారు. జగనన్న పేదల కోసం కొనుగోలుచేసిన లే ఔట్లలోకి వచ్చి మాట్లాడేందుకు సిగ్గు లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ అండ్‌కో ఎంత మంది కలిసి వచ్చినా జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయి జగన్ ప్రభుత్వాన్ని ఇంచు కూడా కదలించలేదన్నారు. ఇది రాసిపెట్టుకోండి.. 151 నుంచి 175 స్థానాల్లో గెలవబోతున్నామన్నారు. కుప్పంలో చంద్రబాబు, వాళ్ల అబ్బాయి మంగళగిరిలో, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ భీమవరం, గాజువాకల్లో ఎక్కడ నిలబడినా చిత్తుచిత్తుగా వైకాపా అభ్యర్థుల చేతుల్లో ఓడిపోతారన్నారు.



లబ్దిదారులతో మాట్లాడుతున్న గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్

## నేడు విజయవాడలో మార్నింగ్ షోలు బంద్

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** హీరో కృష్ణ ఆకస్మిక మృతికి సూచకంగా విజయవాడలో బుధవారం ఉదయం సినిమా హాళ్లను బంద్ చేస్తున్నారు.నటశేఖరుని మృతికి సంతాపంగా ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. కృష్ణ అభిమానులు విజయవాడ బుధవారం పలు సంతాప కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు, కృష్ణ మరణం పట్ల పలువురు రంగస్థల,చలనచిత్ర నటులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు.

ఉమాదేవి,వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీత నాయుడు గోపి, రంగస్థల చిత్ర నటుడు పిళ్ళా ప్రసాద్, పాతతరం కథానాయకుడు హృదయరాజ్ రంగస్థల చలనచిత్ర నటులు సంజీవి,బాకీ సంజీవరావు, ఎక్స్‌రే సాహిత్యసాం స్కృతిక సంస్థ వ్యవస్థాపకులు కొల్లూరి,నవ్యాం ధ్రరచయితల సం ఘం అధ్యక్ష,కార్యదర్శులు బిక్కి కృష్ణ, కలిమిశ్రీని, రాష్ట్ర శాసనసభ మాజీ ఉప సభాపతి మండలి బుద్ద ప్రసాద్,ఆంధ్రా ఆర్ట్స్ గోళ్ళ నారాయణరావు,అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్,మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, మంత్రులు జోగి రమేష్, వేణుగోపాల్ తదితరులు తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ఇక కృష్ణ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు సీఎం జగన్ హైదరాబాద్ బయలుదేరి వెళ్తున్నారు.

## డబ్బులిస్తే ఉద్యోగాలంటూ మోసగించే వారున్నారు జాగ్రత్త

### ఎపి హైకోర్టు రిజిస్ట్రార్ ఆలపర్తి గిరిధర్

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** హైకోర్టు పేరుతో ఒక కల్పిత సర్క్యులర్, అపాయింట్‌మెంట్ లేటరుపై అప్పటి రిజిస్ట్రార్(పరిపాలన) సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు గుర్తించామని,ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ ఆలపర్తి గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు.వాస్తవానికి అలాంటి సర్క్యులర్,అపాయింట్ మెంట్ లేటరును హైకోర్టు జారీ చేయలేదని స్పష్టంచేసారు. సదరు మోసగాళ్ళను న్యాయస్థానం ముందు హాజరుపర్చడానికి హైకోర్టు తుళ్ళూరు పోలీసుకు పిర్యాదు చేసిందని తెలిపారు.డబ్బులిస్తే ఉద్యోగాలిపిస్తామని,రిక్రూట్‌మెంట్ ప్రక్రియను ప్రభావితం చేస్తామని చెప్పే మోసపూరిత మాటలు నమ్మి అభ్యర్థులు ఎవరు మోసపోవద్దని హైకోర్టు సూచించిందన్నారు.అభ్యర్థులను ప్రభావితం చేసేలా రిక్రూట్‌మెంట్ ప్రక్రియపై కామెంట్లు చేయడం, పేర్లను ప్రస్తావించి డబ్బులు చెల్లించడానికి ప్రోత్సహించడం వంటి చేయడానికి ప్రయత్నించే మోసగాళ్ళప విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. ఏదైనా తప్పుడు వార్తలు, సమాచారాన్ని పోస్ట్ చేయ డం లేదా స్ప్రెడ్ చేసే వారిపై ప్రాసిక్యూషన్‌కు అవకాశం ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది.

## మరో 30 యేళ్లు మనదే అధికారం

### పార్టీ విశాఖ కార్యకర్తల సమావేశంలో సిఎం జగన్

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో మూడు దశాబ్దాలకు మన ప్రభుత్వానికి డోకాలేదని వైఎస్ జగన్మోహనరెడ్డి పూర్తి ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేసారు.ఎవ్వరో, ఎవో,ఎవో విప్రచారాలు చేసారని,మనకు ఎదో అవుతుందని పగటి కలలు కంటుంటారన్నారు. మనం మంచి చేస్తున్నాం,జనం మనతో ఉంటారన్నారు.పేదలకు సొంత ఇంటిని కల్పించాలనే ప్రయత్నాలకు అడ్డంగా నిలిచిన వారికి ప్రజలు నమ్మతారని వారు భ్రమల్లో మునిగి తేలుతున్నారన్నారు.కట్టుకథలు ప్రచారం చేసే వ్యక్తులను, విపక్షాల అనుకూల ప్రసార మాధ్యమాలను పట్టించుకోవద్దన్నారు.గత సార్వత్రిక ఎన్నికల్లో ఇంత కన్నా ఎక్కువ చేసారని,మన మీదలేని ఆబండాలు వేసారన్నారు.మనం ప్రజలకుఇచ్చిన వాగ్దానాలను నేరవేరుస్తామని స్పష్టం చెప్పామన్నారు.నవరత్నాల ప్రణాళికను విడుదల చేసామన్నారు.వారు నమ్మిఓటువేసారని,మనం ఇచ్చిన హామీలనే 95శాతం పూర్తి చేసామన్నారు.వాగ్దానం చేస్తే నేరవేరుస్తామన్న ప్రజల నమ్మకాన్ని నిజంచేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయంలో విశాఖ నార్త్ నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అయ్యారు.నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు.సంక్షేమ పథకాలుపై సవివరంగా చర్చించారు.అర్హులైన లబ్దిదారులకు వాటి ఫలాలు లభించాయా లేదా అని తెలుసుకున్నారు.మనం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శక విధానాలను అమలు చేస్తున్నామన్నారు.ప్రజలు మనం మాటలు చెప్పేవారిమి కాదని నమ్ముతున్నారన్నారు. ఆ విశ్వాసాన్ని తాము నిలబెట్టుకోవాలన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలని మనం వార్డు, గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామ న్నారు. పారదర్శకంగా పాలన చేస్తున్నామన్నారు. మన ప్రభుత్వంలో పారదర్శకవల్ల ప్రతి ఇంటికి న్యాయం జరుగుతుందన్నారు.ప్రతి ఇంటి పథకాలు చేరుతాయన్నారు.విశాఖ పట్టణం రాష్ట్రంలో అన్నింటికన్నా పెద్ద నగరం, విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కుడా 76శాతం ఇళ్ళలో మన పథకాలు కన్పిస్తాయన్నారు. దాదాపు 1.05 లక్షల ఇళ్ళ ఉంటే దాదాపు 80వేల ఇళ్ళకు పథకాలు అందాయనే పారదర్శకత కన్పిస్తోందన్నారు.మనం అంతా కలిసికట్టుగా అంటే నేను,మీరు ఒక్కటై పనిచేస్తే 175కు 175 సీట్లు సాధిస్తామన్నారు. మనం బలీయంగా ఉన్నామని, ఎక్కడ మనలో ఆత్మస్థయిర్యం చెదరకుడదన్నారు.

## వైభవంగా తిరుచానూరు పద్మావతి కార్తీక బ్రహ్మోత్సవాలు

### 24న గజవాహనం, 25న గరుడవాహనం, 28న పంచమీతీర్థం



**తిరుమల,నవంబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలో సప్తగిరులైప కొలువైన కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరునికి బ్రహ్మోత్సవాలు జరిపించే తరహాలోనే ,స్వామివారి దేవేరి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు టిటిడి సిద్ధమైంది. ఈ కార్తీకమాస బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. ఈనెల 20వతేదీ నుంచి 28వతేదీ వరకు ఎంతో పవిత్రంగా, అంగరంగవైభవంగా జరగనున్న పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు శుభ సూచకంగా మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపట్టారు. ఎంతో భక్తిశ్రద్ధలతో, పవిత్రంగా ఈ కార్యక్రమాన్ని ముగించడంతో అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శనివారం సాయంత్రం అంకురార్పణ, ఆదివారం 20వ తేదీ ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాల ఘట్టం మొదలవుతుంది. తొలిరోజు సాయంత్రం తొలి వాహనంగా పద్మావతిఅమ్మవారికి చిన్నశేషవాహనం నిర్వహిస్తారు. ఐదుతలల బంగారు శేషునిపై అమ్మవారు విహారిస్తారు. ఈనెల 21వతేదీ సోమవారం ఉదయం పెద్దశేషవాహనం, రాత్రి హంసవాహనం, 22న ఉదయం ముత్యపుపందిరివాహనం, రాత్రి సింహవాహనం, 23న ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి హనుమంత వాహనం, 24న ఉదయం పల్లకీ ఉత్సవం, సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తికి వసంతోత్సవం, రాత్రి గజవాహనం, 25న ఉదయం సర్వభూపాలవాహనం, రాత్రి గరుడవాహనం,26న ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 27న ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 28న సోమవారం ఉదయం పంచమీతీర్థం, రాత్రి ధ్వజావరోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. తిరుమలేశునికి జరిపించే తరహాలోనే తిరుచానూరు పద్మావతి అమ్మవారికి కూడా తొమ్మిదిరోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఐదవరోజు రాత్రి గజవాహనం, ఆరవ రోజురాత్రి గరుడసేవ, చివరగా తొమ్మిదవరోజు ఉదయం పద్మపుష్కరిణిలో పంచమీతీర్థం ఎంతో విశిష్టమైనవి. ఈ మూడు రోజులు తిరుపతి పరిసరాల్లోని గ్రామాలనుంచేగాక తమిళనాడు, నెల్లూరు, కడప జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. గత మూడు సంవత్సరాలుగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఏకాంతంగా జరిపించడంతో ఈ ఏడాది భక్తుల మధ్య అమ్మవారి వాహనసేవలు జరగనున్నాయి.తిరుచానూరును టిటిడి అంగరంగవైభవంగా ముస్తాబుచేస్తోంది. భక్తులను ఆకట్టు కునేలా విద్యుద్దీపాలంకరణ, పచ్చనితోరణాలు, స్వాగతద్వారాలు ఏర్పాటుపనులు చురుగ్గా సాగుతు న్నాయి. అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై స్వయంగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం,సివిఎస్‌ఓ నరసింహ కిశోర్, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం పర్యవేక్షిస్తున్నారు.ఈ ఏడాది అశేషసంఖ్యలో భక్తులు తరలిరానున్నందున అందుకు తగ్గట్లు ఏర్పాట్లు, అన్నప్రసాదం తదితర వాటిని చేపడుతున్నారు.

## కొండపై పెరిగిన భక్తులు

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం సెలవులుముగిసినా మంగళవారం ఉదయానికి మళ్లీ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఉదయం 7గంటల సమయానికి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 2లో కంపార్టుమెంట్లన్నీ నిండిపోయాయి. పెరిగిన భక్తుల రద్దీతో స్వామివారి సాధారణ సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతోంది. సమయ నిర్దేశిత సర్వదర్శనం టోకెన్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సుమారు ఆరు గంటల సమయం పడుతోంది. సాయంత్రానికి సర్వదర్శనంలో 52వేలమంది భక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శనం చేసుకున్నారు.

## మినీని ఢీకొట్టిన లారీ, ఇద్దరు కూలీలు దుర్మరణం





ప్రమాదానికి గురైన మినీ లారీ, గాయాలైన వారు చికిత్స పొందుతున్న దృశ్యం

**కావలి రూరల్(నెల్లూరు), నవంబరు 15 ప్రభాత వార్త:** బతుకుదెరువు కోసం పొట్టచేతపట్టుకొని తమ స్వస్థలాలను వదిలి జీవనోపాధి కోసం వెళ్లిన 20 మంది కూలీలు మినీ లారీలో తిరిగి స్వగ్రామాలకు వస్తుండగా శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నుండి ఒంగోలువైపు వెళ్తున్న గుర్తుతెలియని లారీ అతివేగంగా మినీలారీని వెనుక నుంచి కావలి జాతీయ రహదారి తుమ్మలపెంట ఫ్లైవోవర్ బ్రిడ్జి సమీపంలో ఢీకొట్టింది.ఈప్రమాదంలో కూలీలుకొండమోది ఆదాము (45), దగ్గుమళ్ళ యోకోబులకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. మంగళవారం వేకువజామున ఈ ప్రమాదం జరిగింది. కూలీల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలావున్నాయి. బాపట్లజిల్లా పర్చూరు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన 20మంది వ్యవసాయకూలీలు తమ స్వగ్రామానికి మినిలారీలో బయలుదేరారు. మినీలారీలో నాయుడుపేటకు చెందిన లారీడ్రైవర్ గిరిబాబుతో కలిసి వెళ్తుండగా మార్గమధ్యంలోని కావలిజాతీయరహదారి తుమ్మలపెంట ఫ్లైవోవర్ బ్రిడ్జి సమీపంలో మంగళవారం వేకువజామున 2.30గంటల సమయంలో కాలకృత్యాల కోసం ఆపారు. ఆ సమయంలో నెల్లూరు నుండి ఒంగోలు వైపు వెళ్తున్న గుర్తు తెలియని లారీ అతివేగంగా వచ్చి మినీలారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొండమోది ఆదాము, దగ్గుమళ్ల యోకోబులకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. కొండమోది జ్యోతి, సారమ్మ, బాలయపల్లి దావీదు, బల్లాపల్లి పరిశుద్ధ, దాసరి పాప, దాసరి పోలయ్య, కనపర్తి బుల్లెమ్మ, చీకటి రత్నకుమారి, కొండమోది లూధియాలను బలమైన గాయాలయ్యాయి. వీరిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న కావలి డిఎస్పీ యం.వెంకట రమణ, కావలి రూరల్ సర్కిల్‌ఇన్స్‌పెక్టర్ రాజేష్, వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కావలి రూరల్ ఎస్‌ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగులో మల్టీస్టారర్ చిత్రాల మొనగాడు కృష్ణ

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/తడ**

ఆంధ్రా జేమ్స్‌బాండ్‌గా, సూపర్‌స్టార్‌గా పేరుప్రఖ్యాతులు పొందిన నటశేఖర కృష్ణ తెలుగు సినిమా చరిత్రలో మల్టీస్టారర్ మొనగాడుగా గుర్తింపు పొందారు. సాధారణంగా హిందీ చిత్రాలలో ఎక్కువమంది హీరోలు కలిసి నటిస్తుంటారు. అయితే తెలుగులో ఈ ఒరవడిని కొనసాగించిన వారిలో కృష్ణ ముందున్నారు. తెలుగు సినిమా రంగంలో ఎన్నో సంచలనాలకు ప్రథముడుగా చెప్పుకుంటున్న కృష్ణ మల్టీస్టారర్ల సినిమాలలోనూ మొనగాడే. తనకన్నా ఎక్కువ ప్రజాదరణ కలిగిన హీరోలతోపాటు తనతో సమానమైన హీరోలతోనూ, తనకన్నా తక్కువ ప్రజాదరణ కలిగిన హీరోలతోనూ కలిసి ఆయన నటించారు. రామారావు, రంగారావుల నుంచి రవితేజ దాకా, అక్కినేని నుంచి ఆది, ఆలీల దాకా ఆయన ఇతర హీరోలతో అనేక చిత్రాల్లో నటించారు. తెలుగు చలనచిత్రాల్లో కృష్ణకు ఉన్న ప్రత్యేకతలలో తాను హీరోగా నటించిన మూడో వంతు సినిమాల్లో ఇతర హీరోలతో కలిసి నటించడం ఒకగొప్ప విషయం ఎన్‌టీఆర్‌తో స్త్రీజన్మ, నిలువు దోపిడి, విచిత్ర కుటుంబం, దేవుడు చేసిన మనుషులు, వయ్యారి భామలు వగల మారి భర్తలు చిత్రాల్లో కృష్ణ కలిసి నటించారు. ఏఎన్ఆర్‌తో మంచికుటుంబం, అక్కాచెల్లెలు, హేమాహేమీలు,గురుశిష్యులు, ఊరంతా సంక్రాంతి, రాజకీయచదరంగం సినిమాలలో నటించారు.

**శోభన్‌బాబు జోడీ హిట్ కాంబినేషన్:** తన సమకాలీకుడైన శోభన్‌బాబుతో కృష్ణ అనేక మల్టీస్టారర్ సినిమాల్లో నటించారు. మంచిమిత్రులు, పుట్టినిల్లు మెట్టినిల్లు, గంగామంగ, కురుక్షేత్రం, మండేగుండెలు, కృష్ణార్జునులు, ముందడుగు, ఇద్దరు దొంగలు, మహాసంగ్రామం వంటివి ఇందులో ఉన్నాయి. కాంతారావుతో ఇద్దరూ హీరోలుగా ఇద్దరు మొనగాళ్లు, బొమ్మలు చెప్పిన కథ, ప్రేమజీవులు వంటి సినిమాల్లో కృష్ణ నటించారు. కృష్ణంరాజుతో మనుషులు చేసిన దొంగలు, అడవి సింహాలు, యుద్ధం, విశ్వనాథ నాయకుడు, ఇంద్రభవనం, సుల్తాన్ వంటి మల్టీస్టారర్ చిత్రాల్లో నటించారు. తనతో ఒకప్పుడు సరిసమానంగా హీరోలుగా నటిస్తున్న హరనాథ్ (మాఇంటి దేవత), రామకృష్ణ (మల్లమ్మకథ) వంటి సినిమాల్లో నటించారు. అసలు కృష్ణహీరోగా తన ప్రస్థానం మొదలుపెట్టిన తొలి సినిమా తేనెమనసులు కూడా ఇద్దరు హీరోలతోనే వచ్చింది. అందులో కృష్ణతో పాటు నటించిన రామమోహన్ ఆ తర్వాత కన్నెమనసులు, ప్రైవేటు మాస్టారు,అన్నదమ్ములు వంటి సినిమాల్లో నటించారు.మురళీమోహన్ (దొంగలదోపిడీ), చంద్రమోహన్ (పాడిపంటలు), శ్రీధర్ (కృష్ణావతారం), గిరిబాబు (సింహగర్జన) తదితర సహనటులతోనూ ఆయన అనేక సినిమాలు చేశారు.



**పాత తరంతో:** కృష్ణ సినిమా హీరో అయ్యేటప్పటికే ఒక వెలుగు వెలుగుతున్న ఎస్‌వీ రంగారావుతోనూ ఆయన మల్టీస్టారర్ చిత్రాల్లో చేయడం విశేషం. అందులో కత్తుల రత్తయ్య, బందిపోటు భీమన్న, జగత్ కిలాడీలు, లక్ష్మీనివాసం వంటివి ఉన్నాయి. గుణచిత్ర నటుడు గుమ్మడి ప్రధాన పాత్రధారులుగా వచ్చిన నేనూ మనిషినే, ఏకలవ్యలలోనూ నాగభూషణం ప్రధానపాత్రగా వచ్చిన ప్రజానాయకుడులోనూ, కైకాల సత్యనారాయణ తనతోపాటు ఢీ అంటే ఢీ అన్న పాత్రలో మామా అల్లుళ్ల సవాల్, తండ్రీ కొడుకుల ఛాలెంజ్ తదితర చిత్రాల్లోనూ కృష్ణ నటించారు.

**శివాజీ, రజనీలతో:** తెలుగు సినిమాల హీరోలతోనే కాకుండా తమిళ చిత్రాల్లో అత్యధిక ప్రజాదరణ కలిగిన హీరోలతోనూ కృష్ణ తెలుగులో మల్టీస్టారర్లు చేశారు. శివాజీ గణేశన్‌తో నివురుగప్పిన నిప్పు, బెజవాడ బొబ్బిలి, విశ్వనాథ నాయకుడు చిత్రాల్లో పోటాపోటీగా నటించగా, రజనీకాంత్‌తో అన్నదమ్ముల సవాల్, ఇద్దరూ అసాధ్యులే, రామ్ రాబర్ట్ రహీమ్ వంటి మల్టీస్టారర్స్ చేశారు. తన సినీ జీవితంలో ఏకైక పరభాషా చిత్రం అయిన మల్లన్న (తమిళంలో కందస్వామి) చిత్రంలో విక్రమ్‌తో పాటు కలిసి నటించారు.

**చిరంజీవి ఆ తర్వాత:** తెలుగు సినిమా చరిత్రలో కృష్ణ తరువాత తరం కొత్త రికార్డులు సృష్టిస్తున్నప్పటికీ తన మల్టీస్టారర్ హవా తగ్గలేదు. అప్పుడప్పుడే సత్తా చాటుతున్న చిరంజీవితో తోడుదొంగలులో నటించారు. చిరంజీవి తమ్ముడు నాగబాబుతో విష్ణు సినిమాలో మల్టీస్టారర్ చేశారు. ఎన్‌టీఆర్ తనయులు హరికృష్ణతో శ్రావణమాసంలోనూ, బాలకృష్ణతో సుల్తాన్‌లోనూ కృష్ణ కలిసి నటించారు. మరో తరం నందమూరి వంశానికి చెందిన తారకరత్నతో తారక్‌లో కలిసి నటించడం విశేషం. అక్కినేని వారసుడు నాగార్జునతో వారసుడు మల్టీస్టారర్ చేశారు. వెంకటేష్‌తో హీరోగా నటించకపోయినా త్రిమూర్తులు అనే చిత్రంలో ఒక పాటలో వెంకటేష్‌తో కలిసి చేశారు. ఇక హీరో, విలన్ పాత్రల్లో అనేక చిత్రాల్లో కృష్ణతో నటించిన మోహన్‌బాబుకు కూడా కొన్ని మల్టీస్టారర్స్ ఉన్నాయి. అందులో దొంగలకు దొంగ, అల్లుడు దిద్దిన కాపురం వంటివి గుర్తుంచుకోదగ్గవి. ఇక రాజశేఖర్‌తో రవన్న, సుమన్‌తో సంభవం, దాదాగిరి, చంద్రవంశం, వడ్డే నవీన్‌తో అయోధ్య, హాస్య నటులు రాజేంద్రప్రసాద్‌తో బ్రహ్మాస్త్రం, రవితేజతో బలాదూర్ వంటి సినిమాల్లో కృష్ణ నటించారు. అదేవిధంగా భానుచందర్‌తో రైతు భారతం, శ్రీకాంత్‌తో సేవకుడు, రాజకుమార్‌తో పచ్చని సంసారం, ఆలీతో గుండమ్మగారి మనవడు, ఆది సాయికుమార్‌తో సుకుమారుడు తదితర సినిమాలు ఉన్నాయి.

**తనయులతో మల్టీస్టారర్లు:** హీరో కృష్ణ ఇండస్ట్రీని ఏలుతున్నప్పుడే హీరోలుగా ఆరంగేట్రం చేసిన తనయులతోనూ మల్టీస్టారర్లు చేశారు. తన జీవన సహచరిణి విజయనిర్మల కుమారుడు నరేష్‌తో సాహసమే నా ఊపిరి, ప్రజల మనిషి, కృష్ణ పరమాత్మ, రెండు కుటుంబాల కథతో పాటు కృష్ణ సినీ జీవితంలో చివరి చిత్రం శ్రీశ్రీలో కలిసి నటించారు. కృష్ణ పెద్దకుమారుడు రమేష్‌బాబుతో కలియుగ కర్ణుడు, ఆయుధం, నా ఇల్లే నా స్వర్గం, ఎన్‌కౌంటర్ చిత్రాలు చేశారు. చిన్న కుమారుడు, నేటి సూపర్‌స్టార్ మహేష్‌బాబుతోనూ ఆయన హీరోగా చేశారు. వీటిలో మహేష్ బాలనటుడుగా ఉన్నప్పుడు ముగ్గురు కొడుకులు, గూఢచారి 117, కొడుకు దిద్దిన కాపురం, అన్నాతమ్ముడు గుర్తుంచుకోవాల్సినవి. వీటిలో ముగ్గురు కొడుకులులో తన ఇద్దరు కుమారులతో కలిసి కృష్ణ పెద్దన్నగా నటించడం విశేషం. మహేష్‌బాబు హీరో అయిన తర్వాత రాజకుమారుడులో ప్రత్యేక పాత్రలోనూ, వంశీలో మల్టీస్టారర్‌గానూ నటించారు. మొత్తం మీద తెలుగు సినిమా రంగంలో దాదాపు అందరు హీరోలతో కలిసి నటించిన అత్యధిక మల్టీస్టారర్ చిత్రాలు చేసిన హీరోగా కృష్ణ కలకాలం గుర్తుండిపోతారు.



మంగళవారం సమావేశంలో రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## వంద ఎకో టూరిజం ప్రాజెక్టులు: మంత్రి పెద్దిరెడ్డి

**సచివాలయం, నవంబరు15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి అటవీశాఖ డివిజన్ పరిధిలో కనీసం అయిదు ఎకో టూరిజం ప్రాజెక్టులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. వెలగపూడిలోని సచివాలయంలో అటవీ శాఖ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ ఎకో టూరిజం గైడ్ లైన్స్‌కు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వంద ఎకో టూరిజం ప్రాజెక్టులను ప్రారంభించాలనే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. ఇందుకు సంబంధించి త్వరలోనే డిఎఫ్‌ఓల స్థాయిలో వర్క్ షాప్‌ను నిర్వహించాలని ఆదేశించారు.
రాష్ట్రంలోని విశాఖ, తిరుపతి జూలలో ప్రజలను ఆకర్షించే కొత్త జంతువులనఉ తీసుకురావాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
**పంచాయతీరాజ్ విభాగము**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.51/YSR JH కాలనీలు (క్రిటికల్ గ్యాప్ నాన్ OTS) గ్రాంట్/EPRI AKP/2022-23, తేది: 09.11.2022, EE PRI, అనకాపల్లి వారి పరిధిలో అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండలంలోని YSR JH కాలనీల యందు అంచనా విలువ: 12.00 లక్షల వ్యయంతో 1 రోడ్డు పని. బిడ్ డౌన్‌లోడింగ్ 19.11.2022న ఉ.11.00 గం.ల నుండి 26.11.2022న సా.4.00 గం.ల వరకు. మరిన్ని వివరములను దిగువ సంతకందారు నుండి పొందవచ్చును. ఫోన్ నెం.9866889547.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, PRI డివిజను, అనకాపల్లి
DIPR.No.6715/CL/Advt/1/1/2022-23, తేది: 15.11.2022

**భారత్ డైనమిక్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ, గచ్చిబౌలి, హైదరాబాద్-500032
Ref: BDL/CC/OT/GT/005/2022-23 తేది:16/11/2022
స్వదేశీ పోటీతత్వ బిడ్డింగ్ ఆహ్వాన ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

| క్ర. సం. | టెండరు ID | వివరణ | అంచనా (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | 64556 | BDL, KBU వద్ద ప్రహరీగోడ వెంట జీవు యందు వెళ్ళగలిగే ప్రస్తుతం ఉన్న బాటకు మరమ్మతులు మరియు వెడల్పీకరణ. | 141.31 లక్షలు |
| 2 | 64774 | BDL-KBU వద్ద APP పొరకు 4 మి.మీ. మందంతో వాటర్ ప్రూఫింగ్ పనులు. | 674.99 లక్షలు |

మరిన్ని వివరములకు దయచేసి వెబ్‌సైటు https://bdltenders.abcprocure.com ను చూడగలరు. బిడ్‌లను ఆన్‌లైన్ యందు మాత్రమే సమర్పించవలెను. "ఏదేని సవరణ ఉన్నట్లయితే వార్తాపత్రికలలో కాకుండా మా యొక్క ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది".
• బిడ్డర్లు (సివిల్ కాంట్రాక్టర్లు/సర్వీసు ప్రొవైడర్లు/సబ్-కాంట్రాక్టర్లు/సరఫరాదారులు) BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.Php యందు వ్యాపార ప్రతిపాదనల కోసం దరఖాస్తు చేసుకోగలరని కోరుచున్నాము.
డిప్యూటీ జనరల్ మేనేజరు (కార్ప్ కమర్షియల్)

వార్త

ప్రతి విషయాన్ని స్పష్టంగా చూడగలవాడే మేధావి.

–జాన్ లాసెటర్

–జాన్సన్

# వందకోట్లు పెరిగిన జనాభా!


ప్రపంచంలో అత్యంత అరుదైన చరిత్ర నేడు నమోదయింది. గడచిన వారం రోజులుగా ప్రపంచదేశాల్లో ఆసక్తిని పెంచుతున్న జనాభా నమోదు మంగళవారంతో ముగిసింది. బ్రిటన్‌లో ఒకచిన్నారి జన్మించడంతో ప్రపంచజనాభా 800 కోట్లకు చేరుకుంది. ఐక్యరాజ్యసమితి అధికారికంగా ఈ ప్రకటనచేసింది. ఇదేతీరులో జనాభా పెరుగుతూ పోతోంది. ప్రపంచదేశాల్లో కొన్నింట జనాభాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుండగా మరికొన్ని దేశాల్లో ఎలాంటిపరిమితులు లేవు. వృద్ధజనాభా పెరిగిపోతున్న దేశాల్లో ఇప్పటివరకూ ఉన్న ఆంక్షలను సడలించి ఇద్దరు ముగ్గురు పిల్లలవరకూ అనుమతులిస్తున్నారు. ఐక్యరాజ్య సమితి అంచనాలప్రకారం చూస్తే మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు బ్రిటన్‌లో జన్మించిన చిన్నారితో ప్రపంచ జనాభా 800 కోట్లకు నమోదయింది. గడచిన 24 ఏళ్లుగాచూస్తే ప్రపంచ జనాభా 200కోట్లకుపైగా పెరిగింది. 1998లో 600కోట్లుగా ఉన్న ఈ జనాభా 2010 నాటికి 700కోట్లకు చేరింది. ఆ తర్వాత 12ఏళ్లకు అంటే ఈ ఏడాదినాటికి 100కోట్లు జనాభా పెరిగి నేటికి 800 కోట్లకు చేరుకున్నట్లు ఐక్యరాజ్యసమితి నివేదికలు వెల్లడిస్తున్నాయి. జనాభా 100 కోట్లు పెరగడానికి 1800 సంవత్సరాలు పట్టిందని అంతర్జాతీయ అంచనాలున్నాయి. ప్రపంచంలోని అగ్ర రాజ్యాలతోపాటు అభివృద్ధి చెందిన దేశాల్లో ఆరోగ్యవనరులు పెరగడం, ఆర్థికవృద్ధి, ప్రగతి ఆధారంగాపారిశ్రామిక విప్లవాలు చోటుచేసుకోవడం వంటి వాటితో జనాభా కూడా వృద్ధిచెందుతోంది. ఆరోగ్యకరమైన శిశువులు జన్మిస్తున్నారు. ప్రసవసమయాల్లో మహిళలు మృతి చెందడం వంటి సంఘటనలు కూడా తగ్గాయి. అదేస్థాయిలో జనాభాకూడా పెరిగింది. రానున్న 30 ఏళ్లలో ప్రపంచ జనాభా 300 కోట్లు పెరుగుతుందని అంచనా. అంటే కేవలం 12నుంచి 14 ఏళ్లకాలంలోనే 100 కోట్ల మంది చిన్నారులు జన్మించినట్లు అధ్యయనాలు చెపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అధ్యయనాలను చూస్తే మరో ఎనిమిదేళ్లకు 850కోట్లకు చేరుతుందని అంచనా. అంతేకాకుండా వచ్చే 28 ఏళ్లలో ప్రపంచంలోని మొత్తం జనాభాలో 50శాతం ఎనిమిది దేశాల్లోనే ఉంటుందని కూడా శాస్త్రవేత్తల అంచనాలు చెపుతున్నాయి. పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, ఈజిప్టు, కాంగో, నైజీరియా, టాంజానియా, ఇథియోపియా దేశాల్లోనే ఈ జనాభా పెరుగుదల ఉంటుందని ప్రపంచజనాభాలో 50శాతం ఇక్కడే ఉంటుందని కూడా చెపుతున్నారు. ఐక్యరాజ్య సమితి అంచనాలప్రకారంచూస్తే 61 దేశాల జనాభా 2050 నాటికి తగ్గుతుందని, ఈ దేశాలు ఎక్కువశాతం యూరోప్ ఖండంలోనే ఉంటాయని చెపుతోంది. ఆరోగ్య సంరక్షణతో పాటు జనాభా పెరుగుదలతో ఎదురయ్యే సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన నెలకొనడంతో ఈ ప్రాంతాల్లో జనాభా నియంత్రణ మరింత కఠినంగా అమలయ్యే అవకాశాలే ఎక్కువ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. అలాగే సమితిపరిధిలోని 46 దేశాల్లో జనాభా శరవేగంగా పెరుగుతోంది. వీటిలో 32 దేశాలు సబ్‌సహారా ఆఫ్రికాదేశాల్లోనే ఉంటున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే భారత్ జనాభా ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న చైనాను అధిగమిస్తోంది. ప్రస్తుత భారత్‌జనాభా 141.2కోట్ల మంది అయితే చైనా 142.6 కోట్ల జనాభాతో ఉంది. 2013 నాటికి భారత్ జనాభా 142.9 బిలియన్లుగా ఉంటుందని అంచనా. అదే 2050 సంవత్సరాంతానికి ఈ సంఖ్య 166.8 కోట్లకుసైతం పెరిగే అంచనా ఉంది. చైనాజనాభా అప్పటికి కొంతమేర నియంత్రణ దశలో ఉంటుంది. 131.7 కోట్లకు మాత్రమే పరిమితమవుతుందని కూడా అంతర్జాతీయ అధ్యయనాలు చెపుతున్నాయి. వాతావరణం శిలాజ ఇంధనాలను వినియోగించడం వల్లనే ఎక్కువమంది శక్తి హరించిపోతోందని, గ్రహం వేడెక్కుతున్నప్పటికీ కర్బన ఉద్గారాల కాలుష్యంలో వాటి వాటా కంటే ముందు వాతావరణ మార్పులపై దృష్టిసారించాల్సిన అవసరం ప్రపంచదేశాలపై ఉంది. ఆ దిశగానే ఇప్పుడు అంతర్జాతీయ పర్యావరణ సదస్సు కొనసాగుతోంది. భూమి ఉష్ణోగ్రత వేడెకుతున్నప్పటికీ ఆరోగ్యసంరక్షణపట్ల అంతర్జాతీయంగా పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం శిశుమరణాలను అరికట్టడం ద్వారా జనాభా పెరుగుదలకు కారణమయింది. కర్గన ఉద్గారాలు తక్కువ విడుదలవుతున్న దేశాల్లోనే జనాభా పెరుగుతున్నట్లు అంచనా. ప్రపంచజనాభాలో 16.7శాతం వాటాతో ఉన్న ఆఫ్రికాలో కర్బన ఉద్గారాలు 3శాతం మాత్రమే విడుదలవుతున్నాయి. అదే అమెరికాలో అయితే అంతకుమించి కర్బన ఉద్గారాలు విడుదల వుతున్నాయి. కెనడా, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, పాకిస్థాన్ దేశాలు పదిరెట్లు ఎక్కువ కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్నాయి. అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాలు, వరదల కారణంగా సంభవించిన మరణాలతో కొంత మేర తగ్గిందనే చెప్పాలి. వాతావరణ మార్పులు, ఆర్థిక వృద్ధి, ప్రజల్లో తలసరి ఆదాయం పెరుగుదల, ఉపాధి పెరుగుదల వంటివి జనాభా పెరుగుదలకు కూడా దోహదం చేస్తున్నాయి. ఆరోగ్యకరమైన వాతావరణంతోనే కుటుంబాల్లో పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని ప్రపంచ శాస్త్రవేత్తలు అంచనాలువేస్తున్నాయి. ఈ ప్రకారం చూస్తే ప్రపంచ జనాభా 2080 నాటికి వెయ్యి కోట్లకు చేరుకుంటుందని అయితే ఆ మేరకు నివాసిత యోగ్యమైన భూమి కూడా తగ్గుతుందని అంచనా. జనావాసాలరద్దీ, సత్వర ఉపాధి కూడా భవిష్యత్తులో జనాభా నియంత్రణకు ప్రణాళికలు అమలుచేయకపోతే సగటు జీవి నివసించేందుకు గజం స్థలం కూడా లభించని సమస్యలు మరిన్ని ఎదురవుతాయని శాస్త్రవేత్తలుచేస్తున్న హెచ్చరికలను కూడా పాలక ప్రభుత్వాలు పరిగణనలోనికి తీసుకోకుంటే అందుకు తగ్గ మూల్యం చెల్లించకతప్పదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనదికాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

స్నేహితుడైనప్పటికీ అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### న్యాయమేనా?

రాజీవ్ గాంధీ హంతకులుగా నిర్ధారించబడి జీవిత ఖైదు అనుభవిస్తోన్న ఏడుగురు ముద్దాయిలను సుప్రీంకోర్టు విడుదల చేయడం విశేషం. వారు మూడు దశాబ్దాలుగా జైలు శిక్షనను భవిస్తూ రావడం, వారి క్షమాభిక్షకై రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని అక్కడి గవర్నర్ ఎక్కువ కాలం సాగదీయడం వాటిపై వారు అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లడం జరిగింది. తొలుత అందులో మొదటిగా పెరారివలన్‌ని విడుదలచేస్తూ, తర్వాత మిగిలిన ఆరుగురికీ అదేన్యాయం అదే తీర్పుని వర్తింపచేసింది. అందులో నలుగురు మరణశిక్షను జీవిత ఖైదీగా మార్చబడ్డవారైతే మిగిలిన ముగ్గురూ అదే శిక్ష అనుభవిస్తున్న వారు. రాజీవ్ గాంధీని మట్టుబెట్టే కుట్ర తెలిసిన వారు. తెలిసీ పాల్గొన్నవారు. నేరం నిరూపితమై శిక్ష అనుభవిస్తున్నవారు. దేశనేతని హత్య చేయడమే కాకుండా పదుల సంఖ్యలో ప్రాణాలు తీసిన తీవ్రవాద ఘాతుకంలో పట్టుబడి, కిందికోర్టులో రుజువుకాబడ్డ 26మందిలో చివరకు ఏడుగురుజైలులో ఉన్నారు. ఇప్పుడు వారినీ విడుదల చేయడం, మన న్యాయవ్యవస్థ పనితీరులో అద్వితీయ ధోరణిని పట్టి చూపుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### అటకెక్కిన విభజన హామీలు?

రాష్ట్ర విభజన హామీల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని ప్రతిపక్ష నేతగా వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అప్పటి రాష్ట్ర ప్రభుత్వంపై పలు డిమాండ్లు చేశారు. తాము అధికారంలోకి వస్తే సాధించి తీరుతామని పాదయాత్రలో,ఎన్నికల బహిరంగ సభల్లో ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాల వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. ఇప్పుడు పోరాటంవదిలేసి కేంద్రంతో మాబంధం బలీయమైంది.పవిత్రమైందిఅంటూసన్నాయి నొక్కులు నొక్కుతున్నారు.నిజానికి గతప్రభుత్వంలోనే చాలా వరకు హామీలు అమలు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేశారు. మిత్రపక్షంగా ఉన్నా రాజీలేని పోరాటం చేశారు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

ఈమధ్యకాలంలో నాయకుల కబ్జాలకు అడ్డులేకుండాపోతుంది. ఇటు గ్రామాల్లోనూ, అటు పట్టణాల్లోనూ పలు చెరువులను, బంజరు భూములను, చివరికి రోడ్లను కూడా వదలట్లేదు. పంట భూములుగానూ, ఇళ్లస్థలాలుగా మార్చేస్తున్నారు. దీని వల్ల పశువులకు, పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతోంది. అధికారులుస్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### రైతుల పరిస్థితి దయనీయం!

రాష్ట్రంలోరైతుల పరిస్థితి దయనీయంగా మారింది. విత్తనం కొనుగోలు,ఎరువులు,రుణాలు పొందడం పంటనమోదు, బీమా నుంచి పంట అమ్మకం,అమ్మిన పంటకు డబ్బు వచ్చేవరకు ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రగల్భాలు పలికారు. వడ్డీలేని రుణాలు అన్నారు. ఇక రైతు భరోసా కేంద్రాలు అవినీతి కేంద్రాలుగా మారాయి. విద్యుత్ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తే నాణ్యమైన విద్యుత్ వస్తుందని హాస్యాస్పద ప్రకటనలు చేస్తున్నారు. అధికారం కోసం మభ్యపెట్టే బడాయి కబుర్లు, మోసపు మాటలు తప్పితే రైతుకు ఒరగబెట్టింది శూన్యం. రుణాల ఊబిలో చిక్కుకొని, ఆత్మాభిమానం దెబ్బతిని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే రైతుకుటుంబాల దయనీయ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సమష్టి కృషి అవసరం

ఆస్ట్రేలియాలో ఇటీవల జరిగిన టి20 ప్రపంచ కప్‌లో భారత్ పేలవమైన ప్రదర్శన కనబరిచి అశేష క్రీడాభిమానులను నిరాశ పరిచింది. దక్షిణాఫ్రికాలో మ్యాచ్‌లో దారుణంగా ఓడిపోగా, పసికూన బంగ్లాదేశ్‌తో చావు తప్పి కన్నులొట్టపోయిన విధంగా గెలిచింది. ఎప్పుడు జరిగినట్లే కీలక సెమీఫైనల్స్‌లో ప్రత్యర్థి ఇంగ్లండ్‌కు నామమాత్రపు పోటీ కూడా ఇవ్వకుండా ఆదిలోనే చేతులెత్తేయ్యడాన్ని క్రీడాభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పైపెచ్చు భారత జట్టు తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నందున ఆడలేక పోయిందని జట్టు కోచ్ బిసిసిఐ, ఇతర మాజీ క్రికెటర్లు ఆటగాళ్లను వెనకేసుకురావడం దారుణం. ఆప్‌పిఎల్‌టి 20 లీగ్ పోటీల్లో కాసుల కోసం చెమటోడ్చే మన ఆటగాళ్లకు దేశంకోసం ఆడడంలో ఒత్తిడి ఉంటుందనేది ఉత్తి అబద్ధం. ఈ విధంగా ఆటగాళ్లను వెనకేసుకు రావడం కంటే చిత్తశుద్ధి కనబరచి కాస్తంత క్రమశిక్షణ తీసుకురావడం దేశానికి, భారత్ ఎంతో మంచిది.

-జి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఓటర్లు ఆలోచించాలి

నేటి రాజకీయాల్లో ఓటుకునోటే ప్రధానపాత్ర వహిస్తుంది. ఓటుహక్కు అనేది ఒకబాధ్యత. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు తమ ఓటుని వేయాలి. కానీ నేడు ఓటుకింత అని ఎవరెక్కువ ఇస్తారా అని కొంత మంది ఓటర్లు, అదే విధంగా కొందరు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ ఇలా ఓటమికి విలువ కడుతూ అపహాస్యం చేస్తున్నారు. కాబట్టి ఓటు పవిత్రతని కాపాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాప్ సదస్సు ప్రకృతి వినాశనాన్ని ఆపగలదా!

**ప్రపంచ అగ్ర, సంపన్న దేశాల పాలకులు పంచభూతాలైన నేల, నింగి, గాలి, అగ్ని, నీరుల కాలుష్యాన్ని, విధ్వంసాన్ని విడనాడాలి. ఇవి ప్రపంచ మానవాళి అవసరాలు తీర్చగలవు. అభివృద్ధి, ప్రగతి పేరుతో పారిశ్రామికీకరణ మాటున భూమిని గాలిని నీరును పర్యావరణాన్ని విషతుల్యం చేయరాదు. అధునాతన శాస్త్రజ్ఞులైనా, అగ్రరాజ్యాలైనా, ఎంత ధనం వెచ్చించినా సహజ సంపదలను సృష్టించడం మనవల్లకాదనే వాస్తవాన్ని గమనించి వాటిని వాడుకోవాలి. మానవాళి, పాలకులు శాస్త్రవిజ్ఞానం పేరుతో ఉగ్రరూపుడు అయితే ప్రకృతి మహోగ్రరూపం దాల్చి, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తుంది. మనిషి స్వార్థంతో తన జీవితకాలం పొందాలని ప్రయత్నిస్తుంటాడు. ప్రకృతిని రక్షించాలనే స్పృహ తగ్గుతుంది. అగ్రరాజ్యాలు శాస్త్రవిజ్ఞానాన్ని అభివృద్ధిని మానవ వికాసానికి తోడ్పడేలా చూడాలి. కాని వినాశనానికి తావు ఇవ్వరాదు.**

మేకిరి దామోదర్

విశ్వమానవాళికి సంభవిస్తున్న పెను విపత్తులకు, పర్యావరణంలో మార్పులకు స్వార్థంతో మానవాళి, పాలకులు శీఘ్రగతిన అభివృద్ధి పేరుతో మానవుడు సృష్టించ లేని సహజ వనరులను కొల్లగొట్టడమే కారణం. పెను విపత్తులు, ప్రకృతి వైపరీత్యాలు, వడగాలులు, భయంకర తుఫాన్లు, సునామీలు, భూకంపాలు,దుర్భర శీతల పవనాలు,కరవు కాటకాల లాంటి పర్యావరణ సంక్షోభంవలన భూగోళం భవిష్యత్తుకు మానవ మనుగడకే ప్రమాదం పొంచి ఉంది. పర్యావరణంలో సంభవించే ప్రతికూల మార్పులను నివారించేందుకు ప్రపంచంలోని పేద, ధనిక దేశాలు తక్షణమే ఏకమవ్వాల్సిన అవశ్యకతను ఐక్యరాజ్యసమితి ఏ యేటికాయేడు నొక్కి చెబుతున్నది. అయినప్పటికీ ఉదాసీనత కొనసాగించడం భావ్యమా! ఇలాంటివేళ ప్రపంచ దేశాల మధ్య పరస్పర సహకారంతో కర్బన ఉద్గారాల తగ్గింపు దిశగా ధనిక, పేద దేశాల మధ్య సరికొత్త ఒప్పందం అవసరం ఎంతైనా ఉంది. అంతే కాదు అభివృద్ధి చెందిన చైనా, అమెరికా, ఐరోపా దేశాలు అధిక శాతం కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది. 1995 నుంచి ఐక్యరాజ్యసమితి ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం కాప్27 సదస్సును నిర్వహిస్తుంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఏడేళ్లుగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడం వల్ల భూగోళం భవిష్యత్తు బీటలు వారబోతున్నవేళ మరో మారు ఈనెల నవంబరు 6 నుంచి 18 తేదీల మధ్య కాప్27 సదస్సు ఈజిప్టులోని శర్మఎల్‌షేక్ పట్టణ వేదికగా ప్రారంభమైంది. ఈ సదస్సులో జరిగే చర్చలు తీర్మానాలకు అత్యధిక ప్రాధాన్యత సంతరించుకుంది. గత ఒప్పందాల వైఫల్యాలు, తక్షణ కర్తవ్యాలు నిర్దేశించుకుని ఆచరణలో కార్యరూపం దాల్చేలా భూతాప నియంత్రణలో అభివృద్ధి చెందిన దేశాల చిత్తశుద్ధితో కూడిన రాజకీయ సంకల్పం కీలకమైందిగా పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. గత ఒప్పందాలలో 2050 నాటికి సగటున భూతాపం పెరుగుదలను రెండు డిగ్రీల సెల్సియస్‌కు మించకుండా చేస్తామని 196 దేశాలు ప్యారిస్‌లో సంతకాలు చేశాయి. 2030 నాటికి 50 శాతానికి, 2050నాటికి సమూలంగా కర్బన్ ఉద్గారాల నియంత్రణకు, పర్యావరణహితమైన కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. పేద దేశాలకూ సహకారాన్ని అందిస్తాం అన్న మాటలు, చర్చలు వేదికలకే పరిమితమై సంపన్న, అగ్రదేశాల క్షేత్రస్థాయి అమలులో ఉద్దేశపూర్వక వైఫల్యాలను చూస్తున్నాం. ప్రస్తుత ప్రపంచ దేశాలు, మానవాళి పెను ప్రమాదంలో ఉన్నవేళ జరుగుతున్న కాప్27 సదస్సుమానవాళి మనుగడకు భరోసా ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఎంతో ఉంది. ఈ సదస్సు చర్చలు, వేదికపై మాటలకే కాదు? ఈ సారైనా పర్యావరణాన్ని కాపాడే చర్యలు ప్రణాళిక బద్ధంగా అమలు జరగాలి. లేదంటే మనం కూర్చున్న కొమ్మను మనమే నరికేసుకున్నట్లుగా మారుతుంది. ఆ తర్వాత అగ్ర, సంపన్న దేశాలు శవాలు దిబ్బగా మారిన భూగోళాలను ఏలుతారా! వీరు ఆశిస్తున్న శీఘ్రగత అభివృద్ధి, పారిశ్రామికీకరణ ఎవరికోసం? ఎందుకోసం! మానవాళితోపాటు సమస్త జీవకోటి




మనుగడ కోసం కాదా? అగ్ర, సంపన్న దేశాలు ఈ సదస్సును చివరి అవకాశంగా భావించాల్సి ఉంది. ప్రపంచంలో అగ్ర, ధనిక దేశాలు పర్యావరణ పరిరక్షణ అవశ్యకత, కర్బన ఉద్గారాల కట్టడిలోనూ సదస్సు వేదికలపై చెప్పున్న నీతి వాక్యాలు ఖ్యాతిని పెంచుకునే చర్యలుగా భ్రమలు కల్పిస్తూ క్షేత్రస్థాయిలో ఆచరణలో ఏ మాత్రం పొంతన లేకుండా వ్యవహరిస్తున్నాయని మరోసారి రుజువైంది. భూతాపానికి కారణం అవుతున్న కార్బన్ ఉద్గారాల (గ్రీన్ హౌస్ గ్యాస్) విడుదల ధనిక దేశాల్లో అత్యధికంగా ఉంటుందని (ఐరాస)పర్యావరణ కార్యక్రమ నివేదిక స్పష్టం చేసింది. 2020లో కర్బన ఉద్గారాల ప్రపంచతలసరి 6.3 టన్నులు, (కార్బన్ డై ఆక్సైడ్ ఈక్వాలింట్) కాగా భారత్ సగటు 2.4టన్నులు మాత్రమేనని వెల్లడించింది. నేడు జరుగుతున్న కాప్ 27సదస్సును పురస్కరించుకొని ఎమిషన్స్ గ్యాప్ రిపోర్ట్ 2022 క్లోజింగ్ విండో పేరుతో ఓ నివేదిక ఈ మధ్యనే విడుదలైంది. భూతాపాన్ని గణనీయంగా తగ్గించుకోవాలన్న 2015లోని ప్రపంచదేశాల ఉమ్మడి లక్ష్యం ప్యారిస్ ఒప్పందం నెరవేరకపోవడం నుండి గుణపాఠంతో కూడిన స్ఫూర్తిని పొంది ముందుకు సాగాల్సి ఉంది. కాని విపత్కర పర్యావరణ పరిణామాలను వెంటనేఅరికట్టకుండా ఫలితాన్ని ఆశించడం అత్యాశే అవుతుంది. ఈ పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయాలనే పేద దేశాల పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తల ఆవేదన అరణ్యరోదన కారాదు. ధనిక, అగ్రరాజ్యాలు అభివృద్ధి పేరుతో చేస్తున్న చర్యలే అధిక భూతాపానికి కారణం అని హెచ్చరిస్తున్న గత, తాజా నివేదిక నుండి అయినా కళ్లు తెరిచి అభివృద్ధి పారిశ్రామికీకరణ మాటున మానవ వినాశకర విధానాలతో సహజ వనరుల దోపిడీని ఉమ్మడి కార్యాచరణతో కట్టడి చేయాలి. మానవాళి మనుగడ కోసం సహజ వనరులను పరిమితంగా అవసరాల మేరకు వినియోగిస్తూ ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ రాబోవు వినాశననివారణకు వెంటనే కార్యరూపం దాల్చాలి. కర్బన ఉద్గారాల తటస్థ స్థితిని ప్రపంచ దేశాలన్నీ సమిష్టి విధానాలతో సాధించి తీరాలి. తాజాగా జరుగుతున్న ఈజిప్టులోని కాప్27 సదస్సులో అగ్ర, సంపన్న,పేద దేశాలు విశ్వమానవాళి భద్రమైన భరోసాతో కూడిన భవిత కోసం భూతాప నియంత్రణ వ్యూహాలు, విధానాల అమలుకు పూనుకోవాలి. ఇది మానవజాతి మనుగడ కోసమేనని విస్మరించరాదు. పాలకులు చిత్తశుద్ధితో తక్షణమే అమలుకు ప్రతిన పునాలి. 2020లో వివిధ దేశాల తలసరి కర్బన ఉద్గారాల విడుదల ఇలా ఉంది. అమెరికా 14టన్నులు, రష్యా 13 టన్నులు, చైనా 9.7 టన్నులు, బ్రెజిల్, ఇండోనేషియా 7.5టన్నులు, ఐరోపా సమాజం 7.2 టన్నులు. ప్రపంచ సగటు 6.3కాగా భారత్ 2.4 టన్నులు. ఇలా భారత్ కర్బన ఉద్గారాల కట్టడిలో బేషుగ్గా వ్యవహరిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి తెలిపింది. ప్రపంచ మానవాళి సమస్తం సంఘటితంగా ప్రకృతికి, భూగోళానికి హాని తలపెట్టకుండా జీవనం సాగించాలి. ప్రపంచ అగ్ర, సంపన్న దేశాల పాలకులు పంచభూతాలైన నేల,నింగి, గాలి, అగ్ని, నీరుల కాలుష్యాన్ని, విధ్వంసాన్ని విడనాడాలి. ఇవి ప్రపంచ మానవాళి అవసరాలు తీర్చగలవు. అభివృద్ధి, ప్రగతి పేరుతో పారిశ్రామికీకరణ మాటున భూమిని గాలిని నీరును పర్యావరణాన్ని విషతుల్యం చేయరాదు. అధునాతన శాస్త్రజ్ఞులైనా, అగ్రరాజ్యాలైనా, ఎంత ధనం వెచ్చించినా సహజ సంపదలను సృష్టించడం మనవల్ల కాదనే వాస్తవాన్ని గమనించి వాటిని వాడుకోవాలి. మానవాళి, పాలకులు శాస్త్రవిజ్ఞానం పేరుతోఉగ్ర రూపుడు అయితే ప్రకృతి మహోగ్రరూపం దాల్చి, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తుంది. మనిషి స్వార్థంతో తన జీవితకాలం పొందాలని ప్రయత్నిస్తుంటాడు. ప్రకృతిని రక్షించాలనే స్పృహ తగ్గుతుంది. అగ్రరాజ్యాలు శాస్త్రవిజ్ఞానాన్ని అభివృద్ధిని మానవ వికాసానికి తోడ్పడేలా చూడాలి. కాని వినాశనానికి తావు ఇవ్వరాదు. ●

# పౌర సమాజం ప్రగతిబాట పట్టాలి

డా.ముచ్చుకోట సురేష్‌బాబు

ప్రజలు అందించిన అధికారాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటూ ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే వారి పక్షాన గొంతెత్తాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉంది. పౌర సమాజం అంటే ప్రజలే. స్వాతంత్ర్యం ముందు నుంచీ పౌర సమాజం తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. ప్రజలందరూ మెరుగైన పౌర సమాజం ధ్యేయంగా ప్రగతిశీల వైపు మళ్లేలా చేయడం ప్రధాన లక్ష్యంగా పౌర సమాజం పనిచేయాలి. రాజ్యాంగం పౌరు లందరికీ కల్పించిన మానవ హక్కులు, పని హక్కు, జీవించే హక్కు వంటి వాటి విషయంలో ప్రభుత్వాలు ఉల్లంఘనలకు పాల్పడకుండా చూసే వ్యవస్థ పౌర సమాజం. బడుగు, బలహీనవర్గాల ప్రయోజనాలు వెన్నుదన్నుగా నిలవడం, దగాపడిన ప్రజలకు అండగా ఉండటం, వీరి హక్కులను కాపాడడం కూడా పౌర సమాజం లక్ష్యంగా ఉంటుంది. ప్రగతిశీల సమాజం కోసం ప్రజా సంఘాలు, భావస్వరూప్యత కలిగిన పౌర సంఘాలు భుజంభుజం కలిపి నడవాలి. పౌర సమాజంలో అన్ని వర్గాల ప్రజలు చెరోవైపు నిలుస్తున్నారు. అధికారంలోని వారు హక్కులను కాలరాయడం, పత్రికా స్వేచ్ఛపై దాడి చేసి భావ స్వేచ్ఛను బజారుకీడిస్తున్నాయి. ప్రభుత్వం దాడి కన్నా ప్రమాదకరమైన ధోరణి పెట్టుబడిదారీ వ్యవస్థతో పొంచి ఉన్నది. అదే పౌర సమాజాన్ని శాసిస్తోంది. మెజారిటీ ప్రజల భావాలను, మైనార్టీగా ఉన్న పెట్టుబడిదారులు శాసించే స్థాయికి చేరింది. దేశంలో ఎదుగుతున్న పౌర సమాజాన్ని క్రమంగా నిర్వీర్యం చేసే ఎత్తుగడలూ, వ్యూహాలూ శరవేగంగా అమలులోకి వస్తున్నాయన్న గుర్తింపు నేటి అవసరం. ప్రజాబాహుళ్యానికి చెందిన సర్వ విభాగాలను ఈ స్పృహ ఆచరించవలసిన సమయమిది. అసలు పౌర సమాజం నిరంతరం జాగరూకం అయి ఉండవలసిన అవసరం. ప్రజలు ప్రశ్నించే అవకాశాన్ని ఇవ్వకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారంగానే ఉద్యమకారులపైకేసులు బనాయించి ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నది. ప్రజల పక్షాన నిలబడి, పాలకులు స్వీయ లబ్ధికోసం చేసే పనులను ప్రజలు సమూహంగా ప్రశ్నించాలి. దేశంలో సమస్యలు పెరిగాయి. ప్రజలను తట్టి లేపాల్సిన సమయం వచ్చింది. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. వైరుధ్యాలు ఎక్కువయ్యాయి. ప్రభుత్వం విద్య,వైద్యం,వ్యవసాయం, ఉపాధి, దేశ సమగ్రత, మహిళా సాధికారత, పర్యావరణం అన్నీ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్‌ల ప్రయోజనాలకు దేశాన్ని తాకట్టుపెట్టారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యోగం లేక నిరుద్యోగులు, సంపాదన లేక చిరు వ్యాపారస్తులు, గిట్టుబాటుకాని వ్యవసాయంతో రైతులు, ఎదుగుబొదుగూ లేని కార్మికులు, విద్యవ్యవస్థలో లోపాలతో విద్యార్థులు, భరోసా లేని అసంఘటిత రంగవృత్తిదారులు, నిండా మునిగిన చేనేతలు ఇలా అన్ని రంగాల్లో దారిద్ర్యం తాండవిస్తుంది. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంట నష్టం ఇవ్వరు. కానీ బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్లు రైటాఫ్ చేస్తారు. నోట్ల రద్దుతో ప్రజలను బజారు కీడ్చిన ఘనత మనది. జిఎస్టీతో అన్ని రంగాల ప్రజలను క్షోభకు గురిచేశారు. ఇడి, సిబిఐ, ఎన్నికల కమిషన్ అన్నీ చెప్పుచేతల్లో పెట్టుకున్నారు. ఎన్నికలు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తో, స్ట్రాటజిస్ట్‌లతో, పోల్ మేనేజ్‌మెంట్, ఎలక్షన్ ఇంజినీరింగ్, సోషియల్ ఇంజినీరింగ్‌తోపాటు డబ్బు మద్యం విచ్చలవిడిగా ఖర్చుచేస్తూ ఎవరికి ఎంత ఇచ్చారని ప్రజలతో చెప్పిస్తున్నారు. మరోవైపు పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదు. నమోదు చేసుకున్న వారు కేవలం నలభై లేదా యాభై శాతం మందలి ఎన్నికల్లో పాల్గొంటున్నారు. కులవివక్ష, మతోన్మాదం, విలువల విధ్వంసం, దళితులపై హింస జరుగుతున్నది. వీటిని వెలికి తీసి ప్రజాక్షేత్రంలో నిలబెట్టాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉన్నది. ఎన్నికల ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలైనా సక్రమంగా విజయవంతంగా పనిచేయాలంటే దేశంలో స్థిరమైన పౌర సమాజం ఒక అంకుశం మాదిరిగా నిరంతరం పనిచేయవలసి ఉంది. కానీ ఇప్పటికే ఏర్పడి, కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పౌర సమాజ వ్యవస్థ కార్యకలాపాలు, అటు ప్రభుత్వానికీ, ఇటు దేశపౌరులకూ దిక్సూచిగా పనిచేయడానికి వీలైన వాతావరణం ప్రస్తుత పాలనా వ్యవస్థలో మృగ్యమైపోతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, పౌర హక్కుల రక్షణ కోసం రాజ్యాంగం లిఖితపూర్వకంగా హామీ పడింది. అయితే భావ స్వాతంత్ర్యానికి భంగం కలిగించే రీతిలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు నోటి నుంచి ప్రకటనలు వెలువడుతున్నాయి. ఈ ధోరణిని నాయకులు ఆచరణలో ప్రదర్శిస్తున్నారు. ఈ ధోరణులకు ముకుతాడు వేయాల్సిన బాధ్యత పౌర సమాజ వ్యవస్థదే. అధికార, అనధికార, పాలక ప్రతిపక్షాల నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు పారదర్శకంగా, జవాబుదారీతనంతో నడుచుకునే విధంగా చేయడంలో కూడా పౌర సమాజ వ్యవస్థదే కీలకపాత్ర. ప్రజలను కులం,మతం, ప్రాంతం రొంపిలోకి దింపి పబ్బం గడుపుకుంటున్నారు. ఇది ప్రమాదకర ధోరణి. ఇంతకుముందెన్నడూ లేనంత స్థాయిలో పాలక శక్తులు పౌరజీవనంలో ప్రతికోణంలోనూ, ప్రజల ఆహార అలవాట్లు, మత విశ్వాసాలలో, వస్త్రధారణలో జోక్యం చేసుకునే విధానానికి తెరలేపి సెక్యులర్ వ్యవస్థ మౌలిక ప్రయోజనాలనే దెబ్బతీస్తున్నాయని గ్రహించాలి.పౌరప్రజాసంఘాల మధ్య కలిసిపోదాం, కలుపుకుపోదాం అన్న ధోరణి ఉండాలి. భావ స్వరూప్యత కలిగిన వ్యక్తులు, సంఘాలు, సంస్థలుపార్టీలు ఏకతాటిపైకి రావాలి.●

# మీడియా స్వేచ్ఛకు ఎన్నో సవాళ్లు



రామకిష్టయ్య సంగనభట్ల

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా రంగం కష్టకాలంలో ఉంది. భారతదేశం లో ప్రతి సంవత్సరం నవంబరు 16వ తేదీన జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకుంటారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్‌సిఫార్సు మేరకు 1966 నవంబరు 16వ తేదీన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదీన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోంది. భారతదేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్‌కౌన్సిళ్లు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిలుకు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. అనేక సంవత్సరాలుగా ప్రెస్ కౌన్సిల్ పత్రికా రంగానికి ఎదురయ్యే సవాళ్లు, సమస్యల గురించి ప్రతి నవంబరు 16న సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఇక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలలోని 19 ఆర్టికల్ అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. మీడియాకు స్వేచ్ఛ ఎండమావే అవుతున్నది. మే3వ తేదీ ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం. నవంబరు 16న 'భారత పత్రికా దినం' ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పురాకపోవడం విచారకరం. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండుతరగతులు ఉండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి. రెండవ తరగతి బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామి కార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆ గీత చెరిగిపోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను పణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, ఛానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధర కంటే తక్కువకు లభ్యం కావడం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తమకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా?




టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ ఉండదు. అందుకే నేడు నూటికి తొంభైతొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడిదారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండాపోతోంది. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియల్‌ఎస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సివస్తోంది. మీడియా యజమానులు, రాజకీయనేతలకు మధ్య ఉన్న గీత దాదాపు చెరిగిపోయింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించడంతో పత్రికా స్వేచ్ఛ హరించుకుపోతున్నది. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా ఇతర పార్టీలు వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్ను అమలు జరుపుతున్నాయి. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తుతున్నాయి. నిజం మూడు అడుగులు వేసేలోగా అబద్ధం ముప్పై అడుగులు ముందు ఉంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడుతున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడవేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసే కుట్ర దీనిలో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో గోబెల్స్ వికటాట్టహాసం చేస్తున్నారు.వెనుకా ముందూ చూడకుండా వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించడం మనకు నిత్యం అనుభవైకవేద్యమే. నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందరగోళానికి గురి అవుతున్నారు. మనదేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతియేటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన,జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియాఉండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు.ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియాసంస్థలనూ సరైనదారిలో పెట్టడం దాని లక్ష్యం. లక్ష్యసాధనకు ప్రెస్‌కౌన్సిల్ పూర్తిగా అంకితం కావాలి.●

# వ్యవసాయం'లో సరఫరా వ్యవస్థలు స్థిరంగా కొనసాగాలి



## జి20లో ప్రధాని నరేంద్ర మోడీ

**బాలి, నవంబరు 15:** ఎరువులు, ఆహార ధాన్యాల సరఫరా వ్యవస్థలు స్థిరంగా కొనసాగాలని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. లేనిపక్షంలో నేటి ఎరువుల కొరతే రేపటి ఆహార సంక్షోభానికి దారి తీస్తుందని హెచ్చరించారు. జి20 సదస్సులో భాగంగా ఆహార, ఇంధన భద్రత అంశంపై ప్రధాని మోడీ మంగళవారం ప్రసంగించారు. కరోనా సమయంలో ఇతర దేశాలకు ధాన్యాల ఎగుమతులు చేపడుతూనే భారతీయులందరికీ ఆహార భద్రతను కల్పించామటూ ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉక్రెయిన్ సంక్షోభం కారణంగా ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతోన్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

ఆహార భద్రతను కల్పించే విషయంలో ఎరువుల కొరత కూడా పెద్ద సమస్యే. నేటి ఎరువుల కొరతే రేపటి ఆహార సంక్షోభానికి దారి తీస్తుంది. ఈ నేపథ్యంలో ఎరువులు, ధాన్యాల సరఫరా వ్యవస్థ స్థిరంగా కొనసాగేలా మనమంతా పరస్పర ఒప్పందాన్ని కుదుర్చుకోవాలి. భారత్‌లోనూ సుస్థిర ఆహార భద్రత కోసం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం. మినుములు వంటి పోషక, సంప్రదాయ ఆహార ధాన్యాలను తిరిగి ప్రాచుర్యంలోకి తీసుకొస్తున్నాం అని ప్రధాని మోడీ వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఆకలి కేకలు, పోషకాహార లోపాలను తృణధాన్యాలు పరిష్కరించగలవని ప్రధాని అభిప్రాయపడ్డారు.

వచ్చే యేడాది అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరాన్ని ఉత్సాహంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా ప్రపంచ వృద్ధికి భారత్‌లో ఇంధన భద్రత కూడా ముఖ్యమని ప్రధాని మోడీ అన్నారు. ఇంధన సరఫరాలపై ఎటువంటి ఆంక్షలను ప్రోత్సహించకూడదు. ఇంధన మార్కెట్‌లో స్థిరత్వాన్ని నెలకొల్పాలి. పునరుత్పాదక ఇంధనం, పర్యావరణ పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉంది అని తెలిపారు.

# రెబెల్స్ బుజ్జగింపులకు రంగంలోకి దిగిన అమిత్‌షా



**అహ్మదాబాద్, నవంబరు 15:** అసెంబ్లీ ఎన్నికల్లో తమకు టికెట్లు నిరాకరించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న రెబెల్స్‌ను ప్రేమగా ఆప్యాయంగా పలకరింపులతో బుజ్జగించేందుకు హైకమాండ్‌నిర్ణయించింది. సుమారు 60 మందికిపైగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కకపోవడంతో వారంతా స్వతంత్ర అభ్యర్థులుగాపోటీకి దిగారు. గడచిన రెండురోజులుగా గుజరాత్‌లోనే పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్టీ అసమ్మతి అసంతృప్త వాదులందరినీ బుజ్జగించేపనులను పరిశీలకులకు అప్పగించారు. వారిని బెదిరింపులు, హెచ్చరికలతోకాకుండా ఆప్యాయంగా చేరదీయాలనిసూచించారు. గాంధీనగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం కమలంలో వీరందరితోను ఒకేసారి కాకుండా ముఖాముఖి చర్చలుజరిపేందుకు నిర్ణయించింది. ఇప్పటివరకూ 182 స్థానాల్లో 160 మందికి టికెట్లుప్రకటించిన బిజెపి 38 మందిని పోటీనుంచి తప్పించిన సంగతితెలిసిందే. తీవ్ర అసంతృప్తితో ఉన్న నాయకులను బుజ్జగించేందుకు రాష్ట్రకమిటీలోని ఒక బృందానికి అమిత్‌షా బాధ్యతల ప్పగించారు. 27 ఏళ్లపాటు గుజరాత్‌లో అధికారంలో ఉన్న పార్టీకి ఈ సారి అసమ్మతి పోరు పెరిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హర్ష్‌సంఘ్విని కొన్నిరోజులుగా గుజరాత్‌లోనే ఉంచింది. అయినా కనీసం నలుగురు కూడా రెబెల్స్ ఆయన్ను కలవలేదు. దీనితో కేంద్రహోంమంత్రి అమిత్‌షా వెంటనే గుజరాత్‌కు వచ్చారు. రాష్ట్రకమిటీలోని సీనియర్లతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఐదుగంటలపాటు జరిగిన ఈ సమావేశంలో అమిత్‌సా రెబెల్స్‌ను బిజెపితోనే కలిసి వెళ్లేలా బుజ్జగించాలని కోరారు. వారిని ప్రేమ అభిమానంతోనే చేరదీయాలని సూచించారు. ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన మధుభాయ్ శ్రీవాస్తవ్ మాట్లాడుతూ తాను స్వతంత్రునిగా పోటీ చేస్తానని ప్రకటించారు. నరేంద్రమోడీ, అమిత్‌షా ఒత్తిడితోనే 20 ఏళ్లక్రితం తాను బిజెపికి వచ్చానన్నారు. బిజెపికి అసెంబ్లీ ఎన్నికల్లో అసమ్మతికూడా పెరుగుతోంది. 68 స్థానాల్లోని 21 స్థానాల్లో రెబెల్స్ పోటీకి దిగారు. ప్రధానిమోడీ వారందరితోఫోన్‌లో మాట్లాడినా రెబల్స్ తమ వైఖరిని మార్చుకోలేదు. కాంగ్రెస్‌పార్టీ గత ఎన్నికల్లో బిజెపిని గణనీయంగా దెబ్బ తీయగలిగింది 182 స్థానాలున్న అసెంబ్లీలో బిజెపిని 99 స్థానాలకే కట్టడిచేసింది. కాంగ్రెస్ 77 స్థానాలకు పెరిగింది.



# రష్యాపై ఐరాస తీర్మానం ఓటింగ్‌కు భారత్ దూరం !

**కీవ్, నవంబరు 15:** ఉక్రెయిన్ యుద్ధంలో అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనకు రష్యా బాధ్యత వహించాలని, కీవ్‌కు జరిగిన నష్టాలకు తగిన పరిహారం చెల్లించాలంటూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. ఈ తీర్మానాన్ని ఉక్రెయిన్ ప్రవేశపెట్టగా, 94 దేశాలు అనుకూలంగా, 14 దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. తీర్మానం ఓటింగ్‌కు 73 దేశాలు గైర్హాజరయ్యాయి. ఓటింగ్‌కు దూరంగా ఉన్న దేశాల్లో భారత్, భూటాన్, బంగ్లాదేశ్, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇజ్రాయెల్, నేపాల్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక ఉన్నాఇయ. తీర్మానానికి వ్యతిరేకంగా ఓటింగ్ చేసిన దేశాల్లో బెలారస్, చైనా, క్యూబా, ఉత్తరకొరియా, ఇరాన్, రష్యా, సిరియా ఉన్నాయి. మొత్తం మీద ఈ తీర్మానం ఆమోదం పొందింది. ఈ తీర్మానంపై భారత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లా డుతూ, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం వల్ల పరిహారం లభిస్తుందా అన్నది పరిగణనలోకి తీసుకోవాలి.

# గిరిజన యోధుల త్యాగాలతో దేశం సుసంపన్నం

## బిర్సాముండా జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోడీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 15: బీర్సా ముండా జయంతి (జనజాతీయ గౌరవ దివస్) సందర్భంగా మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జాతి జీవనాన్ని సుసంపన్నం చేయడానికి గిరిజన సమాజం తమ కళలు, చేతివృత్తులతో ఎంతగానో శ్రమించిందని వారు శ్లాఘించారు. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఓ సందేశంలో.. దేశ సొంతంత్ర్య సంగ్రామంలో గిరిజనం, ఆయా తెగల వారు సేవలు వెలకట్టలేనివని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు, వెలుగులోకి రాని పోరాట యోధులందరికీ తాను ప్రణమిల్లుతున్నానని రాష్ట్రపతి అన్నారు. దేశానికి స్వాంతంత్ర్యం సిద్ధించిన తర్వాత కూడా దేశానికి గిరిజన జాతులు వారు చేసిన సేవలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయన్నారు. అలాగే వారి అభివృద్ధి, అభ్యున్నతి, శ్రేయస్సు కోసం తాను శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. అదేవిధంగా, ప్రముఖ గిరిజన నేత బిర్సా ముండా జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘన నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన వివిధ పథకాలకు గిరిజన సమాజం దేశానికి చేసిన సేవలే స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపట్టిన వివిధ పథకాల ద్వారా కోట్లాది గిరిజన కుటుంబాలు లబ్ధి పొందాయని, అలాగే వారి జీవితాలు సాఫీగా గడిచిపోతున్నాయని విడియో ప్రసంగంలో మోడీ పేర్కొన్నారు. గిరిజన జాతులు దేశానికి చేసిన సేవలకు గుర్తుగా దేశవ్యాప్తంగా మ్యూజియంలను నిర్మించి వారికి అంకితం ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. ప్రముఖ గిరిజన నేత అయిన బిర్సా ముండా జయంతిని తమ ప్రభుత్వం జనజాతీయ గౌరవదివస్‌గా ప్రకటించిన విషయాన్ని ప్రధాని మోడీ ఉదహరించారు. అలాగే బీర్సా ముండా, ఇంకా ఎందరో గిరిజన పోరాట యోధులు కన్న కలలను సాకారం చేయడానికి దేశం ముందడుగు వేస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు.



# గుజరాత్ సిఎం అభ్యర్థి భూపేంద్ర పటేల్ వెల్లడించిన అమిత్ షా

**గాంధీనగర్, నవంబరు 15:** త్వరలో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తన సిఎం అభ్యర్థి ఎవరన్న విషయంపై క్లారిటీ ఇచ్చేసింది. ఈ మేరకు బిజెపి అధినాయకుల్లో రెండో స్థానంలో ఉన్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నుంచి మంగళవారం ఈ క్లారిటీ వచ్చింది. ప్రస్తుతం గుజరాత్ సిఎంగా కొనసాగుతున్న భూపేంద్ర పటేలే తమ సిఎం అభ్యర్థి అన్న అర్థం వచ్చేలా అమిత్ షా మంగళవారం ఓ కీలక వ్యాఖ్య చేశారు. ప్రస్తుతం జరుగుతున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తే భూపేంద్ర పటేల్ తన పదవిలో కొనసాగుతారు అంటూ అమిత్ షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోడీతో పాటు తనకు సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలను అమిత్ షా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం అహ్మదాబాద్ వచ్చిన ఆయన పలు జాతీయ మీడియా సంస్థలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల నుంచి ఎదురైన ఓ ప్రశ్నకు బదులిచ్చే క్రమంలో గుజరాత్‌లో బిజెపి అధికారంలోకి వస్తే భూపేంద్ర పటేల్ తన పదవిలో కొనసాగుతారంటూ అమిత్ షా చెప్పుకొచ్చారు.


# పాక్ ప్రధానికి కొవిడ్ పాజిటివ్

ఇస్లామాబాద్, నవంబరు 15: పాకిస్థాన్‌ప్రధానమంత్రి షెహబాజ్‌షరీఫ్‌కు కరోనా సోకింది. కొవిడ్19 అనుమానంతో నిర్వహించిన పరీక్షల్లో ఆయనకు పాజిటివ్ వచ్చినట్లు వైద్యులునిర్ధారించారు. సమాచార మంత్రి మరియం ఔరంగజేబ్ ఈ సమాచారాన్ని ఓ ట్వీట్‌లో ధృవీకరించారు. షరీఫ్ ఇటీవలే ఐదు రోజులపాటు బ్రిటన్‌లోపర్యటించారు. అనంతరం పాక్‌చేరుకున్న ప్రధాని కొన్ని రోజులుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. రెండురోజుల నుంచి ఆయన ఆరోగ్యం సజావుగా లేదని చెపుతున్నారు. ప్రధాని షెహబాజ్ ఆరోగ్యంకోసం ప్రజలు ప్రార్థించాలని మరియం పాక్‌ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ప్రస్తుతం ఆయన ఇంటినుంచే విదులునిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తనను కలిసిన వారితోపాటు ఇటీవల తనతో సన్నిహితంగా మెలిగిన వారు కూడా కరోనా నిర్ధారణ పరీక్షలుచేయించుకోవాలని, అందరూ కొవిడ్‌ప్రమాణికాలు పాటించాలని ప్రధాని సూచించినట్లు సమాచారమంత్రి తెలిపారు.

# జోడోయాత్రతో స్వరం మారుస్తున్న ఆరెస్సెస్ నేతలు

## మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 15:** భారత్‌జోడో యాత్రచూసిన తర్వాత ప్రధాని మోడీ విధిగా ఇకపై టోపీ ధరిస్తారని కాంగ్రెస్ జోడోయాత్ర ప్రత్యేకపర్యవేక్షకులు మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ విధిలేనిపరిస్థితుల్లో ఒకమ సీదు, మదర్సాలను సందర్శించారని, రాహుల్‌గాంధీ నిర్వహించ తలపెట్టిన భారత్‌జోడోయాత్ర ప్రభావం బిజెపిపై ఎక్కువ చూపుతున్నదని నేతలు తెలుసుకున్నారన్నారు. యాత్రను పర్యవేక్షిస్తున్న దిగ్విజయ్ మాట్టాడుతూ ఇకపై మోడీ కూడా ముస్లింలు ధరించే టోపిని కూడా ధరిస్తారని సౌదీ అరేబియా ఇతర ముస్లిం దేశాల్లో ముస్లింలు ధరించే టోపీలు ధరించేందుకు కూడా మోడీ వెనుకాడరని ఎద్దేవాచేసారు. అయితే ఆదేశాల్లో టోపీలుధరించేమోడీ భారత్‌కు రాగానే వాటన్నింటినీ విస్మరిస్తారని గుర్తుచేసారు. భారత్‌లో రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర ప్రారంభించినప్పటినుంచి ఆర్‌ఎస్‌ఎస్ నేత మోహన్‌భగవత్ మద్రసాను, మసీదులను సందర్శించడం ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. మరికొద్దిరోజుల్లో ఇక మోడీ కూడా టోపీ ధరించక తప్పదని ఆయన అన్నారు. గతంలో అహ్మదాబాద్‌లోనిర్వహించిన సద్భావన దీక్షలో ప్రధానిమోడీ ఒక ముస్లిం మతపెద్ద ఇచ్చిన టోపీ ధరించేందుకు తిరస్కరించారని ఆనాడు ఆయన గుజరాత్‌ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేసారు. యాత్ర ప్రారంభించిన రెండునెలలకే ఆర్‌ఎస్‌ఎస్‌నేతల్లో మార్పులువచ్చాయని,సీనియర్‌సంఘ్ నాయకుడొకరు స్పందిస్తూ పేదలు నిరుపేదలుగానే ఉండిపోతున్నారని, సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని వ్యాఖ్యానించారని సింగ్ గుర్తుచేసారు. శ్రీనగర్‌కు చేరుకునే సరికి మరిన్ని మార్పులు మనం చూస్తామని దిగ్విజయ్‌సింగ్ అన్నారు. అలాగే దేశంలోని కోట్లాదిగా ఉన్న దళిత జాతికి ప్రధానిమోడీ ఏంచేసారో చెప్పాలని, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ హయాంలో ఏంజరిగిందో మోడీ చెప్పాలని కోరారు. ఆమ్ ఆద్మీపార్టీ, మజ్లిస్‌పార్టీలు వచ్చేనెలలో గుజరాత్‌ఎన్నికలకోసం ప్రచారంచేస్తున్నాయని, ఈ పార్టీలన్నీ కూడా ఆర్‌ఎస్‌ఎస్ నినాదం కాంగ్రెస్ ముక్త్‌భారత్‌కే మద్దతి స్తున్నాయని దీన్నిబట్టి ఈరెండుపార్టీలు కూడా బిజెపికి బిటీమ్‌గానే ఉన్నాయని ఎద్దేవాచేసారు. బిజెపికి సాయం చేసేందుకే ఒవైసీ ఓట్లుచీల్చేందుకు ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులను నిలిపారన్నారు. అదేరీతిలో ఆప్‌కూడా పనిచేస్తోందన్నారు.



# ఒకే నంబరుతో నాలుగు డివైస్‌లలో వాట్సాప్‘కంపానియన్‌మోడ్’ ఫీచర్‌పై ముమ్మరపరీక్షలు

**న్యూఢిల్లీ, నవంబరు 15:** మెసేజింగ్ యాప్ అంతర్జాతీయంగా ఎక్కువ కస్టమర్లు ఉన్న మెటా అనుబంధ సంస్థ వాట్సాప్ ఇపుడు మరో కొత్తఫీచర్‌ను అందుబాటులోకి తెస్తోంది. కంపానియన్‌పేరిట ఒకే నెంబరుతో ఒకేసారి రెండుస్మార్ట్‌ఫోన్లతోపాటు మరో రెండు ఉపకరణాల్లో కూడా వాట్సాప్‌ను యాక్సెస్‌చేసుకోడానికి కస్టమర్లకు అనుమతివ్వనుంది. కంపానియన్‌మోడ్ అనే కొత్తఫీచర్‌ను ఇపుడు పరీక్షలుచేస్తోంది. వాట్సాప్‌లో రాబోయే ఫీచర్లను ట్రాక్‌చేసే వాబేటా ఇన్ఫో ప్రకారం కంపానియన్‌మోడ్ ఫీచర్‌ను కొన్ని బీటా టెస్టర్‌లకు విడుదలచేసింది. కొందరు బీటా టెస్టర్లకోసం ఫీచర్‌ను పరీక్షిస్తున్నట్లు కూడా చెప్పింది. మొబైల్, డెస్క్‌టాప్‌లో ఏకకాలంలో వాట్సాప్‌ను ఉపయోగించవచ్చని తెలిపింది. లింక్‌డివైస్ ఆప్షన్‌ద్వారా రెండోస్మార్ట్‌ఫోన్ లింక్‌చేసుకునేఛాన్స్ వాట్సాప్ కల్పిస్తోంది. మరొక స్మార్ట్‌ఫోన్ లింక్ అయిన తర్వాత చాట్ హిస్టరీ చూడటం, మెసేజెస్ చూసుకోవడం, జవాబులివ్వడంతోపాటు కాల్స్‌కూడా చేసుకోవచ్చు. బీటా టెస్టర్ గరిష్టంగా నాలుగు ఉపకరణాలను అనుమతిస్తుంది. రెండు స్మార్ట్‌ఫోన్లు, ఒక టాబ్లెట్, ఒక డెస్క్‌టాప్‌కు లింక్‌చేసుకోవచ్చు. ప్రస్తుతం క్యూఆర్‌కోడ్ స్కానింగ్‌ద్వారా టెస్క్‌టాప్‌లో వాట్సాప్‌సేవలు పొందుతున్నారు. భారత్‌లో సుమారు 50 కోట్లకుపైగా వాట్సాప్‌యూజర్లు ఉన్నారు. ఇటీవలేగ్రూప్‌లో పాల్గొనేవారి సంఖ్యను 1024కి పెంచింది. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిటీస్‌ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. వీటిలో ఒకగ్రూపు పలుగ్రూపులను రూపొందించుకునే వెసులుబాటు ఉంది. కమ్యూనిటీఫీచర్‌లో ఒకగ్రూపు గరిష్టంగా 12 గ్రూపులు సృష్టించవచ్చు. ఇదే క్రమంలో కంపానియన్‌మోడ్ ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెస్తోంది.



# సత్యేంద్రజైన్‌కు జైలులో వివిపి సపర్యలు

## తీహార్ జైలు సూపరింటెండెంట్ సస్పెన్షన్

**న్యూఢిల్లీ, నవంబరు 15:** మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ నేత సత్యేంద్ర జైన్‌కు జైలులో సకల సదుపాయాలు అందుతున్నాయని ఆరోపణలు వచ్చాయి. దీంతో లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన జైలు విభాగం అధికారులు తీహార్ జైలు సూపరిటెండెంట్ అజిత్ కుమార్‌పై వేటు వేశారు. జైలు నిబంధనల విషయంలో అజిత్ అవకతవకలకు పాల్పడ్డారని, దీనిపై దర్యాప్తు చేయాల్సి ఉందని ఢిల్లీ జైళ్లశాఖ వెల్లడించింది. రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ప్రధాన నిందితుడైన సుకేశ్ చంద్రశేఖర్ ఇటీవల సత్యేంద్రజైన్ సహా ఆమ్ ఆద్మీ పార్టీ నేతలపై సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. సుకేశ్ కూడా ప్రస్తుతం తీహార్ జైల్లోనే ఉన్నాడు. అయితే జైల్లో తనకు రక్షణ కల్పిస్తామంటూ సత్యేంద్రజైన్ తన నుంచి బలవంతంగా రూ.10 కోట్లు వసూలు చేశారని సుకేశ్ ఆరోపించాడు. దీనిపై దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేశానని, అప్పటి నుంచి జైన్ తనను బెదిరిస్తున్నాడని పేర్కొంటూ ఇటీవల లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు లేఖ రాశాడు. అంతేగాక తీహార్ జైల్లోనే ఉన్న సత్యేంద్ర జైన్‌కు వివిపి సేవలు అందుతున్నాయని ఆరోపించాడు. దీంతో ఈ ఆరోపణలపై దర్యాప్తు చేపట్టేందుకు ఎల్జీ సక్సేనా ఓ దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ కమిటీ ఇటీవల విచారణ చేపట్టగా తీహార్ జైల్లో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించింది. ఈ క్రమంలోనే జైలు సూపరింటెండ్‌పై చర్యలు తీసుకోవాలిన ఈ కమిటీ జైలు ఉన్నతాధికారులకు ప్రతిపాదించింది. దీంతో అధికారులు అజిత్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. సత్యేంద్ర జైన్‌కు జైల్లో ప్రత్యేక ఆహారం అందిస్తున్నారని, అనుమతించిన వేళలకు మించి కొందరు ఆయనకు మసాజ్‌లు వంటివి చేస్తున్నారని ఇటీవల ఇడి కూడా తన దర్యాప్తు నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా మనీలాండరింగ్ కేసులో జైన్ బెయిల్ పిటిషన్‌పై నవంబరు 16న కోర్టు మరోసారి విచారణ చేపట్టనుంది.

# 64.08 కోట్లకుపెరిగిన కరోనా కేసులు 66.16 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, నవంబరు 15:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతూ పోతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచవ్యాప్తంగా 64.08 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.16 లక్షలమంది చనిపోయారు. మరో 35,854 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.04 కోట్లవరకూ ఉంటే మరో 1.37 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.60 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.52 లక్షలమంది చనిపోయారు. మరో 7653 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.03 కోట్లకునమోదయితే మరో 37.70 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.84 కోట్లకు వైరస్ బాధితులుంటే వారిలో 15.58 లక్షలమంది చనిపోయారు. మరో 7819 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.62 కోట్లమంది బాధితుల్లో 14.93 లక్షలమంది చనిపోయారు. మరో 9305 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 60.09 లక్షలమంది ఆసుపత్రుల్లోనే ఉన్నారు.



# 26.91బిలియన్‌డాలర్లకు పెరిగిన వాణిజ్యలోటు

**న్యూఢిల్లీ, నవంబరు 15:** భారత వాణిజ్యలోటు అక్టోబరునెలలో 26.91 బిలియన్ డాలర్లకుపెరిగింది. వాణిజ్యమంత్రిత్వశాఖ కార్యదర్శి సునీల్ భర్త్‌వాల్‌మాట్లాడుతూ గతనెలలో వాణిజ్యం మొత్తం దీపావళి, దసరా పండగసీజన్ కావడంతో ఫ్యాక్టరీ కార్మికులు సిబ్బంది మొత్తం ఇళ్లకువెళ్లారని వివరించారు. అక్టోబరునెలలో ఎగుమతులు 16.65శాతం క్షీణించి 29.78 బిలియన్ డాలర్లకు చేరాయి. అదేక్రమంలో దిగుమతులు 5.7శాతంపెరిగి 56.7 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వాణిజ్యశాఖ వెల్లడించింది. దీనితో భారత వాణిజ్యలోటు 50.25శాతంపెరిగి 26.91 బిలియన్ డాలర్లకు చేరింది. ఏడాదిక్రితం నాటి వాణిజ్యలోటుకంటే రెట్టింపు అయింది. అదే అంతకుముందు సెప్టెంబరునెలలో ఉన్న వాణిజ్యలోటుకంటే 4.66శాతంపెరిగిందని వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది. అక్టోబరు క్షీణత మొత్తం సీజనల్ అని నవంబరునెలలో వచ్చిన వాణిజ్య గణాంకాలనుపరిశీలించాకే తుదినిర్ణయం తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థకూడా అంతర్జాతీయ వాణిజ్యవృద్ధి అంచనాలను తగ్గించింది. ఐఎంఎఫ్‌కూడా జిడిపి వృద్ధి అంచనాలను తగ్గించింది.

# ప్రభుత్వకార్యాలయాల్లో ప్రధాని మోడీ ఫోటోలు తీసేయాలి


## ఎన్నికల సంఘానికి ఆప్ ఫిర్యాదు

**అహ్మదాబాద్, నవంబరు 15:** గుజరాత్‌లోని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాల్లో ఉన్న ప్రధానిమోడీ ఫోటోను తొలగించేటట్లు ఆదేశాలు జారీచేయాలని ఆమ్ ఆద్మీపార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసింది. ఈఫోటోల ప్రదర్శన ద్వారా ఎన్నికల నియమావళిని కూడా రాష్ట్రప్రభుత్వం ఉల్లంఘించినట్లవుతోందని ఆప్ వాదించింది. వచ్చేనెల ఒకటి, ఐదు తేదీల్లో రెండు విడతలుగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని అంచనా. 182 స్థానాలకు రెండుదశలుగా జరుగుతున్న ఎన్నికల్లో ఓట్లలెక్కింపు వచ్చేనెల 8వ తేదీనే జరుగుతుంది. భారతీయ జనతాపార్టీకి ఎన్నికల్లో స్టార్ కాంపెయినర్‌గా ప్రధానిమోడీ ఉన్నందున మోడీ ఫోటోలు ప్రభుత్వకార్యాలయాల్లో ప్రదర్శించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని ఆప్ గుజరాత్ లీగల్‌సెల్‌కార్యదర్శి పునీత్‌జునేజా ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఇచ్చిన విజ్ఞప్తిపత్రంలో ఆప్ ఈ ఫోటోలను తొలగించాలని, ఒక స్టార్ కాంపెయినర్ ఫోటోలను ఎలా ఉంచుతారని ఆయన ఆరోపించారు. ప్రధానిమోడీ ఫోటోలను రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను ప్రముఖంగా ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ ఫోటోలు ఇలా ఏర్పాటు చేయడం వల్ల ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలపరంగా గుజరాత్‌లో అధికార బిజెపికి ఆమ్ ఆద్మీపార్టీ గట్టిపోటీ ఇస్తున్న సంగతి తెలిసిందే.

# జీ 20 దేశాల శిఖరాగ్ర సదస్సులో కరోనా కలకలం

**బాలి, నవంబరు 15:** ఇండోనేషియాలోని బాలిలో జరుగుతున్న జీ20 దేశాల శిఖరాగ్ర సదస్సులో కరోనా కలకలం సృష్టించింది. ఈ సదస్సుకు వచ్చిన కంబోడియా ప్రధాన మంత్రి హున్ సేన్ కొవిడ్ బారిన పడ్డారు. దాంతో, సదస్సులో తన సమావేశాలన్నింటినీ ఆయన రద్దు చేసుకున్నారు. ఇటీవలే కంబోడియాలోని ఫ్నోమ్‌లో జరిగిన అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ నేషన్స్ సమ్మిట్‌లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, భారత ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్‌కడ్ సహా ప్రపంచ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఆదివారం ముగిసిన ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి కంబోడియా ఆదిథ్యం ఇచ్చింది. సేన్ చాలా మంది నాయకులతో వ్యక్తిగతంగా సమావేశమయ్యారు. అనంతరం సోమవారం రాత్రి బాలి చేరుకున్నారు. ఆ రాత్రి ఆయనకు కరోనా పరీక్షలు చేశారు. ఇందులో ఆయన పాజిటివ్‌గా తేలారు. ఈ విషయాన్ని ఇండోనేషియా వైద్యులు ధృవీకరించారు. దాంతో తాను కంబోడియాకు తిరిగి వస్తున్నానని, జి20తో పాటు బ్యాంకాక్‌లో జరగనున్న ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కో-ఆపరేషన్ ఫోరమ్‌లో తన సమావేశాలను రద్దు చేసుకుంటున్నట్లు హున్ సేన్ తెలిపారు.



16-11Pg6exHMNWJQE:Layout 1 11/16/22 12:22 AM Page 1





# వైఎస్సార్సీ ధనదాహానికి మహిళల తాళిబొట్లు తెగుతున్నాయి

## సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి

## మాటా - మంతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని మహిళలను చైతన్యపరుస్తాం

## తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత

**మంగళగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త :** -"సైకో" పాలన పోయి "సైకిల్" పాలన రావాలని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత పేర్కొన్నారు. మంగళవారం తెలుగు మహిళా ఆధ్వర్యంలో మాటామంతి కార్యక్రమం పోస్టర్‌ను మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, తెలుగు మహిళలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌ను నమ్మి ఓటేసి మహిళా వర్గం మోసపోయిందని, జగన్‌రెడ్డి వలలో పడి రాష్ట్ర మహిళలు అన్ని విధాల మోసపోయారు. ఇందుకు జగన్ చేతకానితనం అనుభవరాహిత్యమే కారణం అన్నారు. జగన్‌ను ఆయన సతీమణి ని ఎవరైనా ఏమైనా అంటే డిజిపి... మహిళా కమీషన్ కార్యాలయం మెట్లెక్కి ఫిర్యాదు చేస్తారని ఎద్దేవ చేశారు. పదిరోజుల క్రితం విజయవాడలో ఓ మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని, తాడేపల్లికి మూడు కిలోమీటర్ల దూరంలో సంఘటన జరిగినా రక్షించుకోలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. రావికాంతం మండలంలో ఇద్దరుపిల్లల తల్లిపై గ్యాంగ్‌రేప్ జరిగింది. మైనర్‌లు నలుగురు కలిసి అత్యాచారం చేశారని, చర్యలు మాత్రం శూన్యం అని ఆరోపించారు. దేశంలోని నేరాల్లో 70శాతం ఘోరాలు నేరాలు మద్యం మత్తులో జరిగినవే. ఎన్నికలకు ముందు రాష్ట్రంలో మద్యాన్ని అరికడతానని ఉత్తర ప్రగల్భాలు పలికిన జగన్మోహన్‌రెడ్డి మహిళలను నమ్మించి మోసం చేశాడన్నారు. అమ్మఒడి, ఆసరా, 45సంవత్సరాలకే పెన్షన్ ఇస్తారని మహిళలు జగన్‌కు ఓట్లు వేయలేదు. కేవలం సంపూర్ణ మద్యపాన నిషేదం విధిస్తామని చెబితేనే ఓట్లేశారని చెప్పారు. రేపల్లే నియోజకవర్గంలో రైల్వేస్టేషన్‌లోనే ఒక అమ్మాయిపైనే అత్యాచారం జరిగితే చర్యలు లేవు, అనూషను కిరాతకంగా చంపితే పోలీసులు ఆత్మహత్యగా చిత్రీకరించారని అన్నారు. ధరలు విపరీతంగా పెరిగాయి. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదు. రాష్ట్ర ఖజానాకు చేరే ఆదాయం కన్నా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరే ఆదాయం ఎకువ అని చెప్పుకొచ్చారు. గ్రామా గ్రామానికి వెళ్ళి మాటామంతి కార్యక్రమం ద్వారా మహిళలను చైతన్య పరుస్తాం అని చెప్పారు. చంద్రబాబు హాయాంలో మహిళలు ఎలా ఉన్నారు. జగన్ ప్రభుత్వ హాయాంలో మహిళలు ఎలా ఉన్నారు? అనే విషయాలను గ్రహించాలన్నారు.

# పాడి రైతుల సంక్షేమమే హెరిటేజ్ ప్రధాన ధ్యేయం

**విశాఖపట్నం (అల్లిపురం), నవంబర్ 15, ప్రభాతవార్త:** మండలంలో పద్మనాభరాజుపేట హెరిటేజ్ డైరీని డైరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి మంగళవారం సాయంత్రం సందర్శించి ప్లాంట్లో ఉన్న సౌకర్యాలు చూసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. హెరిటేజ్ డైరీకి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతులకు సంక్షేమ సేవలను రైతులకు అందజేయడం, మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా హెరిటేజ్ డైరీ పనిచేస్తుందని ఆమె అన్నారు. పాడి రైతులకు లాభాలను మెరుగుపరిచే దిశగా హెరిటేజ్ డైరీ



కొనసాగుతున్నాదన్నారు. హెరిటేజ్ డైరీ హెడ్ ప్రోక్యూర్ మెంట్ రామ్మోహన్‌రావు, హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి.దివాకర్‌రావు, హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి. నాగప్పారావు, డైరీ మేనేజర్ కూంద్రపు శేషు, డైరీ ఆపరేటర్ వై.ప్రసాద్, డైరీ ల్యాబ్ అసిస్టెంట్ వి.నానాజీ పాల్గొన్నారు.

# చలనచిత్రరంగంలో ప్రయోగాల గని కృష్ణ

## సాహసం ఆయనకు ఊపిరి, ఆయన ఇంటి పేరు హీరో

**విజయకుమార్ ఘంటాబ్రిజయవాడ:** చలనచిత్ర కథనాయకుడు, దర్శకుడు, నిర్మాత ఘట్టమనేని శివరామకృష్ణ అలియాస్ హీరో కృష్ణ, ఇది తెలుగు చలనచిత్రానికి విశ్వవ్యాప్త గుర్తింపు తీసుకుని వచ్చిన వ్యక్తి పేరు. సాహసమే ఆయనకు ఊపిరి, హీరో ఆయన ఇంటిపేరు అన్నట్లుగా ఆయన సుదీర్ఘ ప్రస్తావన సాగింది. తాను అనుకున్నది చేసి తీరాలనే తాపత్రాయ కృష్ణది,. నువ్వు ఏ రోల్‌కైతే పనికి రావని చలనచిత్ర ప్రముఖులు పెదవి విరిచారో, అదే పాత్రలో నటించి మెప్పించిన మహానటుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, తెలుగుతేజం అల్లూరి సీతారామరాజు పాత్రలో ఆయన నటించి, జీవించి మెప్పించిన ఘనుడు. విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని ఆ నాటి మోగా స్టార్ నందమూరి తారకరామారావు ప్రకటించారు. అల్లూరి జీవన నేపథ్యంతో కొంత సంబంధం ఉన్న పడాల కుటుంబానికి చెందిన పడాల రామారావుతో మాటలు రాయించారు. అక్కినేనితోను, శోభన్‌బాబుతోను, రామకృష్ణతోను అల్లూరి సీతారామరాజు చిత్రాలను నిర్మిస్తారనే కథనాలు 1960-70 దశకాల్లో ప్రచారంలోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని నిర్మించి తీవ్ర విమర్శల నడుమ సినిమాను 1974లో విడుదల చేసి హిట్ కొట్టిన ఘనుడు కృష్ణ, అప్పటికే రామచంద్రరావు దర్శకత్వంలో అసాధ్యుడు చిత్రంలో అంతర్భాగంగా వచ్చే నృత్య రూపకంలో కృష్ణ అల్లూరిగా నటించి, మాస్ ఆడియెన్స్ చేత ఇరగదీసాడన్పించుకున్నారు. ఆది1968లో వచ్చిన చిత్రం. ఆ ప్రేరణ పూర్తి నిడివిలో అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని నిర్మించారు. ఇది తెలుగులోనే తొలి సినిమా స్కోప్ చిత్రమైతే.. సీతారామరాజు అంటే ప్రజలకు కృష్ణ గుర్తుకు వస్తారు. ఆయన ఆ పాత్రలో లీనమై నటించారు. ఈ చిత్రంలో అన్ని విశేషాలే! ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న తరుణంలో దర్శకుడు రామచంద్రరావు ఆకస్మికంగా మరణించారు. మిగిలిన సినిమాను కెఎస్ఆర్‌దాస్‌తో పూర్తి చేయించారు. నిజానికి ఇది పెద్ద సాహసమే!. జెమ్స్‌బాండ్ , కౌబాయ్ తరహా చిత్ర దర్శకుడైన దాస్ చాలా చక్కగా చిత్రాన్ని కొనసాగించారు. తెలుగులో తొలిసారిగా ఆలు, మగలు అనే చిత్రంలో అంతర్భాగంగా వచ్చే రూపకంలో కళావాచస్పతి జగ్గయ అల్లూరి సీతారామరాజుగా నటించారు. ఆశ్చర్యం ఏమిటంటే కృష్ణ చిత్రంలో తెల్లదొరగా జగ్గయ్య నటించడం. ఈ చిత్రంలో లిప్త మాత్రం కాలం రాముడిగాను కృష్ణ కన్పిస్తారు. తెలుగులో తొలిసారి ఏసుక్రీస్తు పాత్రలో నటించిన నటునిగాను ఈ చిత్రంలో



ఆయన గుర్తింపులోకి వచ్చారు. ఈ చిత్రంలో ఆఖరి ఘట్టంలో ఆయన కొద్ది సేపు క్రీస్తుగా నటిస్తే, బైబిల్‌లోని కీలకంశాలను ఏ మాత్రం ఆ పవిత్ర గ్రంధాన్ని మార్చకుండా అనంతర కాలంలో శాంతిసందేశం చిత్రం నిర్మించారు. ఇందులో ఆయన క్రీస్తుగా పూల్‌లెన్త్ పాత్రలో నటించారు. సీతారామరాజు అంటే ప్రజలకు కృష్ణ గుర్తుకు వస్తారు. ఆయన ఆ పాత్రలో లీనమై నటించారు. కృష్ణ అల్లూరి సీతారామరాజుకు మరో ఖ్యాతి ఉంది. మహాకవికి గేయ రచయతగా జాతీయ స్థాయి అవార్డును ఈ చిత్రం అందించింది. శ్రీశ్రీ రచించిన "తెలుగువీర లేవరా" గీతానికి ఆయన జాతీయ అవార్డును కేంద్రప్రభుత్వం అందించింది. ఒక తెలుగు చిత్రానికి ఇటువంటి అవార్డు రావడం ఇదే తొలిసారి. ఈ చిత్రానికి త్రిపురనేని మహారధి మాటలను అందించారు. పూర్తి స్థాయి చారిత్రక అధ్యయనంతోను, ఆ నాటి అల్లూరి సహచరులతో తర్కించిన మీదట ఈ చిత్రాన్ని రూపొందించారు మహారధి, చిత్ర ముగింపుకు సంబంధించి కొన్ని విమర్శలు వచ్చినా, ఈ చిత్రాని ఆ ముగింపే చారిత్రత్మక గుర్తింపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో తొలితరం విప్లవ నాయకుడు కన్నెగంటి హనుమంతు ప్రస్తావన అల్లూరి సీతారామరాజు చిత్రంలో పేర్లు పడే సందర్భంలో నేపథ్యం గీతంగా వచ్చిను రగిలింది విప్లవాగ్ని ఈ రోజు, ఆ అగ్ని పేరు అల్లూరి సీతారామరాజు అంటూ ఆరుద్ర రచించిన గీతంలో కన్నెగంటి హనుమంతు వెన్నులోని బాకు" అనే చరణం పూల్లరి ఉద్యమాన్ని ప్రజలకు గుర్తుచేసింది. ఈ పాత్రలోను కృష్ణ నటించాలని ప్రయత్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్లూరి సీతారామరాజుకు స్వర్ణనంది అవార్డును ఇచ్చింది. కృష్ణ నటించిన ఈ చిత్రం హిందిలోను డబ్ చేసారు. అక్కడ ఇంక్విలాబ్ జిందాబాద్‌తో విడుదలైన ఈ చిత్రం ఆర్థికంగా ఘన విజయం సాధించింది. అల్లూరి సీతారామరాజు చలన చిత్రం 50 వారాలకుపైగా ప్రదర్శితమైంది. ఈ చిత్రం స్వర్ణోత్సవం సందర్భంగా నిజజీవితంలో అల్లూరి సీతారామరాజు తమ్ముడు సూర్యనారాయణరాజును సన్మానించారు. ఈ చిత్రాన్ని నెటవిటి కోసం అల్లూరి సంచరించిన, ఉద్యమాన్ని నిర్వహించిన విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లోనే నిర్మించారు. కృష్ణ కథానాయకునిగా నటించిన తొలి చిత్రం ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం వహించిన తేనే మనసులు దాదాపుగా తెలుగులో పూర్తి నిడివి సాంఘిక వర్ణచిత్రం. ఈ చిత్రానికి ముందు 1960 నుంచి దాదాపు మూడేళ్ళు కృష్ణ అనేక సినిమాలో ఒక రకంగా జూనియర్ ఆర్టిస్ట్‌గా నటించారు. ఒక జూనియర్ ఆర్టిస్ట్ సూపర్‌స్టార్‌గా ఎదగడం దక్షిణాదిన ఎమ్జీఆర్ తరువాత కృష్ణ ద్వారానే జరిగింది. తెలుగులో తొలి జెమ్స్‌బాండ్ చిత్రం గూడచారి 116లో నటించిన ఖ్యాతీ కృష్ణకే దక్కుతుంది. మెకన్నస్ గోల్డుకు స్వేచ్ఛాను వాద చిత్రంగా కృష్ణ నిర్మించిన మోసగాళ్ళకు మోసగాడు అద్భుత కౌబాయ్ చిత్రంగా నిలిచింది. తెలుగులో తొలి 70ఎంఎం చిత్రం సింహాసనానికి కృష్ణ దర్శకుడు. పౌరాణిక చిత్రాల్లోను ఆయన నటించారు. ఆయన స్వయంగా నిర్మించిన కురుక్షేత్రం తెలుగుతెరపై అద్భుత దృశ్యకావ్యంగా నిలిచింది. హిట్ టాక్ రాకున్నా చిత్రం విమర్శకుల ప్రశంసలందుకుంది. ఇందులో కృష్ణ అర్జునిగా నటించారు. మహాబలుడు వంటి జానపద చిత్రాల్లోకృష్ణ నటించారు. మహాబలుడులో ఆయనది టార్జన్ తరహా పాత్ర. చలనచిత్రాల్లోనే కాకుండా నిజ జీవితంలోను హీరోగానే వ్యవహారించే వారు. తాను అనుకున్న పనిచేయాలన్నదే ఆయన పట్టుదల. దేవుడు చేసిన మనుషులు చిత్రంలో ఆయన ఎన్టీఆర్‌తో కలిసి సహా కథానాయకునిగా నటించారు. అప్పట్లో ఎన్టీఆర్‌తో సహా కథానాయకునిగా నటించే సాహసం ఎవ్వరు చేయలేదు. ఈ సినిమాను పద్మాలయ బ్యానర్‌పై నిర్మించారు. ఎందుకనో ఈ చిత్రం తరువాత, అల్లూరి సీతారామరాజు సినిమా తరువాత ఎన్టీఆర్‌కు కృష్ణకు మధ్య మనస్పర్ధలు పెరిగాయి. ఆ ప్రభావం కృష్ణ నటజీవితంపై పడినా ఆయన చలించలేదు. విజయ నిర్మల దర్శకత్వంలో ఆయన నటించిన చిత్రాలు ఆర్థిక విజయం సాధించాయి. మూడు రోజుల కన్నా అతి తక్కువ సమయంలో ఆయన విజయనిర్మల దర్శకత్వంలో పంచాయతీ చిత్రాన్ని నిర్మించి ఆర్థికంగా విజయం సాధించారు. కృష్ణ చిత్రాలన్ని ఆర్థికంగా విజయం సాధిస్తాయనే నమ్మకం నిర్మాతల్లో ఉండేది. సినిమా ఫ్లాప్ అయినా కమర్షియల్ ఫైనాన్స్ దక్కుతుందనే నానుడి ఉండేది. కృష్ణ తన చలనచిత్ర జీవితంలో చేసిన మరో సాహస "దేవదాసు" చిత్రం విజయనిర్మల దర్శకత్వంలో ఆయన ఈ చిత్రంలో నటించారు. పాటలు సూపర్‌హిట్ అయ్యాయి. అయితే ఈ చిత్రానికి పోటీగా ఉదయం ఆటలుగా అక్కినేని నటించిన దేవదాసును ప్రదర్శించడంతో అనుకున్నంత విజయం సాధించలేదు. నిజానికి అప్పటికే హిందీలో శరత్‌చంద్ర బాబు రచించిన బెంగాలి నవలే ఇతివృత్తంగా దిలిప్‌కుమార్‌తో సహా నటించిన దేవదాసు చిత్రాలు అప్పటికి హిట్ అయ్యాయి. తెలుగులో కృష్ణ చిత్రాన్ని కావాలనే అపజయం పాలు చేసారనే విమర్శలున్నాయి. ఎన్టీఆర్ ఆ పనిచేయించారని కృష్ణ అభిమానులు ఇప్పటికి భావిస్తారు. ఎన్టీఆర్ ఎంతగా ఇబ్బంది పెట్టినా ఆయన పార్టీ విజయాని కృష్ణ విశేష ప్రచారాన్ని ఇచ్చారు. కృష్ణ నటించిన ఈనాడు సినిమాలోనే మొదటిసారి తెలుగుదేశం జెండాలు రెపరెపలాడతాయి. అప్పట్లో కృష్ణకుడా ఎన్టీఆర్‌కు మద్దతు ఇచ్చారనే ప్రచారం జరిగింది. అనంతర కాలంలోకాంగ్రెస అభిమానిగా ఉన్న కృష్ణ ఎన్టీఆర్‌పై సాహసమే నా ఊపిరి, నా పిలుపే ప్రభంజనం, మండలాధీశుడు పేరడీ చిత్రాలను నిర్మించారు. ఇవి 1989లో కాంగ్రెస్ గెలుపుకు ఊతంగా నిలిచాయి. ఏలూరు నుంచి కృష్ణ ఎంపీగా కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలిచారు.

తెలుగులో అప్పట్లో ఓ సినిమా పత్రిక నిర్వహించిన సూపర్‌స్టార్ పోటీలో వరుసగా మూడేళ్ళు కృష్ణ విజేత నిలిచారు.

సూపర్‌స్టార్‌గా ఆయన నిలిచినా, ఆయన చేసిన సాహసాలు ఆయన హీరో కృష్ణగా నిలిపాయి. ప్రేక్షకులు ఏ కథానాయకుని సంబోధించనట్లుగా కృష్ణ మాత్రమే హీరో అని పిలుస్తారు. ఆ పదం ప్రజలు ఆయనకు పెట్టిన ఇంటిపేరు.

# రాజకీయాలకు అతీతంగా పోలీసుల విధులు

## లోన్ యాప్స్‌పై ప్రత్యేక ఎస్ఓబి - ఎఒబిలో మావోయిజం యాక్టివ్ - మావోయిస్టుల పైనే ఫోకస్ - ప్రధాని పర్యటనలో పోలీసుల సేవలు భేష్: డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

**విశాఖ క్రైం - ప్రభాతవార్త** రాజకీయాలకతీతంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని సిరిపురం దరి గల వుడా చిల్డ్రన్స్ ఏరినాలో ఆయన నగర పోలీస్ అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఎయిర్‌పోర్టులో వరుస ఘటనలు జరగడంతో చర్యలు చేపట్టామని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం 6500 మంది సిబ్బంది నియామకానికి అనుమతులు మంజూరు చేసిందని, త్వరలోనే ఆ నియామకాలు చేపడతామన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిళ్ల లేవని స్పష్టం చేశారు. తిరుపతిలో మరో రాష్ట్రస్థాయి పోలీస్ సమావేశానికి ఏర్పాటు జరుగుతుందని అన్నారు. విశాఖలో అదుపులోనే క్రైం రేట్‌విశాఖలో క్రైం రేట్ అదుపులో ఉందని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. కమిషనరేట్ పరిధిలో నేరాలకు సంబంధించిన సమావేశం నిర్వహించామని అన్నారు. హత్యలు, హత్యాచారాలు తగ్గాయని, చోరీ కేసుల్లో కొంత ప్రాపర్టీరికవరీ చేయాల్సి ఉందన్నారు. అందుకు రానున్న రెండు నెలల్లో ప్రతేయక ప్రణాళికతో ముందుకు వెళ్లామన్నారు. నగర కమిషనరేట్ ఎరిధిలో 10 కేసులో శిక్షలు పడ్డాయని, ఓ కేసులో డైరెక్టుగా సిపి శ్రీకాంత్ దర్యాప్తు చేసి నిందితునికి 20 ఏళ్ల శిక్ష పడేలా చేశారని తెలిపారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో వివిధ మార్పులు తీసుకుని వచ్చామని ఇంపార్టెంట్ కేసులను ఎస్పీలు, సూపర్‌వైజర్లు చేసేలా 100 నుంచి 120 కేసులు అప్పగించామని వెల్లడించారు. ప్రధాని పర్యటనలో పోలీసుల సేవలు భేష్... విశాఖలో జరిగిన ప్రధాని నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటనలో శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా పోలీసులు అందించిన సేవలు భేష్ అని అన్నారు. ఎటువంటి అవాంతరాలకు తావు లేకుండా విజయవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ శాఖకు చెందిన ప్రతీ ఒక్క సిబ్బందిని అభినందించిన డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ప్రధాని బందోబస్తు నిర్వహణ యువ ఎస్పీలకు ఒక శిక్షణలా మంచి అనుభవం కలిగించిందన్నారు. లోక్ అదాలత్‌తోపెద్ద ఎత్తున కేసుల పరిష్కారం రాష్ట్ర వ్యాప్తంగా లోక్ అదాలత్‌లో 47వేల ఎఫ్ఐఆర్ కేసులు, లక్ష వరకు పెట్టీ కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. పోలీసులు అత్యంత శ్రమించి సుదీర్ఘ కాలంగా చిన్న పాటి వివాదాలు, మనస్పర్థల కారణంగా వివాదాల్లో ఉన్న కేసుల్లో ఇరువర్గాలను పిలిపించి వారికి కేసు తీవ్రత, జరగబోయే పరిణామాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందుల పైన ఇరు వర్గాలకు అర్థమయ్యే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి లోక్ అదాలత్‌లో రాజీపడేందుకు ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు. పోలీసులు న్యాయవ్యవస్థలో సమన్వయ పరుచుకోవడం ద్వారా ఏది సాధ్యమైందన్నారు. రాబోయే రోజుల్లో సైతం నిర్వహించే లోక్ అదాలత్‌లో ఇదే రకమైనటువంటి విధానాన్ని అవలంబించడం ద్వారా మరిన్ని పెండింగ్ కేసులను పరిష్కరిస్తామని తెలియజేశారు. గంజాయిపై ఉక్కుపాదం... ఈ ఏడాది



గంజాయిపై ఉక్కుపాదం మోపామని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. 1,599 కేసులు కట్టామని, లక్ష 32 వేల కేజీల గంజాయిని సీజ్ చేశామని తెలిపారు. ఈ కేసుల్లో దేశంలోని 12 రాష్ట్రాలకు చెందిన నిందితులను గుర్తించామని అన్నారు. ఆ రాష్ట్రాల సహకారంతో అరెస్టు త్వరలోనే చేస్తామని, అంతే కాకుండా త్వరలోనే తిరుపతిలో బార్డర్ గంజాయి, ఎర్రచందనంపైన సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఆపరేషన్ పరివర్తన్ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. 3500 ఎకరాల్లో గిరిజనులు ప్రత్యామ్నాయ పంటలు వేశారని వివరించారు. ఏపీ మాదిరిగా ఇతర రాష్ట్రాల్లో కూడా గంజాయిని నియంత్రించేందుకు ఆయా ప్రభుత్వాలు చర్యలు చేపట్టినట్లయితే రానున్న 3-4 సం.లో గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా నియంత్రించవచ్చని అన్నారు. మావోయిస్టులపైనే ఫోకస్‌ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఇంకా కొంత మేర మావోయిస్టుల యాక్టివిటీస్ కొనసాగుతున్నాయన్నారు. పస్తుతం ఏఓబీ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం కూబింగ్, కొనసాగుతూనే ఉందన్నారు.

# రైల్వే వైద్యాధికారులకు అదనపు విధులు

## నాందేడ్ డివిజన్‌కు డాక్టర్ సురేంద్రనాయక్ - గుంతకల్లు డివిజన్‌కు డాక్టర్ అనురాధ

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 15 ప్రభాతవార్త:** దక్షణ మధ్య రైల్వే వైద్య, ఆరోగ్య విభాగంలో ఖాళీగా ఉన్న నాందేడ్, గుంతకలుల డివిజన్ల చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ పోస్టులకు సంబంధించి అదనంగా విధులను నిర్వర్తించేందుకు ఇద్దరు వైద్యాధికారులను నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే మెడికల్ డైరెక్టర్‌గా పనిచేస్తునే, మరోపక్క గుంతకల్లు రైల్వే డివిజన్ సిఎంఎస్‌గా అదనపు విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ ఎండి నాయక్ పదోన్నతిపై సదరన్ రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నాందేడ్ డివిజన్ సిఎంఎస్‌గా పనిచేస్తున్న డాక్టర్ బి.సురేంద్రనాయక్‌ను దక్షిణ మధ్య రైల్వే మెడికల్ డైరెక్టర్‌గా నియమించిన విషయం విధితమే.

దీంతో ప్రస్తుతం గుంతకల్లు, నాందేడ్ డివిజన్లకు సంబంధించి సిఎంఎస్ పోస్టులుఖాళీగా ఉన్నాయి.

# వ్యవసాయ బావిలో పడ్డ ఏనుగు సురక్షితంగా రక్షించిన అధికారులు

**బంగారుపాళ్యం, నవంబర్ 15 ప్రభాతవార్త:** ఓ వ్యవసాయ బావిలో మంగళవారం తెల్లవారుజామున ఓ ఏనుగు అదుపు తప్పి పడింది. అటవీశాఖ అధికారులు సురక్షితంగా ఆ ఏనుగును వెలుపలికి తీసి అడవిలోకి మళ్ళించారు. ఈ సంఘటన మండలంలోని గాండ్లపల్లి గ్రామ సమీపంలోని పురుషోత్తంనాయుడు వ్యవసాయ బావి వద్ద చోటు చేసుకొంది. పలమనేరు అటవీ రేంజ్ మొగిలి మిట్టూరు బీట్ గాండ్లపల్లి సమీపంలోని అటవీ ప్రాంతం నుండి ఏనుగుల గుంపు వ్యవసాయ పొలాలపై పడి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం వేకువజామున ఓ ఏనుగుల గుంపు పంటలను ధ్వంసం చేయగా గుంపులోని ఓ ఏనుగు సమీప వ్యవసాయ బావిలో అదుపు తప్పి పడింది. ఈ విషయంను ఉదయం గుర్తించిన రైతులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. వ్యవసాయ బావిలో ఏనుగు పడివున్న విషయం తెలుసుకొన్న వెంటనే తిరుపతి అటవీ కన్జర్వేటర్ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి, పలమనేరు ఎఫ్ఆర్ఓ నయింఅలీ, చిత్తూరు ఎఫ్ఆర్ఓ బాలకృష్ణారెడ్డి, కుప్పం ఎఫ్ఆర్ఓ మదన్‌మోహన్‌రెడ్డి, ఇతర ఫారెస్ట్ అధికారులు వ్యవసాయ బావి వద్దకు చేరుకొన్నారు. జరిగిన విషయంను గుర్తించిన అధికారులు బావిలో వున్న ఏనుగును రక్షించడానికి ప్రయత్నించారు. పంటలను ఈ ఏనుగుల గుంపు తీవ్రంగా నష్టం కలిగించిందని తమకు సాయం అందించాలని రైతులు అధికారులను చుట్టుముట్టారు. అటవీ శాఖ అధికారులు స్థానిక సిఐ నరసింహారెడ్డి, ఎస్ఐ మల్లికార్జున్‌లు రైతులకు నచ్చజెప్పి బావిలో వున్న ఏనుగును బయటికి తీయడానికి ప్రయత్నించారు. జెసిబితో బావికి సమాంతరంగా గోతిని తీయడంతో బావిలో వున్న ఏనుగు తీసిన గోతి గుండా వెలుపలికి వచ్చింది. బయటికి వచ్చిన ఏనుగును అటవీశాఖ అధికారులు అటవీ వైపుకు మళ్ళించారు.



బావిలో పడిన ఏనుగును సురక్షితంగా బయటకు తీయడంతో అటవీశాఖ అధికారులు ఊపిరి పీల్చుకొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కన్జర్వేటర్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ అడవి జంతువులపై దాడులు చేయరాదని, ఆ జంతువుల వల్ల జరిగే నష్టానికి ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏనుగుల వల్ల జరిగే పంట నష్టంను రైతులకు ఆశించిన మేరకు అందిస్తామన్నారు.

ఏనుగుల దాడుల నుండి తమ పంటలను కాపాడటానికి సోలార్ కంచె ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. ఈ విషయంపై ఇప్పటికే ప్రభుత్వం వద్ద నివేదికలు వున్నాయని త్వరలో ఈ పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఈ ఏనుగుల గుంపు వల్ల జరిగిన పంట నష్టంను చీఫ్ కన్జర్వేటర్, ఇతర అటవీ శాఖ అధికారులు పరిశీలించారు.

# పరిశ్రమల ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్

## ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే టాప్‌లో నిలిచి పరిశ్రమలకు అత్యంత ఆకర్షణగల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా మంగళవారం ఈ విషయమై స్పందించారు. వచ్చే ఏడాది మార్చిలో విశాఖ వేదికగా నిర్వహించనున్న అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సుకు రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన దిగ్గజ సంస్థలే ప్రధాన కార్యకర్తలుగా నిలవనున్నాయని అన్నారు. పారిశ్రామికవేత్తలకు పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ సహకారం ఉన్నప్పుడు కృత్రిమ ప్రచారంతో పనిలేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన దిగ్గజ పారిశ్రామిక వేత్తలు తమ సంతృప్తిని



బాహాటంగానే వ్యక్తం చేశారని అన్నారు. ప్రపంచ నేతలతో భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ 20 సమావేశం మంచి ఫలితాలనిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో 20 దేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని అన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ఒక ముగింపు వస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.



# మౌలిక సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేసే బాధ్యత నాది : నారా లోకేష్

**మంగళగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త :** పేదలకు మంగళగిరి నియోజకవర్గంలో 10వేల ఇళ్ళు నిర్మించి మౌలిక సదుపాయాలు అన్ని పక్కాగా ఏర్పాటుచేసే బాధ్యత తాను తీసుకుంటానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంల టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు. తొలుత పోలకమ్మతల్లి ఆలయంలో నారా లోకేష్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఉండవల్లిలో బాదుడే బాదుడు కార్యక్రమంలో నారా లోకేష్ మాట్లాడుతూ ప్రధాని రాష్ట్రంలో పర్యటిస్తే సార్, సార్, సార్ కేసులు మాఫీ చేయండి అంటూ ప్రధానిని వేడుకోవడం తప్ప రాష్ట్రం కోసం జగన్‌రెడ్డి సాధించింది ఏమీ లేదని విమర్శించారు. ఎమ్మెల్యే ఆర్కేని మంగళగిరిలో రెండుసార్లు గెలిపిస్తే అభివృద్ధిని గాలికొదిలారు. అవినీతి చేయడంలోనూ నటనలోను బిజిగా ఉన్నారని ఆరోపించారు. 40ఏళ్ళుగా ఇరిగేషన్, అటవీ భూముల్లో నివసిస్తున్న వారికి గెలిచిన ఏడాదిలో బట్టలు పెట్టి ఇళ్ళ పట్టాలు ఇసానుు అని హామీ ఇచ్చారు. దేవుడి మాన్యం ప్రాంతంలో 48గంటల్లోనే రోడ్డు వేయించి జంగిల్ క్లీయరెన్స్ చేయిస్తాఅన్నారు. ఉండవల్లి కొండపై గ్రావెల్ దోపిడి జరుగుతుందని, అనుమతి గోరంత దోచింది కొండంత అని వ్యాఖ్యానించారు. అనంతరం నారా లోకేష్ ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్తల ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను లోకేష్ పరామర్శించారు. కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ కట్ చేశారని, ఏడాది నుండి పెన్షన్ రావడం లేదంటూ స్థానిక ఓ వృద్ధురాలు నారా లోకేష్‌వద్ద ఆవేదన వ్యక్తంచేశారు. ఇరిగేషన్ భూముల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తానని ఎమ్మెల్యే మోసం చేశారని, కనీసం ఇప్పుడు మమ్మల్ని పలకరించడానికి కూడా రావడం లేదంటూ లోకేష్ ఎదుట స్థానికులు బాధను వ్యక్తంచేశారు. అటవీ భూముల్లో ఉన్న వారికి ఇళ్ళ పటాలు ఇస్తానని అన్నారు. మూడున్నర ఏళ్ళు అయినా ఏమి నెరవేర్చలేదని స్థానికులు సమస్యలు లోకేష్ ఎదుట ఏకరువు పెట్టారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం. చెత్తపన్ను కట్టాలని వేదిస్తున్నారు. దేవుడి మాన్యం ప్రాంతంలో నివశిస్తున్న వారికి అనేక సమస్యలున్నా అధికారులు కనీసం మావైపు చూడటం లేదంటూ స్థానికులు అంటున్నారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

బుధవారం 16 నవంబర్ 2022





తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన మాజీ మంత్రి జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అల్లిపురం, ప్రభాతవార్త)

## సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఫరూఖీ

అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర మైనార్టీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐహెచ్. ఫరూఖీ మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎం క్యాంపు కార్యాలయంలో మంగళవారం విశాఖ నార్త్ అసెంబ్లీ నియోజకవర్గం కార్యకర్తలతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఉత్తర నియోజవకర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు విశాఖ నగర అద్యక్షులు అవంతి శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫారూఖి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ఐహెచ్ ఫరూఖి మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేశారు.



# దక్షిణ తీర జోన్‌కు త్వరలో శంకుస్థాపన

- రూ.106 కోట్లతో జోన్ ప్రధాన కార్యాలయం - వైర్‌లెస్ కాలనీలో కొత్త జోన్ - విశాఖ వాసుల జోన్ కోరిక తీరినట్టే - అభివృద్ధి దిశగా వాల్తేర్ డివిజన్ : డిఆర్‌ఎం అనూప్ సత్‌పతి



జ్ఞానాపురం, నవంబరు 15, ప్రభాతవార్త

రైల్వే దక్షిణతీర (సౌత్‌కోస్తా) జోన్ దిశగా ముందడుగు వేస్తోంది. రూ. 106 కోట్లతో దక్షిణకోస్తా రైల్వే జోన్ ఏర్పాటు పనులకు శ్రీకారం కాబోతుంది. దీనిపై ఇప్పటికే రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్థల పరిశీలన చేయడం జరిగింది. ఆరిలోవ ప్రాంతంలో బిఆర్‌టిఎస్ రహదారి విస్తరణలో రైల్వే స్థలానికి బదులుగా వచ్చే జీవిఎంసి స్థలాన్ని మొదట్లో అనుకున్నప్పటికీ జీవిఎంసి ఆ స్థలాన్ని ఇంకా పరిశీలనలోకి తీసుకోకపోవడంతో రైల్వే డిఆర్‌ఎం అనూప్ సత్‌పతి వైర్‌లెస్ కాలనీలో స్థల పరిశీలన చేశారు. సుమారు ఎనిమిది ఎకరాల స్థలంలో రైల్వేకొత్త జోన్ శంకుస్థాపన కోసం ఏర్పాట్లు సాగుతు న్నాయి. దీనికి సంబందించి టెండర్ ప్రక్రియ పనులు నిర్వహించేందుకు అవసరమైన సమావేశాలు తాజాగా నిర్వహిస్తున్నట్టు తెలుస్తుంది. త్వరలో శంకుస్థాపన, శిలాఫలకం ఏర్పాటు కోసం రైల్వే పనులు చకచక సాగుతున్నాయి. డిఆర్‌ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో రైల్వేస్టేషన్ ఆర్టీసీ కాంప్లెక్స్ మద్యలో ఉన్న వైర్‌లెస్ కాలనీలో నూతన రైల్వేజోన్ ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమమైంది. తాజాగా మిగతా11లో



## టార్గెట్ 2024..

# గెలుపే లక్ష్యంగా పనిచేయండి

విభేదాలు పక్కన పెట్టండి-విశాఖ ఉత్తర సమీక్షా సమావేశంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి దిశానిర్దేశం





ప్రభాతవార్త విశాఖపట్నం

క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు విభేదాలు పక్కనపెట్టి 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ నేతలతో ఆయన సమీక్షా సమావేశం ఆయన మాట్లాడారు. కెకె రాజును ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మనందరిపై వుందని, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. కె.కె రాజు పరంగా సాధకబాదకాలు తాను చూస్తుకుంటానని సీఎం హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికలకు కేవలం 16 నెలల సమయం మాత్రమే ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకుని అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. నియోజకవర్గాల్లో అభివృద్ధే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని మిగతా11లో



### ఏపీ ప్రభుత్వంపై దుష్ప్రచారానికి

# టీడీపీకి కొత్త ఆయుధం ఆక్వారంగం

సమస్యకు ప్రపంచ మార్కెట్ పరిస్థితులే కారణమైనా నెపం సర్కారుపై రుద్దేయత్నం

: రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తాజా దుష్ప్రచారానికి తెలుగుదేశం ఇప్పుడు ఆక్వాకల్చర్ (చేపలు,రొయ్యల పెంపకం) రంగాన్ని ఆయుధంగా ఎంచుకుందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటనను విడుదల చేసారు. రొయ్యల సాగురంగంలో భారీ స్థాయిలో లాభావకాశాలతోపాటు అనేక ఇబ్బందులుకు ఆస్కారం ఉందని చెప్పారు. దాదాపు పూర్తిగా ఎగుమతులపై ఆధారపడిన ఆక్వారంగం ప్రస్తుతం అనేక సమస్యలు ఎదుర్కొంటోందన్నారు. 2020 ఆరంభంలో కరోనా వైరస్ ప్రపంచవ్యాప్తంగా విజృంభించడం అనేక పారిశ్రామిక రంగాలు, సాగు రంగాలతోపాటు రొయ్యల సాగు కూడా తీవ్ర సంక్షోభంలో పడిందని గుర్తు చేసారు. కోవిడ్ 19 మహమ్మారి సద్దుమణిగిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో ఈ రంగం కోలుకోలేకపోయిందని చెప్పారు. అంతర్జాతీయ మిగతా11లో

# రాజకీయాలకతీతంగా పోలీసుల విధులు

- లోన్ యాప్స్‌పై ప్రత్యేక ఎస్ఓబి - లోక్ అదాలత్‌లో 47 వేల కేసులు రాజీ - ఏఓబీలో మావోయిజం యాక్టివ్ - మావోయిస్టుల పైనే ఫోకస్ - ప్రధాని పర్యటనలో పోలీసుల సేవలు భేష్ - విశాఖలో అదుపులోనే క్రైం రేట్ - సైబర్ క్రైం సెల్‌మరింత అప్ గ్రేడ్ - తిరుపతిలో మరో రాష్ట్రస్థాయి పోలీస్ సమావేశం - త్వరలోనే 6500 మంది సిబ్బంది నియామకాలు - డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి

:విశాఖ క్రైం - ప్రభాతవార్త

రాజకీయాలకతీతంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని సిరిపురం దరి గల వుడా చిల్డ్రన్స్ ఏరినాలో ఆయన నగర పోలీస్ అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఎయిర్‌పోర్టులో వరుస ఘటనలు జరగడంతో చర్యలు చేపట్టామని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం 6500 మంది సిబ్బంది నియామకానికి అనుమతులు మంజూరు చేసిందని, త్వరలోనే ఆ నియామకాలు చేపడతామన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిళ్లు లేవని స్పష్టం చేశారు. తిరుపతిలో మరో రాష్ట్రస్థాయి పోలీస్ సమావేశానికి ఏర్పాటు జరుగుతుందని అన్నారు.



### విశాఖలో అదుపులోనే క్రైం రేట్

విశాఖలో క్రైం రేట్ అదుపులో ఉందని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. కమిషనరేట్ పరిధిలో నేరాలకు సంబంధించిన సమావేశం నిర్వహించామని అన్నారు. హత్యలు, హత్యాచారాలు తగ్గాయని, చోరీ కేసుల్లో కొంత ప్రాపర్టీరికవరీ చేయాల్సి ఉందన్నారు. అందుకు రానున్న రెండు నెలల్లో ప్రతేయక ప్రణాళికతో ముందుకు వెళ్లామన్నారు. నగర కమిషనరేట్ ఎరిధిలో 10 కేసులో శిక్షలు పడ్డాయని, ఓ కేసులో డైరెక్టుగా సిపి శ్రీకాంత్ దర్యాప్తు చేసి నిందితునికి 20 ఏళ్ల శిక్ష పడేలా చేశారని మిగతా11లో

# జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన ఎంపీ జీవీఎల్

## పలు అంశాలపై చర్చ



విశాఖపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త

జీవీయంసీ కమీషనర్ రాజాబాబును మంగళవారం బిజెపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు, బిజెపి మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, గాజువాక బిజేపీ కో ఆర్డినేటర్ కెఎన్‌ఆర్, దిలీప్‌వర్మ ఇతర పార్టీ సహచరులతో కలిసారు. ఈ సందర్భంగా వారు ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం క్రింద నిర్మించబడిన టిడ్కో గృహాలను వెంటనే లబ్దిదారులకు కేటాయించాలని, సుమారు విశాఖ జిల్లాలో ముప్పై వేలకు పైగా గల మహిళా పొదుపు సంఘాలను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దే విధంగా పనిచేయాలని ప్రధాని మోడీ సూచన మేరకు వారిని చిన్న పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందుటకు అవసరమైతే బ్యాంకుల నుండి సహాయం అందే విదంగా తాను చొరవ తీసుకుంటానని జివియల్ తెలియజేసారు. ప్రధానమంత్రి స్వానిధి క్రింద తోపుడు బండ్ల వ్యాపారులకు అందజేసే ఋణ సహాయం అందరికీ అందే మిగతా11లో

## 2008లో పూర్వ విద్యార్థికి గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిన ఏయూ



అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త

బుర్రిపాలెం బుల్లోడు పద్మభూషణ గ్రహీత, లోక్‌సభ మాజీ సభ్యుడు, పద్మాలయ స్టూడియో అధినేత, సినీ సూపర్ స్టార్ ఘట్టమనేని శివరామ కృష్ణ మూర్తి కళా రంగానికి చేసిన సేవలకు గాను ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర విశ్వవిద్యాలయం తన స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ తో జనవరి 16న 2008వ సంవత్సరంలో సత్కరించారు. 1960 దశకంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలైన ఏలూరు సిఆర్‌రెడ్డి కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన ఈ పూర్వ విద్యార్థికి కళాప్రపూర్ణతో ఏయూ గౌరవించింది. మిగతా11లో

## అశేష జనవానికి అండగా నిలుస్తున్నాము, కాబట్టే ఆదరిస్తున్నారు

-గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు వెల్లడి



అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం ముషిడిపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని శివారు గ్రామాలు రావాడపాలెం, కొల్లివీధి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంమిగతా11లో



# పాడి రైతుల సంక్షేమమే హెరిటేజ్ ప్రధాన ధ్యేయం



యలమంచిలి, నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలో పద్మనాభరాజుపేట హెరిటేజ్ డైరీని డైరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి మంగళవారం సాయంత్రం సందర్శించి ప్లాంట్లో ఉన్న సౌకర్యాలు చూసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. హెరిటేజ్ డైరీకి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతులకు సంక్షేమ సేవలను రైతులకు అందజేయడం, మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా హెరిటేజ్ డైరీ పనిచేస్తుందని ఆమె అన్నారు. పాడి రైతులకు లాభాలను మెరుగుపరిచే దిశగా హెరిటేజ్ డైరీ కొనసాగుతున్నాదన్నారు. హెరిటేజ్ డైరీ హెడ్ ప్రొక్యూర్ మెంట్ రామ్మోహన్‌రావు, హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి.దివాకర్‌రావు, హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి.నాగప్పారావు, డైరీ మేనేజర్ కూండ్రపు శేషు, డైరీ ఆపరేటర్ వై.ప్రసాద్, డైరీ ల్యాబ్ అసిస్టెంట్ వి.నానాజీ తదితరులు పాల్గొన్నారు





విశాఖపట్నంలో ఆర్ కె బీచ్ వద్ద మూడు రోజులపాటు జరుగు గిరిజన గౌరవ ఉత్సవాలను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్నదొర, గిరిజన సహకార సంస్థ చైర్‌పర్సన్ డాక్టర్ శోభాస్వాతిరాణి, వైజాగ్ జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ, అరుకు ఎమ్మెల్యే పాల్గుణ, పాలకొండ ఎమ్మెల్యే కళావతి, జిసిసి ఎండి, ఐటీడీఏ పిఓ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త, అల్లిపురం)

# గ్రంథాలయాల సద్వినియోగంపై ఉపాధ్యాయుడు ఆచార్యులు విస్తృతప్రచారం



నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ తమ పిల్లలను సమీపంలో ఉన్న గ్రంథాలయాలకు పంపించి సద్వినియోగం చేసుకునేలా చూడాలని స్థానిక హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులుఅన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు వేసవి శిబిరం మహానీయుల జయంతి కార్యక్రమాలతో పాటు సెలవు రోజుల్లో కూడా వాటిని ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ఇటీవల కాలంలో ఆదివారం కథావారం పేరుతో ప్రతి గ్రామాన్ని పర్యటించి తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించడం విశేష ఫలితాలను కనపరచిందని ఆచార్యులు పేర్కొన్నారు. స్వయంగా కథల పుస్తకాలను విద్యార్దులు ఇంటికే తీసుకుని వెళ్ళి చదివించి వారికి పుస్తకపఠనంపై ఆసక్తి పెంపొందించడం ఒక అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మరుగున పడిఉన్న గ్రంథాలయాలను తెరిపించడంలో గ్రంథాలయ ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమణయ్య రంగనాధన్ పాతూరి నాగభూషణం, గాడిచెర్ల హరిర్వోత్తమరావు, మాడపాటి హనుమంతరావు వంటి మహానీయులు ఎంతగానో కృషి చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆచార్యులు పేర్కొన్నారు. గత ఏడేళ్లుగా గ్రంథాలయాలను తాను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు పాఠకులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడం జరిగిందని ఆయా గ్రామాలలో కూడా గ్రంథాలయాలను ఏర్పాటుచేసేదిశగా యువకులు ఉత్సాహవంతులు పఠనాభిలాషులు ముందుకు రావాలని ఆచార్యులు పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ నివారణపై అవగాహన

నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త

నక్కపల్లి శాఖా గ్రంథాలయంలో మంగళవారం ఉదయం పుస్తకప్రదర్శన నిర్వహించారు. 6,7,8,9, 10 తరగతులకు చెందిన విద్యార్దులు ప్లాస్టిక్ నివారణపై అవగాహనా కార్యక్రమం జరిగింది. గ్రంథాలయ అధికారి గోవిందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో డిగ్రీకళాశాల అధ్యాపకుడు నాగేశ్వరరావు హాజరయ్యారు.

# లబ్ధిదారులు... లబోదిబోమంటున్నారు

## జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శివదత్

నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త



61మంది లబ్ధిదారులకు ఇళ్ళస్థలం కేటాయిస్తే గత మూడేళ్ళుగా ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉందన్న చందంగా ప్రస్తుత పరిస్థితి ఉందని జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అన్నారు. మంగళవారం జగనన్న మోసం కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండలం అమలాపురం పంచాయితీమూలపర్ర గ్రామంలో ఇళ్ళపరిస్థితులు అలాగే వాటి ప్రస్తుత స్థితిగతులపై పర్యవేక్షించారు. లబ్ధిదారులు ఏర్పడిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివదత్ తెలియచేస్తూ జనసేన పార్టీ రాష్ట్రఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్ లబ్ధిదారులకు తలెత్తుతున్న ఇబ్బందులపై ప్రశ్నిస్తున్నారని చేతనైతే అవినీతి లేదని నిరూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, కురందాసు అప్పలరాజు, శ్రీను, పిక్కిస్వామి, అల్లాడరమణ, రాజు, బంగారి తదితరులు పాల్గొన్నారు.

# పేట శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

పాయకరావుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త



పాయకరావుపేట శాఖా గ్రంథాలయంలో గ్రంధాలయవారోత్సవాల రెండవరోజు పురస్కరించుకుని మంగళవారం పుస్తకప్ర దర్శన ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఈఓ గాంధీ, నమయుమంతులరెడ్డి కాలేజీ ఫ్రిన్సిఫాల్ కెప్రే మ్‌కుమార్, పట్టణ పంచాయితీ 3వ వార్డు సభ్యులు పెంకేగోవిందు అలాగే కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రంథాల యాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకుని మంచి భవి ష్యత్‌కు నాందిపలకాలతెలిపారు. ఫ్రిన్సిఫాల్ కెప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా గ్రంథాలయ వారో త్సవాల పోటీల్లో పాల్గొనవలసిందిగా కోరారు. 100మందికిపైగా విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్‌టి సీతారామమూర్తి, చల్లపల్లి సత్యనారాయణ, అచ్చుతరావు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆహ్లాదభరితంగా ఆర్యవైశ్య వనభోజనం మహోత్సవం

## మహిళలు, పిల్లల ఆటల పోటీలతో సందడి సందడిగా పిక్నిక్



అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త: అరకు లోయ నియోజక వర్గం పరిధిలోని డుంబ్రిగుడ మండలం అంజోడా పారంలో మంగళవారం కార్తీకమాసం ను పురస్కరించుకుని ఆర్య వైశ్య సంఘం మరియు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం కార్యక్రమం ఆహ్లాదభరితంగా, ఆనందమయంగా జరిగింది. అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన అరకు సంతబయలు, యండపల్లివలస, అరకులోయ, కొత్తభల్లుగుడ, సుంకరమెట్ట తదితర గ్రామాలకు చెందిన ఆర్య వైశ్యులు తమ కుటుంబసభ్యులతో సహా వనభోజన కార్యక్రమంలో పాల్గొని ఆనందడోలికల్లో తేలియాడారు. వన భోజన మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందభరితులై వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. అత్యంత ఉత్సాహభరితంగా జరిగిన ఆర్యవైశ్య పిక్నిక్ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఒకరికొకరు పలకరించుకుని, యోగక్షేమాలు తెలుసుకుని వారి అనుభూతులను పంచుకున్నారు. ఏటా నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు ద్వారా ఆర్యవైశ్యుల ఐక్యమత్యం ఏర్పడుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ప్రతినిధులు రంగా, సర్వేశ్వరరావు, గౌరీ, ప్రకాష్, సుమన్, నవీన్, గుప్తా, సంతోష్, రాజేష్, సురేష్, సన్నాకొరాజు (డాడీ), వీరా శ్రీను, రమేష్, గిరీష్, కిషోర్, వర్తక సంఘం కాపుగంటి కృష్ణారావు, ప్రతినిధులు కొల్లా రమేష్, ముప్పిడి కామరాజు, సన్యాసిరావు (తాతీలు), నాగరాజు, కాపుగంటి పారిబాబు తదితరులు పాల్గొన్నారు



# అరకులోయలో ఘనంగా బిర్సా ముండా 147వ జయంతి వేడుక

అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త



మన్యం విప్లవ వీరుడు బిర్సా ముండా 147 వ జయంతి వేడుక మంగళవార స్థానిక గిరిజన సంఘం భవనంలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బిర్సా ముండా చిత్ర పఠానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఝార్ఖండ్ రాష్ట్ర మన్యం వీరుడు బిర్సా ముండా గిరిజనులకు జల్-జమీన్-జంగిల్ గిరిజనులకు హక్కుగా ఉండాలని బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన గిరిజన ముద్దు బిడ్డ అని అన్నారు. ఆయన పోరాట ఫలితంగానే గిరిజనులకు అడవి, భూమి తదితర సహజ వనరులపై హక్కు వచ్చిందని చెప్పారు. బిర్సా ముండా పోరాట స్పూర్తితో గిరిజనులు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో అడవులను ప్రైవేటు పరం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందని, వాటిని గిరిజనందరూ కలిసి అడ్డుకోవాలన్నారు. బిజెపి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో అపారమైన సహజవనరులు కల్గిన అడవులు, అటవీ భూముల్లోని విశాల ప్రాంతాలను, కొండలను కార్పోరేటర్లకు, బహుళజాతి సంస్థలకు దారాదత్తం చేయడానికి, ఆదివాసులు, ఇతర అటవీ నివాసులను గెంటివేసే నిర్వాసితులను చేయడానికి మరోసారి క్రూరమైన దాడి చేస్తుందని బిజెపి ప్రభుత్వం నిస్సిగ్గం అవుతోందని విమర్శించారు. వీటిని గిరిజనులందరూ ఐక్యమత్యంతో తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పొద్దు బాలదేవ్, గిరిజన సంఘం నాయకులు జి అర్జున్, కె మగ్గన్న, కె జగన్నాధం పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను పరీక్షించిన వైద్యాధికారులు

పాయకరావుపేట రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం శ్రీరామపురం ప్రాథమికారోగ్య వైద్యకేంద్రం పరిధి రాజవరం సచివాలయంలో వైఎస్సార్ ఫ్యామిలీ కాన్సప్ట క్లినిక్‌ను ఆ గ్రామ సర్పంచ్ గోసల అమ్మా జీ, కేశవర ం గ్రామసర్పంచ్ మేడిశెట్టి రామగోవిందు ఎంపీటీసి గోసలమన్నెమ్మ వీరంతా ప్రారంభించారు. దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులను వైద్యాధికారి పికావ్య, 104 మెడికల్ ఆఫీసర్ రత్నశేఖర్ పరీక్షించారు. అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. రాజవరం గ్రామసచివాలయ పరిధిలో ఉన్న రాజవరం, గజపతినగరం, కేశవరం గ్రామాల్లో ఉన్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు అందరూ ఫ్యామిలీ కాన్సెప్ట డాక్టర్ క్లినిక్‌ను వినియోగించుకున్నారని మధుమేహం, పక్షవాతం, పిట్సు గుండెజబ్బులు, థైరాయిడ్, టిబిక్యాన్సర్ మొదలగు వ్యాదులతో ఎంతోకాలంగా మంచానపడి ఉన్న రోగులకు కూడా క్లినిక్‌లో భాగంగా వారిఇళ్ళకు వెళ్ళి పరీక్షించి వారికి వైద్యాధికారులు కావ్య, రత్నశేఖర్ ఇందుకు సంభందించిన సూచనలు సలహాలు ఇచ్చారని మలేరియా ఇంచార్జి నోడల్ ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్ తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ వైసత్యనారాయణ, సచివాలయం సెక్రటరీ కెసత్యనారాయణ, సచివాలయ హెల్తుసెక్రటరీ నాగసత్యవతి, ఎంపిహెచ్ఓ ఆర్‌జెబాలాజీసింగ్, హెల్త్ సూపర్‌వైజర్ డిసూర్యనారాయణ, 104డేటా ఎంట్రీ ఆఫీసర్ డి.శివలక్ష్మి, 104 వాహన పైలెట్ ఎంబికెరాజు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింహాగిరిపై ఘనంగా కార్తీక తదియారాధన

## సహాపంక్తి భోజనం చేసిన ఉద్యోగులు, భక్తులు

సింహచలం, ప్రభాతవార్త



శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి ఆలయంలో మంగళవారం కార్తీక తదియారాధన ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా కార్తీకమాసం ముగింపు దశలో ఈ తదియరాధన నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే ఆలయ ఆస్థాన మండపంలో స్థానాచార్యులు టిపి రాజగోపాల్, పురోహితులు కర్రి సీతారామచార్యులు, ప్రధానార్చుకులు ఇరగవరపు వెంకటరమణాచార్యులు తదితర అర్చకబృందం, వేదపండితులు ఈ పర్వదినం విశిష్టతను ప్రాముఖ్యతను తెలియజేశారు. అంతేకాకుండా ఆలయ అధికారలు, ఉద్యోగులు భక్తులందరికి సహపంక్తి అన్న సమారాధన నిర్వహించారు. ఆలయంలో స్వామి పాదాల చెంత భోజన ప్రసాదం లభించడం తమ పూర్వజన్మసుకృతంగా భక్తులంతా పేర్కొన్నారు. కార్తీకమాసంలో వనసమారాధన తగ్గట్టుగా తదియారాధన నిర్వహించారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా భక్తులంతా తొలుత సింహాద్రినాధుని, శ్రీదేవి, భూదేవి అమ్మవారిని దర్శించుకుని తరించారు. తదియారాధనలో అప్పన్న ఉద్యోగులతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొని కమ్మని విందు స్వీకరించారు.

# పుస్తక పఠనంతో మేధాశక్తి

సింహచలం, ప్రభాతవార్త



పుస్తక పఠనంతో మేధాశక్తి పెంపొందుతుందని అడవివరం కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు చైర్మన్ కర్రి అప్పలస్వామి అన్నారు. జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా అడవివరం శాఖ గ్రంధాలయంలో మంగళవారం పుస్తక ప్రదర్శనను కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్రి అప్పలస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ గ్రంధాలయంలో లభించిన పుస్తక సంపదను వినియోగించుకొని ఉన్నతస్థాయిలో ఎదగాలని, విద్యార్థులు నైతిక విలువలు పెంపోందించు కోవాలని సూచించారు. గ్రంధాలయాధికారి విజ్ఞప్తి మేరకు కూర్చిలు, కర్రి అప్పలస్వామి ట్రస్ట్ ద్వారా అందిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా 98వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కోలుసు ఈశ్వరరావు మాట్లాడుతూ విశేషాలను వివరాస్తూ దాతల సహకారం తీసుకోవాలన్నారు. లైబ్రేరియన్ ఎన్.వి.నరసింహం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కోఆపరేటివ్ డైరెక్టర్ కె.గురునాధ్, నాటక ప్రయోక్త కె.రామకృష్ణ బి.బి.రాజేందప్రసాద్, సిబ్బంది యల్లమ్మ, ఉపాధ్యాయులు రఘురాం, భాను, పాఠకులు, రాజేష్ ,కల, పుష్ప ,శంకర్ మధు, ఏడుకోండలు తదితరలు పాల్గోన్నారు.

# శ్రీసుబ్రహ్మణ్య షష్టి గోడపత్రిక ఆవిష్కరణ

గోపాలపట్నం, నవంబరు 15, ప్రభాతవార్త



స్థానిక ప్రశాంతినగర్‌లో వేంచేసి వున్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవానికి సంబంధించిన గోడపత్రికను మంగళవారం ఆలయ అను వంశిక ధర్మకర్త, పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యుడు పి.గణబాబు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు జరుపబడతాయని, సాయంత్రం ఊరేగింపు కార్యక్రమం చేపడతామన్నారు. ఉత్సవాన్ని పురస్కరించుకుని అదే రోజు మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఉత్సవంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు గాంధీ, జి.పెదబాబు, దాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ మృతి చిత్ర పరిశ్రమకు తీరని లోటు

గోపాలపట్నం, నవంబరు 15, ప్రభాతవార్త



భారతదేశ చలన చిత్ర రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సముపార్జించుకుని, అందరి మన్ననలను పొందిన ప్రముఖ చలన చిత్ర కథానాయకుడు గట్టమనేని కృష్ణ మృతి చిత్ర రంగానికి తీరని లోటని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సోడదాసి సుధాకర్ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో హాలీవుడ్ జేమ్స్‌బాండ్ చిత్రాలకు సరసాటిగా కృష్ణ గూఢాచారి పాత్రలు పోషించి మెప్పించడం విశేషం అన్నారు. విప్లవాత్మక చిత్రాలతో పాటు కౌబాయ్, కమర్షియల్, వెస్టర్న్ కల్చర్‌తో కూడుకున్న చిత్రాలను నిర్మాతగా, కథానాయకుడిగా మలచి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారని కొనియాడారు. ఎన్నో ప్రయోగాలు చేసిన ఘనత కృష్ణకే దక్కుతుందన్నారు. నేటి కథానాయకులు ఆయనలోని క్రమశిక్షణ, పోరాటస్ఫూర్తి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# భగవాన్ బిర్సాముండాకు డా.నరసింగరావు, వైసిపి శ్రేణులు ఘన నివాళి

పాడేరు,నవంబర్ 15,ప్రభాతవార్త



పాతికేళ్లు కూడా నిండక ముందే తెల్లదొరలను గడగడలాడించిన విప్లవ వీరుడు,అటవీజాతుల పోరాట యోధుడు,జానపద గిరిజన నాయకుడు బిర్సాముండా పోరాట స్ఫూర్తి మరవలేమని వారి ఆశయ సాధన కోసం ఆదివాసీలు కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు పిలుపు నిచ్చారు. భగవాన్ బిర్సా ముండా 148వ జయంతి సందర్భంగా తలారిసింగి వద్ద ఉన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నివాసంలో బిర్సాముండా జయంతిని ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.నరసింగరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాహించారు. ముందుగా బిర్సాముండా చిత్రపటానికి డా.నరసింగరావు,వైసిపి శ్రేణులు,ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిర్సా ముండా ఉద్యమ పోరాట పటిమన డా.నరసింగరావు వివరించారు. బిర్సాముండాకు నివాళులు అర్పించిన వారిలో సర్పంచులు సీదరి రాంబాబు,వంతాల రాంబాబు,వైసిపి నాయకులు కొట్టగుల్లి నాగేంద్ర, కొట్టగుల్లి కొండాజీ,అల్లాడ నాగేష్,బోనంగిరమణ,బిఎస్‌ఆర్ రాంబాబు, కొట్టగుల్లి నాని,వైసిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరవాడలో చురుగ్గా ఎస్‌డిజి సర్వే

పరవాడ, నవంబర్ 15, ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా ఎస్‌డిజి సర్వే నిర్వహిస్తున్నామని ఎండిఓ హేమసుందరరావు అన్నారు. మంగళవారం పరవాడ గ్రామంలో ఎస్‌డిజి సర్వే చేస్తున్న వైద్య సిబ్బందితో కలిసి సర్వేలో ఎండిఓ హేమసుందరరావు పాల్గొన్నారు. ఇంటింటి సర్వేలో పాల్గొన్న వైద్య సిబ్బంది ఎరకంగా వివరాలు సేకరిస్తున్నారనే విషయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు, సచివాలయ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కష్ట సుఖాలకు విభిన్న వేదిక వనభోజన మహోత్సవం

## పెదలబుడు పంచాయతీ సర్పంచ్ - పెట్టెలి దాసుబాబు



అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త: ఏడాదంతా అనేక కష్టాను ఎదుర్కొని కుటుంబాలను పోషించుకునే వారిక, ఒక్క రోజు వినోద కార్యక్రమం పేరుతో వనభోజన కార్యక్రమాలు నిర్వహించడం అత్యంత అభినందనీయమని మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు అన్నారు. మంగళవారం అరకు నియోజకవర్గం పరిదిలో ప్రఖ్యాతి గాంచిన అంజోడా ఫారంలో ఆర్య వైశ్య సంఘం, వాసవీ క్లబ్ ఆద్వర్యంలో జరిగిన వనభోజన మహోత్సవం కార్యక్రమంలో సర్పంచ్ దాసుబాబు ముఖ్య అతిది గా పాల్గొని మాట్లాడారు. వేకువజాము నుండి రాత్రి నిద్ర పోయే వరకు నిరంతరం శ్రమిస్తూ కుటుంబ పోషణ కోసం కష్టపడుతూ అనేక ప్రయాసపడుతూ ఉన్న వారు ఒక్క రోజు ఆనందం పొందడం కోసం వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి ఉత్సాహభరిత, ఆహ్లాద భరిత కార్యక్రమాల్లో తమను ఆహ్వానించడం ఆనందదాయకంగా ఉందని ఆయన పేర్కొన్నారు. రోజంతా కష్టపడి కుటుంబాలను పోషించుకున్న వారికి వనభోజన కార్యక్రమాలు ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని చెప్పారు. అందరితో పరిచయ కార్యక్రమాలు ఏర్పడతాయని, ప్రతి ఒక్కరి గురించి తెలుగుకోవడం జరుగుతుందని, అలాగే వారి సమస్యలను కూడా తెలుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఎంతో ఆప్యాయతతో ఆహ్వానించే ఇటువంటి కార్యక్రమాలకు తాము తప్పకుండా హాజరవుతామని, తాము ప్రజా ప్రతినిదులుగా అందరి వాడిగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలకు ఎవ్వరూ గురికాకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ అజాగ్రత్తగా ఉండరాదని చెప్పారు. మహిళలు చేసే ఆన్‌లైన్ షాపింగ్ ల్లో పలు మోసాలు జరుగుతున్నాయని వివరించారు. కాగా ఆర్యవైశ్య వనభోజన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో డుంబ్రిగుడ ఎస్ఐ సంతోష్ కుమార్ పాల్గొని ఆర్యవైశ్య సంఘం నాయకులు, ప్రతినిదులును ఆప్యాయంగా పలకరించారు.

## అతిథులకు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘన సన్మానం

అరకులోయ నియోజకవర్గం పరిదిలోని అంజోడా పారంలో మంగళవారం జరిగిన ఆర్యవైశ్య వనభోజన మహోత్సవం కార్యక్రమంకు అతిదులుగా విచ్చేసిన పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, అరకులోయ సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌లను ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవీ క్లబ్ ప్రతి నిధులు, వర్తక సంఘం నాయకులు కాపుగంటి కృష్ణారావు, రంగా, సర్వేశ్వరరావు, ప్రకాష్, గౌరీ, నవీన్, రాజేష్, సురేష్, డాడీ, గుప్తా, వీరా శ్రీను, సంతోష్ (స్పోర్ట్స్ షాపు), సుమన్, కిషోర్, కొల్లా దిలీప్ తదితరులు ఘనంగా సన్మానించారు. అలాగే నాయకులు పొద్దు అమన్న, శెట్టి బాబురావు, బూర్జ సుందరావు, కిల్లో సాయిరాం తదితరులుకు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన భోజన మహోత్సవంకు అతిథులు విచ్చేయడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. కాగా వనభోజన మహోత్సవం కార్యక్రమంలో పిల్లలు సందడి, మహిళలు ఉత్సాహభరిత కబుర్లు, ఆప్యాతయత పలకరింపులు స్పష్టంగా కనిపించాయి.

# నటశేఖర్ కృష్ణ మృతికి మన్యం ఘన నివాళులు

## అల్లూరి సీతారామరాజు సినిమాలో గిరిజనులు పోరాట పటిమను చాటిన కృష్ణ

## మన్య ప్రజల గుండెల్లో అల్లూరి గెటప్‌లో హీరో కృష్ణ చిరస్మరణీయులు

పాడేరు,నవంబర్ 15,ప్రభాతవార్త



నటశేఖర్,డేరింగ్ డాషింగ్ హీరో నటశేఖర్ కృష్ణ అకాలమరణం చెందారనే వార్తతో గిరిజన ప్రాంతంలో ఉన్న కృష్ణ అభిమానులు,ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు సినిమా తెల్లదొరలపై ఉద్యమ పోరాటంలో గిరిజనులు పాత్రను గిరిజనులు అల్లూరి సీతారామరాజు పోరాటానికి సహకరించిన దృశ్యాలు అల్లూరిసీతారామరజు సినిమాలు కల్లకుకట్టినట్టు చిత్రీకరించి మన్య ప్రజల గుండెల్లో అల్లూరి సీతారామరాజుగా హీరో కృష్ణ చిరస్మరణీయులుగా గుర్తుండుపోయాలా సినిమా తీసి గిరిజనులు పోరాట పటిమను దేశ వ్యాప ంగా చాటి చెప్పిన నటశేఖర్ కృష్ణ అకాలమరణం చెందారనే వార్తను మన్య ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.అల్లూరి సీతారామరాజు సినిమాలో తెల్లదొరలపై గిరిజనుల పోరాట పటిమను చాటిచెప్పి తెల్లదొరలను దేశం నుంచి వెల్లగొట్టే సమయంలో గిరిజనులు సీతారామరాజుకు సహకరించిన ప్రధాన పాత్రను ఎంత గొప్పగా తీసిన హీరో కృష్ణ అకాలమరణం చెందారనే వార్త తీవ్ర ధిగ్భ్రాంతికి గురిచేసిందని చింతపల్లి మండలం లంబసింగి గ్రామానికి చెందిన తురక చిన్నయ్య కుమాడు తురక రమణ పేర్కోన్నారు.అల్లూరి సినిమాలు తెల్లదొరలపై పోరాటం పోలీస్ స్టేషన్లపై దాడి ఇలా ఎన్నో అద్భుత దృశ్యాలను తెరకెక్కించి అల్లూరిసీతారామరాజు ఎలా ఉంటారో కొంత మందికి తెలియక పోయినా హీరో కృష్ణ రూపంలో అల్లూరిని చూసుకున్న గిరిజనులు లేకపోలేదు.అలాంటి హీరో నటశేఖర్ కృష్ణ మృతి చెందటంతో మన్యంలో ఉన్న కృష్ణ అభిమానులు, అల్లూరి సీతారామరాజు సినిమా అభిమానులు తీవ్రంగా ధిగ్భ్రాంతికి గురయ్యారు. మృతిచెందిన హీరో ఘట్టమనేని కృష్ణకు ఘనంగా నివాళులు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని ఈ ప్రాంత గిరిజనులు తెలియజేసారు.

# బ్యాంకు ఖాతాలు తెరవడం ఇకపై సులభం

## - ఏపిజివిబి బ్యాంకు మేనేజర్ రాము

పరవాడ, నవంబర్ 15, ప్రభాతవార్త



బ్యాంకులో ఖాతా తెరవడం ఇకపై సులభం అని ఏపిజివిబి బ్యాంకు మేనేజర్ రాము అన్నారు. ఆర్‌బిఐ సూచనలు మేరకు అన్ని బ్యాంకుల యెక్కఅకౌంట్ తెరవచ్చు అని అన్నారు. మంగళవారం స్దానిక సంతబయలు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఏపిజివిబి బ్యాంకు మేనేజర్ రాము మాట్లాడుతు ఏవ్యక్తి అయిన బేసిక్ సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్ అకౌంట్ తెరుచుకోవచ్చని అన్నారు. వారికి వయస్సు, ఆదాయంతో పని లేదని అన్నారు. ఈ ఖాతాకు కనీస నగదు డిపాటిట్టు లేకుండా చేయవచ్చని అన్నారు. బీయస్‌బిడి ఖాతా దారులకు ఏటీఎమ్-కమ్ డెబిట్ కార్డు వంటి ప్రాధమిక బ్యాంకింగ్ సదుపాయాలు ఖర్చు లేకుండా అందించబడతాయని అన్నారు. బీఎస్‌బీడీ ఖాతాలోకి చేసుకోగల డిపాజిట్లు సంఖ్యకు పరిమితి లేదని అన్నారు. మరిన్ని వివరాలు తమ బ్రాంచిని సందర్శించవచ్చని అన్నారు.అలాగే తమ బ్యాంకులో డిపాజిట్లుకు అత్యధిక వడ్డీ అందించనున్నామని అన్నారు. ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించడానికి తమ బ్రాంచి అందుబాటులో ఉంటుందని అన్నారు. వినియెగదారులు తమ బ్యాంకు సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, పలువురు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమసమాజంలో బాలల దినోత్సవ వేడుకలు

చోడవరం, నవంబరు 15, ప్రభాతవార్త



చోడవరం ప్రేమసమాజంలో రూరల్ ప్రాంతీయ వైద్యులు ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చోడవరం మాజీ ఎమ్మెల్యే రాజును ఆహ్వానించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఉత్తరాంధ్ర ఆర్‌ఎంపీ వైద్యులు ప్రెసిడెంట్ జోసి అధ్యక్షతన బాలల దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని పిలల్లందరూ శ్రద్దగా చదువుకుని తల్లిదండ్రులకు భరతమాతకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అలాగే మంచి క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, తువాళ్లు అందజేశారు. కార్యక్రమంలో చోడవరం టీడీపీ నాయకులు బీ.తాతయ్యాబాదబు, జీ.సత్యనారాయణ, ఎ.మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలు

చోడరవం, నవంబరు 15, ప్రభాతవార్త



గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా చోడవరం గ్రంథాల యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలు విద్యార్థులు పాఠకులు విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయం అధికారిణి తిరుమల కుమారి మాట్లాడుతూ పుస్తక పఠనం అనేది చాలా మంచి అలవాటు అని పుస్తకాలు చదివి అత్యున్నత స్థానాలకు ఎదగాలి విద్యార్థులకు వివరించారు. మరియు విద్యార్థులకు పాఠకులకు పోటీ పరీక్షలకు కావలసిన అన్ని రకాల పుస్తకాలు మన గ్రంథాలయంలో అందుబాటులో వున్నాయని ఇంకా మీకు కావాల్సిన పుస్తకాలు అతి త్వరలో అందుబాటులో వుంచుతామని తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో ఆడమ్స్ స్కూల్ విద్యార్థులకు పతకాలు

చోడరవం, నవంబరు 15, ప్రభాతవార్త



మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్రస్థాయిలో తెలుగు బాలల పండగ 2022 బాలోత్సవ వేడుకలు గుంటూరులో వివిఐటీ కాలేజీలో నిర్వహించారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి పోటీలు రాష్ట్రస్థాయిలో ఈ నెల 12,13,14 తేదీలలో వివిఐటీ కాలేజీ మేనేజ్మెంట్ వారు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 300పాఠశాలలు మరియు 13000మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో స్థానిక చోడవరం పట్టణానికి చెందిన ఆడమ్స్ స్కూలు విద్యార్థులు పాల్గొని పలు విభాగాలలో పతకాలు సాధించారు. వక్తృత్వ పోటీలో ఎన్.చరణ్‌తేజ ప్రథమ స్థానం, కథారచన పోటీల్లో జి.విష్ణుప్రియ మూడో స్థానం, మూకి డ్రామాలో పీ.మణికంఠసాయి ఏడో కన్సొలేషన్ బహుమతి పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హెచ్ఎం వివిసుబ్బారావు విద్యార్థులను అభినందించారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన

**అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త**



శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 మస్వర్ణపుష్పాలతో ప్రతే ్యకపూజ ఉదయం 7 గంటలకు నుంచి 8 గంటలకు వకు నిర్వహించుట జరిగినది. ఈ పూజలో 8మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము 1116/- ఈ పూజకు దంపతలను లేక ఇద్దరిని అనుమతించబడును అని పై పూజలకు ఆస్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెంబర్ 060810011006691 ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్0806081లో చెల్లించవచ్చును ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ ట్రాన్సాక్షన్ వివరాలు, పూజ జరిపించవలసిన వారి పేరు గోత్రనాములు, పూర్తి చిరునామా, ఫోన్‌నెంబర్ ఈ క్రింద వాటప్స్ నెంబర్ 8985515989, మెయిల్ ఐడి ఎన్‌డో-ఈవోకనకఅట్‌దిరేట్‌జీవోవి.ఇన్ ద్వారా పంపవచ్చున లేదా ఏపిటెమ్‌పిల్స్.ఏపి.జీవోవి.ఇన్ నందు బుక్ చేసుకోనగలరు ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి.రాంబాబు పాల్గొన్నారు.

### మార్గశిర మాసం-2022 సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు

మార్గశిర మాసోత్సవాలు ఈనెల 24 నుంచి డిసెంబర్ 23 వరకు జరుగు సందర్భంగా భక్తుల సౌకర్యార్థం జరుగుచున్న ఏర్పాట్లు అదనపు క్యూలైన్లు, తాత్కాలిక వాటర్ ప్రూఫ్ పెండాల్స్, వాటర్ ప్రూఫ్ షెడ్ మొదలగు ఏర్పాట్లు కార్యనిర్వహాణాధికారి కె.శిరీష, కార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్.వి.రమణ, సహాయ ఇంజనీరు కెఎస్ఎన్‌మూర్తి పర్యవేక్షణ చేయడం జరిగింది.

### శ్రీఅమ్మవారికి అన్నదానానికి విరాళం

విశాఖ వాసులైన డా.వాసుదేవరావు, హనుమంతు, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు నిత్య అన్నదానానికి రూ. 1,00,000/-లు విరాళం చెక్కు రూపంలో ఆలయ సహాయ కార్యనిర్వహాణాధికారి వి.రాంబాబు అందజేయడం జరిగింది.

## సూపర్‌స్టార్ కృష్ణకు శ్రద్ధాంజలి నిర్వహించిన అభిమానులు



**అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**

సూపర్‌స్టార్ హీరో కృష్ణ మరణం తీరని లోటని సీనియర్ కృష్ణ అభిమాని కొణతాల మోహన్‌రావు అన్నారు. తెలుగు సినిమా పరిశ్రమలో ఎన్నో విజయాలు సాధించి అందరి అంచనాలకు అందనంత ఎత్తుకి చేరుకున్నారు. తెలుగు సినిమా పరిశ్రమలో సినిమా స్కోప్ 70 ఎంఎంలను పరిచయం చేశారు. అజరామరం కుంగిపోకుండా నిలబడిన నటుడు హీరో ఘట్టమనేని శివరామకృష్ణ అనకాపల్లిలో పోడవరం రోడ్డులో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కొణతాల మోహన్‌రావు రాజు, మాణిక్యం బొమ్మ శ్రీను, దొడ్డి అప్పారావు, కాండ్రేగుల శ్రీను, కంకణాల శ్రీను, విబిఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు

**విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త**



రైల్వే న్యూకాలనీ శ్రీలలిత గౌరీ పరమేశ్వర మహిళాసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల్లో భాగంగా గౌరీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం 12 మంది దంపతులచే వేద పండితులు ఘనంగా నిర్వహించారు. కళ్యాణమహోత్సవం అధికసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆశీర్వాదం పొందారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారి సారె మహోత్సవం, 18వ తేదీన మహాన్నదానం, 19వ తేదీన శ్రీగౌరీపరమేశ్వరుల అనుపు మహోత్సవం వైభవంగా మేళతాళాలతో జరుగునని నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పెంటకోట చంద్రశేఖర్ దంపతులు, సూరిశెట్టి అప్పలకొండ, కాండ్రేగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు రోడ్ భద్రతా సర్వే నిర్వహణ



**అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం, యుజి పేట, పెద్దపల్లి, ధర్మవరం, పెనుగొల్లు, గోకులపాడు, ఉపమాక, వెంపాడు ఉద్దండపురం, నామవరం, సీతారాంపురం, పిఎల్ పురం, జంక్షన్ల వద్ద గతంలో జరిగిన ప్రమాదాలకు కారణాలు, ఇప్పటికే తీసుకున్న చర్యలు తీసుకోవలసిన చర్యలు కొరకు రోడ్డు భద్రతా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే వివరాలను శుక్రవారం జరగనున్న జిల్లా రోడ్ భద్రతా కమిటీ సమావేశంలో చర్చించడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి వీర్రాజు తెలిపారు. ఈ సర్వేలో కె ప్రవీణ్‌కుమార్ డీఎస్‌పి ఎస్ వి ఆర్ మూర్తి, హైవేకల్స్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, డిఈఈ, ఆర్అండ్ బి బి.అశోక్‌కుమార్, నేషనల్ హైవే ఆధారిటీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత

**ఆరిలోవ, నవంబర్ 15, ప్రభాతవార్త**




జీవీఎంసీ 13వ వార్డు పాండు రంగాపురంలో నివాసముండే ఎస్.కె. నాగూర్(47) అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. మృతుడు కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ బీమా పథకం ద్వారా లక్ష రూపాయలుకు గాను తక్షణ సహాయం కింద 10వేలు నగదును వార్డు అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ చేతుల మీదుగా నామిని అయిన భార్యకు అందజేశారు. తదుపరి నగదును నామిని అకౌంట్‌కు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఎడ్మిన్ మమత, వార్డు అధ్యక్షులు కె. శిరీషా, బేతా దుర్గారావు, బి.వెంకటరెడ్డి, గోవింద్, బాబురావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఏడాది చిన్నారులకు కంటి పరీక్షలు తప్పనిసరి

### మయోపియా బారి నుంచి పిల్లలను కాపాడుదాం

### ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యనిపుణులు

**ఆరిలోవ, నవంబర్ 15, ప్రభాతవార్త**



కొంతమంది పిల్లలకు పుట్టుకతోనే సమీపదృష్టి ఉంటుందని, యుక్త వయస్సు వచ్చేవరకు సమీపదృష్టి రావని, మయోపియా ఉన్న చిన్న పిల్లలు తమ చూపు అస్పష్టంగా ఉన్నదని తమంతట తాము చెప్పలేరని, కనుక చిన్నారులకు ప్రతి ఏడాది తప్పని సరిగా కంటి పరీక్షలు చేయించి మయోపియా బారిన నుండి కాపాడుకుందామని ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య నిపుణులు అన్నారు. ఈమేరకు బాలల నేత్ర సంరక్షణా వారంలో భాగంగా హనుమంతవాకలో ఉన్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలోవిలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ వీరేంద్ర సబేదేవ్ మాట్లాడుతూ మయోపియా పురోగతిని నివారించడానికి పిల్లలకు ఆరుబయట తగినంత సమయం గడిపేటట్లు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, సహజ సూర్యకాంతి మానవనేత్రం మయోపియా రాకుండా రక్షించడంలో సహాయపడుతుందన్నారు. మయోపియా ఒక తీవ్రమైన సామాజిక ఆరోగ్య సమస్య.. నివారణ మరియు నియంత్రణ కోసం ఎపిడెమిక్ స్థాయిలో మయోపియా వ్యతిరేక చర్యలు తీసుకోవాలి, 2050 సంవత్సరం వరకు ప్రపంచ జనాభాలో దాదాపు సగం మందిని ప్రభావితం చేస్తుందన్నారు. 2050 నాటికి భారతదేశంలోని పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న 10 మంది పిల్లలలో 5 మందికి మయోపియా వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్నాటక రాష్ట్రాలలో విస్తరించిన 260పైగా కేంద్రాలున్నాయని, సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన, నాణ్యమైన నేత్ర సంరక్షణ అందించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈనెల 20వ తేదీన ఉదయం 6 గంటలకు ఆర్కె బీచ్ రోడ్డులో కాళీమాత మందిరం వద్ద నేత్ర సంరక్షణ అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యనిపుణులు డాక్టర్ దిశ్వర్, డాక్టర్ స్నేహాల్ పాల్గొన్నారు.




మంగళవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. సమావేశంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర నెట్‌క్యాప్ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు, కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## పశ్చిమ నియోజకవర్గంలో పలు ప్రాంతాలను పర్యటించిన ఆడారి ఆనంద్‌కుమార్




**అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త**

62వ వార్డులో జనతాకాలనీ గల లచ్చం నాయుడుతోట ప్రాంతంలో విరాటగిరి విశ్వబ్రహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో వీరబ్రహేం ద్రస్వామి వారి ఆలయం వద్ద రక్షణగోడ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి భవిష్యత్తులో రక్షణ గోడలను, మెట్ల మార్గాలను, డ్రైనేజీ పున:నిర్మించుటకు కొండవాలు ప్రాంత, అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి వాటి అభివృద్ధికి కృషి చేస్తూ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి త్వరలో పనులు జరిగేటట్టు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ ప్రాంతంలో పర్యటించి ప్రజలతో కష్టాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి విశ్వబ్రహ్మణ సేవాసంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొని సంఘ సభ్యుల కష్టాలను ప్రభుత్వ పరంగా వారికి అండగా ఉండుటకు ప్రయత్నం చేస్తానని తెలియజేయడం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు రావాడ అప్పారావు మాతృమూర్తి మరణించిన అచ్చయమ్మకు సంతాపం తెలియజేసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటామని తెలియజేశారు. తదుపరి ఉదయం త్రినాధపురంలో గ్రామంలో గుండె సంబంధిత వ్యాధులకు మెడికల్ క్యాంపు ప్రారంభించి అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడడం జరిగింది. ఆరోగ్యమే మహాభాగ్యం వైద్యోనారాయణ హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్య రంగంలో ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా శిబిరంను ఆడారి ఆనంద్‌కుమార్ నిర్వహిస్తున్నారు. అందరికీ ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యంతో సుఖశాం



తులతో పేద ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలను కోరుకుంటున్నారు. త్రినాధపురం గ్రామ కమ్యూనిటీ హాల్ నందు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు సమక్షాన ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఆడారి తులసీరావు చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత గుండె సంబందిత వ్యాధుల పరీక్షా శిబిరంను ఏర్పాటు చేసి సంబంధిత వార్డు ముఖ్య నాయకులు సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 120మంది పేషెంట్లు తమ పేర్లను రిజిస్టర్ చేయించుకోనీ ఉచితంగా గుండెకు సంబంధించిన పరీక్షలను చేయించుకుని ఉన్నారు. సుమారు 150 మంది కార్డియాలజీ శిబిరం సేవలు వినియోగించుకోవడం జరిగింది. అనంతరం అదేవిధంగా ఈ ప్రాంత క్రీడాకారిణి బి హార్షిత జాతీయ బాక్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన సందర్భంగా వారికి అభినందన తెలియజేసి భవిష్యత్‌లోకి కిక్ బాక్సింగ్ రంగంలో మరింత రాణించాలని తద్వారా దేశ ప్రతిష్టను గర్వంగా నిలుపుకునే విధంగా మీ ప్రతిభను చాటాలని ఆకాంక్షించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు స్టాండింగ్ కమిటీ సభ్యులు పివి సురేష్, 40వ వార్డు కార్పొరేటర్ జి.నాగేశ్వరరావు, 61వ వార్డు ఇన్‌చార్జి దాడి సత్యనారాయణ నియోజకవర్గపు సోషల్ మీడియా కోకన్వీనర్ స్పందన బాబురావు, పార్టీ నాయకులు బిశెట్టి గణేష్, సూరాడ అనుదీప్, చింతా ప్రభాకర్, ఉమ్మడి చంటి, నక్క సూర్యనారాయణ, మళ్ళ వాసు, ఆడారి నాగరాజు, సంతోష్, రామకృష్ణ, మషీనమ్మ, 62వ వార్డు పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు ఆర్పీలు అనుబంధం సంఘ నాయకులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాల పోస్టర్ విడుదల చేసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



**అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త**

డిసెంబర్ 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ (స్యాప్) ఆధ్వర్యంలో జరుగనున్న ఆటల పోటీలు పోస్టర్‌ను వైజాగ్ ఎంవిపి కాలనీ కార్యాలయంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు మంగళవారం విడుదల చేశారు.

## గీతం వర్సిటీతో ఎక్విటీగ్రూప్ ఒప్పందం

### మెడికల్ స్క్రైబింగ్‌పై శిక్షణ, ఉపాధి మార్గం

**రుషికొండ, నవంబర్ 15, ప్రభాతవార్త**




వైద్య రంగంలో ప్రాధాన్యత సంతరించుకుంటున్న మెడికల్ స్క్రైబింగ్ (వైద్యనివేధిక తయారి) పై భారతీయ విద్యార్థులకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించేదకు గాను ఈ రంగంలో ప్రఖ్యాతి గాంచిన ఎక్విటీగ్రూప్ (ఎక్విటీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) సంస్థ మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యంతో అవగాహన ఒప్పందన్ని కుదుర్చుకుంది ఎక్విటీగ్రూప్ అధ్యక్షుడు కాశ్యప్ జోషి, సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లతో కూడిన బృందంతో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ ఎక్స్‌టర్నర్ రిలేషన్స్ అసోసియేట్ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ సమావేశం అయి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఎక్విటీగ్రూప్ అధ్యక్షుడు కాశ్యప్ జోషి మాట్లాడుతూ మెడికల్ స్క్రైబింగ్ కు అవకాశాలు పెరుగుతున్నాయని ఒక్క అమెరికాలోనే తమ సంస్థ తరుపున 30వేల మంది పనిచేస్తున్నారని తెలిపారు. వైద్య రంగంలో ఆరోగ్య వివరాలను ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డింగ్ రూపంలో నమోదు చేయడం మెడికల్ డాక్యుమెంటేషన్‌గా పేర్కొంటారని దీనికి శిక్షణ పొందిన వారు అవసరమని ఆయన పేర్కొన్నారు. వైద్యులు రోగులతో మాట్లాడే సమయంలో వివరాలను వైద్య నివేదిక రూపంలో తయారు చేసి (మెడికల్ స్క్రైబింగ్) అందించడం ద్వారా వైద్యులపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు భారతదేశంలోని యువతకు మెడికల్ స్క్రైబింగ్‌లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తాము అగ్ర స్దానంలో ఉన్నామని ఆయన వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా తమ సంస్థ తరపున 7వేల మంది పనిచేస్తుండగా అందులో 4వేల మంది భారతీయులని ఆయన తెలిపారు. దేశంలో దీనికి సంబందించిన శాఖలను విస్తరిస్తున్నామని విశాఖలో కొత్తగా తమ శాఖను ఏర్పాటతు చేయనున్నట్లు ఆయన వివరించారు. గీతంతో అవగాహన ఒప్పందం ద్వారా శిక్షణ, పరిశోధనలపై దృష్టి సారిస్తామన్నారు. ఎక్విటీ గ్రూప్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ 2021-22 విద్యా సంవత్సరంలో గీతం నుంచి 20మంది విద్యార్థులను తమ ప్రాంగణ నియామకాలలో ఎంపిక చేసామని వారి పనితీరు బాగుండటంతో గీతంతో అవగాహన ఒప్పందానికి ముందుకు వచ్చామన్నారు. కార్యక్రమంలో భాగంగా గీతం ఫార్మశీ విభాగం అధ్యాపకులతో సహితం సమావేశం అయ్యారు. పలువురు సైన్స్ ఫార్మశీ విభాగాల సీనియర్ ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు.

## 27న గీతా మౌఖిక పోటీలు

**అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త**

శ్రీ గీతా ప్రచార సమితి, రాజప్పనాయుడు వీధి గాంధీ బొమ్మ ఎదురుగా వున్న శ్రీ గీతా భవనము నందు ఈనెల 27వ తేదీన పన్నెండవ అధ్యాయం భక్తి యోగము పాఠ్యప్రణాళిక వుంటుదని సమయం 27 ఉదయం 9.30 గంటల నుంచి 1, 2, 3,4వ వర్గముల వారు ఈ పరీక్షలు బాలబాలికలకు మాత్రమే పరిమితం కాక, పాల్గొనదలచిన భక్తులందరికీ అవకాశం కల్పిస్తామని శ్రీ గీతా ప్రచార సమితి అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధమ వర్గం 5-8 సం వయస్సు వరకు, 1నుంచి 10 శ్లోకముల వరకు, ద్వితీయ వర్గం 9-12 సం వయస్సు వరకు 1 నుంచి 15 శ్లోకములు వరకు తృతీయ వర్గం 13 -20 సం వయస్సు వరకు 1 నుంచి 20 శ్లోకములు, 12,13,14, 20 శ్లోకములలో తాత్పర్యములు చెప్పాలి. చతుర్ధ వర్గం 21సం మరియు ఆ పై బడిన వారందరు ద్వాదశ అధ్యాయం సారాంశంపై 5 నిమిషాలు మాట్లాడవలెను కంఠస్థం చేయవలసిన శ్లోక సంఖ్య అని తెలిపారు. వేరే ఊరిలో ఉన్నవారు 8-15 సంల వయస్సు గలవారు ఆన్‌లైన్‌లో పాల్గొనవచ్చునని తెలిపారు. వివరాలకు కమిటీ మెంబర్స్‌ను సంప్రదించాలని కోరారు. గీతా భవనంలో ఈనెల 20వ తేదీ లోగా రూ. 25/- చెల్లించి, తమ పేరును ఎడ్రసుతో సహా దరఖాస్తు నింపి నమోదు చేసుకొని ప్రవేశికను తీసుకోవాలని సూచించారు.

## సొంత ఇంటి కల నిజం చేసిన ప్రభుత్వం మాదే

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

**అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త**




దేవరాపల్లి మండలం ముషిడిపల్లి గ్రామంలో జగనన్న కాలనీని మంగళవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పరిశీలించారు. గ్రామాల్లో ఉన్న పేద వారి సొంత ఇంటి కల



నెరవేర్చిన ప్రభుత్వం వైసీపీనేనాని పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ప్రతిపక్షాలు అధికార దాహంతో పేదలకు మంచి చేస్తుంటే ప్రతిపక్షాలు తట్టుకోలేక పోతున్నాయని అందుకే అడుగడునా అడ్డుపడుతూ తప్పుడు కధనాలు సృష్టిస్తున్నారని ఎద్దేవా చేశారు లబ్ధిదారులతో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఇళ్ళు నిర్మాణ పనులపై ఆరా తీశారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడంలో అందివేసిన చెయ్యి అని అన్నారు. వారి విషపు ప్రచారాలు నమ్మవద్దని రాష్ట్ర సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసమే పనిచేస్తున్నారని జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను, మంచి పనులను చూసి ఓర్వలేక ఇటువంటి ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

## గీతంలో గూగుల్ డవలపర్ కాన్ఫరెన్స్




**రుషికొండ, నవంబర్ 15, ప్రభాతవార్త**

సమాచార సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులు, నూతన పోకడలపై యువతలో అవగాహన పెంచడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా డెవ్ ఫెస్ట్-2022 పేరిట గూగుల్ డవలపర్ కాన్ఫరెన్స్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ కళాశాలల నుంచి దాదాపు 500 మంది యువతీ యువకులు హాజరయ్యారు. ఉమెన్ టెక్ మేకర్స్, గూగుల్ డవలపర్స్ గ్రూప్ విశాఖ ప్రతినిధి వి ఉషారమణి, పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నిపుణులు హాజరై గూగుల్ ఆధారంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా నూతన అవకాశాలపై జరిగిన చర్చా గోష్టిలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఇండియా అదనపు డైరెక్టర్ బి సురేష్, ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ కొసరాజు, గీతం కెరీర్ సర్వీసెస్ అసోసియేట్ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ గాయిత్రి విద్యా పరిషత్ ఇంకుబేషన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ రవిశంకర్ ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంకుబేషన్ సెంటర్ సిఇఓ రవి ఈశ్వరరావు, కార్యక్రమ కోఆర్డినేటర్ బి వికాష్, పాల్గొని ప్రసంగించారు స్టార్టప్‌ల ఏర్పాటుకు గల అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులకు గల ప్రాధాన్యత ను వివరించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల విద్యార్థులు తమ అలోచనల ఆధారంగా రూపొందించిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఐఓటి ఆధారంగా రక్షణరంగంతో పాటు రసాయన పరిశ్రమల ఇతర పరిశ్రమలలో భద్రత ప్రమాణాలను అనుక్షణం పర్యవేక్షించడంపై గీతం విద్యార్థులు రూపొందించిన నమూనా ఆకట్టుకుంది.

## డూడుల్ ఫర్ గూగుల్‌లో జాతీయ స్థాయి గ్రూపు విజేతలుగా నిలిచిన శ్రీప్రకాష్ చిన్నారులు



**అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త**

డూడుల్ ఫర్ గూగుల్ సంస్థ వారు ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా చిన్నారులకు బాల దినోత్సవం సందర్భంగా ఇన్ ది నెక్స్ట్ 25 ఇయర్స్ మై ఇండియా విల్ అనే అంశంపై డూడుల్ చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. జాతీయ స్థాయిలో 1450 పాఠశాలలో 100 పట్టణాల నుంచి సుమారు 1,15,000 లకు పైగా చిత్రాలు వెళ్ళగా 20మంది చిన్నారుల చిత్రలేఖనాలు ఫైనల్స్ కు ఎంపిక కాగా వాటిలో 6గురు చిన్నారుల చిత్రపటాలు శ్రీ ప్రకాష్ విద్యానికేతిన్ విద్యార్థులవే కావడం గర్వించదగిన విషయం అందులో 1, 2 తరగతలు విభాగంలో సంతోషకరమైన అభ్యాసం అనే అంశంపై కె శ్రీనిక (రెంవ తరగతి) చిత్రాన్ని గీయగా 9, 10 తరగతలు విభాగంలో జీవితం యొక్క సీరంమట్టి అనే అంశంపై పి ఇందిరాజాహ్నవి (9వతరగతి) చిత్రాన్ని గీయగా ఈరెండు చిత్రపటాలు ఎంపికై వీరిని జాతీయ స్థాయి గ్రూపు విజేతలుగా నిర్ణయించారు. ఈ ఇద్దరు చిన్నారులకు భవిష్యత్తులో ఉన్నత చదువుల నిమిత్తం ఒక్కొక్కరికి రెండు లక్షలు నగదు బహుమానం మరియు ఒక సర్టిఫికేట్‌ను బహూకరించారు. ఈ విజయ పరంపర గత 5సంవత్సరాల నుంచి శ్రీప్రకాష్ విద్యానికేతన్ అనావాయితీగా రాణిస్తూ విద్యార్థులలో చక్కని స్ఫూర్తి ని నింపుతుంది. అంతేకాకుండా ఫైనల్స్ కు ఎంపికైన 6గురు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు గూగుల్ సంస్థవారు వారి కార్యాలయాన్ని సందర్శించే అవకాశాన్ని కల్పించడమే కాకుండా వారినిసన్మానించి, గూగుల్ హోమ్‌ను, విద్యార్థులకు ఉపయోగపడే స్టేషనరీ ఉచిత విమానయాన టిక్కెట్లను లేమెరిడియన్ హోటల్‌లో వసతి కల్పించి, అభినందన పత్రాలను అందజేశారు. ఇన్నింటిని కైవసం చేసుకున్న ఆ చిన్నారులు తల్లిదండ్రులు ఆనందానికి అవధులు లేవు. జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన కె శ్రీనిక, పి ఇందిరాజాహ్నవిలను శ్రీప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ అభినందిస్తూ, తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.


## శివాలయానికి పోటెత్తిన భక్తులు... భారీగా అన్నసమారాధన

**నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**



కార్తీక మాసం సందర్భంగా మండలంలోని శ్రీ ఉపాక వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు స్థానిక శివాలయం, వేంపాడు, గొడిచెర్ల, రాజయ్యపేట గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఉపమాక బందుర సరస్సు వద్ద పూజలు చేసిన అనంతరం ధ్వజ స్తంబం వద్ద దీపాలను వెలగించిన అనంతరం పూజలు చేశారు. శివనామస్మరణతో ఉపమాక శివాలయం మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన వేలాది మంది భక్తులకు దాతల సహకారంతో చైర్మన్ వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. శివాలయానికి వచ్చిన సుమారు 4500 మంది భక్తులకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ (చందనాడ) గంటా తిరుపతిరావులతో పాటు ఎంపీటీసీ కొల్నాటి బుజ్జిలు దర్శించుకుని సేవలో పాల్గొన్నారు.

## మెడికల్ కోడింగ్ కార్యాలయం ప్రారంభం



**ప్రభాతవార్త నవంబర్ 15 ప్రభాతవార్త**

వర్చువల్ మెడికల్ స్క్రైబ్, మెడికల్ కోడర్‌ల కోసం నగరంలో 500 మంది సామర్థ్యంతో నిర్వహణ కేంద్రాన్ని విఐపిరోడ్, సిబియం కాంపౌండ్‌లో ప్రారంభించినట్లు ఆక్విటీ సొల్యూషన్స్ ప్రతినిదులు తెలిపారు. ఆక్విటీ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా ఇది స్థానిక యూనివర్సిటీ హెల్త్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు సహాయపడుతుందని భాగస్వామ్యాన్ని సృష్టించి తద్వారా అందులో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ప్రయోజనం చేకూర్చేందుకు వివిధ ఇనిస్టిట్యూట్‌లతో హెల్త్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నామని ఆక్విటీ సొల్యూషన్స్‌సిఇఓ కశ్యప్‌జోషి తెలిపారు. ఆక్విటీ సొల్యూషన్స్‌కు భారతదేశం అతిపెద్ద మానవ వనరుల కేంద్రంగా ఉన్నదని ఆంగ్ల భాషలో నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌తో అత్యంత సురక్షితమైన ఐటి ఆధారిత ఆపరేషన్ సెంటర్‌ల ద్వారా ఇది మద్దతు ఇస్తుందని మునుపటి క్లరికల్ విభాగాలకు క్లినికల్ విలువను జోడించడం సంస్థ యొక్క ప్రత్యేకమైన విదానమని ఆరోగ్య సంరక్షణ సేవలకు మరింత సమగ్రమైన విదానంగా కోడింగ్, వర్చువల్ స్క్రైబింగ్ వర్టికల్స్‌లో దాని మార్కెట్ వాటాను విస్తరించడంలో సహాయపడుతుందన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి టిడిపి నేత పైలా విరాళం



**మాడుగుల నవంబర్ 15 ప్రభాతవార్త**

మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారం, పెంటయ్యపాలెం గ్రామాల్లో రెండు ఆలయాల అభివృద్ధి కోసం మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు రూ.40 వేలను విరాళంగా అందజేశారు. గ్రామ పెద్దలు, యువత ఆహ్వానం మేరకు రెండు గ్రామాలను సందర్శించిన పైలా వారి విన్నపం మేరకు పోతన పూడి అగ్రహారంలో పైడితల్లమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.25 వేలను విరాళంగా అందజేశారు. అదే విధంగా పెంటయ్య పాలెంలో శ్రీ కృష్ణ ఆలయ నిర్మాణానికి రూ.15 వేలను విరాళంగా గ్రామ పెద్దలకు అందజేశారు. ఆధ్యాత్మిక, క్రీడా, విద్యా కార్యక్రమాలకు నిత్య సహకారం అందిస్తూ, తమకు తోడ్పడుతున్నారంటూ పైలా సేవలను ఆయా గ్రామ పెద్దలు, యువత మహిళలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షుడు కోరుకొండ సాంబమూర్తి, మైచెర్ల నానాజీ, కోరుకొండ రామునాయిడు, వేపాడ రాము, బోడా అప్పారావు, దండెల్ల శంకరరావు, పడాల నారాయణమూర్తి, రాజు, శ్రీను, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతం కళాశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**మాధవధార, నవంబర్ 15 ప్రభాతవార్త**



బాలల దినోత్సవం సందర్భంగా విజయ దుర్గా యువజన సంఘం సీతం కళాశాలలో మేనేజ్‌మెంట్ స్టడీస్ డిపార్ట్‌మెంట్ కలిసి విద్యార్థుల కోసం క్రీడల పోటీలు నిర్వహించింది. ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యుడు ఎంఆర్. ఇందుకూరి రఘురాజు, కేసలి అప్పారావు, బాలల హక్కుల కమిషన్, ఆంధ్రప్రదేశ్, విజయనగరం నెహ్రూ యూత్ కమిటీ జిల్లా యువజన అధికారి జి.విక్రమ్ ఆదిత్య, విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ ఎల్తమాష్ హాజరు అయ్యారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు, సలహాలు సూచించారు. బాలికలను రక్షణగా, సురక్షితంగా ఉండాలని సూ చించారు. చివరి రోజు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో విజేతలు, రన్నర్ల కు బహుమతులు అందించారు. ముఖ్య అతిథులు, గౌరవ అతిథులను సత్కరించారు. డైరెక్టర్ సత్య గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ డాక్టర్ ఎం.శశిభూషణరావు, విజయదుర్గ యువజన సంఘం అధ్యక్షురాలు కె.చంద్రిక, సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్ఓడి డా.ఎస్.వరూధిని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**మాధవధార, నవంబర్ 15 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి ఉప ఆలయమైన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో వార్షిక కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆలయ అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతి రాజు, సింహాచల దేవస్థానం సిబ్బంది పర్యవేక్షణలో అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మాధవధార జలధారలో స్నానమాచరించి అనంతరం శివయ్యను దర్శించుకుని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## జగన్ పాలనలో పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

**చోడవరం నవంబర్ 15 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ ఫలాలు గడప వద్దకే అందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చోడవరం మండలం గజపతి నగరం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలును వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. మూడేళ్ళ పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తూ, పేదింటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా, అవినీతి లేనివిధంగా పథకాలును అందిస్తున్నారని, ఈ పథకాలను మరింత సమర్థవంతంగా, పటిష్టంగా అమలు చేసేందుకు, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి వినతులు సేకరించి, సూచనలకోసం జగనన్న నన్ను మీ దగ్గరికి పంపారని ధర్మశ్రీ ప్రజలకు వివరించారు. అర్హత ఉండి సాంకేతిక, ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పథకాలు వర్తింపచేయాలని సంబంధిత శాఖాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారి ఇంటికే సంక్షేమ ఫలాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాలతో పేదల ముఖాలలో చిరునవ్వులు చిందుతున్నాయన్నారు. భవిష్యత్ రోజుల్లో కూడా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ధర్మశ్రీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో పాటు సచివాలయం, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు



**చింతపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త**

పంచాయతీ కేంద్రంలో ప్లాస్టిక్ కవర్లు వాడకుండా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసుకోవాలని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ గ్రీన్ ట్రిబ్యునల్ పంచాయితీలో ఎక్కడ కాబడిన చింతపల్లి పంచాయితీలో తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డ్ దగ్గర, ఎంపీపీ అనూష దేవితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయితీలో తడి చెత్తను పొడి చెత్తను రహదారుల మీద వేయడం వలన ప్రజలు ఇబ్బంది పాలవుతున్నారని ఆమె తెలిపారు. షాపుల దగ్గర డస్ట్ బిన్ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంచాయితీని స్వచ్ఛ పంచాయితీగా తీర్చిదిద్దడానికి ప్రజలు దయా సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఎస్సీ నాజరపల్లి (బిబిసి) కార్యదర్శి శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి

**గిరిజన పేద విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు**

**గూడెంకొత్తవీధి నవంబర్ 15 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం కుంకుంపూడి గ్రామంలో పోరాట సమరయోధుడు బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పేద విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాట సమరయోధులైన బిర్సా ముండా పోరాట సమయంలో చేసినటువంటి త్యాగాలను గుర్తు చేశారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో బిర్సా ముండా త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి పాంగి శ్రీను, తెలుగు యువత ఉపాధ్యక్షులు చెక్క నాగరాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సంరక్షణ భీమ పథకాన్ని వినియోగించుకోండి

**399తో 10 లక్షల బీమా : యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకూరు శేఖర్**



**గూడెంకొత్తవీధి నవంబర్ 15 ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన తపాలా శాఖ పోస్టల్ బీమా పథకానికి స్థానిక పోస్టల్ ఆఫీస్ లేదా దగ్గర ఉన్నటువంటి బ్యాంకును సంప్రదించి రూ.399ల నగదు చెల్లించి 10 లక్షల ప్రమాద బీమా పొందవచ్చని 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వరకు ఉన్నటువంటి అర్హులందరూ సద్వినియోగపరుచుకోవాలని అరకు పార్లమెంట్ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకూరు శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకస్మికంగా ఏదైనా ప్రమాదంలో వ్యక్తి మరణించిన, పాము కాటుతో గాని ఏదైనా షాక్‌కు గురై మరణించిన ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. ఆకస్మిక మరణాల కారణంగా పేద మధ్యతరగతి కుటుంబాల రోడ్డున పడుతున్నాయని వారి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. కావున ప్రజలందరూ గమనించి ప్రమాద బీమా పథకాన్ని రూ.399లతో నమోదు చేయించుకోవాలని అన్నారు.

## పాఠశాలల బాలికలకు వాలీబాల్ పోటీలు

**ఆటల పోటీలతో శరీర దృఢత్వం : సిఐ అశోక్ కుమార్**



**గూడెంకొత్తవీధి నవంబర్ 15 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ ఎఫ్ కంపెనీ వారి సహాయంతో సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక బాలికల పాఠశాలల విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఏపీఆర్ జూనియర్ కాలేజీ బాలికలు, కేజీబీవి పాఠశాల బాలికలు, ఆశ్రమ పాఠశాల బాలికలు, పాల్గొని ఒకరినొకరు పోటీపడి చివరికి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆటల పోటీలు నిర్వహించడం వల్ల బాలికలకు శరీర దృఢత్వం పెరిగి అనారోగ్యాల బారిన పడకుండా తనను తాను రక్షించుకోవడానికి, జ్ఞాపకశక్తి పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. గ్రామాలలో కూడా ఇటువంటి పోటీలు నిర్వహించి చట్ట విరుద్ధమైన చర్యలకు దూరంగా ఉండటానికి అనేక కార్యక్రమాలు చేపట్టడానికి పోలీసు యంత్రాంగమంతా సిద్ధంగా ఉన్నామని అందుకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ సంగయ్య, జికెవీధి ఎస్ఐ అప్పలసూరి స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## వివాదాలకు తావు లేకుండా పక్కాగా రీ సర్వే : కలక్టర్

**పాడేరు నవంబర్15,ప్రభాతవార్త**



వివాదాలకు తావులేకుండా రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో రీసర్వేపై మండల సర్వేర్లు, గ్రామ సర్వేయర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఎటువంటి సమస్యలు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. వెక్టరైజేషన్ సక్రమంగా జరగాలని స్పష్టం చేశారు. మండల సర్వేయర్లు, తహశీల్దార్లు భూమి మీదకు వెళ్లి అభ్యంతరాలను పరిశీలించాలని అన్నారు. సర్వేయర్లు ఎఫ్ఎంబిని దగ్గర ఉంచుకుని రీ సర్వే చేయాలన్నారు. ఎఫ్ఎంబిపై సర్వేయర్లకు, రెవెన్యూ అధికారులకు అవగాహన ఉండాలన్నారు. ముసాయిదా ల్యాండ్ రిజిస్టర్‌లో చెందిన వారి పేర్లు, జాయింట్ పట్టాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, మండల సర్వేయర్లు, కలెక్టరేట్ ల్యాబ్‌లో వెక్టరైజేషన్ చేయాలని చెప్పారు. రీసర్వే డేటాను నాణ్యతలు పరిశీలించి తహశీల్దార్ లాగిన్ నుండి ఆర్డీవో లాగిన్ పంపించాలని అన్నారు. రెవెన్యూ అధికారులు మ్యుటేషన్ వేగవంతం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఆర్డీవో బి.దయానిధి, సర్వే సహాయ సంచాలకులు వై.మోహన్ రావు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



**పాడేరు, నవంబర్15, ప్రభాతవార్త**

తాజంగి కోరుకొండ గ్రామానికి చెందిన సుమారుగా 14 మంది ఒక శుభకార్యానికి ఆదివారం వెళుతుండగా చింతపల్లి మండలం సమగిరి గ్రామానికి అతి సమీపంలో బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో ఈ 14 మంది క్షతగాత్రులను నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించడంతో ఆరుగురు క్షతగాత్రులను మెరుగైన చికిత్స అందించేందుకు విశాఖ కేజీహెచ్‌కు తరలించగా మిగతా ఎనిమిది మంది క్షతగాత్రులను నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఉన్నారు. విషయం తెలుసుకున్న చింతపల్లి ఎంపిపి కోరాబు అనూష దేవి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మికి చెప్పడంతో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్‌నకు క్షతగాత్రులను పరామర్శించడానికి వెళ్లి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.నీలవేణిని వివరాలను అడిగి తెలుసుకుని, ప్రతి క్షతగాత్రునితో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీపీ అనూష మాట్లాడి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని సంబంధిత డాక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజంగి వైస్ సర్పంచ్ గెమ్మిల రవి, కొయ్యూరు మండలం వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు పాల్గొన్నారు.

## కెజిహెచ్ ట్రైబల్ సెల్ సందర్శించిన పిఓ

**గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించండి : ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ**

**పాడేరు, నవంబరు15, ప్రభాతవార్త**



విశాఖ కేజీహెచ్‌కు వచ్చే గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ చెప్పారు. మంగళవారం కేజీహెచ్‌లోని ట్రైబల్ సెల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబల్‌సెల్‌కు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గిరిజన ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కేజీహెచ్ వైద్యాధికారులకు సూచించారు. అనంతరం గైనిక్ వార్డులో పర్యటించి అక్కడ గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన మహిళలతో మాట్లాడి పూర్తిగా కోరుకునే వరకు కేజీహెచ్‌లోనే ఉండి వైద్యం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ మైథిలి, ఆర్ఎంఓ డాక్టర్ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు మాజీ మంత్రి కిడారి పరామర్శ



**పాడేరు, నవంబర్15, ప్రభాతవార్త**

పెదబయలు మండలం రోగులపేట గ్రామానికి చెందిన చెండా కిరణ్, వారి మిత్రుడు ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తూ ప్రమాదాన్ని గురియ్యారు. వారికి యాక్సిడెంట్ అయ్యి పాడేరులో గల జిల్లా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలిసిన వెంటనే మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అక్కడకు చేరుకొని వారి ఆరోగ్య పరిస్థితులు హాస్పిటల్ వైద్యులు బాబుని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ఏమి కాదు అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి, టిఎన్‌టియుసి పార్లమెంట్ కార్యదర్శి బత్తిరి రామారావు, ఐటిడిపి అరకు నియోజక వర్గ కో-కన్వీనర్ ఉబ్బేటి శివసాగర్, వార్డు నంబర్ కోడ రాంబాబు, రాజు, మురళి వెళ్లి పరామర్శించారు.

## సీసీ రోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

**జి.మాడుగుల, నవంబర్ 15 ప్రభాతవార్త**



ఈ నెల 15న జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగి పంచాయితీ వంచేబు గ్రామంలో అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ప్రత్యేక చొరవతో 100 మీటర్లు సీసీ రోడ్డును రూ.12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డును సర్పంచ్ వైసీపీ సీనియర్ నాయకుడు కొండపల్లి సత్యనారాయణ, ఎంపిటీసీ గబ్బాడి సన్యాసిదొర, చేతులుమీదుగా కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది. ఉపసర్పంచ్ గబ్బాడి గణపతి, మాజీ సర్పంచ్ గబ్బాడి పండు దొర, వార్డు మెంబర్ కిల్లుడు బొంజు బాబు, కోరాబు పండు పడాల్, వాలంటీర్ సాగెని ఏసురత్నం ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభ జయప్రదం చేయండి



**అనంతగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా మొదటి సిఐటియు మహాసభను విజయవంతం చెయ్యాలని టోకురు సర్పంచ్ సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య అన్నారు. టోకూరు పంచాయితీ ములియగుడలో ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కొత్తగా ఏర్పడి సిఐటీయూ జిల్లా మొదటి మహాసభ డిసెంబర్ 20,21న పాడేరులో ఏర్పాటు జరుగుతున్నట్లు తెలిపారు. సభ సమావేశానికి విరాళాలు ఇచ్చి సహకరించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని కార్మికులు కలిసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు చటరి కొండలరావు గరం సింహాద్రి బాడం తులసిరాం కొర్రా సోమన్న టీ.బాలరాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజున 10 మొక్కలు నాటుదాం



**అరకులోయ, నవంబర్ 15 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి, మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో పుట్టిన రోజున 10 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్.రామకృష్ణ అధ్యక్షతన మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీఓ వై.విజయలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా కళాశాల ఆవరణలో అరకేరియా వంటి అలంకరణ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పుట్టిన రోజున 10 మొక్క లు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగ బాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు శుకార్యాలయాల్లో మొక్కలు నాటడాన్ని సాంప్రదాయంగా అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సుందరిరాణి, ఎవిఆర్ ప్రసాద రావు, ఎన్.నాగేశ్వరరావు, బి.గురవయ్య, ఎం.అనిత కుమారి, జి.సంధ్య, ఎస్.అన్నపూర్ణ, ఎస్.అప్పా రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోష్ని ఫెర్టిలిటీ కేంద్రం తనిఖీ

**పి.ఎం.పాలెం, నవంబర్ 15 ప్రభాతవార్త**




డా.కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన ఏఆర్ట్ సరోగసి బృందంతో కలిసి రోష్ని ఫెర్టిలిటీ కేంద్రం గిగ్గెస్ ఫెర్టిలిటీ కేంద్రం (47 లెవెల్-2)లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.విజయలక్ష్మి సదరు కేంద్రాల వారికి పలు సూచనలు చేశారు. ఆపరేషన్ థియేటర్, వార్డ్ స్కానింగ్ మెషిన్ తనిఖీ చేశారు. ఈ పై కంద్రముల నిర్వహణకు అనుమతులు కలవో లేవో అని డాక్టర్స్, స్టాఫ్ యొక్క విద్యార్హతలు, ల్యాబ్ పరికరాలు పరిశీలించి తగు సలహాలు ఇచ్చారు. ఈ కేంద్రాలలో పేదవారికి కూడా ఫీజు తగ్గించి తీసుకోవాలని కోరారు. ఈ తనిఖీ బృందంలో డా.బి.ఉమావతి, విమెన్ హెల్త్ అధికారి, బి.నాగేశ్వరరావు, డా.కె.శివాజీ, మానిటరింగ్ కన్సల్టెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## 21న యర్రయ్యపేట జాతీయ మత్స్యకార దినోత్సవం

**పలువురు ప్రముఖుల రాక**

**నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**



ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా శ్రీనివాస వాడబలిజ సంక్షేమ సంఘం నిర్వహించేందుకు 34 గ్రామల మత్స్యకారులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారని 21న కాకినాడ జిల్లా తొండంగి మండలం, యర్రయ్య పేట సమీపంలో జరుగుతుందని మత్స్యకారులు జయప్రదం చేయాలని ఆ సంఘ అధ్యక్షులు చొక్కా అప్పారావు, ప్రధాన కార్యదర్శి పేరారి చంటిబాబులు పిలుపు నిచ్చారు. మంగళవారం మండలంలోని రాజయ్యపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. యర్రయ్యపేట వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంనందు జరుగుతుందని ప్రతీ ఒక్కరూ ప్రతినిధులేనని, మత్స్యకార ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని వారి సమక్షంలో భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. రాజయ్యపేట మాజీ ఎంపిటీసీ పిక్కి తాతీయులు, యజ్జల నాగరాజు, చోడిపల్లి అన్నవరం, ఎరిపల్లి దేముడులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆటల పోటీలు ప్రారంభం

**జిల్లా స్థాయిలో రాణించాలి : ఎంపీపీ రత్నం**




**నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చినదొడ్డిగల్లు ఉన్నత పాఠశాలనందు మంగళవారం హెచ్ఎం అప్పారావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి త్రో బాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ జిల్లా స్థాయి పోటీలకు అనకాపల్లి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులను పిడిలు దేముడు, ఎం.గణేష్‌రావులు ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, వైస్ఎంపిపి వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ చంద్రరావు, ఎంపిటీసీ తోటమణి, సత్తిబాబులకు పరిచయం చేశారు. అనంతరం రత్నం, నానాజీలు పోటీలను ప్రారంభించారు. చినదొడ్డిగల్లు కేంద్రంగా క్రీడాకారులు రాణించి, జిల్లా స్థాయిలో ఆడాలని, ఈ క్రీడల వల్ల ఎంతో ఆరోగ్యానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెలగా శ్రీను, చైర్మన్ రౌతు లక్ష్మణరావు, సంఘ సేవకులు బండారు గోవిందురావు, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహకులు, ఎ.శేఖర్, పిడిలు కె.ఎం.నాయుడు, కార్యదర్శి జి.కిరణ్ పాల్గొనగా రాణించిన విద్యార్థులుయు-17 బాలికల విభాగం, యు-14, యు-17 బాలుర విభాగం, యు-14 బాలురు విభాగంలో ఎంపికయ్యారు. పాయకరావుపేట ఎంఇవో గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప నటుడిని కోల్పోయాం

**నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**

సినీ రంగంలో తనకంటూ ఒక చరిత్రను పదిలం చేసుకున్న మహానటుడు సూపర్ స్టార్ కృష్ణ మరణం కలచివేసిందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. మంగళవారం సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఉప సర్పంచ్ వీసం రాజు వ్యాపారి ముద్ద శ్రీను, ప్రముఖ వ్యాపారి కక్కిరాల అప్పారావు, కక్కిరాల నానాజీ, ఎల్లెటి సత్యనారాయణ, ఆర్యవైశ్య గౌరవ అధ్యక్షులు మామిడి తాతాజీ, నున్న కాశి, కక్కిరాల సురేష్, కొత్త సందీప్, అల్లాడ కొండబాబు సంతాపం వ్యక్తం చేశారు.

## ఇల్లు కట్టించండి... పేదలకు అన్యాయం చేయవద్దు : జనసేన

**నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**




పేదలకు స్థలాలు ఇచ్చారు. ఇచ్చిన స్థలాలు అనుకూలంగా ఉండాలే తప్ప వారికి ఉపయోగపడకుండా ఉండడం దారుణమని, దీన్ని ప్రతిఘటిస్తున్నామని, పేదలకు అన్యాయం చేయవద్దని, తక్షణమే ఇల్లు కట్టించాలని డిమాండ్ చేస్తూ జనసేన ఆందోళన చేపట్టింది. రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివదత్తు మండలంలోని అమలాపురం పంచాయితీ మూలపర్ర గ్రామంలో 61 మందికి ఇండ్ల స్థలాలు కేటాయిస్తే నేటికి ఒక్క ఇల్లు కట్టలేదంటే ఈ స్థలాలు ఎంత ఉపయోగమో అంటూ స్థలాల వద్ద నిరసన తెలిపారు. జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో అన్ని ప్రాంతాల్లో ఆందోళనలో భాగంగా ఇండ్ల స్థలాల లబ్ధిదారులను కలవడం జరుగుతుందన్నారు. ప్లకార్డులు పట్టుకుని బోడపాటి శివదత్తు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో గంటా నర్సింగరావు, కురందాసు అప్పలరాజు శ్రీను, పిక్కిస్వామి అల్లాడ రమణబాబు, రాజు బంగారిలు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రానికి దివీస్ ఆర్థిక సహాయం

**భీమునిపట్నం, నవంబర్ 15,ప్రభాతవార్త**



అగ్నిమాపక శకటాలు, ఇతర అత్యవసర సేవా వాహనాల యొక్క కొత్త టైర్లు, మరమ్మతులు కోసం దివీస్ సంస్థవారు రూ.6,50,000 అందజేసినట్లు జిల్లా అగ్నిమాపకాధికారి జి.మోహన్ రావు తెలిపారు. గతంలో అగ్నిమాపక కేంద్రం చిట్టివలసలో ఉన్నప్పుడు శిధిలావస్థలో ఉండడంతో ప్రభుత్వం ఇక్కడ స్థలం కేటాయించడంతో దివీస్ సంస్థ వారు బిల్డింగ్ కోసం ఆర్థిక సహాయం చేసారని అన్నారు. దివీస్ సంస్థ ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా చిట్టివలస అగ్నిమాపకా ధికారి జి.శ్రీనివాస్ రాజు, దివీస్ సేఫ్టీ అధికారి చంద్రశేఖర్, సామాజిక విభాగం మేనేజర్ దివీస్ డి.సురేష్ కుమార్, శేఖర్, రామకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు విశేష ఆదరణ

## నూతన గుంట గ్రామంలో మంత్రి అమర్‌నాథ్ పర్యటన



కశింకోట, నవంబరు 15,ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు నుంచి విశేష స్పందన లభించింది. కశింకోట మండలం నేతన గుంట గ్రామంలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా విచ్చేసిన మంత్రి అమర్నాథ్‌ను నూతన గుంట పాలెం సర్పంచి కలిగట్ల సూరిదర్శన నాయుడు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను అమర్నాథ్ లబ్ధిదారులకు అందజేసారు.ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అందచేస్తామని హామీ ఇచ్చారు.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని ఆయన చెప్పారు.గ్రామాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలను తెలుసుకున్నని,వీటినంత త్వరగా వాటిని పరిష్కరిస్తారని అమరా న్ద్ హామీ ఇచ్చారు.ప్రభుత్వ పథకాలు అందనివారు సచివాలయాలకు వెళ్లా అధికారులను సంప్రదించాలని మంత్రి సూచించారు.జగనన్న గృహాలలో అవినీతికి తావు లేదని జన సేన దీనిపై తప్పుడు ప్రచారాలు చేస్తుందని ఆరోపించారు అన్నారు.గ్రామంలో అంగని వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని ఆయన చెప్పారు.జగన్మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి తీసుకువస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అమర్నాథ్ చెప్పారు... ఈ కార్యక్రమంలో కశింకోట ఎం.పి.పి కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు,కశింకోట జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు,జిల్లా అధికారులు అధికారుల ప్రతినిధి మల్ల బుల్లిబాబు,కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లబిల్లి శ్రీనివాసరావు మలసాల కిషోర్,కశింకోట వైస్ ఎంపీపీ నమ్మి మీనా గణేష్,కలిగట్ల బాబు నాయుడు,రెడ్డి వెంకటరమణ మండలం గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు,అధికారం,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,డ్వాక్రా మహిళలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మెన్స్ట్రు పీడియా పుస్తకం ఆవిష్కరణ

అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త



నవంబర్ 14 నుంచి 20 వరకు జరుగుతున్న అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా చైల్డ్ రైట్స్ అండ్ యు (క్రై) సంస్థ నేట్ ఫ్రై సహకారంతో రూపొందించిన మెన్స్ట్రు పీడియా పుస్తకాన్ని ఉపముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయితీ రాజ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఎంపిపి కాలనిలో ని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కౌమార బాలికలకు వారి హక్కులు, ఆరోగ్యంపై అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. ధరణి సోషల్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి బి హరివెంకటరమణ గ్రామాలు వార్డులలో పిల్లల బిహక్కు పరిరక్షణపై అవగాహన కల్పించేలా ఈ పుస్తకాన్ని బెంగళూరు కు చెందిన చైల్డ్ రైట్స్ అండ్ యు (క్రై) సంస్థ రూపొందించిందని దీనిని ఇక్కడి మురికివాడల పాఠశాలలు, గ్రామాలలో చైతన్య కార్యక్రమాల ద్వారా కౌమార బాలికలకు వారి హక్కులు ఆరోగ్యంపై అవగాహనకల్పించవలసిన అవసరం ఉందన్నారు. ధరణి సోషల్ వెల్ఫేర్ సొసైటీ బి హరివెంకటరమణ గ్రామాలు, వార్డులలో పిల్లల బిహక్కు పరిరక్షణపై అవగాహన కల్పించేలా ఈ పుస్తకాన్ని బెంగళూరు కు చెందిన చైల్డ్ రైట్స్ అండ్ యు (క్రై) సంస్థ రూపొందించిందని దీనిని ఇక్కడి మురికివాడలు, పాఠశాలలు గ్రామాలలో చైతన్య కార్యక్రమాల ద్వారా కౌమార బాలికలకు అవగాహనకల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కె వి ఎస్ నరసింహం ధరణి, సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ కృష్ణకుమారి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నను కలిసిన డా.తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్

అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్‌సీపీ యువజన రాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర్‌యాదవ్ కలిసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎలక్షన్లో 175కి 175 సీట్లు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా విశాఖపట్నంలో అన్ని సీట్లు గెలిచే దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని చెప్పారు. డా.తుళ్ళి చంద్రశేఖర్ మాట్లాడుతూ విశాఖలో అన్ని సీట్లు గెలిపించి మీకు కానుకగా ఇస్తామని చెప్పడం జరిగింది.

# జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు మీ గడప గడపకు పారదర్శకంగా చేరవేస్తానంటున్న ఆడారి



అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త

57వ వార్డు నందు ముర్రువాణి నానాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో సాకేతపురం, సచివాలయం పరిధిలో గల దుర్గారావు నకు చెందిన ఏరియాకి సంబందించి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 350 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వం పథకాల గురించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారాలు కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. దుర్గాపురం చెందిన లబ్ధి దారులు జగనన్న ప్రభుత్వం పట్ల వారు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పట్లావాటి అమలుపై చాలా సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సంక్షేమ ఫలాలు మరల మా ప్రజలంతా పొందాలంటే మరల జగనన్న ప్రభుత్వమే రావాలని ఘంటా పదంగా కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో డి గోవింద్ ఈశ్వరరావు, గున్ని ఈశ్వరరావు, కుమారస్వామి, లోకేష్‌రామిరెడ్డి, హేమలత అవతారం అప్పలరాజు, అప్పు, రాజు, పి అప్పలరాజు ఇతర వైయస్సార్ సీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# 88వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

గాజువాక, నవంబర్ 15, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గం పరిధిలోని జీవీఎంసీ 88వ వార్డు దువ్వాడ సచివాలయం పరిదిలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జి తిప్పలదేవన్‌రెడ్డి, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంబించారు. ప్రతి గడపగడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పదకాలు అమలవుతున్నాయా లేదా అని ఆరా తీసారు. ఇప్పటివరకు ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే స్దానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేసి త్వరలోనే సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 88వ వార్డు వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గంగ్రెడ్డి కనకమహాలక్ష్మినాయుడు, స్థానిక ముఖ్యనాయకులు సచివాలయం సిబ్బంది, స్దానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దక్షిణ తీర జోన్‌కు త్వరలో శంకుస్థాపన

**7వపేజీ తరువాయి**

విడుదలైన రూ. 106 కోట్లతో భవన నిర్మాణాలు చేపట్టనున్నట్టు రైల్వే డిఆర్ఎం సత్‌పతి తెలిపారు. రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం ఏర్పాటు ద్వారా ఏపి విభజన హామీని కేంద్రం నిలబెట్టుకుంటుంది. బిజెపి ఎంఎల్‌సి గత వారం మీడియా సమావేశంలో విశాఖ కేంద్రంగా రైల్వేజోన్‌కు నిదులు మంజూరు కానున్నట్టు ప్రకటించారు. ఈ నెలలోనే మోది పర్యటనలో ఈ విషయం ప్రస్తావిస్తారని విశాఖవాసులు ఆశించినప్పటికీ మోది జోన్‌పై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో నిరాశ ఏర్పడింది. ప్రధాని ఢిల్లీ చేరిన అనంతరం రైల్వేశాఖ జోన్‌కు రూ. 106 కోట్లు నిధులు విడుదల చేయడంతో విశాఖవాసులు అవాక్కయ్యారు. మోది ఈ ఘనతను బిజెపి ఖాతాలో వేసేందుకు విశాఖలో ఎలాంటి ప్రకటన చేయకుండా ఢిల్లీ వెళ్లిన తర్వాత నిదుల మంజూరు జరిగినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా 2019 ఫిబ్రవరి 17న భారత ప్రభుత్వం జోన్ ఏర్పాటు కోసం ప్రకటన చేసింది. దాని తర్వాత జోన్ ఏర్పాట్లు పర్యవేక్షణ కోసం ఓఎస్‌డి పోస్టును మంజూరు చేశారు. ఓఎస్‌డి కోసం వాల్తేరు డివిజన్ అధికారులు జ్ఞానాపురం వైపు కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో దక్షిణతీర జోన్ పనులు ముందుకు సాగలేదు. 2019 ఎన్నికల సమీపంలో విశాఖ కేంద్రంగా జోన్ హామీ ఇవ్వడం తాజాగా నిధులు మంజూరు జరగడంతో విశాఖ కేంద్రంగా జోన్ ఏర్పాటుకు వాల్తేరు డివిజన్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గత రెండు రోజులుగా జోన్‌కు అవసరమైన కార్యాలయాలు, ఇతర మౌళిక వసతులు, సిబ్బంది తదితర అంశాలపై అదికారికంగా సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తుంది. జోన్ ప్రకటనలో గుంతకల్, విజయవాడ, గుంటూరు రైల్వే డివిజన్‌లు భాగంగా ఉంటాయని కేంద్రం ప్రకటించింది. ఇదిలా ఉండగా వాల్తేరు డివిజన్‌ను కూడా దక్షిణకోస్తా జోన్‌లో విలీనం చేయాలన్న డిమాండ్ కూడా ఏర్పడింది. దీనిపై రైల్వేశాఖ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దక్షిణతీర జోన్ సుమారుగా 3500 కిలోమీటర్ల పరిధి ఉండేలా నిర్ణయం తీసుకోనున్నారు. కొత్తగా నిర్మించనున్న జోన్ ప్రధాన కార్యాలయం ఏర్పాటైన తర్వాత దానిలోనే అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నారు. జోన్ పరిధిలోకి వచ్చే రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, ఇతర ఉన్నతాధికారులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నారు.

# టార్గెట్ 2024.. గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**7వపేజీ తరువాయి**



స్కూళ్ళు, ఆసుపత్రుల్లో, ఆర్బీకేలు గణనీయమైన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. త్వరలో డిజిటల్ లైబ్రరీలు వస్తాయన్నారు. త్వరలో రాష్ట్రం రూపులేఖలు మారతాయని ప్రభుత్వం పారదర్శకత వల్ల ప్రతి ఇంటికి పథకాలు చేరుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అవినీతికి ఆస్కారం లేని వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. చేస్తున్న, జరుగుతున్న అభివృద్ధిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించేందుకు గడప గడపకు ప్రభుత్వం పేరుతో పర్యటనలు చేస్తూ ప్రచారం చేయాలని క్యాడర్‌ను ఆదేశించారు. మారుతున్న వ్యవస్థలు కొనసాగాలంటే అధికారంలో ఉండాల్సి ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకుని వార్డు స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. రాష్ట్రంలోకెల్లా అతిపెద్ద నగరం విశాఖ అని మహానగరంలో 76శాతం ఇళ్ళల్లో ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. 80వేల ఇళ్ళకు పథకాలు అందాయన్నారు. గతంలో ఎప్పుడూ క్యాలెండర్ ప్రకారం పథకాలు అమలు జరగలేదని ఇప్పుడలా కాదన్నారు. పథకాలు అమలు తీరును ప్రజలకు వివరించి నోటు అడిగే హక్కు మనకు మాత్రమే అందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ గడప గడపకూ వెళ్ళాలని ఆదేశించారు. నలుగురికి మంచి చేయాలంటే మనం అధికారంలో ఉంటేనే సాధ్యపడుతుందన్నారు. సమావేశంలో పార్టీ సమన్వయకర్త కెకె రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ నియోజకవర్గంలోని జీవీఎంసీ కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 2008లో పూర్వ విద్యార్థికి గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిన ఏయూ

**7వపేజీ తరువాయి**

ఆచార్య ఎల్.వేణుగోపాల్‌రెడ్డి ఉపకులపతిగా ఉన్న సందర్భంలో జరిగిన ఈ 76వ స్నాతకోత్సవానికి అప్పటి జాతీయ నాలెడ్జ్ కమిషన్ చైర్మన్ శ్యామ్‌పిట్రోడా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇదే వేదికపై ప్రముఖ సినీ గేయ రచయిత జాలాది రవి, ప్రముఖ వైద్యులు డా.సుంకరి ఆదినారాయణరావు, విద్యావేత్త దొడ్ల రామచంద్రరెడ్డిలు కూడా ఏయూ నుంచి డాక్టరేట్లు అందుకున్నారు. జి కృష్ణ, ఏయూ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న అనంతరం 2009లో భారత ప్రభుత్వం పద్మభూషణ్‌తో సత్కరించింది.

# అశేష జనవానికి అండగా నిలుస్తున్నాము, కాబట్టే ఆదరిస్తున్నారు

**7వపేజీ తరువాయి**

నిర్వహిస్తున గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించిన మా మంచి మంత్రి అని ప్రజలు గుర్తించారు. ఇంటింటికి మంచి నీటి కొళాయి ఏర్పాటు , డ్రైనేజీ, సీసీ రోడు ్లను పర్యవేక్షించడం జరిగింది. అనంతరం సంబందిత అధికారులతో మాట్లాడి పరిష్కారదిశగా కృషి చేశారు.

# రాజకీయాలకతీతంగా పోలీసుల విధులు

**7వపేజీ తరువాయి**

తెలిపారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థలో వివిధ మార్పులు తీసుకుని వచ్చామని ఇంపార్టెంట్ కేసులను ఎస్పీలు, సూపర్‌వైజర్లు చేసేలా 100 నుంచి 120 కేసులు అప్పగించామని వెల్లడించారు.

### ప్రధాని పర్యటనలో పోలీసుల సేవలు భేష్...

విశాఖలో జరిగిన ప్రధాని నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటనలో శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా పోలీసులు అందించిన సేవలు భేష్ అని అన్నారు. ఎటువంటి అవాంతరాలకు తావు లేకుండా విజయవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ శాఖకు చెందిన ప్రతీ ఒక్క సిబ్బందిని అభినందించిన డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ప్రధాని బందోబస్తు నిర్వహణ యువ ఎస్పీలకు ఒక శిక్షణలా మంచి అనుభవం కలిగించిందన్నారు.

### లోక్ అదాలత్‌తోపెద్ద ఎత్తున కేసుల పరిష్కారం

రాష్ట్ర వ్యాప్తంగా లోక్ అదాలత్‌లో 47వేల ఎఫ్ఐఆర్ కేసులు, లక్ష వరకు పెట్టీ కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. పోలీసులు అత్యంత శ్రమించి సుదీర్ఘ కాలంగా చిన్న పాటి వివాదాలు, మనస్పర్థల కారణంగా వివాదాల్లో ఉన్న కేసుల్లో ఇరువర్గాలను పిలిపించి వారికి కేసు తీవ్రత, జరగబోయే పరిణామాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందుల పైన ఇరు వర్గాలకు అర్థమయ్యే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి లోక్ అదాలత్‌లో రాజీపడేందుకు ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు. పోలీసులు న్యాయవ్యవస్థలో సమన్వయ పరుచుకోవడం ద్వారా ఏది సాధ్యమైందన్నారు. రాబోయే రోజుల్లో సైతం నిర్వహించే లోక్ అదాలత్‌లో ఇదే రకమైనటువంటి విధానాన్ని అవలంబించడం ద్వారా మరిన్ని పెండింగ్ కేసులను పరిష్కరిస్తామని తెలియజేశారు.

గంజాయిపై ఉక్కుపాదం...

ఈ ఏడాది గంజాయిపై ఉక్కుపాదం మోపామని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు.1,599 కేసులు కట్టామని, లక్ష 32 వేల కేజీల గంజాయిని సీజ్ చేశామని తెలిపారు. ఈ కేసుల్లో దేశంలోని 12 రాష్ట్రాలకు చెందిన నిందితులను గుర్తించామని అన్నారు. ఆ రాష్ట్రాల సహకారంతో అరెస్టు త్వరలోనే చేస్తామని, అంతే కాకుండా త్వరలోనే తిరుపతిలో బార్డర్ గంజాయి, ఎర్రచందనంపైన సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఆపరేషన్ పరివర్తన్ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. 3500 ఎకరాల్లో గిరిజనులు ప్రత్యామ్నాయ పంటలు వేశారని వివరించారు. ఏపీ మాదిరిగా ఇతర రాష్ట్రాల్లో కూడా గంజాయిని నియంత్రించేందుకు ఆయా ప్రభుత్వాలు చర్యలు చేపట్టినట్లయితే రానున్న 3-4 సం.లో గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా నియంత్రించవచ్చని అన్నారు.

### మావోయిస్టులపైనే ఫోకస్

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఇంకా కొంత మేర మావోయిస్టుల యాక్టివిటీస్ కొనసాగుతున్నాయన్నారు. పస్తుతం ఏఓబీ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం కూబింగ్, కొనసాగుతూనే ఉందన్నారు. మావోయిజం నిర్మూలించడానికి ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, అది నిరంతర ప్రక్రియని అన్నారు.

### లోన్ యాప్స్‌పై ప్రత్యేక ఏస్ఓటి..

లోన్ యాప్స్‌పై ప్రత్యేక ఏస్ఓటి రెడీ చేస్తునట్టు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లలో సైబర్ క్రైమ్ ఫిర్యాదులపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదు వచ్చినప్పుడు ఏ రకంగా కేసు నమోదు చేయాలి దాన్ని దర్యాప్తు ఏ రకంగా నిర్వహించాలన్న దానిపైన ఇప్పటికే వాళ్లంతా అనంతపురం పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. ముందస్తు ప్రణాళికతో స్టాండర్డ్ ఆపరేషన్ సిస్టంతో మందుకు కొనసాగుతున్నామన్నారు. లోన్ యాప్, పలు సైబర్ క్రైమ్‌ను వివిధ అవగాహన కార్యక్రమాలు ద్వారా, పోస్టర్ల ద్వారా అవగాహన పెంపోందించాలని, రోడ్డు ప్రమాదాలు మంరింత తగ్గేలా బ్లాక్ స్పాట్ గుర్తించి ఆ ప్రాంతాల్లో సిబ్బందిని తగిన సమయాలతో సద్వినియోగించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ సెల్‌ను మరింత అప్ గ్రేడ్ చేయడం జరుగుతందన్నారు. సైబర్ నేరనియంత్రణ వ్యవస్థను మరింత పటిష్ట పరుస్తున్నామన్నారు.

### మొత్తం పోలీసింగ్ వ్యవస్థకు కన్విక్షన్ బేస్‌గా మార్చేందుకు కృషి

పూర్తి పోలీసింగ్ వ్యవస్థ కన్వెన్షన్ ఆధారంగా నడిచే విధంగా విధానాన్ని మార్చామని అన్నారు. నూతన విధానాన్ని అమలు చేస్తున్నామని, అందులో భాగంగా ఏస్పీలకు సైతం అత్యంత ముఖ్యమైన నాలుగు నుండి ఐదు కేసులను వారి పర్యవేక్షణలో దర్యాప్తు జరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. దీని ద్వారా కేసులలో నేరస్తులకు శిక్షల శాతం గణణీయంగా పెరుగుతుందన్నారు. విశాఖపట్నం నగర పరిధిలో సంవత్సర కాల వ్యవధిలోనే కేవలం ఒక్క పోస్కోకు సంభందించిన 10 కేసుల్లో నిందితులను శిక్ష పడే విధంగా పోలీసులు కన్విక్షన్ పడేవిధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ విధమైన ఫలితాలు తీసుకురావడంతో కృషి చేసిన దిశా పోలీస్ స్టేషన్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పోలీసు వ్యవస్థలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ విశాఖ రేంజ్ డీఐజీ హరిక్రిష్ణ, లా అండ్ ఆర్డర్ డీసీపీ సుమిత్ సునీల్ పాల్గొన్నారు

# జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన ఎంపీ జీవీఎల్

**7వపేజీ తరువాయి**

విదంగా తిరిగి చెల్లించిన వారకి మరింత ఎక్కువ మొత్తం రుణాలను అందచేసే విదంగా చర్యలు తీసుకోవాలని పథకం క్రింద రుణాలు అవసరమైన వారికి బ్యాంకుల, కేంద్ర సంస్థల సహాయం విషయంలో తాను చొరవ తీసుకుంటానని ఎంపీ జీవీఎల్ జీవీఎంసీ కమిషనర్‌ని కోరారు.

# ఏపీ ప్రభుత్వంపై దుష్ప్రచారానికి టీడీపీకి కొత్త ఆయుధం ఆక్వారంగం

**7వపేజీ తరువాయి**

పరిమాణాల వల్ల రొయ్యల ఎగుమతి ధరలు బాగా పెరగడం, అనూహ్య స్దాయిలో తగ్గిపోవడం కొన్ని దశాబ్దాలుగా మనం చూస్తున్నామని చెప్పారు.ఈ ఏడాది వేసవి నాటికి ఆక్వారంగం మరోసారి తీవ్ర సంక్షోభంలో చిక్కుకునే పరిస్థితులు కనిపించాయన్నారు. రొయ్యల ఎగుమతుల విషయంలో లాటిన్ అమెరికా దేశమైన ఈక్వడార్ నుంచి తీవ్ర పోటీ ఎదురౌతోందని చెప్పారు.ఏపీ నుంచి రొయ్యలు పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకునే చైనా తన విధానం మార్చుకుందని వెల్లడించారు. మన రాష్ట్రం నుంచి రొయ్యల దిగుమతులను నిలిపివేయడంతో ఆక్వారంగం మరోసారి సమస్యల సుడిగుండంలో చిక్కుకుందని చెప్పారు.ఎగుమతి మార్కెట్లో రొయ్యల ధర బాగా పతనమైంది. రొయ్యల పెంపకానికి తాత్కాలికంగా స్వస్తి పలకాలనే అలోచన ఆక్వారైతులకు ఏడాది జూన్-జూలై మాసాల్లో వచ్చిందన్నారు.చైనాకు ఎగుమతులు ఆగిపోవడం, రొయ్యల మేత సరఫరాలో సమస్యలు వంటి అనేక ఇబ్బందులు ఆక్వారంగాన్ని కుంగదీస్తున్నాయని తెలిపారు.అయినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటూ ఆక్వా రంగాన్ని ఆదుకోవడానికి ప్రయత్నిస్తోందని చెప్పారు. చేపలు, రొయ్యలు సాగులో నష్టాలు, ఇబ్బందులు నివారించడానికి ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా సిద్ధమౌతోందని, పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం సమీపంలో ఆక్వా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఈ నెల 18న శుక్రవారం ముఖ్యమంత్రి శంకుస్దాపన కార్యక్రమం కూడా ఖరారైందని చెప్పుకొచ్చారు. అదే రోజు రూ.13.58 కోట్ల వ్యయంతో నర్సాపురం మండల బియ్యపుతిప్ప వద్ద నిర్మించే ఫిషింగ్ హార్బర్‌కు కూడా శంకుస్దాపన చేస్తారు. ఆక్వారంగం చాలా వరకు అంతర్జాతీయ మార్కెట్ పరిస్దితులు నియంత్రణలో ఉంటుందని వెల్లడించారు. అయినప్పటికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ రంగాన్ని కాపాడడానికి తనకు చేతనైనన్ని అన్ని చర్యలు తీసుకుంటోంది. భారీ పెట్టుబడులతో పాటు ఊహించనవి కాని ఇబ్బందులు ఎదురయ్యే రొయ్యల పెంపకం రంగంలోని సమస్యల పరిష్కారంపై ఇప్పుడు దృష్టి కేంద్రీకరించిందన్నారు. మరోవైపు ఆక్వా యూనివర్సిటీ స్దాపన, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం వంటి మౌలిక సౌకర్యాలను పెంచడానికి ఏ మాత్రం వెనుకాడడంలేదు. ఈ నేపధ్యంలో ఆక్వారంగంలో ప్రస్తుత సంక్షోభానకి రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నట్టు తెలుగుదేశం మాట్లాడడం నిరాధార ఆరోపణ మాత్రమేనన్నారు. ఆక్వారైతులకు తమ కళ్ల ముందు పరిస్దితులపై అవగాహన ఉన్నందున టీడీపీ నేతల అబద్దాలను నమ్మేవారు లేరని విజయసాయిరెడ్డి అన్నారు.

# ఎమ్మెల్యే ధర్మశ్రీకి స్వాగతం



చోడరవం, నవంబరు 15, ప్రభాతవార్త

చోడవరం మండలం గజపతినగరం గ్రామంలో గడపగడపకు వైసీసీ కార్య్కరమంలో ప్రజల పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతలు ఇచ్చి స్వాగతం పలికారు. అలాగే కార్యకర్తలు ఎమ్మెల్యే ధర్మశ్రీని సాలువతో సత్కరించారు. సీఎం జగన్ పాలనలో పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఏపీలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలం గజపతినగరంలో సంక్షేమ పథకాలను వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. మూడేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షత్రు పథకాల కరపత్రాలను అందజేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తూ పేదంటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా అవినీతి లేనివిధంగా పథకాలను అందిస్తున్నారని ఈ పథకాలు మరింత సమర్థవంతంగా పట్టిష్టంగా అమలు చేసేందుకు సమస ్యల పరిష్కారమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రజల నుంచి మంచి సలహాలు సూచనల కోసం జగనన్న నన్ను మీ దగ్గరకు పంపారని ధర్మశ్రీ ప్రజలకు వివరించారు. అర్హత వుండి సాంకేతిక ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పథకాలు వర్తింపచేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఏ.సత్యారావు, ఎంపీపీ కాసులమ్మ, బీ.కుమారి ఈశ్వరరావు, సూర్యనారాయణ, ఎం.శ్రీను, జగ్గారావు, వీ.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీచైతన్యలో నాట్య పోటీలు



ప్రభాతవార్త, విశాఖపట్నం

స్థానిక రామనగర్ శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థుల నాట్య పోటీలు అట్టహాసంగా జరిగాయి. పాఠ్యాంశంలో భాగంగా వివిధ తరగతులకు చెందిన విద్యార్థులకు నాట్య పోటీలు నిర్వహించారు. సభను ప్రారంభించిన పాఠశాల ప్రిన్సి పాల్ మండ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తి కేవలం తరగతి గదికే పరిమితం కారాదని అంతర్గత నైపుణ్యాలను వ్యక్త పరిచేందుకు తమ పాఠశాలలో పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అనంతరం నాట్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరి రక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసారు. శ్రీచైతన్య ఉత్తరాంధ్ర ఏజీయం సురేష్, ప్రాంతీయ సంచాలకులు వై.ఆసిబాబు, జోనల్ కోఆర్డినేటర్ జ్యోతి గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రేష్మ, డీన్ అప్పారావు, ఇన్‌చార్జులు నారాయణరావు, చంద్రశేఖర్ నళిని, ప్రసన్న, శ్రీలతరెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ కృష్ణకు కళాకారుల కొవ్వొత్తుల నివాళి

అల్లిపురం, నవంబర్ 15, ప్రభాతవార్త



తెలుగు చలనచిత్ర రంగ వినీలాకావంలో ధ్రువ తారగా నిలిచి అనంత లోకాలకు వెళ్ళి పోయిన సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల విశాఖలోని కళాజారులు సంతాపం ప్రకటించారు. మంగళవారం సాయంత్రం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సూపర్‌స్టార్ కృష్ణకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్దాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ దాదాపు ఐదు దశాబ్దాల పాటు తెలుగు సినీ రంగానికి మగటంలేని మహారాజులా వెలుగొందిన కృష్ణ మృతి సినీ ప్రపంచానికే కాక యావత కళాలోకానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాదిఎస్ఎస్ఎన్ రాజు, కళారంగ ప్రముఖులు జెఎంఆర్ నెహ్రూ పల్లా బాబ్జి, రైల్వే ప్రసాద్ టి రాధారాణి ఎస్ సత్యనారాయణ, లిఖితి చొక్కాకుల రాంబాబు జెఎస్ ప్రసాద్ తో పాటు పలువురు కళాకారులు పాల్గొని నటుడుగా నిర్మాతగా దర్శకుడిగా స్టూడియో అధినేతగా లోక్‌సభ సభ్యుడిగా కృష్ణ చేసిన సేవలను కొనియాడారు.

# రైళ్లలో కోరుకున్న ఫుడ్

**- రైళ్లలో స్దానిక, రీజనల్ ఆహార అందించే దిశగా కసరత్తు - కొన్ని రైళ్లలో ప్రయాణికుల చార్జీలతో మెనూ చార్జీలు : డిఆర్ఎం సత్‌పతి**

జ్ఞానాపురం, నవంబరు 15, ప్రభాతవార్త

రైళ్ళలో ప్రయాణికులు కోరుకున్న డిష్‌లు ఏర్పా టుకు రైల్వే సన్నాహాలు చేస్తోంది. ఇప్పటివరకు ఐఆర్‌సిటిసి ముందుగా రూపొందించిన మెను మేరకు రైల్వే ప్రయాణికులకు ఆహారాన్ని అందించేవారు. దీనితో అనేక మంది వ్యాధిగ్ర స్తులు, పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడేవారు. దీనిపై రైల్వేబోర్డు తీసుకున్న నిర్ణయంతో వాల్తేరు డివిజన్ డిఆర్ఎం అనూప్ సత్‌పతి, ఇతర ఉన్నతాధికారుల సమ్మేళన సమావేశం జరిగింది. దీని ద్వారా రైల్వే ప్రయాణికులకు అవసరమైన మెనూ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈమేరకు సీనియర్ డివిజనర్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె. త్రిపాఠి పలు అంశాలు పేర్కొన్నారు. ఐఆర్‌సిటిసి ఆధ్వర్యంలో స్థానిక వంటకాలు, రాష్ట్రసా ్ధయి వంటకాలను కూడా ప్రయాణికులకు అందించనున్నారు. చక్కెర వ్యాధి, బిపి. ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రయాణికులకు, చిన్నారులకు అవసరమైన ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మంగళవారం రైల్వేలో జరిగిన సమావేశంలో డిఆర్ఎం సత్‌పతి మాట్లాడుతూ సీజనల్ మెను. రీజినల్, స్థానిక వంటకాలు రైళ్ళలో లభించనున్నట్టు అనూప్ తెలిపారు. పండుగ సమయాల్లో ప్రయాణికులు కోరుకున్న డిష్‌లను కూడా అందించనున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఐఆర్‌సిటిసి స్టాండర్డ్ మెనూతో ప్రయాణికులకు తినుబండారాలు అందించేదన్నారు. తాజాగా ఐఆర్‌సిటిసి నిబంధనలు సరళతరం అయినట్టు తెలిపారు. ప్రీపెయిడ్ రైళ్లలో ప్రయాణికుల చార్జీలతో పాటుగా మెనూ చార్జీలను వసూలు చేయనున్నట్టు తెలిపారు. దీనిలో ప్రయాణికులు కోరినట్టు ఆహార పదార్ధాలు అందించనున్నట్టు ఆయన తెలిపారు. ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, మెయిల్ రైళ్లలో ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లనే కొనసాగించనున్నట్టు ఆయన తెలిపారు. జనతా భోజనాలు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయన్నారు. రైళ్లలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించే దిశగా రైల్వే అడుగులు వేస్తున్నట్టు అనూప్ తెలిపారు.

## 20న మోదమాంబ కాలనీ కార్తీకమాస వన సమారాధన

### కాలనీ ప్రారంభమై 20 ఏళ్ల అనంతరం ఒకే మాటపై కార్తీక మాస పిక్నిక్ ఏర్పాటు -ఐక్యతను చాటుకుంటున్న మోదమాంబ కాలనీ ప్రజలు

**మాడుగుల నవంబర్ 15 ప్రభాతవార్త**

స్థానిక మోదమాంబ కాలనీకి సంబంధించిన ప్రజలు సమిష్టిగా కలసి ఈనెల 20న కార్తీకమాసం సందర్భంగా పిక్నిక్ ఏర్పాటు చేసుకొని భారీ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సంబంధించి తీర్మానం చేయడం జరిగిందని మోదమాంబ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం తెలిపారు. ఈ కాలనీ పిక్నిక్ సంబంధించి స్థానిక ఉబ్బలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ పిక్నిక్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ ఏర్పడి దాదాపుగా 20 సం.ల పైబడినప్పటికీ, అందరూ ఒకే మాటపై ఉంటూ కాలనీ అభివృద్ధితో పాటు అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసే విధంగా కృషి చేస్తున్న సందర్భంలో ఏర్పటినుంచో కాలనీ ప్రజలు అందరి మనసులో ఉన్న కార్తీకమాస సందర్భంగా పిక్నిక్ ఏర్పాటు చేయాలనుకున్న కోరికను సంఘ సభ్యులు, పెద్దలు దానికి సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ వన సమారాధన కార్యక్రమం సందర్భంగా కాలనీ ప్రజలు మరోసారి ఐక్యతను చాటుకునేందుకు సిద్ధమయ్యారు. కాలనీ ఏర్పాటు అయిన దగ్గర మంచి నారాయణరావు కాలనీగా పిలవబడగా అక్కడ ఉండే ప్రజలు ప్రత్యేకంగా సంఘం ఏర్పాటు చేసి మోదమాంబ కాలనీగా ప్రకటించి 1119/2006లో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో భాగంగా చిన్నారుల ప్రతిభను వెలికి తీసే విధంగా పలు సంస్కృతి కార్యక్రమాలను పిల్లలతో చేయించే విధంగా తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## గోడగలకి శ్రీనాథ్ చేయూత

**మాడుగుల నవంబర్ 15 ప్రభాతవార్త**



ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ స్పందించే ఉప సర్పంచ్ శ్రీనివాస్ రావు గోడగల వారి విషయంలో కూడా స్పందించి వారికి చేయూతగా నిలిచారు. మాడుగుల జగ్గన్నచావడి ప్రాంతంలో గల గోడగల వారి నివాసాలు శిధిల అవస్థలో ఉన్నాయి. అయితే ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాడుగులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ దశలో గోడ గల వీధిలో పర్యటించినప్పుడు వారంతా తమను ఆదుకోవాలని తమ ఇల్లు శిధిల అవస్థకు చేరుకున్నాయని మంత్రికి విన్నవించుకున్నారు. అందుకు స్పందించిన మంత్రి శిధిల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి ఉప సర్పంచ్ శ్రీనివాస్ స్పందించి సుమారు రూ.25 వేలతో శిథిలావస్థలో ఉన్న గోడ గల వారి ఇళ్లను తొలగించి స్థలంలాగా చదును చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ స్థలంలో గోడ గల వారికి గృహ నిర్మాణం చేపట్టనున్నారు. అయితే కోరిన వెంటనే స్పందించి పనులు చేపట్టిన ఉపసర్పంచ్ శ్రీనివాసరావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు పి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో వైద్య సేవలను సద్వినియోగ పరచుకోవాలి

**ఆనందపురం, నవంబర్15 ప్రభాతవార్త**

గ్రామంలో అందించే వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగ పరచుకోవాలని సర్పంచ్ భవిశెట్టి భారతమ్మ పేర్కొన్నారు. మంగళవారం పెద్దిపాలెం గ్రామంలో కుటుంబ డాక్టర్ విధాన కార్యక్రమం ద్వారా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఇంటింటికి వైద్యం అందించే కార్యక్రమం గొప్పది అన్నారు. ఈ వైద్య శిబిరాలను సద్వినియోగపరుచుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ షేక్ మూనాజ్ సాధ్య సుమారు 83 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలింతలు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి పరీక్షలు జరిపారు. గర్భిణులకు ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి ఇంటింటికి వెళ్లి యోగక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ స్కూల్ తనిఖీలు చేసి పిల్లల ఆరోగ్య క్షేమం అడిగి తెలుసుకున్నారు. 104 వైద్యాధికారి డాక్టర్ ఆర్.మన్మోహన్, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబ మూర్తి, పంచాయితీ కార్యదర్శి శివప్రసాద్, డిపిఎం ప్రసాద్రావు, ఆరోగ్య పర్యవేక్షకులు సన్యాసి రావు, సిహెచ్ఓ మీనాల దివ్య, భార్గవి, ఆరోగ్య కార్యకర్తలు సరలక్ష్మి, సూర్య నరసయమ్మ, జ్యోతీశ్వర్ రావ్, ఆశా కార్యకర్తలు సోమలక్ష్మ, షేక్ కాసిం, కుసుమ, జ్యోతి, షైలెట్ షేక్ కాసిం, ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల కోసం అనేక కార్యక్రమాలు



**చింతపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త**

వైఎస్సార్ ప్రభుత్వంలో రైతుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలోని గొంది పాకలు గ్రామంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ భూములు సాగు చేస్తున్న గిరిజన రైతులకు అటవీ భూములపై హక్కు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఒకపక్క అభివృద్ధి కార్యక్రమం జరుగుతుంటే తెలుగు దేశం నాయకులు అభివృద్ధి జరగలేదు అనడం విడ్డూరంగా ఉందన్నారు. చిట్రాల గొప్పు గ్రామం నుండి గొండిపాకలు మీదుగా చినబరద గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించబడిందన్నారు. పంచాయితీలో నాడు నేడు పథకం కింద కోటి నలభై లక్షల రూపాయలతో పాఠశాలల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతివారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని బాలయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ అనూషదేవి సర్పంచ్ సాగిన పరలక్ష్మి ఎంపీటీసీలు తాబేలు మోహన్, జయలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు నాజర్ వల్లి, వైస్ సర్పంచ్ జనకాని రామారావు, వైసిపి నాయకులు పెద్ద స్వామి, లోవ, అశోక్, పంచాయితీ కార్యదర్శి పూర్ణ చంద్రరావు, వీ ఆర్వో కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో తనిఖీలు : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

**గూడెంకొత్తవీధి నవంబర్ 15 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలలో నిత్యావసర సరుకులను గూడెంకొత్తవీధి ఎండీవో ఉమా మహేశ్వరరావు వారి బృందంతో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ మేరకు ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్నటువంటి నిత్యావసర సరుకులను పూర్తిస్థాయిలో తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థులకు అందించాల్సినటువంటి మెనూలో ఏటువంటి లోటుపాట్లు ఉన్న యాజమాన్యంపై చర్యలు చేపడతామని, మెనూ సక్రమంగా అమలయ్యే లాగా వార్డెన్లు అందుబాటులో ఉంటూ విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని అన్నారు. మండలంలో ఉన్నటువంటి సంబంధిత శాఖలకు సమాచారం అందించి తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. పిఇఓఆర్డీ పాపారావు, మహిళా పోలీస్ శాంతి, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కలి గణేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్, ఏఎన్ఎం పాల్గొన్నారు.

## జిఎస్‌యు ఆధ్వర్యంలో ఘనంగా బిర్సా ముండ జయంతి

**పాడేరు, నవంబర్15, ప్రభాతవార్త**

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరులో మంగళవారం గిరిజన విద్యార్థి సంఘం లైబ్రరీ భవనం వద్ద జిఎస్‌యు గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బూడిదే సుమన్, సెక్రెటరీ మాధవరావు ఆధ్వర్యంలో గిరిజన హక్కుల కోసం బ్రిటిష్ ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు గిరిజనులలో విప్లవస్ఫూర్తిని రగిలించిన నిప్పుకణిక ఆదివాసుల వీరుడు ధీరుడు, ఆరాధ్యదైవం, స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిర్సాముండా చిత్రపటానికి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోప్రిన్సిపల్ సిహెచ్ రమాదేవి ఆధ్వర్యంలో అలాగే జిఎస్‌యు, జేఏసీ కన్వీనర్ (రామారావు దొర) నాయకులు పాల్గొని భగవాన్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేస్తూ ఆయన యొక్క గొప్పతనాన్ని కీర్తి ప్రతిష్టలను విద్యార్థులతో పంచుకున్నారు. గిరిజన విద్యార్థి సంఘం బృందంచే ప్రిన్సిపల్‌కు మెమొంటో అందజేశారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వనము చిట్టిబ్బాయి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగవాన్ బిర్సా ముండ జయంతి వేడుకల్లో జేఏసీ జిల్లా కన్వీనర్ రమారావు దొర, జిఎస్‌యు జిల్లా అధ్యక్షులు,బి సుమన్ వాళ్ళ బృందం డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొని జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. జిఎస్‌యు బృందం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్‌కి మెమొంటో అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విద్యార్థినిలు ఉద్యోగులు, జిఎస్‌యు నాయకులు పాల్గొన్నారు.

## భగవాన్ బిర్సా ముండాకు ఘన నివాళులు

**పాడేరు, నవంబర్ 15, ప్రభాతవార్త**

భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఐటిడిఎ సమావేశ మందిరంలో ఆయన చిత్ర పటానికి ఐటిడిఎ సహాయ ప్రాజెక్ట్ అధికారులు వి.ఎస్.ప్రభాకరరావు, ఎం.వెంకటేశ్వరరావు మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పరిపాలన అధికారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి

**పాడేరు, నవంబర్ 15 ప్రభాతవార్త**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంగళవారం కళాశాలలో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడమైనది. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డా.వనుము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ తొలి ఆదివాసి యోధుడు బిర్సా ముండా అని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందరో యోధులు పోరాటం చేశారు. దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం తన ప్రాయంగా వదిలేశారు. అలాంటి వారిలో ఒకరు బిర్సా ముండ దేశ ఆదివాసి ప్రజల నుంచి వచ్చిన ధీరుడని రాజనీతి శాస్త్ర విభాగ్యపతి డా.వి.రమేష్‌బాబు మాట్లాడుతూ ఆదివాసీలలో పోరాట భావాలను రగిలించిన తొలి వీరుడు బిర్సా ముండ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఒక నినా దాన్ని పైకి తీసుకువచ్చారు. పరాయి పాలన అంతము కావాలని మా పాలన రావాలి అని తెలి యజేశారు. జేఏసీ కన్వీనర్ రామారావు దొర మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా జీవిత విశే షాలను పోరాట పటిమను అందరూ ఆదివాసి యువత అందిపుచ్చుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా జయంతి

**పాడేరు, నవంబర్15, ప్రభాతవార్త**



ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ఆధ్వర్యంలో మంగళవారం మఠం పంచాయితీలోని డూరువీధి ఏం.పి. యూ.పి పాఠశాల వద్ద గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో పోరాడిన మొట్ట మొదటి గిరిజన యోధుడు బిర్సాముండా అని, జల్, జమిన్, జంగల్ ప్రధాన నినాదాలుగా గిరిజన ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపారని, దేశం కోసం, హిందూ ధర్మం కోసం కేవలం 25 సంవత్సరాల వయసులోనే ప్రాణత్యాగం చేశారని అయన జీవిత విశేషాలు విద్యార్థులకు తెలిపారు, నవంబర్ 15న బీజేపీ కేంద్ర ప్రభుత్వం జనజాతి (గిరిజన) దివాస్ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ్ ఆశ్రమ మహిళా ప్రతినిధులు ప్రతినిధులు సుబద్ర, జ్యోతి, సంధ్య, కాసులమ్మ, పుష్ప, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మఠం కేశరావు నాయుడు, ఉపాధ్యాయులు సత్యారావు, గుండు దొర, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో ఘనంగా బిర్సా ముండా జయంతి



**పాడేరు, నవంబర్15, ప్రభాతవార్త**

మంగళవారం అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ ఆధ్వర్యంలో విజేత మొదమాంబ డిగ్రీ కళాశాలలో ఘనంగా బిర్సముండా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. సోషల్ మీడియా ఇన్‌చార్జి అల్లంగి మహేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలు ఏబీవీపీ పూర్వ నాయకులు లకే భాస్కర్, మినుముల గోపాల్ పాత్రుడు మాట్లాడుతూ ఆదివాసీలలో పోరాట భావాలను రగిలించిన తొలి వీరుడు బిర్స ముండా అని అనేక రాష్ట్రాలలో ఆదివాసీల రాజ్యం తేవటానికి సమర శంఖ పూరించరని బ్రిటిషర్స్‌ను తరిమేయడమే జీవిత లక్ష్యంగా పోరాటం చేశారని చెప్పారు. అలాగే కేవలం 25 ఏళ్లకే ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. బిర్సాముండా స్వంతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారితో గిరిజనుల సమస్యలపై పోరాడిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గేమెల్లి కళ్యాణ్ హుకుంపేట మండల కన్వీనర్ సీసా సత్తిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు బొండ దివన్ కుమార్, బంగారు బాబు, కార్యకర్తలు కృష్ణ మల్లేష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో ఆక్రమణ తొలగింపు

**ఎస్.రాయవరం, నవంబర్15, ప్రభాతవార్త**



మండలంలోని కొరుప్రోలు గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఆక్రమణను రెవెన్యూ సిబ్బంది తొలగించారు. మంగళవారం ఉదయం స్థానిక తహశీల్దారు శ్రీనువాస రావు ఆదేశాల మేరకు సర్వే నెంబరు 252 కల్లు గోతుల వద్ద కొంతమేర ఇనుప స్తంభాలతో కంచెవేసిన ప్రాంతానికి రెవెన్యూ అధికారులు వచ్చారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా దిమ్మ నిర్మించిన కంచెను తలయారీల సహాయంతో తొలగించి పంచాయితీకి అప్పగించారు. గతంలో ఇదే ప్రాంతంలో ఓ మతానికి చెందిన బొమ్మను ఏర్పాటు చేయడం వివాదాస్పదమయ్యింది. స్పందించిన రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో దానిని తొలగించారు. మరల ఆక్రమణదారులు కంచె వేయడంతో తొలగించారు. గతంలో ఈ స్థలాన్ని ఇళ్ళస్థలాలకై పేదలు ఆక్రమించగా, కేసు నమోదు చేశారు. ప్రస్తుతం అది కోర్టు పరిధిలో ఇంకా నడుస్తుంది. తరచూ ఆక్రమణదారుల కన్ను ఈ స్థలంపై పడుతుండడం అధికారులు తొలగించడం పరిపాటిగా మారింది. గ్రామస్తులు ఈ స్థలంలో కళ్యాణ మండపం నిర్మించాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు తలయారీలు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ఎస్.రాయవరం, నవంబర్ 15, ప్రభాతవార్త**

మండలంలోని పెట్టుగోళ్ళపల్లి నక్కపల్లి రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మంగళవారం ఉదయం పెట్టుగోళ్ళపల్లి గ్రామానికి చెందిన కురందాసు నరసింహమూర్తి నక్కపల్లిలో పని ముగించుకుని వస్తుండగా, నక్కపల్లి వైపు వెళ్తున్న ఆటో బలంగా ఢీ కొట్టింది. దీంతో రోడ్డుకు తల కొట్టుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపమాక దుర్గాభవానీ పీఠాన్ని దర్శించుకున్న ప్రదీప్ శర్మ

**నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**



ఉపమాక దుర్గాభవానీ గురుపీఠాన్ని మంగళవారం రాత్రి తేటగుంట తిమ్మాపురం గ్రామానికి చెందిన ప్రముఖ గురుస్వామి ప్రదీప్ శర్మ దర్శించుకున్నారు. ఆయనకు గురుభవానీ దవరసింగి రాంబాబు, గురుస్వాములు మత్తుర్తి మణికంఠ, పొన్నాడ ప్రసాద్ తదితరులు ఘనస్వాగతం పలికారు. అమ్మవారి పీఠంలో ప్రదీప్ శర్మ పూజలు చేశారు. ఆయన్ని అమ్మవారి శేషవస్త్రం, గురుభవానీ పీఠం చిత్రపటంతో అయ్యప్పస్వామిదీక్షా పరులు సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్వామి ప్రదీప్ శర్మ మాట్లాడుతూ అమ్మవారి నిత్యపీఠం నిర్వహించడం చాలా కష్టతరమని, ఆ జగన్మాత ఆశీస్సులుంటే తప్ప ఇలా చేయడం సాధ్యపడదన్నారు. ఈ పీఠాన్ని దర్శించుకోవడం వల్ల చాలా సంతృప్తిగా వుందన్నారు. అనంతరం ఆయన పలువురు దీక్షా పరులకు ఆశీస్సులు అందజేశారు. ఇందులో కేశనకుర్తి వీరేంద్ర, సునీల్, వీరబాబు, రాజేశ్, దాడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా లెప్రసీ వ్యాధి గుర్తింపు.. ప్రచార కార్యక్రమాలు



**పాడేరు, నవంబర్15, ప్రభాతవార్త**

లెప్రసి(కుస్టు)వ్యాధి గుర్తింపు, ప్రచారం (ఎల్‌సిడిసి) కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామ జిల్లా (ఎఎస్సార్ జిల్లా) కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (లెప్రసీ, ఎయిడ్స్, టి.బి.) ఈనెల 15వ తేదీ నుండి వచ్చే 5వ తేదీ వరకు ఇంటింటా లెప్రోసీ వ్యాధి గుర్తింపు, ప్రచార కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. దీనికోసం జిల్లాలో ఆశ, వాలింటీర్, ఏ.ఎన్.ఏంతో కూడిన 3902 బృందాలు ఏర్పాటు చేయుటం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జమీల్ భాషా, జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (లెప్రసీ, ఎయిడ్స్,టి.బి.) డా.సుబ్రహ్మణ్యం, జిల్లా ఆరోగ్య పర్యవేక్షకులు పి.శాంతారావు, జిల్లా ఉప గణాంక అధికారి కైలాష్‌రావు, అధికారులు, పాల్గొన్నారు.

## జగనన్న ఇల్లు.. జనం కన్నీళ్లు కార్యక్రమం

**చింతపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త**



రాష్ట్రంలో ప్రధానమైనటువంటి సమస్యలు అనేకం ఉన్నప్పటికీ ఈనెల 12,13,14 తేదీల్లో జగనన్న ఇల్లు.. జనం కన్నీళ్లు అనే కార్యక్రమం నిర్వహించామని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి వంపురు గంగులయ్య అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లి పంచాయితీ పరిధి చిన్నగెడ్డ గ్రామంలో జనసైనికుడు ఇంట సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాము నిర్వహించిన జగనన్న ఇల్లు.. జనం కన్నీళ్లు అనే కార్యక్రమంలో భాగంగా గిరిజన ప్రాంతంలో అనేక గ్రామాలను సందర్శించినప్పుడు ఏ ఒక్క పంచాయితీలో కూడా ఒక్క జగనన్న ఇల్లు కనిపించిన దాఖలాలు లేవన్నారు. కొన్ని పంచాయితీలలో 4,5 పునాదులు మాత్రమే కనిపించాయన్నారు. జనసేన పార్టీ ద్వారా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గుర్తించిన వైసీపీ ప్రభుత్వం రూ.5, రూ.10 వేలు ఇచ్చి ఏదో కార్యక్రమం నడిపిస్తున్నట్టు చూపించే ప్రయత్నం చేశారే తప్ప వాస్తవంగా ఇల్లు నిర్మాణాన్ని మేము కళ్ళారా చూశామన్నారు. పాడేరు మండలం లోని మినుములూరు పంచాయతీ, సంగోడి గ్రామంలో వైసిపి ప్రభుత్వం తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసినటువంటి మండవ వెంకన్న అనే వ్యక్తి పునాదులు దశలో ఇల్లు ఆగిపోతే ఆ వ్యక్తికి కూడా ఈ రోజు వరకు ఏ ఒక్క బిల్లు ఇచ్చిన సందర్భాలు లేవన్నారు. బడిమెల గ్రామంలో పునాదుల దశలో 3 పునాదుల దశలో ఆగిపోయి కనిపించాయన్నారు. ఏ ఇంటికి బిల్లులు చెల్లించే చరిత్ర అయితే లేదన్నారు. ఇదేనా జగనన్న ప్రభుత్వం పేద ప్రజలకు గూడు సదుపాయం కల్పిస్తామని గొప్పగా చెప్పిందని ఆయన ఎద్దేవా చేశారు. కొన్ని గ్రామాలలో సొంత భూములు కలిగిన వ్యక్తులకు పట్టాలిచ్చి ప్రభుత్వమే పట్టాలిచ్చినట్టు, ప్రభుత్వమే భూమి సేకరించినట్టు, ప్రభుత్వమే పేద ప్రజలకు పంచినట్టు ఢంకాలు కొట్టుకొని ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామని వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. జనసైనిక జిల్లా నాయకులు నాని, అశోక్, గాజుల శ్రీను, జనసైనికులు పాల్గొన్నారు.

## టి.ఎన్.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా బిర్సా ముండా జయంతి

**జి.మాడుగుల, నవంబర్ 15 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల కేంద్రంలో మంగళవారం మన్యం వీరుడు భగవన్ బిర్సా ముండా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు విద్యార్థులు మన్యం బిర్సా ముండాను స్మరిస్తూ గాంధీ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జి.మాడుగుల గ్రామీణ బ్యాంక్ వరకు ర్యాలీ చేశారు. టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు భగవాన్ బిర్సా ముండా భూమి కోసం భుక్తి కోసం గిరిత్రుల విముక్తి కోసం నాడు గిరిజన ప్రాంతంలో ఒక్క చైతన్యం తెచ్చిన వ్యక్తి బిర్సా ముండా అన్నారు. అటువంటి మహనీయులను ఎప్పుడు స్మరిం చుకొని గిరిజన హక్కులను కాపాడుకోవాలని అన్నారు. నేటి గిరిజన యువత విద్యార్థులు భగ వాన్ బిర్సా ముండా స్ఫూర్తితో గిరిజన జీవోలను చట్టాలను పరిరక్షణ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం తెలుగు యువత అధ్యక్షులు లకే రామకృష్ణ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సోమ్మెలి చిట్టిబాబు సమరసత సేవ పౌండేషన్ మండల యం. మత్స్యరాస మత్స్యరాజు పాలమామిడి ఎంపిటీసీ గెమ్మెలి అప్పారావు మత్స్యరాస మత్స్యరాజు (టీచర్) టీడీపీ గెమ్మెలి పంచాయితీ అధ్యక్షులు మాతే లక్ష్మయ్య, వానవాసి కల్యాణ ఆశ్రమ మండల ప్రముఖ్ అంగనైని రామలింగే శ్వర్ రావు పాలసీ రామన్నదొర టి.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వనుగు త్రినాధ్ పాడేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి నితిన్ కుమార్ అసెంబ్లీ కార్యనిర్వాహక కార్యదర్శి సోమ్మలి రామరాజు పాటి బింబాబు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో వ్యాసరచన పోటీలు

**నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**

జాతీయ పత్రిక దినోత్సవ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నక్కపల్లి కేజీబీవీలో ఉన్న బాలికలకు పాయకరావుపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. సమాజంలో పత్రికలు పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆచంట రామకృష్ణ, బి.శ్రీనివాస్ కుమార్, రానా, సేనాపతి లోవరాజుల ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడచంద్రరావు, నవర రమణాచార్యులు, ప్రిన్సిపల్ త్రివేణిలో ఉన్నారు.

### నేడు గడపగడప కార్యక్రమంలో

## ఎమ్మెల్యే గొల్లబాబూరావు జానకయ్యపేటలో పర్యటన

**నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**

మండలంలోని ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గడప గడప కార్యక్రమంలో భాగంగా జానకయ్యపేట గ్రామంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పర్యటించనున్నారు. ఈ గడప గడపకు కార్యక్రమంలో మండలంలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొవాలని ఎండివో దెందుకూరి సీతారామరాజు కోరారు. ప్రజలు పాల్గొని విజయవంతంగా జరిగేటట్టు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## భగవాన్ బిర్సాముండా జయంతి

**జి.మాడుగుల, నవంబర్ 15 ప్రభాతవార్త**



జి.మాడుగుల మండల కేంద్రంలో ఆదివాసి మహనీయులు భగవాన్ బిర్సా ముండా జయంతి కార్యక్రమం స్థానిక జీటిడబ్ల్యుఏహెచ్ స్కూల్ జి.మాడుగులలో (కొత్తూరు) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ప్రదీప్ చంద్ర అధ్యక్షతన జరిగింది. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ఎఎస్సార్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, స్థానిక స్కూల్ కాంప్లెక్స్ సీఆర్పీ ఎల్.వీరభద్రరావు, పాఠశాల ఉపాధ్యాయులు డిప్యూటీ వార్డెన్ జె.త్రినాథ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిర్సాముండాని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ ఆదివాసి కూడా తమ హక్కులు పరిరక్షించుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది.

## రెడ్ క్రాస్ వైద్య శిబిరానికి విశేష స్పందన



**గూడెంకొత్తవీధి నంబర్ 15 ప్రభాతవార్త**

ధారకొండలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. ధార కొండ బాలుర ఆశ్రమ పాటశాలలో నిర్వహించిన ఈ మెగా నేత్ర వైద్యశిబిరానికి విశాఖకు చెందిన ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు చెందిన వైద్యనిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాన్ని సీలేరు ఎస్ఐ రామకృష్ణ, సర్పంచ్ ఎన్.రాజులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఇటువంటి వైద్యశిబిరాలు నిర్వహించడం గొప్పవిషయమని, దీన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా ఉపాధ్యక్షుడు గంగరాజు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మన్యంలో రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎల్వీ ప్రసాద్ వైద్యశాల సమన్వయకర్త స్వాములు మాట్లాడుతూ మన్యంలో తరుచూ వైద్యశిబిరాలు నిర్వహిస్తూ తెల్లరేషన్ కార్డుదారులకు ఉచిత నేత్రచికిత్సలు చేయిస్తున్నామని, అరకులోయలో కూడా తమ ఆసుపత్రికి చెందిన కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడి రామన్న, గుమ్మిరేవుల సర్పంచి ముర్ల కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్యశిబిరంలో 253 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు.

### ఊరించి... ఉసూరుమనిపించి...

దారకొండలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకి సంబంధించిన వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొంటారని ముందస్తుగా విస్తృతంగా ప్రచారం చేశారు. ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి నుంచి కేవలం కంటి వైద్య నిపుణులు రావడంతో స్థానిక గిరిజనులు అసహనం వ్యక్తం చేశారు. అన్ని రకాల వైద్యనిపుణులు వస్తారనే ఆశతో వచ్చామని తీరా ఇక్కడకు వస్తే పరిస్థితి దారుణంగా ఉందని సీపిఐ జిల్లా కార్యవర్గం సభ్యుడు విష్ణుమూర్తి అన్నారు. ఈ వైద్యశిబిరంలో కంటి వైద్య నిపుణులు వెంకటరమణ, లతా, మానస, శ్రావణి, లోకేష్, టీం కోఆర్డినేటర్ స్వాములు ఫీల్డ్ ఆఫీసర్లు సత్యనారాయణ గాంధీ సంతోషి. తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని ఉద్దండపురంలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించిన భక్తులు (ప్రభాతవార్త, నక్కపల్లి)

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త



విద్యార్థి దశలో ప్రతీ ఒక్కరూ చదవడం అలవాటు చేసుకోవాలని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పిడిపి కమల సూచించారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన గ్రంథాలయాధికారి కె.జనార్థన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిడి కమల మాట్లాడుతూ గ్రంథాలయంలో లభించిన పుస్తకసం పదను వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించు కోవాలని, నేటి సమాజంలో ఎన్నో టెక్నాలజీ, సాంకేతిక కంప్యూటర్లు వచ్చినా పుస్తకానికి ఉన్న విలువ చెరగని ముద్ర అని, పుస్తకాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ పుస్తక ప్రదర్శనలో దేశ నాయకుల జీవిత చరిత్రలు, బాలసాహిత్యం, కాంపిటేటివ్ జనరల్ నాలెడ్జ్, కథలు, ఇంగ్లీషు పుస్తకాలు ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాభి వృద్ధి కమిటీ చైర్మన్ ఎ.అప్పలరాజు, కక్కుపల్లి మండల బీజేపీ ఉపాధ్యక్షులు గట్టెం నానాజీ, సిబ్బంది వి.రమణమ్మ, పలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం దృష్టికి అరకు నియోజకవర్గం సమస్యలు

### -పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, నవంబర్ 15 ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను విజయవాడ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గాల అభివృద్ధిపై నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశంలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి బయలుదేరిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం కోరుతూ విజయవాడ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలపై సీఎం జగన్మోహన్ రెడ్డి చర్చిస్తారని చెప్పారు. ఈ నేపథ్యంలో అరకులోయ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న రోడ్డు కనెక్టివిటీ, పలు గ్రామాలకు రహదారి ఏర్పాటు వంటి వాటిపై పై విన్నవించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రహదారుల సౌకర్యం తప్పనిసరిని చెప్పారు. వైసిపి పాలనలో గిరిజన ప్రాంతాలు శర వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. నవరత్నాలు అమలుతో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారని, సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలియజేశారు.

## ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రతిదిన సేవ భావ అభివృద్ధికి ఆకర్షితులై వైసిపి పార్టీలోకి

అరకులోయ, నవంబర్ 15 ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గం పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తూ గిరిజనుల ప్రియతమ నేతగా పిలవబడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రతి దిన సేవ భావ అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు వైసిపి పార్టీలోకి భారీగా చేరుతున్నారు. దీనిలో భాగంగా అరకులోయ నియోజకవర్గ పరిధిలోని పెదబయలు మండలం లక్ష్మీపేట, గ్రామ పంచాయితీ కొరుపలు, గ్రామానికి చెందినటువంటి తెలుగుదేశం పార్టీ, ఇతర పార్టీలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు మంగళవారం అరకు శాసనసభ్యుల నివాస కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీలో చేరిన వారికి ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ పార్టీలోకి చేరిన వారిలో కిల్లో తిరుపతి, కిల్లో రాంబాబు, కిల్లో వంశీ, కిల్లో ప్రేమ్, కిల్లో బంగ్నర్, కొర్ర జగన్నాథం, కొర్ర అప్పారావు, కొర్ర బాలకృష్ణ, కొర్ర గోపాల్ రావు, కొర్ర గణేష్, కొర్ర బాబురావులు ఉన్నట్లు ఎమ్మెల్యే విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్, అభివృద్ధి పథంలో ముందడుగులు వేస్తుందని, అరకు నియోజకవర్గ పరిధిలో శాసనసభ్యులు అలోచన పట్టున్నడంలో మునుపెన్నడూ చూడని అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడు చూస్తున్నందుకు సంతోషపడుతూ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో కలిసి పని చేయడానికి వైసిపిలోకి వస్తున్నట్లు తెలియజేశారు. శాసన సభ్యులు చెట్టి పాల్గుణతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్సింగ్ సూర్యనారాయణరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకరి అప్పన్న, కొర్ర రాజారావు, కాకరి నూకరాజు ఉన్నారు.

## సూపర్‌స్టార్ కృష్ణకు ఘన నివాళి

ఆనందపురం, నవంబర్ 16 ప్రభాతవార్త



సినీ నటుడు సూపర్ స్టార్ కృష్ణ మృతి చెందడంతో వేములవలస గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఘట్టమనేని కృష్ణ 1942 మే 31న జన్మించారని తెలుగు సినిమా నటుడుగా, దర్శకుడిగా, నిర్మాతగా, 1970 నుండి, తెలుగు సినిమా హీరోగా నటించి ప్రజాదరణ పొంది సూపర్‌స్టార్‌గా ఎదిగారన్నారు. ఆయన పూర్తిపేరు ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి అని ఆయన మృతి చెందడం సినీ పరిశ్రమకు తీరని లోటు అన్నారు. తండ్రి తల్లి తనయుడిగా గుర్తింపు పొందిన మహేష్‌బాబుకు తండ్రి మరణం బాధాకరమైన విషయం అన్నారు. ఒకే యేడాదిలో తన కుటుంబంలో తన అన్నని, తల్లిని, తండ్రిని కోల్పోవడం జీర్ణించుకోలేని విషయం అన్నారు. ఎన్నో గుండెలను కాపాడిన గుండె మహేష్‌బాబుదేనన్నారు. మహేష్ బాబు ఆత్మస్థైర్యంతో నిలబడి కుటుంబ సభ్యుల నుఅభిమానులను అండగా నిలబడాలని కోరారు.

## యోగ పోటీలో పద్మనాభం మండలం కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

విశాఖపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త



జిల్లా పద్మనాభ మండలం కేజీబీవీ పాఠశాల విద్యార్థిని 9వ తరగతి చదువుతున్న బి.స్వర్ణలత స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన యోగా పోటీల్లో మండల నియోజకవర్గ జిల్లా స్థాయి పోటీల్లో గెలిచి రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక అయినట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలిపారు. ఈ సందర్భంగా పిఈటి దేవి ఇతర ఉపాధ్యాయులు సహచర విద్యార్థినిలు బి.స్వర్ణలతకు అభినందించారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

భీమునిపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త



55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సంద ర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయం మంగళ వారం బుక్స్ పఠనం, వ్యాసరచన పోటీలు పెట్టడం జరిగింది. సెంటెన్స్ స్కూల్, జీవీఎంసీ హైస్కూల్‌లో బ్రాంచ్ లైబ్రరీ భీమునిపట్నంవారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## సూపర్ స్టార్ కృష్ణ అకాల మరణంపై తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి సంతాపం

విశాఖపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త

తెలుగు జాతి గర్వించదగ్గ నటుడు సూపర్ స్టార్ కృష్ణ అకాలమరణం తెలుగు చిత్ర పరి శ్రమకు తీరని లోటని తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి అన్నారు. లెజెండరీ నటుడు కృష్ణ మృతికి సంతాపం తెలియ చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తానా తరు పున ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెండి తెర వేల్పులుగా వెలుగొందిన ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్‌బాబు, కృష్ణంరాజు, కృష్ణల మృతితో ఆనాటి శకం ముగిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి నూతన ఒరవడి సృష్టించిన వ్యక్తి సూపర్ స్టార్ కృష్ణ అని కొనియాడారు. వినూత్న సాంకేతికతను తెలుగు వారికి పరిచయం చేసి ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్రను వేసిన కృష్ణ మరణం ఆయన అభిమానులకే కాకుండా, తెలుగు సినీ పరిశ్రమకు తీరనిలోటని పేర్కొన్నారు. తెలుగు వారికి జేమ్స్ బాండ్, కౌబాయ్ అంటే కృష్ణ మాత్రమేనని అన్నారు. నిజజీవితంలో అల్లూరి సీతారామరాజు రూపం ఎలా వుంటుందో స్పష్టంగా తెలియనప్పటికీ తెలుగు వారికి మాత్రం అల్లూరి అంటే మదిలో మెదిలే రూపం సూపర్ స్టార్ కృష్ణ అని అన్నారు. కథానాయకుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన కీర్తి అజరామరం అని కొనియాడారు. మంచి మనసున్న వ్యక్తిగా, మానవతావాదిగా, వివాదాలకు దూరంగా, అందరి మంచి కోరుకొనే అరుదైన వ్యక్తిత్వం కృష్ణ సొంతమని పేర్కొన్నారు. తెలుగు సినిమా ఉన్నంత కాలం ఆయన కీర్తి నిలిచి వుంటుందని అన్నారు. కృష్ణ కుటుంబ సభ్యులకు, అభిమానులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) తరపున అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి ప్రగాఢ సంతాపం తెలియ చేశారు.

## విద్యుత్ ఘాతుకానికి గురై వ్యక్తి మృతి

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)



విశాఖ నగరంలో పెదగంట్యాడ, భానోజీతోటలో విద్యుత్ ఘాతుకానికి గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. పెదగంట్యాడ వికాసనగర్‌కు చెందిన సిరపురపు గోవింద(30) బుల్ నెట్‌వర్క్ వర్క్‌ను లీజుకు తీసుకుని స్వంతంగా నడుపుతున్నాడు. ఈ మేరకు ఈ నెల 14వ తేదీ ఉదయం 9:30 గంటలకు గోవింద ఇంటి నుండి బయలుదేరి రోడ్డు నెం.2, భానోజీతోట వద్ద యాంప్లిఫైయర్ చెక్ చేయడానికి వెళ్ళాడు. విద్యుత్ స్తంభానికి నిచ్చెన వేసి, స్తంభానికి ట్యాగ్ చేసిన యాంప్లి ఫైయర్‌ను తనిఖీ చేస్తున్నా సమయంలో అకస్మాత్తుగా కేబుల్ పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మ ర్‌కు వైరు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై య్యాడు. దీంతో గోవింద నిచ్చెనపై నుంచి కింద పడిపోయాడు. స్థానికులు గమనించి వెంటనే అతనిని ఆర్కే ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కేజీహెచ్‌కు తరలించగా గోవింద మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతిని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జార్ఖండ్ దొంగల ముఠా అరెస్ట్

### పెందుర్తి పీఎస్ పరిధిలో దొంగతనం ఆపై మహిళపై దాడి -ఇద్దరు అరెస్ట్.. జువైనల్ హోమ్‌కు మరో ఇద్దరు

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో చోరీ ఆపై దాడికి పాల్పడిన జార్ఖండ్ దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్స్ డిసిపి నాగన్న వివరాలను వెల్లడించారు. పెందుర్తి మండలం, రామాలయం వీధి, చీమలాపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల అప్పారావు(60) కుటుంబం గత నెల 25వ తేదీ రాత్రి ఇంట్లో నిద్రిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు కిటికీ గ్రిల్ వంచి ఇంట్లోకి చొరబడి ఓ బెడ్ రూమ్ లోకి ప్రవేశించారు. బంగారు వస్తువులు దొంగతనం చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఆ అలికిడికి కోడలు లావణ్యకు మెలకువ వచ్చి దొంగతనానికి వచ్చిన వ్యక్తులను అడ్డుకోనుటకు ప్రయత్నించింది. దీంతో దొంగలు ఆమెపై కత్తులతో విచక్షణా రహితంగా దాడి చేసి రూ.5వేల నగదు, రెండు చేతి గడియారాలు దొంగిలించుకు పోయారు. దీంతో తగు చర్యల నిమిత్తం ఆళ్ల అప్పారావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పెందుర్తి క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీపీ శ్రీకాంత్ ఆదేశాల మేరకు, దర్యాప్తులో భాగంగా ఉన్నతాధికారులైన క్రైమ్స్ డిసిపి జి.నాగన్న, క్రైమ్ ఎడిసిపి డి.గంగాధరం, ఎ.సి.పి క్రైమ్స్ సి.హెచ్. పెంటరావు, ఆధ్వర్యంలో సి.ఐ, వెస్ట్ క్రైమ్స్ కే.దుర్గా ప్రసాదరావు, అతని సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా ప్రత్యేక బృందం ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలలో పర్యటించి, సమగ్ర విచారణ జరిపారు. ఈ మేరకు ఈ నెల 11వ తేదీ నేరస్తులు జార్ఖండ్‌కు చెందిన శుక్రుసింగ్ (22), లక్ష్మణ్ కిచ్వా(30)లతో పాటుగా చట్టంతో ఘర్షణ పడిన ఇద్దరు బాలురను అదుపులోనికి తీసుకొని వారివద్ద నుండి చోరీసొత్తుతో పాటుగా నేరానికి ఉపయోగించిన ఒక ఇనుప రాడ్, రెండు చాకులను స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి చర్య నిమిత్తం వారిలో ఇద్దరిని జుడిషియల్ కస్టడీకి తరలించగా బాలురను జువైనల్ హోమ్‌కు తరలించారు. ఎంతో చాకచాక్యంగా నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనపర్చిన వెస్ట్ క్రైమ్స్ సిఐ దుర్గా ప్రసాద్ బృందానికి డిసిపి నాగన్న అభినందించారు.

## 18న మల్కనగిరి, కోరాపుట్ జిల్లాల బంద్

పాడేరు, నవంబర్ 15 ప్రభాతవార్త

ఈ నెల 10న బైపర్‌గూడ బ్లాక్‌లో అటల్‌గూడ, మాలిపొదర్, బదిలిపార గ్రామల మధ్య అటవీ ప్రాంతానికి కూంబింగ్‌కు వెళ్లిన ఎస్ఓజీ పోలీసులపై అర్ధరాత్రికి ముందుగా మావోయిస్టుల కాల్పులు జరిపారని, ఈ తర్వాత పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారని ఘటనాస్థలంలో మూడు కేఫ్ తుపాకులు, తూటాలు మావోయిస్టుల దుస్తులు, సాహిత్యం, మ్యాన్‌పాక్, వంటపాత్రలు, గంజాయి మూటలు దొరికాయని ఫొటోలు, వీడియోలతో పోలీసు అధికారులు అబద్ధపు ప్రకటనలు చేశారని మల్కన్ గిరి కోరాపుట్టు బోర్డర్ డివిజన్ కమిటీ కార్యదర్శి రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవన్నీ పోలీసులు సృష్టించినవే నని నకిలీ డంపులను సృష్టించడం, బూటకపు లొంగుబాట్లు చేయించడంతోపాటు, సాధారణ ప్రజలను చంపి మావోయిస్టులను చంపామని ప్రచారం చేయడం జరుగుతుందని సాధారణ ప్రజలను అమానుషంగా కాల్చి చంపుతున్న పోలీసుల చర్యలకు అధికార బీజేడీ పార్టీ బాధ్యత వహించాలని 10న జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌పై తక్షణమే న్యాయ విచారణ చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని బాధితకుటుంబాలకు న్యాయం చేయాలని బదిలిపార ఘటన కు నిరసనగా నవంబర్ 18న మల్కన్‌గిరి, కొరాపుట్టు జిల్లాల బంద్‌ను నిర్వహించనున్నామని తెలిపారు.

## సూపర్‌స్టార్ కృష్ణకు ఘననివాళులు

గాజువాక, నవంబర్15, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాంలో సినీనటుడు సూపర్‌స్టార్ కృష్ణ మరణం పట్ల తుంగ్లాం టైగర్ కింగ్ ఫ్యాన్సు సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వర్గీయ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కొల్లి శ్రీనివాస్‌రెడ్డి, కాకి ముత్యాలురెడ్డి, నీలాపు శ్రీనివాస్‌రెడ్డి, గిడుతూరి అప్పారావు, కొల్లి సత్యం, గురునాథ్‌రావు, ఎస్.అప్పారావు, ఎం.గోవింద్‌రెడ్డి, దొడ్డి శ్రీను, సంతోష్, సన్నిబాబు, నీలి శ్రీను తదితరులు పాల్గొన్నారు. 87వ వార్డులో సూపర్ స్టార్ కృష్ణ మృతికి వార్డు వైసీపీ సీనియర్ నాయకులు, కృష్ణ అభిమానులు సంతాపం తెలియజేశారు. ఆయన నిలువెత్తు కటౌట్‌కు పూలమాల వేసినివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.



## 'ఆదివాసీ' పోరాటాలకు అండదండ.. బిర్సాముండా

### జయంతోత్సవాల్లో ఎంపిపి బడుగు రమేష్, అధికారులు

కొయ్యూరు, నవంబర్15, ప్రభాతవార్త




ఆదివాసీ పోరాటాలకు ఆద్యంపోసి, నిత్యం గిరిజనుల అభ్యున్నతికై పోరుసాగించి, బడుగు బలహీన వర్గాలకు అండదండగా నిలిచిన స్వాతంత్ర్యసమరయోధుడు, గిరిజనుల ముద్దుబిడ్డ బిర్సాముండా జీవితం ప్రతీఒక్కరికీ ఆదర్శమని ఎంపిపి బడుగు రమేష్, తహశీల్దార్ తిరుమలరావు, ఎంఇఓ బోడంనాయుడు తదితరవక్తలు అభిప్రాయపడ్డారు. బిర్సాముండా జయంతోత్సవాల సంధర్భంగా మంగళవారం మండలకేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజేంద్రపాలెం అల్లూరిసీతారామరాజు స్మారకమందిరంవద్ద గిరిజన స్వాతంత్ర్య సమరయోధులైన అల్లూరి, గాంగంటందొర, గాంమల్లుదొర, బోనంగిపడాల్ విగ్రహాలవద్ద బిర్సాముండాకు నివాళిఅర్పించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతీయ అటవీజాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపదనాయకుడు బిర్సాముండా అని కొనియాడారు. ముండా జాతికిచెందిన బిర్సా 19శతాబ్దపు చివరిరోజుల్లో బీహార్, జార్ఖండ్ అటవీప్రాంతాల్లో బ్రిటీష్‌కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారధ్యంవహించారని వారు కొనియాడారు. తరువాత భారతస్వాతంత్రోద్యమ చరిత్రలో ఒకప్రముఖవ్యక్తిగా నిలిచిపోయాడన్నారు. పార్లమెంటుసెంట్రల్‌హాల్‌లో చిత్రపటం పెట్టిన ఏకైన ఆటవికజాతుల నాయకుడు బిర్సాముండా అన్నారు. ఇతని చరిత్రను కొంతవరకు వివరించిన వక్తలు, నేటియువత అతని చరిత్రను పూర్తిగా తెలుసుకుని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అటుపై స్మారకమందిర ఆవరణలో విద్యార్థులంతా ఎక్కుపెట్టిన విల్లుబాణం ఆకృతిలో కూర్చుని అలరించారు. కార్యక్రమంలో సర్పంచులు పీటా సింహాచలం, మాకాడబాలరాజు, హెచ్ఎం గోపాల్, వీఆర్వో సత్యనారాయణ, వెల్ఫేర్‌అసిస్టెంటు రాజుబాబు, సిపిఎంనేత సరుమూర్తిసూరిబాబు, బల్లాప్రసాద్, గాడిఅచ్చిరాజు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బంగారంపేటపంచాయితీ పరిధిలో బిజెపినేతలు కూడాకృష్ణారావు, మురుకుర్తిఅప్పలరాజు, రేమెలచంద్రరావు, అరిమెలరాజు ఆధ్వర్యంలో బిర్సాముండా జయంతోత్సవాలను నిర్వహించారు.

## పర్యవేక్షణాలోపంతోనే కుంటుపడుతున్న మారుమూల'విద్య'

### బూదరాళ్లసర్పంచ్ ముత్యాలమ్మ

కొయ్యూరు, నవంబర్ 15, ప్రభాతవార్త



మారుమూలబూదరాళ్ల పంచాయితీలో అధికారుల పర్యవేక్షణాలోపంతోనే ప్రాథమికవిద్యాభ్యాసం కుంటుపడుతుందని, దీనివలన గిరిజన విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుందని బూదరాళ్లసర్పంచ్ సాగినముత్యాలమ్మ, వార్డుమెంబర్ సాగినసంజీవ్ ఒకప్రకటనలో ఆవేదన వ్యక్తంచేసారు. మంగళవారం స్థానిక విలేకరులకు పంపిన ఒకప్రకటనలో ఇలా పేర్కొన్నారు. బూదరాళ్ల పంచాయితీలోని కొన్నిప్రాథమికపాఠశాలలు క్రమంతప్పకుండా తెరుచుకుంటున్నప్పటికీ మరికొన్ని పాఠశాలల పరిస్తితి బాధాకరంగా ఉందన్నారు. ఆ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విధులకు వస్తున్నారో?రాలేదో? కూడా తెలియని పరిస్తితి ఏర్పడిందన్నారు. కొన్ని పాఠశాలలు క్రమంతప్పకుండా తెరుచుకోకపోవడంతో ఆ పాఠశాలలకు చెందిన విద్యార్థులు విద్యాభ్యాసానికి దూరమవుతున్నారన్నారు. ఇటువంటి పాఠశాలలకుచెందిన ఉపాధ్యాయులకు ఎన్నిమార్లు చెప్పినా తీరుమారలేదన్నారు. విద్యాశాఖాధికారులు క్రమంతప్పకుండా పర్యవేక్షణచేస్తే ఈ పరిస్థితి ఉండేదికాదని ఆవేదన వ్యక్తంచేసారు. కాగా మారుమూల పాఠశాలలు సక్రమంగా పనిచేసేలా తగుచర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు సర్పంచ్,వార్డుమెంబరు వివరించారు.

## ఘనంగా పిట్టారెడ్డి జన్మదిన వేడుకలు

గాజువాక, నవంబర్15, ప్రభాతవార్త.



గాజువాక టీఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ టీయూసీ కాంట్రాక్టు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పిట్టారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి హాజరయి కేక్ కటింగ్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగిరెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన నాటి నుండి ఆయన వెంటే ఉండి ఆయన గెలుపుకు, పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన పిట్టారెడ్డి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, ఈశ్వరరావు, అప్పారావు, వెంకటేశ్, పెంటారావు, పల్లా పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వర్లుకు కలశాలతో అభిషేకం

గాజువాక, నవంబర్15, ప్రభాతవార్త.



పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు ఇందిరాకాలనీలో కార్తీకమాసంలో శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో, ఆలయ 28వ వార్షికోత్సవ సందర్భంగా ప్రతీ రోజు గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం సాయింత్రం 108మంది మహిళలతో కలశాలను ఏర్పాటు చేసి అమ్మవార్లకు పసుపు కుంకుమలు సమర్పించి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌరీ పరమేశ్వర్లుకు పంచామృతాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు, నగర వైకాపా ప్రధాన కార్యదర్శి శరగడం పత్నీరావు, సహాయ అధ్యక్షులు రాము, దాడి వెంకటసూరి అప్పారావు, పోలమరశెట్టి రమణబాబు, బారునాయుడు, కోయిలాడ అచ్యుతరావు, కాళ్ల గణేష్, దాడి త్రినాధ్‌రావు, ఆడారి రామకోటి, పెద్ద ఎత్తున మహిళ భక్తులు పాల్గొన్నారు.

నాసేన కోసం నావంతు కార్యక్రమంలో భాగంగా 85వ వార్డు జనసేన సీనియర్ నాయకులు దుల్ల రామునాయుడు తన వంతుగా 1లక్ష రుపాయలు చెక్కును పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్‌కళ్యాణ్‌కు అందజేశారు.
(లంకెలపాలెం, ప్రభాతవార్త)



## బీటీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ లావణ్య

గాజువాక, నవంబర్15, ప్రభాతవార్త



ములగాడ నుండి గొందేశివానిపాలెం బీటీ రోడ్డు నిర్మాణం పనులను 58వ వార్డు కార్పొరేటర్ గులివిందల లావణ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 23.45లక్షలతో నిర్మాణం పనులు జరుగుతున్నాయని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గులివిందల కృష్ణ, డీఈ ఏడుకొండలు, ఏఈ సత్యనారాయణ, వేణుగోపాలరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## పరిశ్రమల ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్

### ఎంపీ విజయసాయి రెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే టాప్‌లో నిలిచి పరిశ్రమలకు అత్యంత ఆకర్షణగల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా మంగళవారం ఈ విషయమై స్పందించారు. వచ్చే ఏడాది మార్చిలో విశాఖ వేదికగా నిర్వహించనున్న అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సుకు రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన దిగ్గజ సంస్థలే ప్రధాన కార్యకర్తలుగా నిలవనున్నాయని అన్నారు. పారిశ్రామికవేత్తలకు పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ సహకారం ఉన్నప్పుడు కృత్రిమ ప్రచారంతో పనిలేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన దిగ్గజ పారిశ్రామిక వేత్తలు తమ సంతృప్తిని బాహాటంగానే వ్యక్తం చేశారని అన్నారు. ప్రపంచ నేతలతో భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ 20 సమావేశం మంచి ఫలితాలనిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో 20 దేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని అన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ఒక ముగింపు వస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.

## మంప'ఆశ్రమ'లో ఘనంగా జాతీయ గౌరవదివాస్

కొయ్యూరు, నవంబర్15, ప్రభాతవార్త



మండలంలోని మంప జిటిడబ్ల్యు బాలుర ఆశ్రమపాఠశాలలో జాతీయ గౌరవదివాస్ సంధర్భంగా ఆదివాసీఉద్యమనేత బిర్సాముండా జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మంప గ్రామంనుండి అల్లూరిస్మారకమందిరం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మన్యంవీరులు అల్లూరిసీతారామరాజు, గాంగంటందొర, మల్లుదొర విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రసమర చరిత్రలో బిర్సాముండా పోషించిన పాత్రను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ త్రినాధ్‌మూర్తిపడాల్, పాఠశాలహెచ్ఎం జర్తాసత్తిబాబు, డిప్యూటివార్డెన్ తూబెశ్రీనివాసరావు, వీఆర్వో పండయ్య, ఉపాధ్యాయులు జలుమూరిగణబాబు, నర్సిపాపారావు, రమణ, సూరిబాబు, పంచాయితీకార్యదర్శి పవన్, సిబ్బంది, వాలంటీర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు

కశింకోట, నవంబరు 15,ప్రభాతవార్త

తాళ్ళపాలెం శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సా వల సందర్భంగా మంగళవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడమైనది. తాళ్ళపాలెం ఎంపీటీసీ ఇందల ముసలి నాయుడు పుస్తక ప్రదర్శన ప్రార ంభించారు. జీవిత చరిత్రలు,పిల్లలు కథలు,పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకములు ఈ ప్రదర్శనలో ఏర్పాలు చేయడమైనది. అనంతరం పాఠశాల విద్యార్థులకు సీనియర్స్ జూనియర్స్ విభాగాల్లో క్విజ్ పోటీలను నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు 112 మ ంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి గ్రందజపాలకులు జి.మురళీ కృష్ణ,చిన్ని భాస ్కర్ మరియు ఉపాధ్యాయులు ప్రశాంతి,లోవలక్ష్మి, ఝాన్సీ, నాయుడు పాల్గొన్నారు.సభ్యుత్వం సేకరణ కార్యక్రమంలో 10 మంది సభ్యులుగా చేరి ఉన్నారు.ఈ కార్యక్రమం అంతయూ గ్రందజాలయ అధికారి రె.జగన్ ఆద్వర్యంలో జరిగినది.

## స్వచ్ఛ సంకల్పంలో..ట్రై సైకిళ్ళు పంపిణీ


గొలుగొండ నవంబర్ 15, ప్రభాతవార్త

గ్రామాలను మరింత స్వచ్ఛంగా ఉంచే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నేడు చెత్తసేకరణ సైకిళ్ళును(ట్రై సైకిళ్ళు)గ్రామ పంచాయితీలకు అందిస్తుదని మండల ప్రజా ప్రతినిదులు అన్నారు. నూతనంగా గ్రామ పంచాయితీలకు మంజూరైన ట్రై సైకిళ్ళు పంపినీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు,ఎంపిపి గజ్జలపు మణికుమారి,జెడ్పిటీసి సుర్ల వెంకట గిరబాబు,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాణ చేతులు మీదిగా అందజేసారు. స్వచ్ఛ సంకల్పం మరింత సమర్ధవతంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందిచాలని అన్నారు. సందకేంద్రాలను వృద్ధిలోకి తీసుకోచ్చేందకు ఇదో మంచి అవకాశమని ఇందకు ప్రతీ గ్రామ పంచాయితీ ప్రణాలికా రూపోందించి ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. ప్రజల వద్ద నుండి లభ్యమయ్యే తడి పోడి చెత్తలను వేరు వేరుగా విడదీసి తగిన అదాయంగా మార్చుకోవాలని అన్నారు. పంచాయితీలకు స్థానికంగా అదాయం అందించే సంపద కేంద్రాలు నిర్వహనకు తీసుకురావాలన్నారు. మండలానికి మెత్తం 35 ట్రై సైకిళ్ళు రావల్సి ఉండగా మెదటి విడతలో 10 సైకిళ్ల అందాయని ఇఓపిఅర్‌డి రఘరాం తెలిపారు. ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు,సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు నల్లబెల్లి శ్రీనివాసరావు,ఎంపిటీసి లెక్కల అప్పలనాయడు,సర్పంచ్‌లు పత్తి రమణ,కసిపల్లి అప్పారావు,జువ్వల లక్ష్మీ,దేముడు,పెదిరెడ్ల నూకతర్నం,అప్పలనాయుడు,జాగు రామకృష్ణ,మాకిరెడ్డి రామకృష్ణనాయుడు,రాజాన అప్పలనాయుడు, కార్యరర్సులు అప్పారావు,టివి రమణ,కుమార్,కారణ్మయి, శ్రీను,సిబ్బంది పాల్గోన్నారు.

## నాగాపురంలో డ్రోన్ సర్వే

గొలుగొండ నవంబర్ 15, ప్రబాతవార్త

భూముల రీసర్వేలో భాగంగా సర్వే అఫ్ ఇండియా చేపట్టిన డ్రోన్ సర్వే పనులను సిహెచ్ నాగాపురంలో సర్పంచ్ యలమంచిలి రఘరామచంద్రరావు ప్రారంభించారు. ప్రతీ రైతుకి తమ భూముల హక్కు పత్రాలను ప్రక్షాలణ చేసి అందిచే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. అలాగే రైతులు ఈ వకాశాన్ని సద్వినియెగం చేపుకోవాలని కోరారు. పంచాయితీలో ఉన్న కుమారపురం రెవెన్యూలో డ్రోన్ ద్వారా భూములను సర్వే చేస్తున్నట్లు సర్వే సిబ్బంది తెలిపారు. ఈ సర్వే అంతరం సమగ్ర భూ సర్వే భూముల వద్ద నిర్వహిస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గోన్నారు.



# తెలుగు తెరపై ఎప్పటికీ సూపర్‌స్టారే!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సూపర్‌స్టార్ అంటేనే గుర్తుకొచ్చేపేరు కృష్ణ. అంతటి ఖ్యాతిఘడించిన అపూర్వ నటుడు గురించి ఎంత ప్రస్తావించినా తక్కువే అవుతుంది.. సూర్య,చంద్రుల గొప్పతనం, విశిష్టతలను పరిచయం చేయాల్సిన అవసరం లేదు.. అదే మాదిరిగా తెలుగు సినిమా రంగంలో కృష్ణ గురించి పరిచయం కూడ అంతే అవుతుంది. చెప్పేందుకు మాటలు కాదుకదా అక్షరాలు కూడ ఒకింత అందవు. ఆయన నటించిన చిత్రాలు నూతన రికార్డులు సృష్టించాయి. ఆయన సినీ కెరీర్ సంగతి అటుంచితే. సూక్ష్మంగా చెప్పాలంటే సినీరంగంలో కృష్ణ ఎంట్రీ, ఎదిగిన తీరు, సాధించిన విజయాలు, వ్యవహించిన తీరు డేరింగ్‌గా నిలిచాయి. ముక్కుసూటి మనస్తత్వం, ఇండస్ట్రీలో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవటం, అప్పట్లోనే చిత్ర నిర్మాణంలో అధునాతన సాంకేతికతను జోడించటంలో ఆయనే ముందడుగు వేసి ఆద్యునిగా నిలిచారు. తెనాలి సమీపంలోని బుర్రిపాలెంలో రైతు కుటుంబంలో జన్మించి భారత చిత్ర పరిశ్రమలో చరిత్రలో తనకంటూ ఓ సుదీర్ఘ చరిత్ర సృష్టించిన ఆయన జీవితంలో అనక్తికర ఘట్టాలు, అద్భుత మజిలీలు...మీకోసం..

### బాల్యం, విద్యాభ్యాసం..

1942 మే31న గుంటూరుజిల్లా తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామస్థులు ఘట్టమనేని వీరరాఘవయ్య చౌదరి,నాగరత్నమ్మ దంపతులకు పెద్దకొడుకుగా కృష్ణ జన్మించారు. వీరిది రైతు కుటంఉబం.. తల్లిదండ్రులు పెట్టిన పేరు ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి కాగా సినిమాలోకి రాగానే ఆదుర్తి సుబ్బారావు ఈ పేరును కృష్ణగా మార్చారు.. చిన్నతనం నుంచి ఆయన ఎన్టీఆర్‌అభిమాని.. పాతాళభైరవి కృష్ణకు అభిమాన చిత్రమని చెబుతుంటారు. కాగా కృష్ణను ఇంజనీర్‌ను చేయాలని తల్లిదండ్రుల కోరికగా ఉండేది.. అందుకోసం ఇంటర్‌లో ఎంపిసి సీటు కోసం ప్రయత్నించి గుంటూరు కళాశాలలో దొరక్కపోవటంతో పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఎంపిసి గ్రూపుతో ఇంటర్‌లో చేశారు.అక్కడ మూడు నెలలే చదివి ఏలూరులోని సిఆర్‌రెడ్డి కాలేజీకి మారారు.. అక్కడే ఇంటర్ పూర్తిచేసి తర్వాత బిఎస్సీ చదివారు. సిఆర్‌రెడ్డి కళాశాలలోకృష్ణ, తర్వాతి కాలంలో సినిమాల్లో నటుడిగా ఎదిగిన మురళీమోహన్ క్లాస్‌మేట్స్... వీరిద్దరూ మంచి స్నేమితులు.. కృష్ణడిగ్రీ చదువుతుండగా, ఏలూరులో ప్రఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావుకు ఘనంగా పౌరసన్మానం జరిగింది..ఆ కార్యక్రమాన్నిచూశారు. నాగేశ్వరరావు నటుడు కావటం వల్లే ఆస్థాయిలో ప్రజాభిమానం పొందగలుతున్నారని అర్థం చేసుకుని సినీ నటుడు కావాలన్న అభిలాష పెంచుకున్నారు. డిగ్రీ పూర్తిచేశాక ఇంజనీరింగ్ కోసం ప్రయత్నించినా కృష్ణకు సీటురాలేదు..

### సినీ రంగ ప్రవేశం ఎలా జరిగిందంటే..

డిగ్రీపూర్తిచేశాక ఇంజనీరింగ్‌సీటు రాకపోవటంతోఅప్పటికే సినిమాల్లో హీరో కావాలనే ఆశిస్తున్న కృష్ణ తండ్రి అనుమతి తీసుకుని సినీరంగ ప్రవేశ ప్రయత్నాలుచేశారు. కొడుకు ఇష్టాన్ని అనుసరించి తండ్రి తనకు తెలిసిన సినిమా వారికి పరిచయం చేస్తూ ఉత్తరాలు రాసిచ్చి మద్రాసుకు పంపారు. అప్పటి సినీ పరిశ్రమకు కేంద్రంగా ఉన్న మాద్రాసులో తన సొంత ఊరు తెనాలి పట్టణానికి చెందిన సినీ ప్రముఖులు కొంగర జగ్గయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, చక్రపాణి వంటి వారిని కలిసి తన ఉద్దేశ్యాన్ని చెప్పారు. అప్పటికి ఆయన వయస్సు రీత్యాచిన్నవాడు కావటంతో కొంతకాలం ఆగి మద్రాసుకు మళ్లీ తిరిగి రమ్మని వారు సలహా ఇచ్చాచరు. దీంతో కృష్ణ నాటకాల్లో నటించి అనుభవం సంపాదించాలనుకున్నారు.. మద్రాసులోనే 'చేసిన పాపం కాశీకి వెళ్లేనా?' నాటకంలో శోభన్‌బాబుతో కలిసి నటించారు. తర్వాత గరికపాటి రాజారావు దర్శకత్వంలో ప్రజా నాట్య మండలి, విజయవాడ జింఖానా గ్రౌండ్:లో ప్రదర్శించిన చైర్మన్ నాటకంలో చైర్మన్ కుమారుడి పాత్రలో కృష్ణ నటించారు.. మళ్లీ మద్రాసుకు వచ్చి ప్రయత్నాలు ప్రారంభించగా,, ఎల్వీప్రసాద్ తీస్తున్న 'కొడుకు కోడళ్లు' సినిమాలో ఒక పాత్రకు ఎంపికయ్యారు. కానీ ఆ సినిమా మధ్యలోనే ఆగిపోయింది.. మద్రాసులో సినిమా అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గంటల తరబడి అద్దం ముందు నిలబడి నటన ప్రాక్టీసు చేయమని స్నేహితులు సలహా ఇవ్వగా వేషాల కోసం కష్టాలు పడటం ఏంటి..? అదృష్టం ఉంటే వేషాలే వెతుక్కుంటూ వస్తాయని కొట్టి పారేసేవారు కృష్ణ.. సినిమా ప్రయత్నాలు చేస్తున్న దశలోనూ ఇబ్బందులేమీ పడలేదాయన.. ఎపుడు డబ్బు అవ సరమైనా ఇంటికి ఉత్తరం రాస్తే కన్నతల్లి కావాల్సినంత డబ్బు పంపేది.. రోజూ సెకండ్ షో సినిమాలు చూస్తూ, పగలు, సినిమాల్లో వేషాల కోసం తెలిసినవారిని కలుస్తూ ప్రయత్నాలు చేశారు. కొంగర జగ్గయ్య నిర్మించిన 'పదండి ముందుకు' (1962) సినిమాలో చిన్న పాత్ర లభించింది. కులగోత్రాలు(1962), పరువు ప్రతిష్ట(1963), మురళీకృష్ణ (1964) సినిమాల్లోనూ చిన్నచిన్న పాత్రలో కృష్ణ కన్పించారు. కాదలిక్క నేరమిల్లై అనే తమిళ సినిమా కోసం దర్శక,నిర్మాత సివి శ్రీధర్ కొత్త నటులను వెతుక్కుంటూ కృష్ణను కథానాయకుడిగా ఎంపిక చేశారు. అయితే కృష్ణకు తమిళంల రాకపోవటంతో అవకాశం చేజారిపోయింది. దీంతో కృష్ణ తిరిగి తెనాలికి వచ్చేశారు.



9 0వ దశకంలో ఆయన కెరీర్‌లో చాలా బిజీగాఉన్నారు. కొన్ని ఏళ్లపాటు మూడుషిఫ్టులు పనిచేశారు. ఉదయం. మధ్యాహ్నం కాకుండా మూడవ షిఫ్ట్ రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు జామున 2 గంటల వరకు ఉండేది.. చివరికి నిద్రపోతున్న సమయంలో కాస్ట్యూమ్‌న వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరించుకున్న సందర్భాలు ఉండటం విశేషం.. విపరీతమైన బిజీ వల్ల కుటుంబంతోనూ ప్రధానంగా పిల్లలతోనూ సమయాన్ని అప్పట్లో గడపలేకపోయారు.

### హీరోగా తొలి అవకాశం

1964లో ప్రముఖ దర్శక, నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్లతో ఆయన తీస్తున్న 'తేనెమనసులు' కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు స్పందించిన కృష్ణ తెనాలి నుంచి తన ఫొటోలు పంపారు.. వడపోతల తర్వాత మద్రాసు పిలిపించి కృష్ణకు స్క్రీన్ టెస్ట్‌చేసిన ఆదుర్తి కృష్ణను ఇద్దరు హీరోల్లో ఒకరిగా ఎంపిక చేశారు.. సంభాషణలు చెప్పటం, డ్యాన్స్ చేయటం వంటి అంశాల్లో శిక్షణ నిచ్చారు. దీంతో పాటు తర్వాత ఆదుర్తి తీయబోయే మరోచిత్రంలో కూడ నటించేలా కాంట్రాక్టు కుదుర్చుకున్నారు.కొత్త నటులుగా కృష్ణ, రామ్మోహన్ ,సుకన్య, సంధ్యారాణి నటించిన 'తేనె మనసులు' సినిమాకు కలర్‌లో చిత్రీకరించిన తొలి తెలుగు సాంఘిక చిత్రంగా కూడ ప్రత్యేకత ఉంది.. ఈసినిమా సాగుతుండగానే, రషెస్ చూసిన పంపిణీదారులు కృష్ణ నటన బాగోలేదని తొలగించెయ్యమని ఒత్తిడి తెచ్చినా ఆదుర్తి సుబ్బారావు తన నిర్ణయాన్ని మార్చుకోలేదు.. 1965 మార్చి 31న ఈచిత్రం విడుదలై ఘన విజయం సాధిం చింది.. ఆరు నెలల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ప్రారంభించిన 'కన్నె మనసులు' సినిమాలో ముందస్తు ఒప్పందం ప్రకారం తేనెమనసులు లోని హీరో హీరోయిన్లతోపాటు కృష్ణ కూడ నటించారు. హీరోగా రెండోసినిమా అయిన కన్నెమనసులులో నటిస్తున్న సమయంలో గూఢచారి 116 సినిమాలో హీరోగా కృష్ణకు ప్రముఖ నిర్మాత డూండీ అవకాశం ఇచ్చారు. తేనె మనసులు సినిమాలో స్కూటర్‌తో కారు ఛేజ్ చేస్తూ, స్కూటర్‌ను వదిలేసి కారుమీదకు జంప్ చేసే సన్నివేశం చూసి డూప్ లేకుండా కృష్ణ ఆ సన్నివేశంలో నటించిన సంగతి తెలుసుకున్న డూండీ తన జేమ్స్‌బాండ్ చిత్రానికి హీరోగా ఎంపిక చేశారు.. ఈ రెండు సినిమాలూ దాదాపు ఒకే సమయంలో చిత్రీకరణ జరుపుకున్నాయి.. ఈరెండూ 1966లోనే విడుదలయ్యాయి.. కన్నెమనసులు జూలై 22 విడుదలై యావరేజ్‌గా నిలిచింది. ఆగస్టు 11న గూఢచారి 116 సినిమా సంచలన విజయం సాధించి కృష్ణ కెరీర్‌నుమలుపు తిప్పింది..ఇది తొలి తెలుగు జేమ్స్‌బాండ్ తరహా సినిమాగా నిలిచింది.. దీంతో కృష్ణకు ప్రేక్షకుల్లో ఆంధ్రా జేమ్స్‌బాండ్ అన్న పేరొచ్చింది.. ఈ విజయంతో కృష్ణ ఒకేసారి 20 సినిమాల్లో హీరోగా బుక్ అయ్యారు..1967లో కృష్ణ నటించిన ఆరు సినిమాలు విడుదల య్యాయి. వీటిలో 'ఇద్దరు మొనగాళ్లు' అన్న జానపద చిత్రం. కాగా బాపు-రమణల తొలి చిత్రం.. విజయనిర్మలతోనటించిన మొదటి సినిమా అయిన 'సాక్షి' . తర్వాతి కాలంలో కృష్ణతో అనేక విజయవంతమైన చిత్రాలు తీసిన వి.రామచంద్రరావుతో తొలి కాంబినేషన్ 'మరపునాని కథ' ఉన్నాయి. ఈ దశలోనే కృష్ణ వచ్చిన అవకాశాలన్నీ అంగీకరిస్తూ సినిమాలు చేశారు.'ఎవరికి ఏ సినిమా ఎందుకు చేస్తున్నానోచూసుకునే తీరిక కూడ ఉండేది కాదు' అని కృష్ణ చెప్పేవారు.. గూఢచారి 116 వల్ల కృష్ణకు వచ్చిన ఇమేజ్ ప్రభావం చాన్నాళ్లు ఉంది.. 2 దశాబ్దాల్లో మరో 6

## 1968-1975 తారాపథ శకం.



1968లో కృష్ణనటించిన 10 సినిమాలు రిలీజ్ అయ్యాయి. 1969లో రికార్డుస్థాయలో19 సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యాయి .. 1970లో 16, 1071లో 11, 1972లో 18, 1973లో 15, 1974లో 13, 1975లో 8 సినిమాల చొప్పున విడుదల అయ్యాయి.. ఈ దశలో కృష్ణకు రోజులో మూడుషిఫ్టులు చొప్పున విరామం లేకుండా సినిమాలు చేయటం ప్రారంభించారు. అవకాశాలమీద అవకాశాలు వస్తున్నా, విజయవంతం అవుతున్నా. అప్పటి వరకు నటునిగానే ఉన్నానని భావించిన ఆయన తనకు స్టార్‌డమ్ తెచ్చిపెట్టే విధంగా సినిమాలు తీయాలని భావించి 1970లో తన సొంత నిర్మాణ సంస్థ పద్మాలయా పిక్చర్స్‌ను ప్రారంభించారు.. కృష్ణ తమ్ముళ్లు హనుమంతరావు, ఆదిశేషగిరిరావులు నిర్మాతలుగా వ్యవహ రించారు. పద్మాలయా వారి మొదటి సినిమాగా 'అగ్నిపరీక్ష' సినిమానునిర్మించారు. ఇది పెద్ద విజయం సాధించలేదు.. అయితే రెండో సినిమాగా 1971లో తీసిన 'మోసగాళ్లకు మోసగాడు' భారీ విజయం అందుకుంది..అంతేకాదు సాహసిగా కృష్ణకు పేరుతెచ్చిపెట్టింది.. మోసగాళ్లకుమోసగాడు సినిమా అంగ్లంలోకి ట్రెజర్ హంట్ పేరిట అనువాదమై 123 దేశాల్లో విడుదలైంది.. మంచివిజయాన్ని అందుకుంది.. కృష్ణ ఆశించినవిధంగా అతిని స్టార్ హోదా సాధించి పెట్టిందీ సినిమా.. 1972లో నటుడు ప్రభాకరరెడ్డి భాగస్వామిగా తీసుకుని కుటుంబ కథా చిత్రం 'పండంటి కాపురం' నిర్మించారు.. ఇదీ మంచి విజయం అందుకుంది.. 1974లో సొంత బ్యానర్‌పై 'అల్లూరి సీతారామరాజు' సినిమా తీశారు.. 1973లోనే కృష్ణవిజయనిర్మల కలిసి విజయకృష్ణా నిర్మాణ సంస్థను స్థాపించి విజయనిర్మాల దర్శకురాలిగా తొలిసినిమా మలయాళంలోనూ మలి చిత్రం తెలుగులోనూతీశారు.విజయ నిర్మల తెలుగులో కృష్ణ తాను ప్రధానపాత్రధారులుగా తీసిన తొలి సినిమా నవలా చిత్రం 'మీనా'.. మంచి విజయం అందకుంది.. ఈ దశలో కృష్ణకు మంచి విజయాలు సాధించిపెట్టిన మరోజోనర్ క్రైమ్ సినిమాలు 1968-70 మధ్యకాలంలో పలు క్రైమ్ సినిమాలు చేసినా, 1970లో వచ్చిన 'పగ సాధిస్తా' సినిమా ఈజానర్‌లోకృష్ణ దశను మార్చిందీచిత్రం.. దీని తర్వాత రెండేళ్లలో ఆయన నటించిన 8 క్రైమ్ చిత్రాలు విడులయ్యాయంటే దీని ప్రభావం ఏమేరకు ఉందో తెలుస్తుంది..



డి గ్రీ చదువుతున్న రోజుల్లో ఏలూరులోఅక్కినేని నాగేశ్వరరావుకు జరిగిన సన్మానం, ప్రజాదరణ చూసి సినిమాల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్న కృష్ణ అత్యంత వేగంగా ఆయన ఆశించిన ప్రయాణం చేరుకోవటం ఒకరంగా రికార్డే.. కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలున్నాయంటే అతిశయోక్తి కాదు.. ఆయన అత్యున్నత దశలో ఉండగా, ఒక సినిమా శతదినోత్సవ వేడుకకు ఆంధ్రప్రదేశ్ నుంచి అప్పటి మద్రాసుకు 30 వేలమంది అభిమానులు స్వచ్ఛందంగా 400 బస్సుల్లో తరలి రావటం విశేషం.. ఆయనకు ఫిల్మ్‌ఫేర్ జీవిత సాఫల్య పురస్కారం (1997), ఎన్టీఆర్ జాతీయ పురస్కారం (2003) ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (2003), పద్మభూషణ్ పుర్కారం (2009) లభించాయి.. 1984 నుంచి కాంగ్రెస్ పార్టీ సమర్థకుడిగా వ్యవహరించిన ఆయన ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సినిమాలుకూడ చేశారు. 1989లో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ సభ్యునిగా గెలుపొందారు.



జేమ్స్‌బాండ్ తరహా చిత్రాలు చేసిన కృష్ణకు దాదాపు అన్నీ విజయాన్ని సంపాదించిపెట్టాయి.

### 1976 నుంచి 1989 వరకు

'అల్లూరి' సినిమా అత్యంత విజయవంతం కాగా, ఆ తర్వాత 1974, 75 ల్లో కృష్ణ చేసిన పలుచిత్రాలు ఫ్లాపయ్యాయి.. దీంతో అంతకు ముందు కమిట్ అయిన సినిమాలు పూర్తయ్యాక మరెవ్వరూ సినిమాలు తీయటానికి ముందుకు రాలేదు. కృష్ణ కెరీర్ ఒక్కసారిగా స్తబ్దుగా మారిన దశలో తన సొంత నిర్మాణ సంస్థలో 'పాడిపంటలు' సినిమా తీసి 1976లో సంక్రాంతి పండుగ సినిమాగా విడుదల చేయాలని నిర్ణయించారు. అప్పటి వరకు ప్రధానంగా ఎన్టీఆర్,అక్కినేని మధ్యనే నడిచిన సంక్రాంతి సినిమాల పోటీలోకి కృష్ణ పాడిపంటలు సినిమాతో దిగారు.. ఈచిత్రం కృష్ణ కెరీర్ మళ్లీ ఊపందుకునేలా చేసింది.. 1977 సంక్రాంతికి విడుదలచేయటానికి నిర్మాత ఎఎస్ఆర్ ఆంజనేయులు కృష్ణను అర్జునుడుగా 'కురుక్షేత్రం' సినిమా స్టార్ట్‌చేశారు..అదే సమయానికి విడుదల చేసేందుకు ఎన్టీఆర్ 'దానవీర శూర కర్ణ' తీస్తుండటం వివాదానికి దారితీసింది.. డిఆర్ సినిమా నిర్మాణం తన జీవితాశయమని ఇలాంటి సందర్భంలో 'కురుక్షేత్రం' తీయటం సరికాదని ఎన్టీఆర్ కృష్ణను పిలిచిచెప్పారు..అయితే 'కురుక్షేత్రం' నిర్మాత అప్పటికే పెట్టుబడి పెట్టి ఉండటంతో వెనక్కి తగ్గలేదు.. ఓ ముగ్గురు నటులను మినహాయించి కురుక్షేత్రంలో నటించేవారు ఎవరికీ దానవీరశూర కర్ణలో నటించే వీలు లేదని ఎన్టీఆర్ పట్టుబట్టారు.. కురుక్షేత్రంలో ముఖ్యపాత్రలను శోభన్ బాబు,కృష్ణంరాజు ,నాగభూషణం పోషించారు..



హా లీవుడ్ లో ప్రఖ్యాతి చెందిన కౌబాయ్ జానర్‌ను తెలుగులోకి తీసుకువస్తూ కృష్ణ సొంత నిర్మాణంలో తీసిన మోసగాళ్లకు మోసగాడు,అల్లూరి సీతా రామరాజు జీవితం ఆధారంగా తీసిన 'అల్లూరి సీతారామరాజు' సినిమాలు కృష్ణ కెరీర్‌కు మరింత సాయపడ్డాయి.. భారీ బడ్జెట్‌లో తీసిన ఈసినిమాలు నిర్మాణ దశలో ఉండగా పలు అవాంతరాలు ఎదురయ్యాయి ఆయనకు. అల్లూరి సీతారామరాజు జీవితాన్ని విప్లవ జ్యోగి అల్లూరి సీతారామరాజు పేరిట సినిమాగా తీస్తానని 1957లోనే ప్రకటించి, తర్వాత స్క్రిప్టును పక్కన పెట్టి ఎన్టీఆర్ తీయకుండా తాత్సారం చేస్తుండడంతో కృష్ణ నిర్మించారు.ఎన్టీఆర్ కృష్ణను ఆ సబ్జెక్టు ప్రజాదరణ పొందలేదని, తీయవద్దని వారించినా వినలేదు.. అయితేఈ విషయంలో వీరిద్దరి మధ్యఅభిప్రాయ బేధాలు తలెత్తాయి కూడ.. మోసగాళ్లకు మోసగాడు, అల్లూరి సీతారామరాజు సినిమాలను అప్పటి సినీ పరిశ్రమ లెక్కల ప్రాకరం భార బడ్జెట్ సినిమాలకు రెట్టింపు బడ్జెట్‌తో నిర్మించారు.. మోసగాళ్లకు మోసగాడుసినిమాను థార్ ఎడారి, రాజస్థాన్ కోటలు, పాకిస్తాన్, టిబెట్ సరిహద్దులు వంటి ప్రాంతాలకు వెళ్లి చిత్రీకరించారు.. ఈసినిమాలు నిర్మాణం అవుతుండగా, పలువరు పరిశ్రమపెద్దలు ఇవి కృష్ణను,పద్మాలయాను నష్టాల్లో ముంచేస్తాయని చెప్పిన జోస్యాలు వమ్మయ్యేలా అనూహ్య విజయాలు సాధించాయి.. అల్లూరి ' భారీ విజయాన్ని అందుకున్నాక. 1974,75ల్లో ఆయన నటించిన కొన్ని చిత్రాలు పరాజయం చవిచూశాయి.. అల్లూరి సినిమా విడుదల కాకముందే తీసిన చక్రపాణి సినిమా చాలా బాగా వచ్చిందని, ఇంతటి మహోన్నతమైన పాత్రలో చూసిన కృష్ణను అంగీకరించలేరని, అలా ఓ పదిసినిమాల వరకు ఫ్లాపుతాయని ప్పిన జోస్యం నిజమైంది.. అలా 'అల్లూరి' ప్రభంజనలలో కొట్టుకుపోయిన సినిమాల్లో విజయనిర్మల దర్శకత్వంలో కృష్ణ, విజయనిర్మల ప్రధాన పాత్రల్లో తీసిన 'దేవదాసు' కూడ ఉంది.. అప్పట్లో అక్కినేని నాగేశ్వరరావు ఈసినిమా విడుదలకు కొద్దిరోజులు ముందు తన 'దేవదాసు' సినిమా హక్కులు కొని మళ్లీ విడుదల చేయటంతో నాగేశ్వరరావు దేవదాసు మళ్లీ హిట్ అయి కొత్త సినిమాను బాగా దెబ్బతీసింది.. అయితే కృష్ణ, విజయనిర్మల ఈసినిమా పరాజయం కావటం పట్ల చాలా బాధ పడ్డారు.

హాలీవుడ్‌లోఎపిక్ సిరిమాల తరహాలో భారీ సెట్టింగులు, సాంకేతిక విలువలతో అత్యంత భారీ బడ్జెట్‌తో సినిమా నిర్మాణమంది.. నిర్మాణ దశలో కృష్ణ కూడ భాగస్వామి అయ్యారు. ఈచిత్రానికి కమలాకర కామేశ్వరరావు దర్శకత్వం వహించారు. సాలూరి సంగీతం సమకూర్చారు. ఈ తర్వాత వరుసగా ఇంద్రధనుస్సు, భలే కృష్ణుడు, ఊరికి మొనగాడు, బంగారు భూమి, బెజవాడ బెబ్బులి, ఇద్దరు దొంగలు, అగ్నిపర్వతం, తండ్రీ కొడుకల ఛాలెంజ్, కలియుగకృష్ణుడు, రాజకీయ చదరంగం, సినిమాను సంక్రాంతి పోటీలో విడుదలయ్యాయి.

ఇక 1978-85 మధ్యకాలంలో కృష్ణ కెరీర్‌లో ఉచ్ఛదశ నడిచింది.. ఈ దశలో కూడ అత్యంత వేగంగా సినిమాలు పూర్తిచేశారు. 1977 నుంచి పదేళ్ల లెక్కవేసుకున్నా. హీరోగా మరో 117 చిత్రాల్లో నటించారు.. 1977 నుంచి 1989 మధ్యకాలంలో యాక్షన్ చిత్రాల దర్శకత్వంలో పేరుపొందిన కెఎస్ఆర్ దాస్ కాంబినేషన్‌లోనే 20 సినిమాల్లో నటించారు. ఆ కాలంలో మరో 20 పైచిలుకు సినిమాలు తన భార్య విజయనిర్మల దర్శకత్వంలో చేశారు. సీనియర్ నటుడు అక్కినేనితో హేమాహేమీలు, గురుశిష్యులు, తోటి హీరోలు శోభన్‌బాబుతో కృష్ణార్జునలు, ఇద్దరు దొంగలు, కృష్ణంరాజుతో మనుషులుచేసిన దొంగలు, అడవి సింహాలు, విశ్వనాథ సత్యనారాయణ,, రజనీకాంత్‌తో అన్నదమ్ముల సవాల్, రామ్‌రాబర్ట్ రహీం, మోహన్‌బాబుతో ముగ్గురూ ముగ్గురే, వంటి వారందరితో అనేక మల్టీస్టారర్ సినిమాలు చేయటం కొనసాగించారు. ఎన్టీఆర్‌తో విభేదాలు ఏర్పడినా అవి పక్కనపెట్టి వీరిద్దరి కాంబినేషన్‌లో వయ్యారి భామలు వగలమారి భర్తలు, సినిమాలో నటించారు. కాగా కటకటాల రుద్రయ్య, ఖైదీ వంటి సినిమాలు అసలు కృష్ణ నటించాల్సి వచ్చినా వివిధ కారణాల వల్ల వదులుకున్నారాయన.. 1982లో భవనమ్ వెంకట్రామ్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పద్మాలయా సంస్థకు స్టూడియో నిర్మించుకోవటానికి జూబ్లీహిల్స్‌లో 10 ఎకరాల స్థలాన్ని ఇచ్చింది.. 1983 నవంబర్ 21న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేతులమీదుగా పద్మాలయా స్టూడియోస్ ప్రారంభం అయ్యింది..



### సూపర్‌స్టార్ ప్రత్యేకతలు

కృష్ణ సినీ జీవితంలో ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తెలుగు నీ సీరంగాన్ని సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లే విషయాల్లో ఆయనే ముందడుగు వేశారు.. హాలీవుడ్ తరహాలో చిత్రాలను తొలుత తెలుగు సినిమా తెరకు ఆయనే పరిచయంచేశారు. జేమ్స్‌బాండ్ మూవీగా గూఢచారి నెం116, కౌబాయ్ మూవీగా మోసగాళ్లకు మోసగాడు, కొల్లేటి కాపురం చిత్రంతో తెలుగులో ఆర్‌ఓ సాంకేతికతను పరిచయం చేయటం, గూడుపుఠాణితో తొలి ఓఆర్‌డబ్ల్యు కలర్ సాంతికేతతో తీయటం, తొలి తెలుగు ప్యూర్‌కలర్ చిత్రంగా భలేదొంగలు, తెలుగులో తొలి 70ఎంఎంగా సింహాసనంను రూపొందించారు. అంతేకాదు స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంతికేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడారు.. ఇక అల్లూరి సీతారామరాజు తెలుగులో తొలి ఫుల్‌స్కోప్ పిక్చర్‌గా ఘనతి తెక్కింది.. ఇదిలా ఉండగా బాక్సాఫీసు రికార్డుల పరంగాచూస్తే, మద్రాసులో వందరోజులు పూర్తిచేసుకున్న తొలి తెలుగు చిత్రంగా 'చీకటి వెలుగులు' నిలిచింది. హైదరాబాద్‌లో ఏడాదిపాటు ఆడిన తొలి తెలుగు సినిమాగా 'అల్లూరి సీతారామరాజు' నిలిచిపోయాయి.

ఆయనకు సినిమాల విషయంలో చాలా మంచి జడ్జిమెంట్ ఉండేది.. సినిమా వ్యాపారంపై మంచి అవగాహన, పట్టు, అంచనా ఉన్న నిర్మాత ఆయన.. తను చేసిన చిత్రాల ఫలితం ఏమవుతుందో తెలుసుకోవటానికి విడుదలయ్యాక విజయవాడకు వచ్చి సినిమా చూసి ప్రేక్షకుల స్పందన ఎప్పటికపుడు అంచనా వేసుకునేవారు.. అతిఎక్కువ మల్టీస్టారర్ సినిమాల్లో నటించిన స్టార్ హీరోగా ఆయన ప్రత్యేకత సంతరించుకున్నారు. సంక్రాంతి పోటీలో వచ్చే సినిమాల విషయంలోనూ కృష్ణ రికార్డులు సృష్టించారు.. నాలుగు దశాబ్దాల సినీకెరీర్‌లో 30 సంక్రాంతులకు ఆయన చిత్రాలు విడుదలయ్యాయి.



1992లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన ఏడాదిలోగా ఎపి ముఖ్యమంత్రి కావటం, రాజీవ్‌గాంధీ సహకారంతో కాంగ్రెస్‌తో కృష్ణతో అనుబంధం ఏర్పడటంతో కృష్ణ ఈ దశలో రాజకీయ నేపథ్యంలో పలు సినిమాల్లో నటించారు. ముఖ్యమంత్రి,ప్రజాప్రతినిధి నా పిలుపే ప్రభంజనం, సాహసమే నా ఊపిరి వంటి సినిమాలతో పాటుగా మలయాళంలో విజయవంతమైన సినిమాను తెలుగు రాజకీయ వాతావరణానికి అనుగుణంగా అడాప్ట్ చేసిన ఈనాడు సినిమా సరిగ్గా 1982లో ఎన్నికలకు ముందు విడుదలై ఘన విజయం సాధించింది.. ఈనాడు సినిమాతో కృష్ణ 200 చిత్రం మైలురాయికి చేరుకున్నారు. సొంత బ్యానర్‌లో సింహాసనం చిత్రానికి తానే దర్శకత్వం చేపట్టి భారీ బడ్జెట్‌తో తెరకెక్కించారు. సాంకేతికంగా ఉన్నతంగా తీర్చిదిద్దారు.. విడుదలైన మొదటివారంలోనే రూ.కోటి.51 లక్షలకుపైగా వసూళ్లు అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆ తర్వాత అగ్నిపర్వంత, వజ్రాయుధం, ఊరికి మొనగాడు చిత్రాలు మంచి విజయం అందుకున్నారు .

### పాటల్లో మాణిక్యాలు



తెలుగు వీర లేవరా ధీక్షబూని సాగరా.. అంటూ రోమాలు నిక్కబొడిచేలా అల్లూరి సీతా రామ రాజు చిత్రంలో పాట ఎప్పటికీ ఉద్వేగ కెరటంలా నిలిస్తే,, 'అగ్నిపర్వతం'చిత్రంలో కేవలం ఒక్క ఆయన ఫొటోను ప్రయోగించి 'ఈ గాలిలో.. ఎక్కడో అలజడి.' అనే పాట రొమాటిక్ సాంగ్‌గా కీర్తించబడింది.. నీటి ప్రాజెక్టు నిర్మాణంపై 'కడతాము సరికొత్త దేవాలయం.. మా దీక్ష మాకున్న వజ్రాయుధం..'అంటూ వజ్రాయుధం చిత్రంలో ఆయన నటన స్ఫూర్తిదాయకం. అరాచకాలపై విరుచుకు పడుతూ 'ఇదే ఇదే.. రగులుతున్న అగ్నిపర్వతం.. అంటూ అగ్నిపర్వతంలో ఆయన నిలువెత్తు నట విశ్వరూపం.. 'ఊరికి మొనగాళ్లు' చిత్రంలో ఇదిగో తెల్లచీర. ఇవిగో మల్లెపూలు.. అంటూ జయప్రదతో ఆయన చేసిన పాట తెల్లచీర, మల్లెపూలు ఉన్నంతవరకూ తెలుగువారింట విన్పిస్తూనే ఉంటుంది



-కె.సురేష్‌బాబు

## అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



**శృంగవరపుకోట, నవంబర్ 15 ప్రభాతవార్త :**

ఎస్.కోటలోని చింతబడి పాఠ శాల ఆవరణలో మంగళవారం నాడు–నేడు పథకం కింద మంజూ రైన 14 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న అంగ న్వాడీ భవనంకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అలాగే ఆ ప్రాంతంలో ఉన్న మానసిక, శారీరక, వికలాంగుల పాఠశాలను ఎమ్మెల్సీ రఘు రాజు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను చదివిస్తున్న తీరును, మధ్యాహ్న భోజనం పథకం తీరును, పాఠశాల వసతులు గురించి ఎమ్మెల్సీ రఘురాజు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, మండల విద్యాశాఖాధికారి పి.సత్యనారా యణ, పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత ఫీజియోథెరపీని వినియోగించుకోండి



**రామభద్రపురం, నవంబర్ 15 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో గల దివ్యాంగుల భవితలో ప్రతీ సోమవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని వినియోగించుకోవాలని ఐఇఆర్పీ చింతల రాజేశ్వరి తెలిపారు. ఫిజియోథెరపిని రామ భద్రపురం మండలంలో ఉన్న 18 ఏళ్ల వయస్సులోపు దివ్యాంగులు, ఫిజియోథెరిపి అవసరమైన వారు వినియోఇంచుకోవాలని, పక్షవాతం ప్రమాదాలకు గురైనవారు ఎముకలు, నరాలు సంబంధ వ్యాధులు ఉన్నవారికి ఫిజియోథెరిపి వలన మందులతో నయం కానివి కూడా ఫిజియోథెరిపి వలన నయం అవుతాయని డాక్టర్ చేయించిన వ్యాయామాలు ఇంటి వద్ద కూడా క్రమం తప్పకుండా చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరిఫిస్ట్ డాక్టర్ బి.యామిని, ఐఇఆర్పీ అచ్యుతరావు పాల్గొన్నారు.

## ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, నవంబర్ 15 ప్రభాతవార్త :**

వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల్లో భాగంగా ప్రతీ పేదవానికి గూడు ఉండాలన్న ఆశయంతో ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండలంలో గోపాలరాయుడుపేట పంయితీ పరిధిలో గల బట్టివలస, కొత్తబట్టివలస, అక్కేనవలస గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు ఇళ్ళపట్టాలు పంపిణీ చేశారు. అనంతరం వైఎస్ఆర్ కంటి వెలుగు ద్వారా పలువురకు కంటి అద్దాలు పంపిణీచేసారు. అక్కడ గిరిజన ప్రజల సమస్యలు తెలుసుకుని అధికార్ల ద్వారా పరిష్కరించారు. సిసిరోడ్లు, తాగునీరు విద్యుత్ సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజారావు, ఎంపిడిఓ అల్లుబాస్కరరావు.అక్కేన గౌరమ్మ, వంగపండు వెంకటరమణ, హౌసింగ్ డిఇ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుపై పులి దాడి



**బొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త :**

మండలంలోని గరుడబిల్లి మండలంలోని పులి గ్రామాల్లోని ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. గత రెండు నెలలు వ్యవధిలో ఐదు ఆవులపై దాడి చేసి చంపేయడం జరిగింది. ఐదు గ్రామాలు పరిధిలో పులి ఆవులపై దాడి చేయడం జరిగింది. తాజాగా మంగళవారం వేకువ జామున గరుడబిల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌కు అనుకోని ఉన్న పశువులు శాలపై దాడి చేసి గ్రామానికి చెందిన వెంపడాపు రామ్మూర్తికి చెందిన ఆవుపై దాడి చేసి చంపేసింది. గ్రామానికి తహశీల్దార్ శ్రీనివాస్‌మిశ్రా, ఎంపిడిఒ ఎ.వేదవతి పరిశీలించి గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు రెండు రోజులు శెలవులు ప్రకటన పులి దాడి చేసిన ప్రాంతం హైస్కూల్‌కు అనుకోని ఉండటంతో విద్యార్థులు అటువైపుగా వెళ్ళే అవకాశం ఉండటంతో రెండు రోజులు పాటు విద్యార్థులు అటవీశాఖాధికారులు సూచన మేరకు జిల్లా విద్యాశాఖాధికారి ప్రకటించినట్లు డిప్యూటీ డిఇఒ కె.వాసుదేవరావు తెలిపారు. సంఘటనా ప్రాంతాన్ని స్కూల్‌ని పరిశీలించి ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


## పత్తిపంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**పాచిపెంట, నవంబర్ 15 ప్రభాతవార్త :**

ఆరుగాలం శ్రమించే పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. వాణిజ్య పంటల్లో ఒకటైన పత్తిపంట ఏడాది మండలంలో వేలాది ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. పత్తినాటిన సమయం నుంచి అకాల వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చిన పత్తి పంట కొనుగోలుదారులు రాక పత్తి రైతులు విలవిలాడుతున్నారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో పత్తి మద్దతు ధర 9000 నుంచి 12 వేల రూపాయల వరకు పలికినప్పటికీ ఆంధ్రాలో పత్తి వ్యాపారులు సిండికేట్ అయి ఎవరూ రాకపోవడం వలన పత్తి రైతులు ఆందోళన చెందుతు న్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో గల రైతు పత్తి రైతులు దసరా నుంచి వేలాది ఎకరాల్లో పండించిన పత్తి పంట తమ తమ ఇంటిలో రైతులు నిల్వ మండలంలో అక్కడక్కడ కొంతమంది దళారులు పత్తి రైతుల నుంచి ఐదు వేలు నుంచి ఆరు వేల వరకు కొంతమంది రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ మండలంలో పత్తి రైతులు ఎకరానికి వేలాది రూపాయలు అప్పు చేసి మదుపులు పెట్టినప్పటికీ ఏడాది పత్తి పండించిన రైతులకు నిరాశజనకంగా ఉందని పలువురు రైతులు వాపోయారు. పత్తిరైతులు పండించిన పంటకు ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని మండలంలో గల పత్తి రైతులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేశామని కాకుండా కార్యరూపం దాల్చాలని రైతులు కోరుతున్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### – మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు



**గజపతినగరం, నవంబర్ 15 ప్రభాతవార్త :**

నిరుద్యోగ యువత కోసం తాము ఉచితంగా అందజేస్తున్న ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే టిడిపి నేత డాక్టర్ కె.ఎ.నాయుడు కోరారు. టిడిపి ఆధ్వర్యంలో పోటీపరీక్షల కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థులతో ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ నిరుద్యోగ విద్యార్థులు మంచి ఫలితాలు సాదించి జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగ భృతి పాటు, ఎస్.సి,బి.సి విద్యార్థులకు ఉచితంగా పోటీ పరీక్షలకు శిక్షణ కల్పించే దన్నారు. ఈ ప్రభుత్వం ఆ పనులన్నీ పక్కపెట్టి, నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలవాలనే గతంలో ఎస్.ఎస్ఇజిడి శిక్షణ ఏర్పాటు చేశామని, ఇప్పుడు ఈ శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కురుకూటి హెచ్‌ఎంపై ఎఫ్ఐఆర్ నమోదు



**సాలూరు, నవంబర్ 15 ప్రభాతవార్త :**

సాలూరు మండలం కురుకూటి గ్రామంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వ హిస్తున్న కృష్ణారావు తమపై లైంగికంగా ప్రవరిస్తున్న తీరుపై అక్కడ చదువుతున్న గిరిజన బాలికలు పలు ఆరోపణలు చేయడం దీనిపై అధికారులు సమగ్ర విచారణ జరపడం అందరికీ తెలిసిన విషయమే. ఈ విషయంపై ప్రజా సంఘాలు నాయకులు ఆందోళన చేపట్టారు. ఇది జరిగి రెండు నెలలు గడుస్తున్న హెచ్‌ఎంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని హెచ్‌ఎం కృష్ణారావుఉ అధికారులు, రాజకీయ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని పలువురు ఆరోపణలు ఉన్నాయి. ఈ నెల ఐదవ తేదీన మహిళా అధికారులతో విచారణ కమిటీ గిరిజన బాలికలను విచారించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపింది. మళ్ళీ ప్రజా సంఘాలు కలెక్టరేట్ వద్ద దర్నా చేయడంతో డాక్టర్ నిషాంత్ కుమార్ స్పందించి కురుకూటి హెచ్.ఎంపై ఫోక్స్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఎంతటి వారైనా తప్పు చేస్తే శిక్ష తప్పదని నిజాన్ని ఎవరు దాచలేరని గిరిజన బాలికలు, ప్రజాసంఘాల పోరాటానికి ఇప్పటికి న్యాయం జరిగిందని పలువురు భావిస్తున్నారు.

**విచారణ చేపట్టి పోలీసులు :**

కలెక్టర్ ఆదేశాలతో హెచ్‌ఎంపై ఫోక్స్ కేసు నమోదైన తరువాత కురుకూటి ఆశ్రమ పాఠశాలలో రూరల్ సి.ఐ ధనుంజయరావు ఆధ్వర్యంలో పోలీస్ విచారణ చేపట్టారు. లైంగిక వేదింపుల ఆరోపణలపై హెచ్‌ఎం కృష్ణారావుపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ ప్రయోగమూర్తి మంగళవారం స్థానిక విలేకర్లకు తెలిపారు.

## ప్రజాస్వామ్యానికి పత్రికాస్వేచ్ఛ శ్రీరామరక్ష

### – వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు



**విజయనగరం (ప్రభాత వార్త) :**

ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ శ్రీరామరక్ష అని వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయ నగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమం నుండి నేటి వరకు ప్రతీ విషయంలోను సమాజాన్ని పత్రికలు జాగృతం చేస్తూనే ఉన్నాయని, పాత్రికేయ వ్యవస్థ ఎంతో ఉన్నత విలువలు కలిగిన పవిత్రమైన వ్యవస్థ అని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా కీలకపాత్రను పోషిస్తోందన్నారు. 2022 సంవత్సరానికిగాను జాతీయ పత్రికాదినోత్సవ పురస్కారాన్ని సీనియర్ పాత్రికేయులు పంచాది అప్పారావుకు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌తో కలసి శ్రీనివాసరావు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు కంచర్ల రాజేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి ఎం.సుభద్రాదేవి, ఉపాధ్యక్షులు ఎ.శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు లింగాల నర్సింగరావు, విఎస్ఎన్ కుమార్, పి.జె.శర్మ, ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**గంట్యాడ, నవంబర్ 15 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన గంట్యాడలో గల శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అదికారి లక్ష్మణరావు ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శ, కథలు చదవడం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విజ్ఞానాన్ని కలిగించే వివిధ రకాల పుస్తకాలను ప్రదర్శించడంతో పాటు వాటి ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులతో నీతి కథలు చదివించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్ వార్డెన్ సన్యాసిరావు, జడ్పీహైస్కూల్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు!

### – సమన్వయంతో ప్రజలకు సేవలందించాలి

### – రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



**గరివిడి, నవంబర్ 15 ప్రభాతవార్త :**

వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని పాఠశాలల్లో మూడోతరగతి నుంచి డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. 1,2 తరగతులకు స్మార్ట్ టివీలను ఏర్పాటు చేస్తామన్నారు. వీటి రక్షణ కోసం ప్రతీ పాఠశాలకు ఒక వాచ్‌మేన్‌ను నియమించడమే కాకుండా, సిసి కెమెరాలను కూడా అమర్చుతున్నట్లు వెల్లడించారు. ఎంపిపి మీసాల విజయ లక్ష్మి అధ్యక్షతన ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల పరిషత్ సర్వ సభ్యసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయం, విద్య, వైద్యా రోగ్యం, గృహనిర్మానం, స్త్రీ,శిశు సంక్షేమం తదితర అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి బొత్స మాట్లాడుతూ విద్య, వైద్యా రోగ్యం, వ్యవసాయ రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎటువంటి సమస్యనైనా చర్చించి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా దశలవారీగా అన్ని పాఠశాలల్లో మౌళిక ఆధునాతన సదుపాయాలను కల్పించడం జరుగుతోందని అన్నారు. సంక్రాంతి పండగ లోగా రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల మంది, 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను అందజేయనున్నట్లు తెలిపారు. ఆంగ్ల మాధ్యమం చాలా అవసరమని, ఇది పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని సభ్యులు అభిప్రాయపడ్డారు. సభ్యుల సూచనల మేరకు ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం కోసం ప్రతీ శనివారం వారం ఒక పిరియడ్‌ను కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వారంలో రెండు రోజులు పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్నభోజనం, పారిశుద్యం, తరగతుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించాలని కోరారు. దీనికోసం అన్ని పాఠశాలల్లో త్వరలో విజిటర్స్ బుక్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతీ ఒక్కరూ చదువుకోలాలన్న ఉద్దేశ్యంతోనే, అమ్మఒడి పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని మంత్రి స్పష్టం చేశారు. మండలంలో 176 మంది ఇప్పటికే ఇళ్ల నిర్మాణం ప్రారంభించలేదని డిసెంబర్ 15వరకు గడువు ఇవ్వాలని, అప్పటికీ నిర్మాణాన్ని ప్రారంభించకపోతే రద్దు చేయాలని ఆదేశించారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఒ ఎం.అప్పారావు, డిఆర్‌డిఎ పి.డి ఎ.కల్యాణ చక్రవర్తి, డిఇఒ కె.వెంకటేశ్వరరావు, ఆర్.వి.ఎం పి.వో డాక్టర్ స్వామి నాయుడు, ఎపిఎంఐపి పిడి పిఎసివి లక్ష్మీనారాయణ, పశు సంవవర్ధక శాఖాధికారి డాక్టర్ వై.వి.రమణ, డిపిఒ నిర్మలాదేవి, డిప్యూటీ సిఇఒ కె.రాజ్‌కుమార్, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్ధన్, తహశీల్దార్ తాడ్డి గోవింద, ఎంపిడిఒ గొర్లె బాస్కరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
బుధవారం, 16 నవంబర్ 2022

## పట్టణ గృహ నిర్మాణ పురోగతిపై సమీక్ష



**పార్వతీపురం, నవంబర్ 15 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన నవరత్నాల్లో ప్రజలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పార్వతీపురం నియోజకవర్గంలో చేపట్టిన గృహ నిర్మాణాలను వేగవంతం చేయడంపై స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం స్థానిక పురపాలక సంఘం సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అద్యక్షతన మున్సిపల్ ప్రజాప్రతినిధులు, కమిషనర్ సమక్షంలో 15 సచివాలయాల సెక్రటరీలు, విఆర్ఒలతో కలిసి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడు ఇల్లు కట్టుకునే విధంగా ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే ఇంటి స్థలం, ఇల్లు వచ్చిన ప్రతి ఒక్క లబ్దిదారులు వాటి ఫలాలు పొందే విధంగా సత్వరమే ఇళ్ల నిర్మాణం ప్రారంభించి పూర్తి చేసుకోవాలని అందుకు అవసరమైన చర్యలు మున్సిపల్ అధికారులంతా సమన్వయం చేసుకుని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో మొత్తం 17 లే అవుట్లతో ఎంత మంది లబ్దిదారులకు ఇల్లు స్థలాలు ఇచ్చారు, ఎన్ని ఇల్లు ప్రారంభమైనవి, అన్న అంశాలపై ఎమ్మెల్యే సచివాలయ ఉద్యోగులు విర్ఒలచే లేఅవుట్ల వారీగా సచివాలయం వారీగా పూర్తిస్థాయి సమీక్ష జరపడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్‌చైర్మన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, కమిషనర్ రామప్పలనాయుడు, పార్టీ అద్యక్షులు కొండపల్లి బాలకృషన, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వార్డుల కౌన్సిలర్లు, హౌసింగ్ ఎ.ఇ అనంత్, సచివాలయ సెక్రటరీలు విఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌నగర్ కాలనీలో మంచినీటి సరఫరాకు చర్యలు



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 15 ప్రభాతవార్త :**

నగరంలోని రాజీవ్‌నగర్ కాలనీ వాసులకు మంచినీటి సరఫరాను పూర్తి స్థాయిలో చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడుతో డిప్యూటీ ఇంజనీరు సబ్బవరపు అప్పారావు, 34వ సచివాలయం ఎమినిటీ సెక్రటరీ చర్చించారు. రాజీవ్‌నగర్ కాలనీలో 550 మంచినీటి కొళాయిలు ఉన్నాయి. అయితే కొన్ని చోట్ల నీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, మరికొన్ని చోట్ల నీటి సరఫరా అంతంతమాత్రంగా జరగడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతు న్నారు. చాలారోజులు నుంచి మంచినీటి సమస్యలను కాలనీవాసులు ఎదుర్కొంటున్నప్పటికీ ఏ అధికారి కూడా పరిష్కరించడం లేదు. ఈ నేపథ్యంలో కాలనీలో మంచినీటి కొళాయిలు, మంచినీటి సరఫరా స్థితిగతులపై సచివాలయ ఎమినిటీ సెక్రటరీ శైలజ సర్వే నిర్వహించారు. కాలనీలో చాలాచోట్ల మంచినీటి సరఫరా అంతంతమాత్రంగా జరుగుతున్న విషయాన్ని గుర్తించారు. ముఖ్యంగా 200 రూపాయల కనెక్షన్లు వేసిన ఇళ్లకు అనుకున్నరీతిలో మంచి నీటి సరఫరా జరగడంలేదు. ఈ నేపథ్యంలో డిఇ అప్పారావుతో కలిసి కమీషనర్‌తో కాలనీలో మంచినీటి సమస్యపై చర్చించారు. ఈ కాలనీవాసులకు మంచినీటిని పూర్తిస్థాయిలో సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా పైపులైన్ వేసే ఏర్పాట్లను పరిశీలించాలని నిర్ణయించారు.

భారత ప్రభుత్వం – ఆర్థిక మంత్రిత్వ శాఖ – ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్–II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం–530 020
Tele No.0891-2957045, E mail : ro2.drtvpatnam@gmail.com

ఇ–వేలం ద్వారా అమ్మకపు ప్రకటన
(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 52(2) చూడుము)
ఓ.ఎ.నెం.267/2015లోని ఆర్.పి.నెం.54/2017

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం మరియు నున్న రవి కుమార్ మరియు వేరొకరు మధ్యనున్న ఓ.ఎ.నెం.267/2015నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం 1993 యొక్క 19(22) విభాగం పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ వారిచే రికవరీ సర్టిఫికేట్ తేది.15.02.2017 జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం పంపటమైనది.
2. రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన రూ.21,22,847/– (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే)తో పాటు భవిష్య వడ్డీ, ఖర్చులు వగైరాలు ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ (ఋణగ్రహీతలు) నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.54/2017 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.
(సిడిఆర్–1) శ్రీ నున్న రవి కుమార్, ఫ్లాట్ నెం.85, ఫ్లాట్ నెం.51, 2వ అంతస్తు, ప్రగతి హోమ్స్, అనంత సరస్వతి నగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్.
(సిడిఆర్–2) శ్రీమతి ఎన్. సుబ్బలక్ష్మి, భర్త : పద్మరాజు, ఫ్లాట్ నెం.85, ఫ్లాట్ నెం.51, 2వ అంతస్తు, ప్రగతి హోమ్స్, అనంత సరస్వతి నగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్.
3. తేది.30-06-2022 (తేది.30-06-2022 వరకు వడ్డీ లెక్కించబడినది) నాటికి రూ.49,58,208.95 పై. + తదుపరి వడ్డీ కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు నుండి రికవరీ ప్రొసీడింగ్స్ కొరకు మినహాయించి సంతృప్తి భాగంలో ప్రకారం చెల్లించవలసియున్నది.
4. సర్టిఫికెట్ డెటార్స్ షెడ్యూల్డ్ ఆస్తులు క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్: https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ–వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించటమైనది. వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్ వేసినట్లయితే ఇ–వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును. ఇ–వేలం తేదీ, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరు తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించటమైనది.

బిడ్లు దాఖలుకు ఆఖరు తేది : 19.12.2022 (సా॥4.00 గం॥ల వరకు) ఇ–వేలం తేది : 21.12.2022

| షెడ్యూలు & ఐటమ్ నెం. | విస్తీర్ణం మరియు ఆస్తి వివరములు | రిజర్వు ధర | బయానా | బిడ్డుపెంచవలసిన మొత్తం | వేలం సమయం |
|---|---|---|---|---|---|
| (వివరాలు కోసం దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తి నందు చూడగలరు) | క్రింద అంతస్తులోని 1778 ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.సి (అసంపూర్ణంగా కలదు) | రూ. 12,63,500/– | రూ. 1,26,350/– | రూ. 10,000/– | ఉ॥11.00 గం॥ల నుండి ఉ॥11.30 గం॥ల వరకు |

వేలం యొక్క సమయం: వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్‌వేసినట్లయితే ఇ–వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును.
5. సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions,com ద్వారా ఆన్‌లైన్ ఇ–వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీసు ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వారు: శ్రీ ధరణి కృష్ణ, సంప్రదించవలసిన నెం. 9948182222, E-Mail id: andhra@c1india.com.
6. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ–వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగా తెలియజేయడమైనది మరియు ఇ–వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ మొదలగు వాటి కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించవలసిందిగా సలహానీయడమైనది.
7. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ.ఎమ్.డి సొమ్మును ఆర్.టి.జి.యస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అకౌంట్ నెం.31313605026, అకౌంట్ పేరు: SARB కలెక్షన్ అకౌంట్ , IFSC Code: SBIN0006846నకు జమ చేయవలెను మరియు బిడ్ ఫారంలను పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరుతేదీ లోపల ఆన్‌లైన్‌లో సమర్పించవలెను మరియు పూర్తిచేసిన స్వీయ ధృవీకరించబడిన కాపీలు, బిడ్ ఫారమ్స్‌ను పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్ మరియు ఇ.ఎమ్.డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకం దారునకు రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా తేది.20.12.2022 సా॥4.00 గం॥లలోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు భాధ్యత వహించబడదు. క్రింది పేర్కొన్న ఆస్తులకు విడివిడిగా బిడ్డు ఫామ్‌తో సహా ఇ.ఎం.డి జమచేసిన రసీదు సమర్పించవలెను.
8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు వేలం పూర్తి నియమ నిబంధనలు, విచారణలు, మార్గదర్శకత్వం, షెడ్యూలు ఆస్తి తనిఖీ, దస్తావేజులు మరియు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్స్ పరిశీలించుటకు, షెడ్యూల్ ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ డి.జి.ఎస్. ఆత్రేయ, చీఫ్ మేనేజర్ (మొబైల్ నెం. 9440201771, 9866027578, ల్యాండ్ లైన్ నెం.0891-2739126, ఈ–మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in వారిని సంప్రదించవలెను. ఆస్తి/ఆస్తులు "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" మరియు "ఎటువంటి ఫిర్యాదులు లేకుండా" అనే పద్దతి పై విక్రయించబడును మరియు రిజర్వు ధరకన్న తక్కువకు విక్రయించబడదు. దిగువ సంతకందారు సఫలీకృత బిడ్డరు పేరున అమ్మకం నిర్ధారణ చేసిన తరువాత సదరు విజేత అయిన బిడ్డరుకు బ్యాంకు యొక్క బ్రాంచ్ హెడ్ ఆస్తిని మరియు దానికి సంబంధించిన టైటిల్ డీడ్ డాక్యుమెంట్స్‌ను అందజేస్తారు.

ఆస్తి యొక్క వివరములు: షెడ్యూలు:
విజయనగరం, విజయనగరం మున్సిపాలిటీ, ఎంసి వార్డు నెం.1, కంటోన్మెంట్ వార్డు, పోలయ్యపేట, అర్బన్ హౌసింగ్ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, సర్వే నెం. టి.ఎస్.641/1 పార్టు, ప్లాటు నెం.9 నుండి 25 గల 3529.15 చ॥గ॥లలో 60 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో విజయ్ వెంచెర్స్ పేరున గల భవనం అందు డోర్ నెం.1-6/2-1 నుండి 14తో క్రింద అంతస్తులో 1778 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.సి. (డాక్యుమెంట్ నెం.1676/2010. తేది.01/06/2010. విజయనగరం వెస్ట్ ఎస్.ఆర్.ఓ). స్థలంకు హద్దులు: తూర్పు: మార్వాడీస్ వారి గోడ హద్దు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు కొంతమేర మరియు ప్లాటు నెం.26 కొంతమేర, పడమర: ప్లాటు నెం.8 కొంతమేర మరియు ప్లాటు నెం.26 కొంతమేర, ఉత్తరం: రోడ్డు. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్, పడమర: ఓపెన్ టు స్కై, దక్షిణం: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 7వ రోజు నవంబరు 2022న జారీచేయబడినది)
సం/– (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు),
రికవరీ ఆఫీసర్–II, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

16-11Pg10:Layout 1 11/16/22 12:06 AM Page 1



# బిసిసిఐకి ఎంఎస్‌ధోనీ సేవలు!

## టి20 ఫార్మాట్‌కు వాడుకోవాలని పెద్దల యోచన

**న్యూఢిల్లీ:** ఐసిసిట్రోఫీకోసం భారత్ సుదీర్ఘ నిరీక్షణ కొనసాగుతోంది. చివరిసారిగా ధోనీ నాయకత్వంలో 2013లో ఐసిసి చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత్ ఆ తర్వాత మళ్లీ విజేతగా రాలేదు. 2014 టి20 ప్రపంచఫైనల్‌లోఓడిన భారత్ 2015 వన్డే వరల్డ్‌కప్, 2016 టి20 వరల్డ్‌కప్‌లలో సెమీస్ చేరినా ఫలితం లేకపోయింది. 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లోఓడిన టీమిండియా 2019 వన్డే వరల్డ్‌కప్‌లో సెమీస్‌తో సరిపెట్టుకుంది. 2021లో వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌ఫైనల్‌లో ఓడినభారత్ ఈ ఏడాది టి20 వరల్డ్ కప్‌లో సెమీస్‌లో ఇంటిదారిపట్టింది. అత్యంత దారుణంగా పది వికెట్లతేడాతో భారత్ ఓటమి చవిచూసింది. ఈ ఓటమిని సీరియస్‌గా భావిస్తున్న బిసిసిఐ టి20 జట్లలో జట్టు కూర్పు, ఆటగాళ్ల ఎంపికపరంగా ధోనీ సాయం తీసుకుంటుందని తెలుస్తోంది. భారత క్రికెట్‌లో ధోనీకి దీర్ఘకాలిక బాధ్యతలను అప్పగించాలని బిసిసిఐ భావిస్తోంది. మూడు ఫార్మాట్లలోను జట్టుబాధ్యతలను చూడటం హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కు కష్టం అవుతోంది. కోచింగ్ బాధ్యతలను విభజించేందుకు బిసిసిఐ నిర్ణయించింది. టి20 ఫార్మాట్‌లో ధోనీ సేవలను వాడుకోవాలనియోచిస్తోంది. భారతక్రికెట్‌ప్రమాణాలను మెరుగుపరచ్చడంకోసం ధోనీ స్కిల్స్‌ను వాడుకోవాలని బిసిసిఐ భావిస్తోందని క్రికెట్ వర్గాల్లో కూడా ప్రచారం ఉంది. టి20 క్రికెట్ డైరెక్టర్‌గా ధోనీకి బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

ఈ ఏడాది టి20 ప్రపంచకప్ సమయంలో బిసిసిఐధోనీని మెంటార్‌గా నియమించింది. తాత్కాలికమే కావడంతో పెద్దఫలితం రాలేదు. యుఎఇలో జరిగిన టి20 ప్రపంచకప్‌లో భారత్ తొలిరౌండ్‌లోనే ఇంటిముఖంపట్టింది. దీనితో టి20జట్టును తీర్చిదిద్దడంలో ధోనీకి పెద్దబాధ్యతలే ఇవ్వాలని బిసిసిఐ యోచిస్తోంది. ఐపిఎల్ 2023తర్వాత ధోనీ క్రికెట్‌నుంచి పూర్తిగా రిటైరన అయ్యే అవకాశం ఉంది. ధోనీ అనుభవాన్ని సవ్యరీతిలో వాడుకోవాలని నిర్ణయించింది. టి20 బాధ్యతలను బిసిసిఐ ధోనీకి అప్పగిస్తే ఆఫార్మాట్‌కోసం ఆతడు ప్రత్యేకంగా ఆటగాళ్లను తీర్చిదిద్దే అవకాశం ఉంది. నవంబరు చివరివారంలో జరిగే బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఈ నిర్ణయం తీసుకుంటారని అంచనా.






## ఐపిఎల్‌కోసం ఏడుగురిని వదిలేసిన సీఎస్కే

**చెన్నై:** ఐపిఎల్ వేలానికి ముందు చెన్నైసూపర్‌కింగ్స్ ముగ్గురు ఓవర్సీస్ ఆటగాళ్లతోపాటు నలుగురు దేశీయ ఆటగాళ్లను విడుదలచేసింది. చాలా ఏళ్లుగా చెన్నైజట్టులోభాగంగా ఉన్న ఐపిఎల్‌లో లీడింగ్ వికెట్ టేకర్ అయిన వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డ్వేన్‌బ్రావోను వేలంలోకి వదిలేసిన సిఎస్కే ఆడమ్‌మిల్నే, ఇంగ్లీష్ బౌలర్ క్రిస్ జోర్డాన్‌లనుసైతం వదిలేసింది. దేశీయ ఆటగాళ్లు జగదీషన్, సిహరినిషాంత్, కెభగత్‌వర్మ, కెఎం ఆసిఫ్‌లను చెన్నై విడుదలచేయగా టీమిండియా క్రికెటర్ రాబిన్ ఊతప్ప రిటైర్ అయ్యాడు.

గతసీజన్‌లో కెప్టెన్‌గా నియమితుడయి తర్వాత మళ్లీ ధోనీకే నాయకత్వ పగ్గాలు వదిలేసిన రవీంద్రజడేజాను కూడా సిఎస్కే విడుదల చేస్తుందని భావించగా సిఎస్కే రిటైన్‌చేసుకుంది.

ఆతడితోపాటు కెప్టెన్‌ధోనీ తెలుగు క్రికెటర్ అంబటి రాంబాబు, రుతురాజ్ గైక్వాడ్, మొయిన్ ఆలీ, దీపక్ చాహర్, మిచెల్‌శాంటర్న్, శివమ్‌దూబే, డేవాన్ కాన్వే, డ్వైయిన్‌ప్రిటోరియస్ మహీష్ తీక్షణ, ప్రశాంత్ సోలంకి, ముఖేష్ చౌదరి, సిమ్రజీత్‌సింగ్, తుషార్‌దేశ్‌పాండే, రాజ్‌వర్ధన్ మంగర్‌కేకర్, మతీష పతీరన, సుభరన్షునేనాపతిని చెన్నైసూపర్‌కింగ్స్ రిటైన్‌చేసుకుంది. ఏడుగురు క్రికెటర్లను వదిలేసాక చెన్నై పర్సులో 20.45కోట్లు ఉన్నాయి. అంతకుముందు సామ్‌కర్రన్ చెన్నై తరపున ఆడగా ఐపిఎల్ 2021లో గాయం కారణంగా వదిలేసాడు. ఈ సారి ఆతడిని సిఎస్కే దక్కించుకుంటుందని భావించారు.

అయితే ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ క్రికెటర్‌ను దక్కించుకోడం సిస్కేకు కష్టంగా మారుతోంది. ఇక ఐపిఎల్ 2023కి కెప్టెన్‌గా ధోనీ వ్యవహరిస్తాడని సిఎస్కే వెల్లడించింది. తర్వాత టి20ల్లో టీమిండియా బాధ్యతలను ధోనీకి బిసిసిఐ అప్పగిస్తుందని ప్రచారం జరుగుతోంది.



## ఐపిఎల్‌నుంచి రిటైర్ కానున్న కీరన్‌పోలార్డ్

### ముంబయి ఇండియన్స్‌తో చర్చిస్తానంటున్న కరీబియన్‌క్రికెటర్

**ముంబయి:** ఐపిఎల్ 2023 మినీవేలానికి ముందు అవసరం లేని ఆటగాళ్లను రిలీజ్‌చేసేందుకుఫ్రాంచైజీలు కసరత్తులు ప్రారంభించాయి. కెకెఆర్ లాంటి ఫ్రాంచైజీలు ఇప్పటికే ట్రేడ్‌విధానంలో శార్ధూల్‌ఠాకూర్‌సహా ముగ్గురు కీలక ఆటగాళ్లను కొనుగోలుచేసింది. ముంబయి ఇండియన్స్ తమ కీలక ఆటగాడు కీరన్‌పోలార్డ్‌ను రిలీజ్‌చేయాలనిచూస్తోంది అంతకుముందు పోలార్డ్ ఐపిఎల్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. ముంబయి ఇండియన్స్‌తో చర్చించాక తాను రిటైర్ అవ్వాలనుకుంటున్నట్లు చెప్పాడు. తాను ఎప్పటికీ ముంబయి ఇండియన్స్ ఆటగాడినేనని ఎప్పటికీ మరోజట్టులోకి వెళ్లి ముంబయి జట్టుపై ఆడబోనని కరీబియన్ క్రికెటర్ ఉద్వేగంగా సోషల్‌మీడియాలోపోస్టులుపెట్టాడు. ఐపిఎల్‌లో ముంబైజట్టు బ్యాటింగ్‌కోచ్‌గా యుఎఇలీగ్‌లో ఎంఐ ఎమిరేట్స్‌లో ఆటగాడిగా బాధ్యతలుస్వీకరించేందుకు అంగీకరించానని వెస్టిండీస్‌క్రికెటర్ తెలిపాడు. ఆటగాడినుంచి కోచ్‌గా మారబోతున్న తాను కొత్తప్రయాణంకోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపాడు. ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్ జట్టుకు 13 సీజన్లపాటు పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నాడు. కీరన్‌పోలార్డ్‌ను ముంబయి ఇండియన్స్ గత సీజన్‌కుముందునిర్వహించిన వేలంలో రూ.6 కోట్లకు రిటైన్‌చేసుకుంది. ఐపిఎల్ 2022 సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన పొలార్డ్ 144 పరుగులుమాత్రమేచేసాడు. పోలార్డ్‌తో గ్రౌండ్‌లోను వెలుపలా కూడా తమకు ఎంతో అనుబంధం ఉందని నీతా అంబాని అన్నారు. ముంబయి ఇండియన్స్ ఐదు టైటిళ్లు గెలవడంలో ఛాంపియన్స్ లీగ్‌ట్రోఫీలు గెలవడంలో ఆతడు కీలకపాత్రపోషించాడు. ఫీల్డ్‌లో ముంబై తరపున ఆతడి మ్యాచజిక్ మిస్సవుతామన్న ఆమె ఆతడు ఎంఐ ఎమిరేట్స్ తరపున కొనసాడం ముంబయి ఇండియన్స్‌కు బ్యాటింగ్‌కోచ్‌గా రావడం ఆనందంగా ఉందన్నారు. 2010నుంచి ముంబయి ఇండియన్స్‌లో పోలార్డ్‌కొనసాగుతున్న సంగతి తెలిసిందే.




## భారత్ సిరీస్‌కు ఇద్దరిని తప్పించిన న్యూజిలాండ్

**వెల్లింగ్టన్:** టి20 ప్రపంచకప్‌లో సెమీస్‌లోనే ఓటమి పాలయిన న్యూజిలాండ్ భారత్‌తో టి20 సిరీస్‌కోసం కొత్తజట్టును ప్రకటించింది.సీనియర్ బైలర్‌ట్రెంట్ బౌల్ట్‌తోపాటు మార్టిన్‌గుప్తిల్‌ను సైతం టీమిండియాతో సిరీస్‌కు పక్కనపెట్టింది. ఆగస్టులో బౌల్ట్ న్యూజిలాండ్‌క్రికెట్‌తోసెంట్రల్ కాంట్రాక్టునుంచి తప్పుకున్నాడు. కుటుంబంతో ఎక్కువ సమయంకోసం ఆతడు తప్పుకుంటున్నట్లు వెల్లడించాడు. భారత్‌లోసిరీస్‌కోసం న్యూజిలాండ్‌బోర్డు ఆతడిని ఎంపికచేయలేదు. గుప్తిల్ భవిష్యత్తుపైనా అనుమానాలున్నాయి. టి20 ప్రపంచకప్‌లో ఉన్నప్పటికీ ఒక్కమ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. ఆతడికి బదులు ఫిన్ ఆలెన్‌కు న్యూజిలాండ్ పాధాన్యం ఇచ్చింది. సెంట్రల్ లేదా డొమెస్టిక్‌కాంట్రాక్టులు ఉన్న ఆటగాళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు కివీస్‌కోచ్ గ్యారీ స్టీడ్‌తెలిపాడు. వచ్చే ఏడాదిజరిగే వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఇతరులకు కూడా ఛాన్స్ ఇవ్వాలని చూస్తున్నట్లు తెలిపాడు. భారత్‌సిరీస్‌కు ఎంపికచేయనంతమాత్రాన గుప్తిల్ కెరీర్‌ముగిసినట్లు కాదన్నాడు. వన్డేసిరీస్‌కోసం కివీస్ సెలక్టర్లు ఫాస్ట్‌బౌలర్లు ఆడమ్ మిల్నేను ఎంపికచేసారు. గాయాలతో కైల్ జెమీసన్, బెన్‌సీర్స్‌ను ఎంపికచేయలేదు. త్వరలో పెళ్లిపీటలెక్కుతున్న జిమ్మీనీషమ్ భారత్‌తోమూడో వన్డేకు దూరం అవుతాడు. ఆస్థానంలో ఆల్‌రౌండర్ హెన్రీ నికోల్స్‌ను చివరి వన్డేకు ఎంపికచేసారు. టి20 జట్టులో కేనేవిలియమ్సన్‌తోపాటు ఫిన్ అలెన్, మిచెల్‌బ్రాస్‌వెల్, డేవాన్ కాన్వే, లాకీ పెర్గుసన్, డారెల్ మిచెల్, ఆడమ్ మిల్నే,జిమ్మీనీషమ్, గ్లెన్‌ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, టిమ్‌సౌథీ, ఇష్ సోధీ, బ్లెయిర్ టిక్నర్‌లు ఉంటారు. ఇక వన్డే జట్టులో ఈజట్టులో ఉన్నవారికితోడు టామ్ లాథమ్, మ్యాథ్ హెన్రీలను ఎంపికచేసింది.

## టీమ్‌కెప్టెన్‌ను వేలానికి రిలీజ్‌చేసిన సన్‌రైజర్స్

**ముంబయి:** ఐపిఎల్ 2023 వేలానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ తన కెప్టెన్ కేన్ విలియమ్సన్‌ను ఫ్రాంఛైజీ వేలంలోకి వదిలేసింది. కేన్‌తోపాటు గత ఐసపిఎల్ మెగా వేలంలో భారీ ధరకు కొనుగోలుచేసిన వెస్టిండీస్ హిట్టర్ నికోలస్ పూరన్, రొమేరియో షెపర్డ్‌ను కూడా సన్‌రైజర్స్ వదిలేసింది. విలియమ్సన్ న్యూజిలాండ్ కెప్టెన్ కాగా పూరన్ వెస్టిండీస్ కెప్టెన్. గత ఐపిఎల్ వేలానికిముందు సన్‌రైజర్స్ రూ.14 కోట్లకు కేన్‌ను రిటైన్‌చేసుకుంది.

ఐపిఎల్ మెగా వేలానికి ముందు మాజీ కెప్టెన్ అనేక సీజన్లలో సన్‌రైజర్స్ బ్యాటింగ్ విభాగానికి వెన్నెముకగా నిలిచిన డేవిడ్ వార్నర్‌ను మేనేజ్‌మెంట్ విడుదలచేసింది. వార్నర్‌ఫామ్‌లో లేకపోవడంతో ఐపిఎల్ 2021 సెకాండాఫ్‌లో ఫ్రాంచైజీ ఆతడిని బెంచ్‌కే పరిమితంచేసింది. వార్నర్‌ను వేలానికి విడుదలచేసి ఆతడిప్లేస్‌లో విలియమ్సన్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసింది.రషీద్‌ఖాన్‌ను కూడా సన్‌రైజర్స్ విడుదలచేసింది. వార్నర్‌స్థానంలో నికొలస్‌పూరన్‌ను రూ.10.75 కోట్లభారీ ధరకు, షెపర్డ్‌ను రూ.7.75కోట్లకు కొనుగోలుచేసింది.

అయితే వార్నర్‌ను ఢిల్లీ కేపిటల్స్ కేవలం 6.25 కోట్లకే దక్కించుకుంది. అయితే కెప్టెన్ విలియమ్సన్ అంత టచ్‌లో లేడు. కెప్టెన్‌గా రాణించలేదు. టి20 కప్‌లో కూడా దూకుడు లేదు. దీనితో విలియమ్సన్ ఆటతీరుపై సన్‌రైజర్స్ సందేహాలు వ్యక్తంచేస్తూ ఆతడిని వేలంలోకి రిలీజ్‌చేసేసింది.

## రిఫండ్లపై ఎయిరిండియాకు అమెరికా షాక్

**వాషింగ్టన్, నవంబరు 15:** కరోనా సమయంలో రద్దైన విమానాలకు సంబంధించిన టిక్కెట్ రిఫండ్ల విషయంలో భారత్‌కు చెందిన దిగ్గజ విమానయాన సంస్థ ఎయిరిండియాపై అగ్రరాజ్యం అమెరికా అసహనం వ్యక్తం చేసింది. 121.5 మిలియన్ డాలర్లు అంటే రూ.988 కోట్లు రిఫండ్లతో పాటు చెల్లింపు ఆలస్యానికి గానూ 1.4 మిలియన్ డాలర్ల అంటే రూ.11 కోట్లు జరిమానా కట్టాలంటూ ఎయిరిండియాను ఆదేశించింది. సాధారణంగా అమెరికా రవాణా విభాగ రిఫండ్ పాలసీ, ఎయిరిండియా విధానాలకు భిన్నంగా ఉంటుంది. ఎయిర్‌లైన్లు తమ విమానాలను రద్దు చేయడం లేదా విమాన సమయాల్లో మార్పులు చేసినప్పుడు, ప్రయాణికుల టిక్కెట్లను చట్టబద్ధంగా రీఫండ్ చేయాల్సి ఉంటుంది. అంతాకాకుండా, ఓచర్ల రూపంలో ఇవ్వడానికి వీలుండదు. కరోనా మహమ్మారి సమయంలో అమెరికాకు వెళ్లివచ్చే పలు విమానాలను ఎయిరిండియా రద్దు చేసింది. దీంతో ఆ విమాన టిక్కెట్ల రిఫండ్ విషయమై ప్రయాణికులు అమెరికా రవాణా విభాగానికి ఫిర్యాదులు చేశారు. దీంతో ఆ ఫిర్యాదులను పరిష్కరించి రీఫండ్లు ఇవ్వాలని అగ్రరాజ్య అధికారులు విమానయాన సంస్థను కోరారు. అప్పటికి ఎయిరిండియా ఇంకా టాటా చేతుల్లోకి వెళ్లలేదు. అయితే ఈ రిఫండ్ల విషయంలో ఎయిరిండియా అలసత్వం ప్రదర్శించిందని అమెరికా అధికారులు ఆరోపించారు. రిఫండ్ ఫిర్యాదుల్లో సగం ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ సంస్థ 100 రోజుల కుపైగా సమయం తీసుకుందని దర్యాప్తులో తేలింది. అంతే కాకుండా ఆ ప్రక్రియకు సంబంధించిన ఎలాంటి సమాచారాన్ని ఎయిరిండియా అప్‌డేట్ చేయలేదని సమాచారం. ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్ల మొత్తం 121.5 మిలియన్ డాలర్లతో పాటు 1.4 మిలియన్ డాలర్ల జరిమానా కట్టాలని ఎయిరిండియాను ఆదేశించింది.



## 9 బ్యాంకులకు ఆర్‌బిఐ రూ.12 లక్షలు ఫైన్

**న్యూఢిల్లీ, నవంబరు 15:** దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకులను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎల్లప్పుడూ ఒక కన్ను వేసి ఉంచుతుంది. నిబంధనలు పాటించని బ్యాంకులపై కొరడా ఝుళిపిస్తోంది. ఆ బ్యాంకుపై వెంటనే చర్య తీసుకుంటోంది. ఈ సారి 9 బ్యాంకులపై ఆర్‌బిఐ కఠిన చర్యలు తీసుకుంది. వివిధ బ్యాంకింగ్ నిబంధలను ఉల్లంఘించినందుకు గానూ 9 సహకార బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా సుమారు రూ.12 లక్షల వరకు జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ విడుదల చేసిన ప్రత్యేక ప్రకటనల్లో పేర్కొంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బెర్హంపుర్ సహకారి అర్బన్ బ్యాంకుపై రూ.3.10 లక్షలు, మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జనతా సహకరి బ్యాంకుపై రూ.2.5 లక్షలు, గుజరాత్‌లోని శాంత్రంపూర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌పై రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఇది కాకుండా జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు పర్యాడిట్, మధ్యప్రదేశ్, జంషెడ్‌పూర్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, జార్ఖండ్ మరియు రేణుకా నాగ్రిక్ సహకరి బ్యాంకు, ఛత్తీస్‌గఢ్‌లు ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా విధించింది. దీనితో పాటు మధ్యప్రదేశ్‌లోని కృష్ణా మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, ఒడిశాలోని కేంద్రపారా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌లకు ఒక్కొక్కరికి రూ.50వేలు జరిమానా విధించబడింది. దీంతోపాటు గుజరాత్‌లోని నవనగర్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కు రూ.25వేలు జరిమానా విధించింది.




## పేటిఎం సక్సెస్ స్టోరీ షురూ: విజయ్ శేఖర్

**ముంబై, నవంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు పేటిఎం షేర్ల విషయంలో లాభాల కంటే నష్టాలనే ఎక్కువగా చవిచూశారు. వరుసగా అనేక త్రైమాసికాలుగా నష్టాలను చవిచూస్తున్న పేటిఎం స్థిరమైన క్షీణతను మాత్రమే చూస్తోంది. గత సంవత్సరం నవంబరులో ఐపిఓగా మార్కెట్లోకి రూ.2080-2150 ధరకు స్టాక్ ఇష్యూఅయింది. మంగళవారం పేటిఎం షేర్లు స్వల్పంగా నష్టపోయి రూ.629.65 వద్ద ట్రేడయింది. అయితే ఈ స్టాక్ సోమవారం ఎన్‌ఎస్ఇలో 1.04శాతం పెరిగి రూ.638.55 వద్ద ముగిసింది. యేడాది గరిష్ట ధర రూ.1,955 వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.510.05గా ఉంది. ఈ యేడాది ఇప్పటి వరకు షేరు ధర రూ.51.17శాతం పడిపోయింది. గత 3 నెలల్లో 18.87శాతం క్షీణించగా, ఒక నెల కాలంలో 6.27శాతం క్షీణతను చూసింది. ఇదిలా ఉండగా, కంపెనీ పెట్టుబడిదారులకు లాభదాయకంగా ఉందని పేటిఎం చైర్మన్ విజయ్ శేఖర్ శర్మ తెలిపారు. కంపెనీకి ప్రస్తుతం తగినంత నగదు నిల్వలు కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. కంపెనీ లాభదాయకత, స్కేలబిలిటీ, ఆర్థిక సేవల్లో తన ప్రయాణాన్ని ప్రారంభించిందని శర్మ అన్నారు. దీనిపై తాను ఉత్సాహంగా ఉన్నానని ఆయన వెల్లడించారు. ఇటీవలి త్రైమాసికాల్లో స్థిరంగా బలమైన ఆపరేటింగ్ పరపతి, ఎబిటా నష్టాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు లాభదాయకమైన కంపెనీగా అవతరించే దశకు చేరుకుందని స్పష్టం చేశారు. వచ్చే యేడాది కంపెనీ ప్రయాణం సానుకూలంగా ఉంటుందని తాను భావిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. పేటిఎం గతవారం తన రెండవ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. ఇందులో తన ఏకీకృత నికర నష్టాన్ని రూ.571 కోట్లుగా వెల్లడించింది. జూన్ త్రైమాసికంలోనూ రూ.644.4 కోట్ల నష్టాన్ని చవిచూసింది. కంపెనీ ఆదాయం గతేడాది కంటే 76శాతం పెరిగి రూ.1914 కోట్లకు చేరుకుంది. ఈక్రమంలో నష్టాలు క్రమంగా తగ్గించుకుంటూ కంపెనీ లాభాల్లోకి వెళుతోంది. పేటిఎం క్రెడిట్ మార్కెట్ల మంచి అభివృద్ధి జరుగుతోందని, దాని భవిష్యత్తుపై తనకు నమ్మకం ఉందని శర్మ వెల్లడించారు. డిజిటలైజేషన్ వేగం పుంజుకోవడం కంపెనీకి కలిసొచ్చే అంశంగా ఉంది. ప్రస్తుతం క్రమంగా తగ్గుతున్న కంపెనీ నష్టాలు అనేక మంది ఇన్వెస్టర్లలో ఆసక్తి పెరుగుతోంది. రానున్న కాలంలో కంపెనీ లాభాల బాట పడుతుందని పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతోంది. తదనుగుణంగా కంపెనీ తన కార్యకలాపాలను నిరంతరం మెరుగుపరుస్తోందని శర్మ చెప్పారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నుంచి దాదాపు చివరి అరగంట వరకు తీవ్ర ఒడుదుడుకుల్లో కొనసాగిన సూచీలు ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడే గరిష్టాల వద్ద ముగిశాయి. గత వారపు భారీ లాభాల నేపథ్యంలో కొనసాగిన లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు స్వస్తిపలికి చివరికి కొనుగోళ్లవైపు మళ్లారు. సెన్సెక్స్ చివరికి 248.84 పాయింట్లు పెరిగి 61,872.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 74.25 పాయింట్లు పెరిగి 18,403.40 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, డాక్టర్‌రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంకు టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకీ వంటి షేర్లు నష్టపోయాయి. ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ షేరు 6శాతానికిపైగా పెరిగి రూ.295.35 పాయింట్లు పెరిగి యేడాది గరిష్టానికి చేరింది. గత ఐదు నెల్లలో ఈ షేరు 100 శాతం పెరిగింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో అపోలో టైర్స్ ఆదాయం, ఎబిటాలో రెండంకెల వృద్ధి నమోదైంది. దీంతో కంపెనీ షేరు ఈ రోజు 4.43 శాతం పెరిగి రూ.298 వద్ద స్థిరపడింది. ఎన్‌డిటివిలో 26శాతం అదనపు వాటా కొనుగోలుకు అదానీ గ్రూప్ ప్రకటించిన ఓపెన్ ఆఫర్‌కు సెబి ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఎన్‌డిటివి షేరు మంగళవారం 4.99శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్‌ని తాకి రూ.383.05 వద్ద స్థిరపడింది.

## వాణిజ్యం

## మస్క్‌తో వాదనకు దిగిన ఇంజినీర్ ఔట్

**వాషింగ్టన్, నవంబరు 15:** తాను ఏం చేసినా ట్విట్టర్ ఉద్యోగులు తనను ఎదురు ప్రశ్నించకూడదని ఆ సంస్థ అధినేత ఎలాన్ మస్క్ భావిస్తున్నారు. తనకు ఎదురు మాట్లాడితే ట్విట్టర్లో ఉద్యోగం కోల్పోవాల్సిందే అని స్పష్టం చేస్తున్నారు. ట్విట్టర్‌ను హస్తగతం చేసుకున్న వెంటనే సంస్థలో పలువురు కీలక వ్యక్తులను తొలగించిన ఆయన తాజాగా ఓ ప్రముఖ ఇంజినీర్‌పై వేటు వేశారు. ట్విట్టర్‌లో తనతో వాదించిన ఇంజినీర్ ఎరిక్ ఫ్రోన్‌హోఫర్‌ను తొలగించినట్లు మస్క్ ప్రకటించారు. ముందుగా పలువురిపై మస్క్ వేటు వేసిన జాబితాలో ఎరిక్ లేడు. కానీ ట్విట్టర్‌లో మస్క్‌తో వాదించినందుకు అతను ఉద్యోగాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఆదివారం పలు దేశాల్లో ట్విట్టర్ సర్వీసులు నెమ్మదించడంపై క్షమాపణలు చెబుతూ మస్క్ ట్వీట్‌చేశారు. ట్విట్టర్ యాప్ పనితీరు సరిగ్గా లేదని వివరణ ఇచ్చారు. కొద్దిసేపటికే దీన్ని ఎరిక్ రీట్వీట్ చేశాడు. మస్క్ వివరణను తప్పుబట్టాడు. తాను ఆండ్రాయిడ్ కోసం ట్విట్టర్‌లో 6 సంవత్సరాలపైనే పనిచేశానని, మస్క్ దానిపై నిందలు వేయడం తప్పు అని పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ విషయంలో ఇద్దరి మధ్య ట్విట్టర్‌లో గొడవ నడించింది. ట్విట్టర్ ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలపై ఇద్దరూ వాదించుకున్నారు. ఒక సమయంలో ఎరిక్ స్పందనపై కోపోద్రిక్తుడైన మస్క్, ట్విట్టర్ ఆదివారం పనితీరు గురించి అడిగారు. 'ఆండ్రాయిడ్‌లో ట్విట్టర్ చాలా నెమ్మదిగా ఉంది. దాన్ని పరిష్కరించడానికి మీరు ఏం చేశారు?' అని ప్రశ్నించారు. ఈ సంభాషణ మూడు గంటల పాటు కొనసాగింది. వరుస ట్వీట్ల తర్వాత, ఫ్రోన్‌హోఫర్‌ను తొలగించినట్లు మస్క్ ప్రకటించారు. అతను మస్క్ ట్వీట్‌కు సెల్యూటింగ్ ఎమోజీతో రిప్లై ఇచ్చాడు. 41 యేళ్ల ఫ్రోన్‌హోఫర్ ట్విట్టర్‌లో 8 సంవత్సరాలుగా ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. సంస్థతో తన అనుబంధం ఇంత ఆకస్మికంగా ముగిసిందని అంగీకరించడం చాలా కష్టంగా ఉందని చెప్పాడు.



## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, నవంబరు 15:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం మంగళవారం భారీగా పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.290, 24 క్యారెట్ల బంగారం ధర రూ.320 మేర పెరుగుదల కనిపించింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10గ్రాముల ధర రూ.49,400, 24క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.53,890లకు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్లు రూ.52,960, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.48,700, 24 క్యారెట్లు రూ.53,110గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్ల ధర రూ.52,960లుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,600, 24 క్యారెట్లు రూ.53,010, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్ల ధర రూ.52,960, తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.48,550, 24 క్యారెట్లు రూ.52,960గా ఉంది. పుణెలో 22క్యారెట్ల బంగారం ధర రూ.48,580, 24 క్యారెట్లు రూ.53,040, వడోదలో 22 క్యారెట్లు రూ.48,580, 24 క్యారెట్లు రూ.53,040, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్లు రూ.48,600, 24 క్యారెట్లు రూ.53,010, జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,700, 24 క్యారెట్లు రూ.48,700, 24 క్యారెట్లు రూ.53,110లుగా నమోదైంది. లక్నోలో 22 క్యారెట్లు రూ.48,700, 24 క్యారెట్లు రూ.53,110, కోయంబత్తూరులో 22 క్యారెట్లు రూ.49,400, 24క్యారెట్లు రూ.53,890, మధురైలో 22 క్యారెట్లు రూ.49,400, 24 క్యారెట్లు రూ.53,890, విజయవాడలో 22 క్యారెట్లు రూ.48,550, 24 క్యారెట్లు రూ.52,960 మేర నమోదైంది. విశాఖపట్నంలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.48,500, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.52,960లుగా నమోదయ్యాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.